

ఆంధ్రజ్యోతి

విజయవాడ సిటీ

వెల: రూ.5.00 సంపుటి: 58 సంచిక: 261

శుక్రవారం | 5-1-2018 పేజీలు: 18 + 20

శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, పుష్యమాసం, బహుళపక్షం; తిథి: చవితి రా. 7.00 వరకు తదుపరి పంచమి; నక్షత్రం: మఖ రా. 2.16 వరకు తదుపరి పుబ్బ; వర్జ్యం: మ. 3.05-4.34; దుర్ముహూర్తం: ఉ. 9.03-9.47, మ. 12.43-1.27; అమృతఘడియలు: రా. 12.01-1.31; రాహుకాలం: ఉ. 10.30-12.00; సూర్యోదయం: 6.51; సూర్యాస్తమయం: 5.51

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai



మేధస్సుకు విశ్రాంతి

జ్ఞాపకశక్తి కోల్పోయిన జన్నత్ హుస్సేన్

ఐఏఎస్‌గా 40 ఏళ్లు రాష్ట్రానికి సేవలు

నెల్లూరు కలెక్టర్‌గా చెరగని ముద్ర

ఉచిత విద్యుత్తుకు విధి విధానాలు

ఏడాదిగా అల్జీమర్స్‌తో కుమారుడి చెంత!

మరో మేధావి టీఆర్ ప్రసాద్‌దీ అదే పరిస్థితి!

పిల్లాడిలా చూసుకుంటున్న కుటుంబం




(సూళ్లూరుపేట/నెల్లూరు-ఆంధ్రజ్యోతి) సుమారు వారం రోజుల క్రితం... నెల్లూరు జిల్లా ఏఎస్‌పేట రహ్మతాబాద్ దర్గాకు హైదరాబాద్‌కు చెందిన ముస్లిం ఉన్నతాధికారి ఒకరు వెళ్లారు! దర్గా దర్శనానికి వెళ్లిన ఆయనకు ఒక వ్యక్తి, పక్కనే తన సహాయకుడితో కలిసి కనిపించారు. ఆయనను చూడగానే... ముస్లిం ఉన్నతాధికారి ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. 'సలామా లేకుమ్... బాగున్నారా' అని పలకరించారు. ఆయన స్పందించలేదు. 'చాలా రోజులైంది

మిగతా 2వ పేజీలో...



గురువారం ఉదయం సహాయకుడితో కలిసి జన్నత్ మార్నింగ్ వాక్



లావాదేవీలు భద్రమేనా? 11

232 బ్యాంకింగ్ యాప్స్‌పై మాల్‌వేర్ దాడి

స్టేట్ బ్యాంక్, ఐసీఐసీఐ యాప్‌లకు కూడా..

ఫేక్ ఫ్లాష్ ప్లేయర్ యాప్ ద్వారా హ్యాకింగ్

వణికిస్తున్న సీపీయూ బగ్స్

ఇంటెల్, ఏఎండీ, ఏఆర్ఎం చిప్‌లో దోషాలు!

కోట్లాది పీసీలు, స్మార్ట్‌ఫోన్లపై ప్రభావం 18

పాస్‌వర్డ్‌లు, బ్యాంకు డేటా ఈజీగా హ్యాక్!



ఆధార్ డేటా ఖరీదు రూ.500! 16

అందుబాటులో లక్షలాది మంది వివరాలు

300కు నకిలీ ఆధార్ తయారీ సాఫ్ట్‌వేర్

ఆంగ్ల పత్రిక పరిశోధనలో బట్టబయలు

డేటా లీక్ కట్టు కథ: యూఐడీఏఐ

10 మంది పాక్ జవాన్ల హతం! 18

పాకిస్థాన్‌పై బీఎస్ఎఫ్ ప్రతీకారం

రెండు సైనిక శిబిరాలు ధ్వంసం

స్థిరాస్తుల తనఖా చెల్లదు! 2

నగదు డిపాజిట్ చేయాల్సిందే

టీ-రిజిస్ట్రేషన్ల శాఖ ఆదేశం

చిట్‌ఫండ్ కంపెనీలకు షాక్

మరుగుదొడ్లు పూర్తికాకుంటే

• సీఎం శపథం

దీక్ష చేస్తా!

కలెక్టర్లకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతా: సీఎం

అప్పుడైనా వారికి రోషం వస్తుంది

మార్చి తర్వాత మరుగుదొడ్డి లేని ఇల్లు ఉండకూడదు

ఉంటే.. మరుగుదొడ్డి కట్టే వరకు అక్కడే మకాం వేస్తా

రాష్ట్రవ్యాప్తంగా 'చెంబు'కు శవయాత్రలు చేయాలి

అర్హులుంటే ఒకే ఇంట్లో రెండో పింఛను: సీఎం

ఇచ్ఛాపురం జన్మభూమిలో పాల్గొన్న చంద్రబాబు



గర్భిణులకు సీమంతం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

శ్రీకాకుళం/ఇచ్ఛాపురం, జనవరి 4(ఆంధ్రజ్యోతి): 'మరుగుదొడ్డి ఆత్మగౌరవానికి ప్రతీక. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మాణం పూర్తిచేయాలి. ఇప్పటివరకూ రాష్ట్రంలో ఆరు జిల్లాలు మాత్రమే లక్ష్యం పూర్తి చేశాయి. మిగిలిన ఏడు జిల్లాలు కూడా ఎట్టిపరిస్థితుల్లో మార్చి 31 నాటికి లక్ష్యాన్ని పూర్తి చేయాలి. లేకుంటే ఆయా జిల్లాల కలెక్టర్ల తీరుకు నిరసనగా దీక్ష చేస్తా. భోజనం మానేసి నిరసన వ్యక్తం చేస్తా. అప్పటికైనా కలెక్టర్లలో రోషం పెరిగి లక్ష్యం పూర్తి చేస్తారేమో చూస్తా' అని సీఎం చంద్రబాబు అధికారులను హెచ్చరించారు. ఐదో విడత జన్మభూమిలో భాగంగా సీఎం గురువారం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో పర్యటించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో

మిగతా 6వ పేజీలో...

సీమంతాల సందడి!

జన్మభూమిలో లక్ష సీమంతాలు

మూడు రోజుల్లో 30 వేలకు పైగా

ఊరందరి నడుమ వైభవంగా వేడుక

పింఛన్లు, ఇళ్ల స్థలాలపై సంతృప్తి 6

రేషన్ కార్డులకు భారీ డిమాండ్

జన్మభూమిపై 60% ప్రజల సంతృప్తి

మహిళా పథకాలపై 'నారీ' పోర్టల్ 3

• ఐతే ఓకే..



పోలవరం టెండర్లకు
కేంద్రం సరే

పీపీఏ ఆమోదంతో ముందుకెళ్లాలని సూచన

వారంలో పీపీఏ సమావేశానికి కేంద్రం హామీ

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు పనుల్లో వేగం పెరగనుంది. ప్రాజెక్టు స్పిల్ వే, స్పిల్ చానల్ కాంక్రీట్ పనులు, మట్టి పనులకు పిలిచిన టెండర్ల ప్రక్రియకు ఎదురైన అవరోధాలు తొలగిపోనున్నాయి. ఈ టెండర్ల ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లేందుకు కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. పోలవరం పనులను వీలైనంత వేగంగా పూర్తి చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్పిల్‌వే, స్పిల్ చానల్‌లో కొంత భాగానికి ప్రత్యేకంగా టెండర్లను పిలవాలని నిర్ణయించింది. ఈమేరకు రూ.1395.30 కోట్ల విలువైన

మిగతా 13వ పేజీలో...

భూ సేకరణకు నిధులివ్వం! 13

ఆ భారం రాష్ట్రానిదే

అమరావతి-అనంత హైవేపై కేంద్రం మెలిక

బాబు సర్కారు మల్లగుల్లాలు

ప్రత్యామ్నాయంపై కసరత్తు

కోడి పందేలు ఆపాల్సిందే!

విఫలమయితే ప్రభుత్వానిదే బాధ్యత

బెట్టింగ్ వందల కోట్లలో.. 2

సీజ్ 10 లక్షలేనా: హైకోర్టు ఫైర్



డిసెంబరు 26వ తేదీ రాత్రి 10.50 గంటలకు ఆలయంలోకి గుమ్మడికాయ తీసుకెళుతున్న అర్చకుడు.

ఇదిగో గుమ్మడి!

భుజాలు తడుముకోండి!


దుర్గ గుడి పూజలపై సీసీ టీవీల్లో మరిన్ని ఆధారాలు

గుమ్మడికాయతో ఒక అర్చకుడు 13

కవరులో పూజాసామగ్రితో మరొకరు

అధికారుల ప్రకటనల్లో వాస్తవమెంత?

రామశర్మ, రఘునాథ్‌లతో విచారణ కమిటీ



పేదల ఇళ్ల రుణాలకు ఓకే

ఎస్ఎల్‌బీసీలో ప్రతిపాదన

తాజాగా బ్యాంకర్లు సరే 3

డీఎస్పీల బది'లీలలు'!



బలి వందనం.. భగవంతునికి బంధనం



దేవ దానవ సంగ్రామంలో బలి మరణించాడు. దైత్య గురువు శుక్రుడు మృతసంజీవని విద్యతో అతన్ని బతికించాడు. బలి గురువుని త్రికరణ శుద్ధిగా సేవించాడు. శిష్యుని గురుభక్తికి మెచ్చి శుక్రుడు అతనితో విశ్వజిత్ యాగం చేయించాడు. తత్ఫలితంగా బలికి అనేక దివ్యశక్తులు లభించాయి. శక్తులు, సిద్ధులు ఉన్నవారు ఖాళీగా కూర్చోలేరు. వాటి ప్రదర్శనకు, ప్రయోగానికి తహతహలాడతారు. అలా బలికి స్వర్గం మీద ఆశ పుట్టింది. రాగల సావర్ణి మన్వంతరంలో ఇంద్రుడు కావాల్సిన బలి.. శుక్రబలంతో గర్వించి ముందుగానే స్వర్గాన్ని ఆక్రమించాడు. అధార్మికులు, దుష్టులు, ప్రాణి ద్రోహులు, రహస్యంగా అపకారం చేసేవారు, గర్విష్ఠులు, కాముకులు, లోభులు- ఈ ఏడు దోషాలు లేనివారే స్వర్గలోకం పొందగలరు. బలి చేరగలిగాడంటే ఈ దోషాలు లేనట్లేగా! బలి సజ్జనుడు, గురుభక్తుడు, సత్యసంధుడు, ధార్మికుడు, అన్నిటినీ మించి గొప్పదాత. కానీ సంపద, సామ్రాజ్యం బలికి అహంకార కారణమయ్యాయి. బలి దురభిమానాన్ని తొలగించడమే 'త్రివిక్రమ' లీలా పరమార్థం. నవవిధ భక్తులలో చివరిది 'ఆత్మనివేదన' భక్తి. దీనికి దృష్టాంతం బలి గాథ. బలి 3 అడుగుల దాన సంకల్పం చెయ్యగానే వామనుడు విశ్వరూపుడయ్యాడు. ఒక పాదంతో భూమిని కొలిచాడు. రెండవ పాదం సత్యలోకం చేరింది. 3వ పాదం ఉంచడానికి బలిదంటూ ఏమీ మిగల్లేదు. బలికి భగవల్లీలా పరమార్థం తెల్సింది. 'స్వామీ! నా ఇహ-పరాల పుణ్యఫలాలు అర్పించాను. కాని, నా 'అహం' ఇంకా నా వద్దే, నాతోనే ఉంది. అదే నాకు బంధన కారణమైంది. దాన్ని కూడా అర్పిస్తేగాని నా దానం సమర్పణ సంపూర్ణం కాదు. పూర్ణాహుతి కాదు. కాన, మీ మూడవ పాదం నా తలపై పెట్టండి" అని ప్రార్థించి తల వంచి వందనం చేశాడు! ఇదే ఆత్మనివేదనం. దీంతో.. బలిని మోసగించాలని వచ్చి భగవంతుడు అజేయమైన వైష్ణవ మాయను జయించాడని బలిని కీర్తించాడు. ఇంద్రునికి స్వర్గ రాజ్యమిచ్చి బలికి తనను తానే ఇచ్చుకొన్నాడు. సుతల లోకంలో బలి భవనానికి ద్వారపాలకుడై శాశ్వతంగా బద్ధుడయ్యాడు! భగవంతుణ్ని, భక్తుణ్ని (ప్రహ్లాదుని)- ఇద్దరినీ తన వద్దకు చేర్చుకున్న బలి భాగ్యమే భాగ్యం! స్వామి (యాచకుడు) బ్రహ్మాండమంతా ఆక్రమించినా బలి మహాదాతగా అంతకన్నా రెండంగుళాలు అధికంగానే మనకు దర్శనమిస్తాడు.

- తంగిరాల రాజేంద్ర ప్రసాద శర్మ

Paramjyothi పరంజ్యోతి

స్థిరాస్తుల తనఖా చెల్లదు!

- చిట్‌ఫండ్ కంపెనీలకు షాక్
- నగదు డిపాజిట్ చేయాల్సిందే

వరంగల్ అర్బన్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): చిట్‌ఫండ్ కంపెనీలకు భారీ షాక్! ఈ కంపెనీల నిర్వహణకు సరికొత్త మార్గదర్శకాలు జారీ అయ్యాయి. ఒక్కో చిట్టీ విలువకు అవసరమైన మొత్తాన్ని స్థిరాస్తి రూపంలో కాకుండా నగదు డిపాజిట్ చేయాలని తెలంగాణ రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా చిట్‌ఫండ్ కంపెనీలు మార్టిగేజ్ చేసిన స్థిరాస్తుల వివరాలను సేకరించాలని జిల్లా రిజిస్ట్రార్లను ఆదేశించారు. ఒక్క వరంగల్ జిల్లాలోనే దాదాపు 3 కోట్ల స్థిరాస్తులకు సంబంధించి నోటీసులు జారీ చేశారు. చిట్‌ఫండ్ కంపెనీలు స్థిరాస్తిని మార్టిగేజ్ చేయడంలో మోసాలకు పాల్పడుతున్నాయని ప్రభుత్వం ఆలస్యంగా గుర్తించింది. దీంతో చిట్‌ఫండ్ కంపెనీలు బోర్డులు తిప్పేసినప్పుడు వినియోగదారులు రోడ్డున పడుతున్నారు. ఉదాహరణకు ఒక చిట్‌ఫండ్ కంపెనీ రూ.5 లక్షల విలువైన చిట్టీ నడపాలంటే అంతే మొత్తం నగదు డిపాజిట్ చేయాలి. లేదా రూ.7.5 లక్షల విలువైన స్థిరాస్తిని మార్టిగేజ్ చేయాల్సి ఉంటుంది. ఎన్ని చిట్టీలు కొనసాగిస్తున్నా ఇవే నిబంధనలు పాటించాలి. దీంతో చిట్‌ఫండ్ కంపెనీల నిర్వాహకులు నగదు మాట మరచి కేవలం స్థిరాస్తులను మార్టిగేజ్ చేయడం ప్రారంభించారు. భూముల మార్కెట్ విలువను వాస్తవ విలువకంటే 10-20 రెట్లు పెంచేసి మార్టిగేజ్ చేస్తున్నారు. ఫలితంగా చిట్‌ఫండ్ కంపెనీలు బోర్డులు తిప్పేసినప్పుడు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసింది. 2017 ఏప్రిల్ 21న గెజిట్ నోటిఫికేషన్ జారీ అయింది. దీంతో 2016 జూలై 27 నుంచి దేశ వ్యాప్తంగా చిట్‌ఫండ్ కంపెనీలు చేపట్టిన స్థిరాస్తుల మార్టిగేజ్ చెల్లదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చిట్‌ఫండ్ కంపెనీలు చేసిన మార్టిగేజ్ వివరాలను సేకరించి చిట్‌ల విలువకు సరిపడ నగదు డిపాజిట్లు సేకరించాలని రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

కోడి పందేలు ఆపాల్సిందే!

మా ఉత్తర్వులను అమలు చేయాల్సిందే.. విఫలమయితే ప్రభుత్వానిదే ఆ బాధ్యత

- ఆపని అధికారులపై చర్యలేవీ?: హైకోర్టు

హైదరాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): "ఎట్టి పరిస్థితుల్లోనూ కోడి పందేలకు అడ్డుకట్ట వేయాల్సిందే. కోర్టు ఉత్తర్వులు అమలు చేయకపోతే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది" అని హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. సంక్రాంతి సందర్భంగా కోడిపందేల నిర్వహణ విషయమై 2016 డిసెంబర్ 26న జారీచేసిన ఉత్తర్వులను అమలు చేయాల్సిందేనని తేల్చి చెప్పింది. "ఏటా కోడి పందేలు ఒక మెగా ఈవెంట్‌లా మారిపోతున్నాయి. పందేలు నిర్వహిస్తున్న ప్రాంగణం అంతా బస్సులు, కార్లతో నిండిపోవడం చూస్తే, ఎంత పెద్దఎత్తున పందేలు నిర్వహిస్తున్నారో అర్థం అవుతుంది. ఈ తతంగం అంతా మేం గమనిస్తున్నాం" అని బెంచ్ వ్యాఖ్యానించింది. కోడి పందేలు నిర్వహిస్తున్న ప్రాంతాలపై అధికారులు దాడులు చేసి రూ.9.72 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు నివేదికలో పేర్కొనడం పట్ల ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. కోడిపందేలను అడ్డుకోవడంలో విఫలమైన 43 మంది తహసీల్దార్లు, 49 మంది ఎస్‌హెచ్‌వోలకు షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు తెలపగా, వారిపై ఏం చర్యలు తీసుకున్నారో వివరిస్తూ నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. "మీ చిత్తశుద్ధిని పరీక్షించబోతున్నాం. ఈ సంవత్సరం పశ్చిమగోదావరి జిల్లా వెంప, శ్రీరాంపురం గ్రామాల్లో కోడి పందేలు నిర్వహించడానికి వీల్లేదు. ఈ విషయంలో విఫలమైతే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది" అని తేల్చి చెప్పింది. కాగా, కోడిపందేల నిర్వహణ కుదరదంటూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టుకు వెళ్తానని బీజేపీ నేత, పారిశ్రామికవేత్త కనుమూరి రఘురామకృష్ణంరాజు చెప్పారు.

సినిమా టిక్కెట్ల ధరల పెంపునకు ఓకే

సంక్రాంతి సీజన్‌కు తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ అయ్యే సినిమాలకు టిక్కెట్ల ధరలు పెంచుకోడానికి థియేటర్ల యాజమాన్యాలకు హైకోర్టు అనుమతించింది. గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులనే పునరుద్ఘాటించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ ఎస్వీ భట్ ఆదేశాలు జారీచేశారు. థియేటర్ల యజమాన్యాలు పెంచనున్న టిక్కెట్ల ధరల వివరాలు అధికారులకు తెలపాలని స్పష్టం చేశారు.





ఎమ్మార్ కేసులో.. ఎల్వీ సుబ్రమణ్యానికి విముక్తి

హైదరాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్ ప్రాపర్టీస్ కేసులో 11వ నిందితుడిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి లంక వెంకట సుబ్రమణ్యానికి హైకోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో ఆయన పాత్రకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవని జస్టిస్ శివశంకర్‌రావు..ఈ కేసు నుంచి ఆయన పేరును కొట్టివేశారు. ఈ మేరకు గురువారం 169 పేజీల తీర్పునిచ్చారు. 'ఏపీఐఐసీ ఎండీ హోదాలో మంత్రిమండలి నిర్ణయాలనే సుబ్రమణ్యం అమలు చేశారు. ఆయన ప్రాసిక్యూషన్‌కు 2012లో రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత 2016లో కేంద్రం ప్రాసిక్యూషన్‌కు అనుమతించింది. రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకున్న అంశాలను విస్మరించి కేంద్రం ప్రాసిక్యూషన్‌కు అనుమతివ్వడం సరికాదు' అని కోర్టు పేర్కొంది. ఏపీఐఐసీ ఎండీగా సుబ్రమణ్యం ఉన్నప్పుడు మార్కెట్ ధరకు అనుగుణంగా ఎకరా రూ.40 లక్షలకు కేటాయించాలని అధికారులు సిఫారసు చేసినా.. 235 ఎకరాలను ఎకరాకు రూ.29 లక్షలకే కేటాయించారని దర్యాప్తు సంస్థ ఆరోపించింది. అయితే వీటిని నిరూపించేందుకు ఆధారాలను చూపలేకపోయిందని, ప్రాజెక్టు ప్రారంభమయ్యే నాటికి ఆయన ఆ పదవిలో లేరన్న విషయాన్ని గుర్తించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

మేధస్సుకు విశ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

మిమ్మల్ని చూసి. నన్ను గుర్తుపట్టారా?' అని మరోమారు అడిగారు. అప్పటికీ ఆయన స్పందించలేదు. మౌనమే సమాధానం! అప్పుడు తెలిసింది... ఆయన జ్ఞాపకశక్తి కోల్పోయారని! అల్జీమర్స్‌తో బాధపడుతున్నారని! ఆయన ఎవరో కాదు! ఎందరో ఐఏఎస్‌లు తమ గురువుగా, ఆదర్శ అధికారిగా భావించే జన్నత్ హుస్సేన్! నాలుగు దశాబ్దాలపాటు రాష్ట్రం కోసం ఆలోచించిన ఆయన 'మేధస్సు' ఇప్పుడు పూర్తిగా విశ్రాంతి తీసుకుంటోంది. గతాన్ని మరిచిపోయి, వర్తమానాన్నీ పట్టించుకోని స్థితిలో సేదతీరుతోంది. ఏ 'ఆలోచనా' లేని పసివాడి అంతరంగాన్ని తలపిస్తోంది. ఇది... రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జన్నత్ హుస్సేన్ పరిస్థితి. సుమారు ఏడాదికాలంగా ఆయన అల్జీమర్స్ వ్యాధితో బాధపడుతున్నారు. నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా 'మనసున్న మారాజు'గా అందరి మన్ననలు అందుకున్న జన్నత్ హుస్సేన్... ఇప్పుడు అదే జిల్లా సూళ్లూరుపేటలో తన చిన్న కుమారుడివద్ద ఉంటున్నారు. 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధులు గురువారం జన్నత్ నివాసానికి వెళ్లారు. ఆయన క్షేమ సమాచారం తెలుసుకున్నారు. ఆయనతో మాట్లాడేందుకు, పాత విషయాలు గుర్తు చేసేందుకు ప్రయత్నించారు. ఏం అడిగినా మౌనమే ఆయన సమాధానం. ఏదో సమాధానం చెప్పేందుకు ఆలోచిస్తున్నట్లుగా అటూ ఇటూ చూడటం, చివరికి ఏదీ చెప్పలేని నిస్సహాయ స్థితి. ఎన్టీఆర్ నుంచి రోశయ్య దాకా ఎంతోమంది సీఎంల వద్ద పని చేశారు.

రెండేళ్ల క్రితం జన్నత్ దంపతులు సూళ్లూరుపేటలో ఉన్న తన రెండో కుమారుడు నియాజ్ హుస్సేన్ వద్దకు వచ్చారు. ఎంతో చురుగ్గా ఉన్న జన్నత్‌కు ఏడాది క్రితం అల్జీమర్స్ వ్యాధి సోకింది. కుటుంబ సభ్యులు ఆయనకు అమెరికాలో చికిత్స అందించినా ఫలితం లేకపోయింది. ప్రస్తుతం చెన్నై అపోలో వైద్యశాలలో చికిత్స చేయిస్తున్నారు. అల్జీమర్స్ సోకడంతో జన్నత్ గతాన్ని పూర్తిగా మరచిపోయారు. మౌనంగా ఉంటారు. ఏదో ఆలోచన చేస్తున్నట్లుగా అటూ ఇటూ చూస్తారు. జన్నత్‌ను ఆయన సతీమణి షెహరున్నీసా శ్రద్ధగా చూసుకుంటున్నారు. ఉదయం అల్పాహారం నుంచి రాత్రి భోజనం దాకా ఆమే నోటికి అందిస్తారు. జన్నత్‌ను ఉదయం బయటికి వెళ్లి నడిపించేందుకు, పొరపాటున బయటికి వెళ్లి తప్పిపోకుండా చూసేందుకు ప్రత్యేకంగా ఒక యువకుడిని నియమించారు. ఇంటి చుట్టూ సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశారు.

ఉత్తర ప్రదేశ్‌కు చెందిన జన్నత్ హుస్సేన్ (67) వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. అలహాబాద్‌లో అధ్యాపకుడిగా పని చేస్తూ... 1977లో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. మొదట కాకినాడ అసిస్టెంట్ కలెక్టర్‌గా, తరువాత కొత్తగూడెం సబ్ కలెక్టర్‌గా పని చేశారు. 1985లో నెల్లూరు కలెక్టర్‌గా రెండేళ్లపాటు ప్రత్యేక ముద్ర వేశారు. 'కలెక్టర్ అంటే ఇలా ఉండాలి' అనిపించుకున్నారు. నెల్లూరు సమీపంలోని గుడిపాడు పంచాయతీ తట్టుకున్నపాళెంలోని పేదలు నాడు జన్నత్‌ను కలిసి తమకు గూడు కల్పించాలని వేడుకున్నారు. అక్కడ ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో... ఒకరైతు నుంచి భూమి కొని మరీ 70 మంది పేదలకు ఇంటిపట్టాలు ఇచ్చారు. దీనికి కృతజ్ఞతగా ఆ పేదలు 'జన్నత్ హుస్సేన్ కాలనీ' ఏర్పాటు చేసుకున్నారు. గుంటూరు కలెక్టర్‌గానూ సమర్థంగా పని చేశారు. ఆపై... హైదరాబాద్‌లో వివిధ హోదాల్లో 26 సంవత్సరాలు విధులు నిర్వహించారు. 2004లో వైఎస్ ముఖ్యమంత్రిగా తొలి సంతకం చేసింది... ఉచిత విద్యుత్తు ఫైలుపైనే! బహిరంగ వేదికపై ఈ ఫైలును వైఎస్‌కు అందించి, సంతకం చేయించింది జన్నత్. 2010 డిసెంబరు 31న ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాలో జన్నత్ రిటైరయ్యారు. ఆ వెంటనే... అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్‌గా కీలక బాధ్యతలు అప్పగించింది. 2014లో రాష్ట్ర విభజన జరిగేదాకా ఆయన ఈ పదవిలో ఉన్నారు.

ఇదీ కుటుంబం

జన్నత్ హుస్సేన్ దంపతులకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు. కుమార్తె కుటుంబం హైదరాబాద్‌లో నివసిస్తోంది. పెద్ద కుమారుడు నిషార్ ఎంబీఏ చేసి అమెరికాలో స్థిరపడ్డారు. రెండో కుమారుడు నియాజ్ అహ్మద్ బీటెక్ చదివి మాంబట్టు సెజ్‌లో లేజర్ కాంటినెట్ యూనిట్ పరిశ్రమ నడుపుతున్నారు.

అల్జీమర్స్ అంటే?

మనిషి అంటే.. వట్టి శరీరమే కాదు. అనుభవాలు, జ్ఞాపకాలు, మేధస్సుల సమాహారం. రకరకాల కష్టాలు, ఇబ్బందులను ఎదుర్కొని రాటుదేలి విస్తృత అనుభవాన్ని సంపాదించిన ఒక మనిషి.. ఆ అనుభవాలను, జ్ఞాపకాలను పూర్తిగా మరచిపోతే? భార్య, పిల్లలను సైతం గుర్తుపట్టలేనంతగా అయిపోతే? సొంత పేరు.. ఉండే ఊరు.. చిరునామా.. అన్నీ ఆ మెదడులోంచి ఖాళీ అయిపోతే? ఆ పరిస్థితినే వైద్య పరిభాషలో 'అల్జీమర్స్' అంటారు. వయసు పెరిగే కొద్దీ కొందరికి మతిమరపు రావడం సహజమే. అలాంటివారికి వారు మర్చిపోయిన విషయాన్ని గుర్తుచేస్తే వెంటనే గుర్తొస్తుంది. అల్జీమర్స్ బాధితుల మతిమరపు అలా కాదు. వారికి ఏదైనా విషయం గుర్తుచేసినా మరునిమిషమే మళ్లీ మర్చిపోతారు. ఒకే విషయాన్ని పదేపదే మాట్లాడతారు. దీనికి కారణం.. వారి మెదడు సామర్థ్యం క్రమేపీ సన్నగిల్లిపోతుండడమే. జ్ఞాపకశక్తి నానాటికీ తగ్గిపోతుంటుంది. ఆలోచించే సామర్థ్యం నశిస్తుంది.



జన్నత్ హుస్సేన్‌కు ఆహారం తినిపిస్తున్న ఆయన సతీమణి షెహరున్నీషా

కుమారుడిగా గర్విస్తున్నా..



ఇప్పటి సీనియర్ ఐఏఎస్ అధికారులు మా నాన్న గురించి గొప్పగా చెబుతుంటే ఆనందం కలుగుతుంది. పేదల పట్ల ఆయన చూపే ఆదరణ మరచిపోలేం. పేదల సమస్యలను తీర్చడంలోనే దేవుడికి సేవ చేశామనే భావన ఉండేదని మాతో చెప్పేవారు. జన్నత్ హుస్సేన్ కొడుకుగా ఎంతో గర్విస్తున్నా.

- నియాజ్ అహ్మద్, కుమారుడు


పనిలో ఎంతో శ్రద్ధ

మొదటి నుంచి ఆయన పని మంతుడు. ఇంటి బాధ్యతలను కూడా చూసుకునే వారు. దైవ చింతన, పేదలంటే ఎంతో అభిమానం. వారి కష్టాలు తీర్చినప్పుడు పడే ఆనందం అంతా ఇంతా కాదు. అలాంటి వ్యక్తి నేడు చిన్నపిల్లాడిలా మారడం ఎంతో బాధ కలుగుతోంది. నా భర్తను ఎంతో జాగ్రత్తగా బిడ్డను చూసుకున్నట్లుగా చూసుకుంటున్నా.

- షెహరున్నీషా హుస్సేన్, జన్నత్ హుస్సేన్ భార్య


టీఆర్ ప్రసాద్‌దీ అదే పరిస్థితి!

- కేబినెట్ కార్యదర్శిగా అత్యున్నత స్థానం
- అల్జీమర్స్‌తో గతం మరిచిపోయిన వైనం



విశాఖపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): తాతా రామచంద్ర ప్రసాద్... దేశవ్యాప్తంగా ఐఏఎస్ అధికారులకు టీఆర్ ప్రసాద్‌గా సుపరిచితుడు. 'ఐఏఎస్‌లకే కలికితురాయి' అని పేరొందిన సమర్థుడు. దేశంలో అత్యున్నత అధికార స్థానమైన కేంద్ర కేబినెట్ కార్యదర్శి'గా పని చేశారు. తన మేధస్సును దేశం కోసం ధారపోశారు. ఇప్పుడు... తన ఘనమైన గతాన్ని, జ్ఞాపకాలను మరిచిపోయారు. విశాఖలో కుటుంబ సభ్యుల వద్ద ఉంటున్న టీఆర్ ప్రసాద్ ఏడాదిగా అల్జీమర్స్‌తో బాధపడుతున్నారు. ఎవరైనా వచ్చి పలకరించినా మాట్లాడలేకపోతున్నారు. వారిని గుర్తుపట్టలేని పరిస్థితి. 1963 బ్యాచ్‌కు చెందిన టీఆర్ ప్రసాద్ ఎన్టీఆర్ వద్ద ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. ప్రధాని హోదాలో రాజీవ్‌గాంధీ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు నదీ జలాల్లో ఏపీ వాటా, హక్కుల గురించి వివరించే బాధ్యతను ఎన్టీఆర్ అప్పట్లో ఆయనకే అప్పగించారు. నదీజలాల వివాదాలు, హక్కుల గురించి సంపూర్ణంగా తెలిసిన అతికొద్దిమందిలో టీఆర్ ప్రసాద్ ఒకరని మాజీ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ తెలిపారు. "రాష్ట్ర విభజన సమయంలో నదీజలాల వివాదంపై అవసరమైన సలహాలకు ప్రసాద్‌ను సంప్రదించాలని అధికారులకు నేను సూచించాను. మారుతీ కార్ల బోర్డుకు టీఆర్ ప్రసాద్ చైర్మన్‌గా ఉండేవారు. మారుతీ కార్ల గేరు బాక్స్ జపాన్‌లో తయారుచేస్తామని సుజుకి ప్రతినిధులు ప్రతిపాదించగా... ప్రసాద్ ససేమిరా అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడే విషయంలో ఆయన రాజీ పడేవారు కాదు. 2000లో టీఆర్ ప్రసాద్ కేంద్ర కేబినెట్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. పదవీ విరమణ చేసిన తరువాత టీఆర్ ప్రసాద్ విశాఖలో స్థిరపడ్డారు" అని శర్మ వివరించారు.


గజల్ శ్రీనివాస్ బెయిల్ పిటిషన్ కొట్టివేత



హైదరాబాద్ సిటీ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): లైంగిక వేధింపుల కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో ఉన్న గజల్ శ్రీనివాస్‌కు కోర్టులో చుక్కెదురయ్యింది. ఆయన బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి కోర్టు గురువారం తిరస్కరించింది. దీంతో మరో సీనియర్ న్యాయవాది ద్వారా గజల్ శ్రీనివాస్ శుక్రవారం కోర్టులో బెయిల్ పిటిషన్‌ను వేయనున్నట్లు సమాచారం. మరోవైపు పంజగుట్ట పోలీసులు విచారణ నిమిత్తం నిందితుడిని పోలీస్ కస్టడీకి ఇవ్వాలంటూ కోర్టులో వేసిన కస్టడీ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. వీడియోలతో సహా అన్ని ఆధారాలుండగా మళ్లీ కస్టడీ అవసరమేంటని కోర్టు పోలీసులను ప్రశ్నించింది. విచారణకు సంబంధించిన విషయాలన్నీ రిమాండ్ రిపోర్టులో వివరించిన తర్వాత... రికవరీ లాంటి ఎలాంటి అవసరం లేనప్పుడు కస్టడీ ఎందుకని న్యాయమూర్తి ప్రశ్నించారు. కస్టడీ పిటిషన్‌ను కోర్టు డిస్మిస్ చేసినట్లు పంజగుట్ట ఏసీపీ తెలిపారు. ఈ కేసులో రెండో ముద్దాయిగా ఉన్న పార్వతిని ఇంకా అరెస్టు చేయలేదని చెప్పారు.

ఆ వ్యాఖ్యలకు సిగ్గుపడుతున్నా!

గజల్‌ను శిక్షించాల్సిందే: మంత్రి మాణిక్యాలరావు



తాడేపల్లిగూడెం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): గజల్ శ్రీనివాస్‌కు మద్దతుగా చేసిన వ్యాఖ్యలను దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు వెనక్కి తీసుకున్నారు. వాస్తవం తెలిశాక గజల్ శ్రీనివాస్‌కు మద్దతుగా మాట్లాడినందుకు సిగ్గుపడుతున్నానని గురువారం మీడియా ఎదుట పేర్కొన్నారు. మహిళలపట్ల అతని వికృత చర్యలు తననెంతో తీవ్రంగా బాధించాయన్నారు. గజల్ శ్రీనివాస్‌ను నాణేనికి ఒకవైపు చూశానే తప్ప, రెండో వైపు ఆయన ప్రవర్తన జుగుప్సాకరంగా ఉందన్నారు. అటువంటి వ్యక్తులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని మంత్రి మాణిక్యాలరావు సూచించారు.

యాంకర్ ప్రదీప్ ఎక్కడ?



హైదరాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): టీవీ యాంకర్ ప్రదీప్ ఎక్కడ? గురువారం కూడా అతడు కౌన్సెలింగ్‌కు హాజరు కాలేదు. నూతన సంవత్సర వేడుకల రాత్రి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో ప్రదీప్ పట్టుబడ్డాడు. వాహనాన్ని సీజ్ చేసిన పోలీసులు.. బేగంపేట ట్రాఫిక్ కౌన్సెలింగ్ సెంటర్‌లో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని చెప్పి వదిలేశారు. అతడు కౌన్సిలింగ్‌కు హాజరు కాకపోవడంతో అనుమానాలు తలెత్తుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఒకవేళ గడువు లోపల ప్రదీప్ కౌన్సిలింగ్‌కు హాజరు కాకుంటే చార్జిషీట్ దాఖలు చేస్తామన్నారు.

లోకం తీరు



నేను నీ సీనియర్‌ని నన్ను ఫాలో కా !

ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
హైదరాబాద్	14.3	29.3
గుంటూరు	15.0	31.0
విశాఖపట్నం	15.8	29.2
కడప	15.8	33.3
శ్రీకాకుళం	16.0	30.0
అనంతపురం	17.6	31.2
విజయవాడ	18.5	31.0
చిత్తూరు	18.6	30.2
కర్నూలు	20.2	31.5
ప్రకాశం	21.4	31.9
నెల్లూరు	24.4	31.2

చలి గాలులు

విశాఖపట్నం, జనవరి 4(ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో చలి పెరిగింది. ఉత్తరాది నుంచి వీస్తున్న గాలులతో తెలంగాణలో తీవ్రమైన చలి వాతావరణం నెలకొంది. చలితోపాటు మంచు కురుస్తోంది. ఉదయం పది గంటల వరకు చలి ప్రభావం కొనసాగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఆరు డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో ఆరు డిగ్రీలు నమోదైంది. రానున్న 24 గంటల్లో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన చలిగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కాగా ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఈనెల ఆరుకల్లా అల్పపీడనం ఏర్పడనున్నదని వాతావరణ శాఖ తెలిపింది.


సైన్యం తర్వాత ఆరెస్సెస్‌తోనే ప్రజలకు భద్రత



"సైన్యం తర్వాత దేశ ప్రజల భద్రతను పరిరక్షిస్తోంది ఆర్ఎస్ఎస్సే. రాజ్యాంగం తర్వాత ప్రజాస్వామ్యం, ఆర్మీనే దేశ భద్రతకు ప్రతిబింబాలు. ఆ తర్వాత దేశ ప్రజలను ఆర్ఎస్ఎస్ మాత్రమే కాపాడగలుగుతోంది. దేశానికి మాయని మచ్చలా మిగిలిన ఎమర్జెనీ కాలం నాటి ప్రతికూల పరిస్థితుల నుంచి దేశం బయటపడేలా ఆర్ఎస్ఎస్ గట్టి కృషి చేస్తోంది"

- న్యూఢిల్లీలో రిటైర్డు సుప్రీం జడ్జి కేటీ థామస్


సామాజిక స్పృహ లేని వారే నిజమైన అంధులు



"సామాజిక స్పృహ లేనివారే నిజమైన అంధులు. కంటిని తృప్తిపర్చడం కోసం మనిషి విలాస జీవితంతో 95 శాతం గడుస్తుంది. ఆర్భాటాలను తగ్గించుకుని అంధులకు సేవ చేయాలి. ప్రపంచమంతా దైవస్వరూపంతో నిండి ఉంది. మానవసేవయే మాధవసేవగా భావించాలి"

- త్రిదండి చినజీయర్ స్వామి

మద్యంతో కేన్సర్ ఎలా వస్తుందంటే..



లండన్, జనవరి 4: మద్యం తాగితే కేన్సర్ వస్తుంది. మరి... మద్యానికి, కేన్సర్‌కు సంబంధం ఏంటి? పరిశోధన చేసిన కేంబ్రిడ్జ్ వర్సిటీ శాస్త్రవేత్తలు.. మద్యం వల్ల కొత్త రక్తాన్ని పుట్టించే మూలకణాల డీఎన్ఏ శాశ్వతంగా దెబ్బతింటుందని గుర్తించారు. ఆ ప్రాంతాన్ని డీఎన్ఏ బాగుచేసుకునేప్పుడు కొన్నిసార్లు సరైన క్రమంలో నిర్మితం కాకపోవడం వల్ల నోటి, గొంతు, స్వరపేటిక, అన్నవాహిక, రొమ్ము, కాలేయ, పేగు కేన్సర్లు వస్తాయన్నారు.

కృత్రిమ గర్భధారణకు 'స్పార్టన్' తోడు



బోస్టన్, జనవరి 4: టెస్ట్ ట్యూబ్ బేబీ(ఇన్ విట్రో ఫర్టిలైజేషన్) విధానంలో సత్ఫలితాల రేటును పెంచేందుకు అమెరికాలోని వార్సెస్టర్ పాలిటెక్నిక్ ఇనిస్టిట్యూట్, స్టాన్‌ఫర్డ్ వర్సిటీకి చెందిన భారత సంతతి శాస్త్రవేత్తతో సహ పలువురు పరిశోధకులు 'సింపుల్ పీరియాడిక్ ఏఆర్ రే ఫర్ ట్రాపింగ్ అండ్ ఐసోలేషన్(స్పార్టన్)' అనే పరికరాన్ని తయారు చేశారు. ఇది చురుకైన, ఆరోగ్యకరమైన శుక్రకణాలను గుర్తిస్తుందట. వాటితో సక్సెస్ రేటును పెంచవచ్చు.

మెదడువాపు చికిత్సకు వైరస్ సాయం

లండన్, జనవరి 4: మెదడువాపు, రొమ్ము కేన్సర్ల కణితులను నాశనం చేయడానికి వైరస్‌లను ఉపయోగించవచ్చంటున్నారు బ్రిటన్ శాస్త్రవేత్తలు. సహజంగా ఉత్పత్తి అయ్యే 'రియోవైరస్'ను రక్తంలోకి పంపి, వ్యాధి నిరోధక శక్తిని పెంచి కణితులను అంతమొందించవచ్చట.

Dwaraka

పేదల ఇళ్ల రుణాలకు ఓకే

ఎస్‌ఎల్‌బీసీలో ప్రతిపాదన.. తాజాగా బ్యాంకర్లు సరే

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): అపార్ట్‌మెంట్ల తరహాలో నిర్మించే పేదల ఇళ్లకు రుణ సదుపాయం కల్పించాలని కోరుతూ ఇటీవల ఎస్‌ఎల్‌బీసీలో చేసిన ప్రతిపాదనకు బ్యాంకర్లు అంగీకారం తెలిపారు. స్థలాల కొరత నేపథ్యంలో గ్రామాల్లోనూ అపార్ట్‌మెంట్ల తరహా నిర్మాణాలకు శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే కుప్పంలో ఈ తరహా ప్రాజెక్టు పనులు సాగుతున్నాయి. అపార్ట్‌మెంట్ల నిర్మాణాన్ని హౌసింగ్ శాఖే కాంట్రాక్టరు ద్వారా చేపడుతుంది. ఈ తరహాలో కట్టే ఇళ్లకు నిర్మాణ వ్యయం ఎక్కువగా ఉంటుంది. నగదు మొత్తాన్ని లబ్ధిదారుడు ఒకే సారి కట్టాలి కాబట్టి బ్యాంకు ద్వారా రుణం ఇప్పించాలని గృహనిర్మాణ శాఖ నిర్ణయించింది. ప్రభుత్వం ఇచ్చే రాయితీపోనూ మిగతాది లబ్ధిదారుని పేరిట రుణం తీసుకునే విధంగా ఈ ప్రతిపాదన చేశారు.

పారదర్శకంగా నియామకాలు

ఏపీపీఎస్సీకి గవర్నర్ నరసింహన్ సూచన



నివేదికను విడుదల చేస్తున్న గవర్నర్, ఏపీపీఎస్సీ చైర్మన్ తదితరులు

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ నియామక ప్రకియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని గవర్నర్ నరసింహన్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు సూచించారు. 2016-17 వార్షిక నివేదికను కమిషన్ చైర్మన్ పిన్నమనేని ఉదయభాస్కర్, సెక్రటరీ వై.వి.ఎస్.టి.శాయి బృందం గురువారం హైదరాబాద్‌లో తనకు అందజేసిన సందర్భంగా ఆయన పైవిధంగా స్పందించారు. వివిధ రిక్రూట్‌మెంట్ల వివరాలు, చేపట్టిన కార్యకలాపాల నివేదికను గవర్నర్ విడుదల చేశారు. గవర్నర్‌ను కలిసినవారిలో అదనపు కార్యదర్శి డి.రమాదేవి, సభ్యులు ఉన్నారు.

ఒక్క క్లిక్‌తో మహిళా పథకాల సమాచారం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన మహిళా పథకాల సమాచారాన్ని పొందేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం 'నారీ' అనే వెబ్‌పోర్టల్‌ను ఆవిష్కరించింది. దీని ద్వారా 350 పథకాలకు సంబంధించిన సమాచారాన్ని సులభంగా పొందవచ్చు. సంక్షేమ పథకాలతో పాటు మహిళా హక్కులు, ఆర్థికావకాశాలు, సాంఘిక సహకారం, న్యాయ సహాయం, గృహ నిర్మాణ పథకాల గురించి ఈ వెబ్‌సైట్‌లో ఉంచారు.

పాలనలో ప్రతిభకు సీఎం అవార్డులు

ప్రభుత్వ పథకాల అమలుతోపాటు, పరిపాలనలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వం ముఖ్యమంత్రి అవార్డులు ప్రకటించనుంది. కేటగిరి-1 కింద బహిరంగ మలవిసర్జన రహితం(ఓడీఎఫ్), అందరికీ ఇళ్లు, ప్రజా సమస్యల పరిష్కారం, అందరికీ విద్య, అందరికీ ఆరోగ్యంలో ఉత్తమ జిల్లాలను ప్రకటిస్తారు. ఈ అవార్డుల ఎంపిక కోసం ఆయా శాఖల కార్యదర్శులు చైర్మన్‌గా, హెచ్‌ఓడీ, కార్యదర్శులు నియమించిన నిపుణులు సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేస్తారు. ఏటా జూలై 31 లోపు ఈ కమిటీ ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలి. అవార్డు కింద కేవలం ధ్రువపత్రం, జ్ఞాపికను రిపబ్లిక్ డే/స్వాతంత్ర్య దినోత్సవం/నవనిర్మాణ దీక్ష రోజున అందిస్తారు. కేటగిరి-2 కింద ఏటా 25 మందికి అందిస్తారు. ఏటా అక్టోబర్ 30 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కేటగిరి కింద క్యాష్ అవార్డు కింద రూ.10 వేల నగదుతో పాటు జ్ఞాపిక, ధ్రువపత్రం అందజేస్తారు.

ఏపీ భవన్ ప్రత్యేక కమిషనర్ బదిలీ

ఢిల్లీ ఏపీ భవన్ ప్రత్యేక కమిషనర్‌గా ఉన్న రజత్ భార్గవను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయనను జీఏడీలో రిపోర్టు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు.

వివిధ పథకాల కింద ఏపీకి 75 కోట్లు

న్యూఢిల్లీ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల కింద ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.75.35 కోట్లు విడుదల చేసింది. ప్రసాద్ పథకం కింద అమరావతి ప్రాంతాన్ని పర్యాటక జిల్లాగా అభివృద్ధి చేయడానికి రూ.8.50 కోట్లు, స్వదేశీ దర్శన్ కింద నెల్లూరు జిల్లాకు రూ.14.35 కోట్లు, కాకినాడ ఐలాండ్ అభివృద్ధికి రూ.7.31 కోట్లను విడుదల చేస్తూ కేంద్ర పర్యాటక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయత్ సశక్తికరణ్ అభియాన్ పథకం కింద మరో రూ.45.37 కోట్లు విడుదలయ్యాయి.

పొలం సర్వేకు 10 వేలు లంచం

ఏసీబీకి చిక్కిన రైల్వేకోడూరు సర్వేయర్



రైల్వేకోడూరు రూరల్, జనవరి 4: సర్వే చేసి పొలానికి హద్దులు చూపించేందుకు రూ.10 వేలు లంచం తీసుకుంటూ కడప జిల్లా రైల్వేకోడూరు మండల సర్వేయర్ చౌడవరం శ్రీరాములు ఏసీబీకి చిక్కారు. ఏసీబీ అధికారుల కథనం ప్రకారం.. రైల్వేకోడూరు పట్టణం నరసరామ్‌పేటలో నివాసముంటున్న మహిళా రైతు ఊటుకూరు సుబ్బనరసమ్మకు చీయవరం పంచాయతీ పరిధిలోని మొలకలపోడులో సర్వేనెంబరు 119/3తో 3.77 ఎకరాల భూమి ఉంది. ఆ భూమికి కొలతలు వేయించి, హద్దులు చూపేందుకు 2015 నుంచి సర్వేయర్ చుట్టూ ఆమె తిరుగుతోంది. 2017 నవంబరులో సర్వేయర్ శ్రీరాములు ఆ భూమిని సర్వే చేశాడు భూమి హద్దులు చూపే ఎఫ్‌ఎంబీ ఇచ్చేందుకు రూ.10 వేలు లంచం డిమాండ్ చేశాడు. అంతమొత్తం ఇచ్చుకోలేక ఆమె సమీప బంధువు రమేష్‌కు విషయం చెప్పింది. దీంతో రమేష్ కడపలోని ఏసీబీ డీఎస్పీ నాగరాజుకు ఫిర్యాదు చేశారు. వారి సూచన మేరకు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సర్వేయర్‌కు రూ.10 వేలను రమేష్ అందజే స్తుండగా, ఏసీబీ డీఎస్పీ ఎన్.నాగరాజు, సీఐలు సుధాకర్‌రెడ్డి, రామచంద్ర వచ్చి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

నేటి నుంచి యూత్ కాంగ్రెస్ ఎన్నికలు

అమరావతి: రాష్ట్ర యువజన కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల కార్యక్రమం శుక్రవారం విజయవాడలో ప్రారంభం అవుతుందని పీసీసీ కార్యాలయం తెలిపింది. పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి నేతృత్వంలో ఈ ప్రక్రియ సాగుతుందని పేర్కొంది. కాగా.. మద్ది శ్రీనివాస్ చైర్మన్‌గా పీసీసీ ఆరుగురు సభ్యులతో మేధావుల కమిటీ ఏర్పాటు చేసింది.

వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా వాసుదేవరావు

హైదరాబాద్‌సిటీ,జనవరి4(ఆంధ్రజ్యోతి): వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడిగా 2018 సంవత్సరానికి గాను విజయవాడకు చెందిన వంకదార వాసుదేవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నగరంలోని గాంధీనగర్ పీఅండ్‌టీ కాలనీలోని ప్రధాన కార్యాలయంలో వాసుదేవరావు నూతన బృందంతో కలిపి బాధ్యతలు స్వీకరించారు వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ కార్యదర్శిగా నల్గొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన గజ్జల రామకృష్ణ, కోశాధికారిగా పొల్లాచ్చికి చెందిన ఎన్. బలరామన్‌ను నియమించారు.

'బెదిరించి రాజీనామా చేయించారు'

మాదాపూర్/హైదరాబాద్: బౌన్సర్లచే బెదిరించి ఉద్యోగులచేత బలవంతంగా రాజీనామా చేయించిన ఓ ఐటీ సంస్థ నిర్వాకం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు.. మాదాపూర్‌లోని రహేజ మైండ్ స్పెస్ బిల్డింగ్ నంబర్ 10లో గల వెరిజాన్ డాటా సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారు. గత నెల 10న 200 మంది ఉద్యోగులతో యాజమాన్యం సమావేశమైంది. అక్కడ బౌన్సర్లులచేత సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను బెదిరించి బలవంతంగా ఉద్యోగాలకు రాజీనామాలు చేయించింది. దీంతో బాధితులు గత 12న లేబర్ కోర్టును సంప్రదించారు. అక్కడి నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో గురువారం మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

భారత్‌లో పసివాళ్లపై జర్మన్ వాసి రేప్

బెర్లిన్, జనవరి 4: తన వద్దకొచ్చే 11 ఏళ్లలోపు చిన్నారులపై జర్మనీకి చెందిన 59 ఏళ్ల కార్ల్‌హెన్జ్ అనే వృద్ధుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘోరాన్ని వీడియోలో చిత్రీకరించి పైశాచికానందం పొందాడు. ఆరుగురు బాలికలపై దారుణానికి పాల్పడ్డారనే ఆరోపణలతో జర్మనీ న్యాయస్థానంలో విచారణను ఎదుర్కొంటున్నాడు. నిందితుడి ఇంట్లో 2500లకు పైగా ఫొటోలు, వీడియోలను జర్మనీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

డీఎస్పీల బదిలీలు'లీలలు'!

- పెరిగిన రాజకీయ జోక్యం
- బెంగళూరు అకౌంట్ సంగతేంటి?
- రూ.22 లక్షలిచ్చిన అధికారి ఎవరు?
- కొత్త పోలీస్‌బాస్ ఆరా..!
- సరిదిద్దుతారా? వదిలేస్తారా?
- పోలీసు వర్గాల్లో ఆసక్తికర చర్చ

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో డీఎస్పీల బదిలీల వ్యవహారం పోలీసుశాఖలో గందరగోళంగా తయారైంది. ఉన్నతాధికారులకు తలనొప్పిగా మారింది. మంగళగిరిలో మహిళా డీఎస్పీకి పోస్టింగ్ ఇచ్చి మరోచోటుకు మార్చడం, చనిపోయిన డీఎస్పీకి ఆర్నెళ్ల తర్వాత పోస్టింగ్ ఇవ్వడం వంటి ఘటనలు పోలీసుశాఖకు మచ్చ తెచ్చినా...ఏడాదిన్నరగా బయటకురాని మరిన్ని వ్యవహారాలు ఒక్కొక్కటిగా ఇప్పుడు గుప్పుమంటున్నాయి. ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకుని కోరుకున్న పోస్టింగులు దక్కించుకున్న వారు మొదలుకొని, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో చక్రం తిప్పి బెంగళూరులోని సోదరుడి అకౌంట్లో లక్షల రూపాయలు డిపాజిట్ చేయించుకున్న అధికారి వరకూ అందరి పాత్ర బయటికి వస్తోంది. డీజీపీ చేతిలో ఉన్న బదిలీల వ్యవహారం 2016 మధ్యలో చేజారి..రాజకీయ ఒత్తిళ్ళ, జోక్యాలు పెరిగాయి. సబ్ డివిజన్ కావాలంటే స్థానిక ప్రజాప్రతినిధి, ఆ జిల్లా మంత్రి ఆశీర్వాదం తప్పనిసరి. దీంతో చరిత్రలో ఎప్పుడూలేని విధంగా ఏళ్ల తరబడి పదుల సంఖ్యలో డీఎస్పీలు 2017లో వీఆర్‌లో ఉన్నారు. కొత్త డీజీపీ మాలకొండయ్య తాజాగా 11మంది డీఎస్పీలను బదిలీ చేయడంతో కొంతమేర వీఆర్ సంఖ్య తగ్గినా సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదు. పోస్టింగ్‌లు ఆశిస్తున్న డీఎస్పీలకు కొదవలేకపోయినా అనంతపురం జిల్లాలో ధర్మవరం, తాడిపత్రి సబ్ డివిజన్లకు ఎస్‌డీపీవోలను నియమించలేని స్థితిలో పోలీసుశాఖ ఉంది. ధర్మవరానికి యువ ఐపీఎస్ అధికారిని ఏఎస్పీగా నియమించడం ఎక్కువ సార్లు జరిగింది. అయితే స్థానిక ఎమ్మెల్యే ఒకరి పేరు చెబితే జిల్లా మంత్రి మరొకరిని సూచిస్తున్నారు. దీంతో కొన్ని నెలలుగా అక్కడ డీఎస్పీ నియమాకం జరగడంలేదు. తాడిపత్రిలో పోస్టింగ్ అంటేనే పోలీసుశాఖకు తలనొప్పిగా తయారైంది. జేసీ సోదరులు సూచించే అధికారినే అక్కడ నియమించాల్సి ఉంటుంది. వారి ట్రాక్ చూస్తే అది సాధ్యం కావడంలేదు. ఈ మధ్య కొత్త డీజీపీ...వీఆర్‌లో ఉన్న ప్రతి డీఎస్పీ గురించి ప్రత్యేకంగా ఓ పూట మొత్తం వివరాలు సేకరించారు. ఎందుకు వీఆర్‌లో ఉన్నారు? ఎక్కడ రెండేళ్లలోపు బదిలీ జరిగింది? రెండేళ్ల పూర్తయినా కొనసాగుతున్నదెవరు? ఎవరెవరిపై ఎలాంటి ఆరోపణలున్నాయి? తదితర అన్ని విషయాలపై ఏసీఆర్‌లు ముందు పెట్టుకొని సమీక్షించారు. మధ్యప్రదేశ్‌లో జరిగే డీజీపీ సమావేశాలకు మాలకొండయ్య వెళ్లారు. అక్కడి నుంచి వచ్చాక వీటిపై మరోసారి దృష్టి పెట్టే అవకాశం ఉంది.



భలే బేరం..!

గోదావరి జిల్లాల్లో ఇటీవల పోస్టింగ్ దక్కించుకున్న ఓ డీఎస్పీ రూ.22 లక్షలు చెల్లించారని చర్చ జరుగుతోంది. గుంటూరు జిల్లాకు చెందిన ఇద్దరు ప్రజాప్రతినిధులు పలువురు డీఎస్పీలతో ఆ పోస్టింగ్ కోసం బేరం ఆడారని సమాచారం. రూ.20లక్షలిస్తే అక్కడ పోస్టింగ్ ఇప్పిస్తామని ఆ ఎమ్మెల్యేలు పదిమందికి పైగా డీఎస్పీలను అడిగారని తెలుస్తోంది. అనుకోకుండా డిసెంబరు ఆఖరి వారంలో ఓ అధికారికి అక్కడ పోస్టింగ్ వచ్చింది. నెల్లూరు జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్సీ చేతిలో రూ.22 లక్షలు పెట్టడంతో వెంటనే పోస్టింగ్ వచ్చిందని ప్రచారం జరుగుతోంది. ఈ విషయం కొత్త పోలీస్ బాస్ వరకూ వెళ్లడంతో ఆయన ఆరా తీస్తున్నట్లు తెలిసింది. శ్రీకాకుళం జిల్లాలో ఓ అధికారికి సొంత జిల్లాలో పోస్టింగ్ ఇవ్వడం, వద్దంటున్నా ఓ అధికారిని అనంతపురంలో నియమించి కొనసాగిస్తుండటంపై ఖాకీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించే కొత్త డీజీపీ వీటిపై ఎలా స్పందిస్తారోనని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ఆస్తి కోసం వేధిస్తున్నారు

'కృషి' వెంకటేశ్వరరావు, వేణుగోపాల్ తల్లిదండ్రుల ఆరోపణ



జయసింహ, బేబీ సరోజిని దంపతులు

విజయవాడ, జనవరి 4(ఆంధ్రజ్యోతి): కృషి కోఆపరేటివ్ బ్యాంక్ కుంభకోణం కేసులో ఉన్న తమ కుమారులు వెంకటేశ్వరరావు, వేణుగోపాల్‌లు ఆస్తుల కోసం తమను వేధిస్తున్నారని వారి తండ్రి కొసరాజు జయసింహ ఆరోపించారు. కృష్ణాజిల్లా పెదపారుపూడి మండలం వెంట్రప్రగడలో తన పేరిట 20 ఎకరాలు, తన భార్య బేబీ సరోజిని పేరిట ఆరెకరాలు ఉందన్నారు. కృషి కోపరేటివ్ బ్యాంక్ మూసివేసినప్పటి నుంచి కోర్టు కేసులు నడుస్తున్నాయన్నారు. ఈ కేసుల్లో ఉన్న తన కొడుకులు వెంకటేశ్వరరావు, వేణుగోపాల్‌లు హైదరాబాద్‌లో నివసిస్తున్నారని, అక్కడ వారికున్న ఆస్తులను ప్రభుత్వం సీజ్ చేసిందన్నారు. గత నెలరోజులుగా కుమారులు ఇద్దరూ కలసి తమను ఆస్తి ఇవ్వకపోతే చంపుతామని బెదిరిస్తున్నారని తెలిపారు. గురువారం సాయంత్రం ఇంటికి వచ్చి తమపై చేయిచేసుకున్నారని, దూషించారని వివరించారు. ఆస్తులకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు, పాస్ పుస్తకాలు, ఈసీ కాపీలను రెండు రోజుల్లో ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించి వెళ్లారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఇంట్లో ఉన్న అద్దాలు కూడా పగలకొట్టారని జయసింహ చెప్పారు. తమ కుమార్తె, అల్లుడిని కూడా హతమారుస్తామని హెచ్చరించారన్నారు. ఈ విషయపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

ఎన్నికల బాండ్లు

ప దేళ్ళలో ఈ దేశంలోని వివిధ రాజకీయపార్టీల ఆదాయం మూడు నుంచి ఆరురెట్లు పెరిగిందని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రాటిక్ రైట్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛంద సంస్థ చెప్పినప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు. ఆర్థిక సంస్కరణల చలువతో పారిశ్రామికవేత్తల, కార్పొరేట్ల ఆస్తులు భారీగా పెరుగుతున్నప్పుడు రాజకీయపార్టీలు కూడా భూరి విరాళాలతో బలపడటం సహజం. గుట్టుచెప్పనక్కరలేని ఆదాయాలతో కాంగ్రెస్, బిజేపీలు పోటాపోటీగా ఎలా పెరుగుతున్నాయో ఏడీఆర్ నివేదిక గతంలో వివరించింది. ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకత కోసం ప్రజలను పరుగులు తీయిస్తున్న మోదీ ప్రభుత్వం పార్టీల రక్షణ కవచాలన్నీ ఒలిచేసి, విరాళాల ప్రక్రియను పారదర్శకంగా మార్చేస్తుందని ప్రజలు ఆశించారు. ఈ విషయంలో ఏదో జరగబోతున్నదన్న భ్రమ కూడా ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ గత బడ్జెట్ ప్రసంగంతో కలిగింది. అప్పుడిచ్చిన హామీ మేరకు ఇప్పుడు ఆయన ప్రకటించిన ఎన్నికల బాండ్ల పథకం మాత్రం పూర్తి భిన్నంగా ఉన్నది. ఇకపై రాజకీయ పార్టీలకు విరాళాల పేరిట నల్లడబ్బు రాజమార్గంలో సమకూరబోతున్నదని ఈ రంగంలో సంస్కరణలను ఆశిస్తున్న సంస్థలు వాపోతున్నాయి.

విరాళాల విషయంలో ప్రధానంగా కావల్సింది పారదర్శకతే. దాతలు ఎవరో, ఏ పార్టీకి ఎంత ఇచ్చారో అందరూ తెలుసుకోగలిగే వీలుంటేనే విరాళాల విధానం పారదర్శకంగా ఉన్నట్టు. ఒక పారిశ్రామిక వేత్త లేదా ఓ కార్పొరేట్ సంస్థ ఏ పార్టీకి ఎంత విరాళం ఇచ్చిందో తెలిస్తే, ప్రభుత్వాలు తీసుకున్న విధాన నిర్ణయాల్లో వారికి ఎలా మేలు చేకూరిందో ప్రజలకు అర్థమవుతుందని కొందరి వాదన. ఇంత ఆశ ప్రజలకు లేకున్నా, వ్యవస్థను సమూలంగా ప్రక్షాళిస్తామని హామీ ఇచ్చిన నాయకులు విరాళాల వివరాలు తమకు మాత్రమే తెలిసే ఏర్పాటు చేసుకొని, ప్రజలకు తెలియనీయకుండా చేయడం విశేషం. ఈ బాండ్ ద్వారా విరాళం అందుకున్న రాజకీయపార్టీకి కూడా దాత ఎవరో అధికారికంగా తెలియదు కాబట్టి సదరు పార్టీ ఎన్నికల సంఘానికి బాండ్ల ద్వారా ఎంత సొమ్ము సమకూరిందో చెబుతుందే కానీ దాతలెవరో చెప్పదు. విరాళం ఇచ్చిన కంపెనీ తన బ్యాలెన్స్ షీట్‌లో ఎంత సొమ్ము వెచ్చించి బాండ్లను కొన్నదో చూపుతుంది తప్ప వాటిని ఏ పార్టీకి ఇచ్చిందో చెప్పదు. 2013 కంపెనీల చట్టం ప్రకారం గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో సదరు కంపెనీ ఆర్జించిన సగటు నికరలాభంలో 7.5శాతం మించి రాజకీయ పార్టీలకు విరాళం ఇవ్వకూడదన్న నియమం ఉండేది. మోదీ ప్రభుత్వం ఆర్థికబిల్లుతో ఆ నియమం ఎత్తేసింది. దీనికితోడు కంపెనీలకు తాము విరాళాలు ఇచ్చిన పార్టీల పేరు చెప్పనక్కరలేని బాధ కూడా తప్పిపోయింది. నగదు కాకుండా కేవలం చెక్కులు, డిమాండ్ డ్రాఫ్టులు, ఎలక్ట్రానిక్ బదలాయింపులతోనే బాండ్లు కొనుగోలు చేయాలన్న నియమం మినహా కుళ్ళును కడిగేసే విప్లవాత్మకమైన చర్యలేవీ జైట్లీ విధానంలో కనిపించడం లేదు.

విరాళాలు ఇవ్వదల్చుకున్న వ్యక్తులు, సంస్థలు, కంపెనీలు ప్రభుత్వం విడుదల చేసే ఈ బాండ్లను బ్యాంకునుంచి కొనుగోలు చేస్తున్నప్పుడు ఆ సొమ్ము పుట్టుపూర్వోత్తరాలు ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. దాత పేరు లేని ఈ బాండ్లను స్వీకరించిన రాజకీయ పార్టీలు పదిహేను రోజుల్లోగా వీటికోసం నిర్దేశించిన ఖాతాలో వాటిని జమచేసుకోవాలి. కేవైసీ (నో యువర్ కస్టమర్) నిబంధనల మేరకే కొనుగోలు జరుగుతుంది కనుక ఎవరు ఎంత విలువ బాండ్లు కొన్నారో బ్యాంకుల వద్ద సమాచారం ఉంటుందన్నది నిజమే. కానీ, ఈ సమాచారమేదీ ఆటోమేటిక్‌గా ఆదాయపు పన్నుశాఖకు చేరదు కనుక ఫలితం ఉండదన్నది విమర్శకుల ఆక్షేపణ.

తమ ఖాతాలనుంచి బాండ్లు కొనుగోలు చేసిన వారి వివరాలు, ఆ బాండ్లు తమ ఖాతాల్లో జమచేసుకున్న పార్టీల వివరాలు బ్యాంకుల్లో విడివిడిగా నిక్షిప్తమై ఉంటాయి. అధికారంలో ఉన్న రాజకీయపార్టీ ఈ వివరాలను తెలుసుకోగలదు కానీ, మిగతా పార్టీలకు ఆ అవకాశం సహజంగానే ఉండదు. కొన్ని ప్రజాపెట్టుబడులున్న కంపెనీలకు తప్ప మిగతా వ్యక్తులకు, సంస్థలకూ ఎలాగూ తమ ఆదాయ వివరాలను బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు. ఈ కారణంగా విరాళాల వివరాలు ప్రభుత్వానికి తప్ప ఎవరికీ తెలియదు. ఇచ్చినదెవరో, పుచ్చుకున్నదెవరో బహిర్గతం కాదు కనుక, నల్లకుబేరులు, నేరస్థులు ఈ బాండ్లను పార్టీలకు ఇచ్చి పరోక్షంగా లబ్ధిపొందవచ్చు. బ్యాంకులనుంచి వివరాలను తవ్వితీసి విపక్షాలకు విరాళాలు ఇచ్చిన వారిని వేధిస్తుందన్న అనుమానం ఉన్నప్పుడు ప్రతిపక్షాలకు సహజంగానే విరాళాలు తగ్గిపోతాయి. వ్యవహారమంతా తెల్లగానే సాగుతుందని జైట్లీ బలంగా నమ్ముతున్నప్పుడు దాతలు, స్వీకర్తల మధ్య చెక్కుల ద్వారా, ఎలక్ట్రానిక్ ప్రకియద్వారా మాత్రమే బదలాయింపు జరగాలన్న ఒక్క నిబంధన పెడితే సరిపోయేది. మధ్యలో బాండ్లను తెచ్చి దాతలు, స్వీకర్తల మధ్య ఓ అడ్డుగోడ కట్టి, ఇచ్చిందెవరో, పుచ్చుకున్నదెవరో తమకు తప్ప మరెవ్వరికీ తెలియకుండా చేయడం ద్వారా జైట్లీ ఏ సాధించారో అర్థం కావడం లేదు.

జనవాక్యం

నష్టపరిహారంలో అలసత్వం వద్దు!

తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు వివిధ ప్రజా అవసరాలకు రైతుల నుంచి సేకరిస్తున్న భూములకు నష్ట పరిహారం ఇవ్వటంలో అంతులేని జాప్యం చేస్తున్నాయి. ఈ విషయంపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. తమ భూములకు చెల్లించవలసిన ధర విషయంలోనూ, చెల్లింపుల విషయంలోనూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ సంవత్సరాల తరబడి తిరగటమే కాకుండా హైకోర్టును ఆశ్రయించటం జరుగుతోంది. న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చినా ప్రభుత్వాలు పాటించకపోవటం సిగ్గుచేటు. తమది రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న పాలకులు ఆచరణలో రైతులకు న్యాయం చేయటం లేదని చెప్పటానికి రాష్ట్ర హైకోర్టు వెలువరించిన తీర్పులే నిదర్శనం! సేకరించగా మిగిలిన భూముల సరిహద్దుల గుర్తింపు, వివరాలను నమోదు చేయటంలో రెవెన్యూ సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తమకు న్యాయంగా రావలసిన పరిహారం కోసం రైతులు న్యాయస్థానం తలుపు తట్టవలసిన స్థితి కల్పించిన పాలకులు సిగ్గుపడాలి. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే పాలకులకు గుణపాఠం తప్పదు!

– గరిమెళ్ళ రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

కరపత్రం

తిరుపతిలో డిఎస్ఓ రాష్ట్ర కౌన్సిల్

రాష్ట్రవ్యాప్తంగా నేడు అన్ని విద్యా స్థాయిల్లో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రాథమిక పాఠశాలలు, హైస్కూళ్లలో మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. రేషనలైజేషన్ పేరుతో పాఠశాలలను పెద్ద ఎత్తున మూసివేసే చర్యలకు ప్రభుత్వం పాల్పడుతున్నది. అత్యధిక శాతం ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, పాలిటెక్నిక్‌లు, ప్రయివేట్ ఇంజనీరింగ్ కాలేజీలలో మౌలిక సదుపాయాలు కరువై విద్యా ప్రమాణాలు రోజురోజుకూ క్షీణించిపోతున్నాయి. సాంఘిక సంక్షేమ హాస్టళ్లు పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యాలుగా ఉన్నాయి. మరోవైపు అన్ని విద్యా స్థాయిల్లో ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల విద్యా వ్యాపారం జోరుగా సాగుతున్నది. ఫీజులు, డొనేషన్లకు హద్దు లేకుండా ఉంది. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థల్లో యాజమాన్యాలు అనుసరిస్తున్న విధానాల మూలంగా విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించినా ఆచరణలో ఆవైపుగా చర్యలు లేవు. తెలుగు జాతి ఆత్మగౌరవం ఘనకీర్తి గురించి ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చే ప్రభుత్వం తన పాలనలో తెలుగు మీడియంలో బోధనను పూర్తిగా ఎత్తివేసే చర్యలకు పాల్పడుతున్నది. డిజిటల్ విద్యా విధానం, రాష్ట్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చటం మొదలగు వాటి గురించి ముఖ్యమంత్రి చెప్పేదంతా కేవలం ప్రచార ఆర్భాటంగానే అనిపిస్తున్నది.

ఈ పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యార్థి వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ (డిఎస్ఓ) స్వతంత్ర, ప్రజాతంత్ర, శాస్త్రీయ విద్యావిధానాన్ని లక్ష్యంగా పెట్టుకుని విద్యా ఉద్యమ నిర్మాణానికి నాలుగు దశాబ్దాలుగా కృషిచేస్తున్నది. ఇందులో భాగంగా తన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జనవరి 6వ తేదీ తిరుపతి పట్టణంలోని యూత్ హాస్టల్ (న్యూ బాలాజీ కాలనీ)లో జరుపుకుంటున్నది.

– కె. రాంబాబు, ప్రధాన కార్యదర్శి, డియస్ఓ

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన మెయిల్:
editpage@andhrajyothy.com

కుల చాణక్యాలు

■ రాజ్‌దీప్ సర్దేశాయి



దీపశిఖ

కు ల రాజకీయాల కథనాలు మన నిచ్చెనమెట్ల సమాజపు అంతర్గత దోషాలను బహిర్గతం చేసి, అత్యంత సులువుగా వివాదాలను సృష్టించగలుగుతాయి. హిమాచల్ ప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రిగా జైరామ్ ఠాకూర్‌ను ఎంపిక చేసినప్పుడు భారతీయ జనతా పార్టీకి చెందిన 11 మంది ముఖ్యమంత్రులలో (ఈశాన్య రాష్ట్రాల వారు మినహా) 9 మంది అగ్రకులాలకు చెందినవారేనని నేను ట్వీట్ చేశాను. ఊహించినట్టుగానే నా ట్వీట్‌పై ఆక్షేపణలు వెల్లువెత్తాయి. కులం లాంటి అంశంపై ట్విటర్‌పై 280 అక్షరాలతో ఒక వాదనను స్పష్టంగా చేయడం అసాధ్యం గనుక నేను ఆ ట్వీట్‌ను తొలగించాను.

జైరామ్ ఠాకూర్ వరుసగా ఐదో పర్యాయం ఎన్నికైన శాసన సభ్యుడు. రైతు అయిన ఠాకూర్ ముఖ్యమంత్రి పదవికి అర్హుడు కావచ్చుగానీ, హిమాచల్‌ప్రదేశ్‌లోని 'ఠాకూర్–వాద్' ఆధిపత్య రాజకీయాల లబ్ధిదారు. ఇటీవలే ఏర్పడిన కొత్త శాసనసభలోని పాలకపక్ష సభ్యులలో సగం మంది జైరామ్ ఠాకూర్ సామాజిక వర్గం వారే. నిజానికి నా ప్రధాన వాదన దృఢమైనది. ఏడు దశాబ్దాల స్వాతంత్ర్యానంతరం కూడా, మరింత 'సమ్మిళిత' రాజకీయాల కోసం ఎంతగా ప్రయత్నిస్తున్నప్పటికీ, మన రాజ్యవ్యవస్థ అగ్రకులాల ఆధిపత్యంలోనే ఉన్నది.

నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయినప్పుడు దేశ పాలనలో ఒక కొత్త అధ్యాయం ప్రారంభమయినట్టుగా భావించడం జరిగింది. అధికార వ్యవస్థలో మౌలిక మార్పులు చోటు చేసుకోగలవని ఎంతో మంది విశ్వసించేవారు. మోదీ ప్రధాని అయ్యేంతవరకు దేశ అత్యున్నత కార్యనిర్వాహక పదవి దాదాపుగా అగ్రకులాల వారి ఆధ్వర్యంలోనే ఉన్నది.

2014 సార్వత్రక ఎన్నికల ప్రచారంలో తన ఓబీసీ అస్తిత్వం గురించి నరేంద్ర మోదీ చాలా చతురంగా సగర్వంగా చెప్పుకున్నారు. కుల అస్తిత్వాలకు అమిత ప్రాధాన్యమున్న ఉత్తర భారతావనిలో అనేక సామాజిక వర్గాలలో మోదీ నాయకత్వ శైలి కొత్త ఆశలకు దారితీసింది. కాంగ్రెస్ నాయకుడు మణి శంకర్ అయ్యర్ మోదీని 'ఛాయ్‌వాలా' అని తిరస్కార పూర్వకంగా అవహసించడం మోదీకే ఎనలేని మేలు చేసింది. అట్టడుగుస్థాయి సామాజిక వర్గం, అత్యంత అల్పాదాయ కుటుంబ నేపథ్యం నుంచి ప్రభవించిన అగ్రవర్ణ కులీన శ్రేణులను సవాల్ చేస్తున్న సమర్థ నాయకుడుగా ప్రజల మనస్సుల్లో మోదీ స్థానం సంపాదించుకున్నారు.

సరే, మోదీ అధికారంలోకి వచ్చి సంవత్సరాలకు పైగా గడిచిపోయింది. అయినా ఇప్పటికీ ఆ కులీన వర్గాలే అధికార వ్యవస్థలోని ప్రాబల్య స్థానాలలో ఉన్నాయి. కేంద్ర కేబినెట్‌లోని సీనియర్ మంత్రులను చూడండి. ఉదాహరణకు జాతీయ భద్రతా వ్యవహారాలపై కేబినెట్ కమిటీ సభ్యులందరూ బ్రాహ్మణులు లేదా ఠాకూర్లు. ప్రభుత్వ యంత్రాంగంలోని అధికారులందరూ అగ్రకులాలకు చెందినవారే ఉన్నారు. ఇక ప్రధాన ప్రతిపక్షానికి నాయకత్వం వహిస్తుంది జందెం ధరిస్తున్న ఒక హిందువు అని, గుజరాత్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌వారు మరీమరీ ఘోషించారు. బహుశా నెహ్రూ–గాంధీలు 'అగ్రకుల' హిందువులు కారని సూచించడానికి ఎవరైనా సాహసిస్తారేమోనని కాంగ్రెస్ నాయకులు భావించారు కాబోలు!

అవును, భారత రాష్ట్రపతి ఒక దళితుడు. అయితే రాష్ట్రపతిగా రామనాథ్ కోవింద్ నియామకం ఒక రాజకీయ లాంఛనం మాత్రమే. రాష్ట్రపతి భవన్‌లో ఆయన పదవీ కాలం మరింతగా దళితుల సాధికారతకు దారితీసే అవకాశం లేదు. ప్రతిభాపాటిల్ రాష్ట్రపతిగా ఉన్నంత మాత్రాన మహిళాభ్యుదయానికి విశేష స్థాయిలో జరిగిన దోహదమేముంది? నిజమేమిటంటే భారత రాజకీయాల 'బహుజనీకరణ' అనేక చిక్కులతో కూడుకున్న ఒక ప్రయోగంగా జరిగింది. ఇప్పుడు దానిని భిన్న రంగాలలో సవాల్‌చేయడం జరుగుతోంది. తమిళనాడులో ద్రవిడ పార్టీల ఉత్థానం, మహారాష్ట్రలో దళితులు–బహుజనులలో చైతన్యం వెల్లివిరియడానికి ముందు ఆ రెండు రాష్ట్రాలలో ఒక మహత్తర సాంఘిక సంస్కరణల విప్లవం చోటు చేసుకున్నది. ఆ విప్లవం ఫలితంగానే సాపేక్షంగా రాజకీయ అధికార బదిలీ సామరస్య పూర్వకంగా జరిగింది. దక్షిణ, పశ్చిమ భారత రాష్ట్రాలకు భిన్నంగా ఉత్తర భారతావనిలో 1980వ దశకం తుది నాళ్ళలో చోటుచేసుకున్న మండల్ విప్లవం చట్టసభలలో దళితులు, ఓబీసీలకు మరింత ప్రాతినిధ్యం లభించడానికి దోహదం చేసింది. అయితే ఆ మార్పుకు అగ్రకులాల నుంచి తీవ్ర ప్రతిఘటన కూడా ఎదురయిందన్న వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. గత దశాబ్దంలో పార్లమెంటులో ఓబీసీల (ఇతర వెనుకబడిన వర్గాలు) ప్రాతినిధ్యం మండల్ విప్లవపూర్వపు స్థాయికి పడిపోయిందని గణాంకాలు విశదం చేస్తున్నాయి. ఓబీసీల ప్రాతినిధ్యం ఇంచుమించు ఇరవై శాతానికి తగ్గిపోగా అదే కాలంలో అగ్రకులాల వారి ప్రాతినిధ్యం 44 శాతానికి పెరిగింది.



> దళితులు, బహుజనుల ప్రయోజనాలకు హాని కలిగించకుండా పాటీదార్లు, మరాఠాలు, జాట్లు మొదలైన శక్తిమంతమైన సామాజిక వర్గాలతో సర్దుబాటు చేసుకొని ఆ కులాలను తమకు అనుకూలంగా ఉంచుకోవడమనేది ఇప్పుడు ఏ ప్రధాన రాజకీయ శక్తికైనా ఒక పెద్ద సవాల్ గా ఉన్నది. ఈ సవాల్‌ను సమర్థంగా ఎదుర్కోవడమే మండల్ అనంతర రాజకీయాల భవిష్యత్తును నిర్ణయాత్మకంగా రూపొందిస్తుందని చెప్పవచ్చు.

గత ఏడాది ఉత్తరప్రదేశ్ శాసనసభా ఎన్నికలలో సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీల పట్ల సంకుచిత కుల విధేయతలు భారతీయ జనతా పార్టీ హిందూత్వ ఉధృతిలో కొట్టుకుపోయిన తీరు దేశరాజకీయాల భావి దిశను సూచిస్తుంది. యాదవేతర ఓబీసీలు, జాతవేతర దళితుల మద్దతును కోరి, సాధించుకున్న తరువాత కూడా ఉత్తర ప్రదేశ్ కొత్త ప్రభుత్వానికి సారథ్యం వహించేందుకు హిందూత్వ చిహ్నంగా ఒక అగ్రకుల ఠాకూర్‌నే బీజేపీ ఎంపిక చేసుకున్నది. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ యాదవ్‌లు, బీఎస్‌పీ మాయావతి; బిహార్‌లో లాలూప్రసాద్ యాదవ్, ఆయన తనయులు అవినీతిపరులుగా సొంత సంపదలను పెంచుకున్నవారుగా ముద్రపడ్డారు. వారి పార్టీలు ఫ్యామిలీరాజ్ పార్టీలుగా అప్రతిష్ఠ పాలయ్యాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర అసంతృప్తితో ఉన్న మండల్ విప్లవ సైనికులతో–వీరిలో చాలామంది అట్టడుగు స్థాయి సామాజిక కులాలు, ఆర్థికంగా పేద వర్గాలకు చెందినవారే–ఒక సంకర వర్గ, సంకర కుల సంకీర్ణాన్ని సృష్టించేందుకై బీజేపీ వారిని విశాల హిందూ మత ఛత్రం కింద సమీకరించింది. కాంగ్రెస్ పార్టీ కూడా కొత్త తరం దళిత్–బహుజన్ నాయకులను కలుపుకొని బీజేపీకి దీటుగా ఒక ప్రత్యర్థి రాజకీయ కూటమిని నిర్మించడానికి ప్రయత్నిస్తోంది. గుజరాత్‌లో జిగ్నేష్ మేవానీ లాంటి యువ దళిత నాయకుడితో పొత్తు మంచి ఫలితాలివ్వడంతో తన ప్రయత్నాల పట్ల కాంగ్రెస్ నిండు ఆశాభావంతో ఉన్నది. కర్ణాటకలో ఇప్పటికే వెనుకబడిన కులానికి చెందిన పాలనాదక్షుడు సిద్దరామయ్య నేతృత్వంలో శాసనసభ ఎన్నికలలో పోరాడడానికి కాంగ్రెస్ సంసిద్ధంగా ఉన్నది.

అయితే సంకీర్ణానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాన పార్టీ ప్రయోజనాలు, మిగతా భాగస్వామ్య పక్షాల ప్రయోజనాలతో ఘర్షిస్తున్న కారణంగా ఈ కొత్త పొత్తులు ఎటువంటి సమస్యలు లేకుండా కొనసాగుతాయని చెప్పడానికి వీలులేదు. కొద్ది రోజుల క్రితం మహారాష్ట్రలో దళితులు తమ పూర్వీకులు ఒక యుద్ధంలో పీష్వాల సైన్యంపై సాధించిన విజయం 200వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. ఆ సందర్భంగా బ్రాహ్మణవాద శక్తులకు, దళితులకు మధ్య జరిగిన ఘర్షణలు పాత వైషమ్యాలు సరికొత్త రీతుల్లో ఎలా వ్యక్తమవుతాయో స్పష్టం చేశాయి (ఇది 1818లో జరిగిన భీమా–కోరేగావ్ యుద్ధానికి ప్రస్తావన. ఆ యుద్ధంలో పీష్వా సైన్యంపై, బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ సైన్యంలో ఉన్న మహర్ సైనిక దళం విజయం సాధించింది. అగ్రవర్ణాల వారి ఆధిపత్యాన్ని అధిగమించడంలో తమ ఈ విజయం ఒక కీలక సంఘటన అని దళితులు భావిస్తున్నారు). మహారాష్ట్రలో ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న దేవేంద్ర ఫడ్నవీస్ బ్రాహ్మణ కులస్థుడు కావడం కూడా దళితులు మరింతగా రెచ్చిపోవడానికి కారణమయింది. బీమా–కోరేగావ్ గ్రామంలో విజయోత్సవం జరుపుకొంటున్న దళితులపై జరిగిన దాడికి బాధ్యులయిన వారిపై అగ్రవర్ణ పక్షపాతం కారణంగా రాజ్యవ్యవస్థ చర్యలు తీసుకోలేదని దళిత నిరసనకారులు విశ్వసిస్తున్నారు (నిజానికి ఈ ఘర్షణలు మరాఠాలు, దళితుల మధ్య మాత్రమే చోటుచేసుకున్నాయి. స్థానికంగా ఉన్న కొన్ని సంఘ వ్యతిరేక శక్తుల ప్రమేయం కూడా ఉన్నది. ఈ వాస్తవాలను నొక్కిచెప్పవలసి అవసరం ఎంతైనా ఉన్నది).

అంతేగాక గ్రామీణ ప్రాంతాలలో అంతకంతకూ అధికమవుతోన్న ప్రజల దురవస్థలు, ఆర్థిక అసమానతల ఫలితంగా సంప్రదాయ భూస్వామ్య వర్గాలలోని పలుకుబడి గల వ్యవసాయక కులాల వారి నిరసన ఉద్యమాలు కూడా ఉధృతమవుతున్నాయి. ఇటీవలే ముగిసిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇరవైమూడేళ్ళ హార్దిక్ పటేల్ నేతృత్వంలో పాటీదార్ కులస్థులలో ఒక కొత్త నాయకత్వం ప్రభవించింది. విద్యా ఉద్యోగాలలో పటేల్ కులస్థులకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఆ యువ నాయకుల డిమాండ్ ఆ కులస్థులను విశేషంగా ఆకట్టుకొంది. గుజరాత్ ఎన్నికల ఫలితాలను గణనీయంగా ప్రభావితం చేసింది. పాటీదార్ల వలే మహారాష్ట్రలో మరాఠాలు, హర్యానాలో జాట్లు కూడా రిజర్వేషన్లలో తమకూ సముచిత వాటా ఇవ్వాలన్న డిమాండ్‌తో వీధుల కెక్కుతున్నారు. దళితులు, బహుజనుల ప్రయోజనాలకు హాని కలిగించకుండా ఆ శక్తిమంతమైన సామాజిక వర్గాలతో సర్దుబాటు చేసుకొని వాటిని తమకు అనుకూలంగా ఉంచుకోవడమనేది ఇప్పుడు ఏ ప్రధాన రాజకీయ శక్తికైనా ఒక పెద్ద సవాల్‌గా ఉన్నది. ఈ సవాల్‌ను సమర్థంగా ఎదుర్కోవడమే మండల్ అనంతర రాజకీయాల భవిష్యత్తును నిర్ణయాత్మకంగా రూపొందిస్తుందని చెప్పవచ్చు. ఆ భవిష్యత్తు ఆగమించేంతవరకు ఎడతెగని మార్పులు సంభవిస్తూనేవుంటాయి. ఆ మార్పులు ఘర్షణలతో మిళితమై ఉంటాయనే సత్యాన్ని మనం విస్మరించకూడదు. మరి ఈ మధ్యంతర కాలంలో రాజకీయ అధికారానికై జరిగే పోరాటాలలో కులం ఒక కీలక పాత్ర పోషించడమనేది కొనసాగుతూనే ఉంటుంది.

తాజా కలం: రాజకీయాలలో కుల సంబంధిత గణాంకాలు చికాకు కలిగిస్తున్నాయా? వార్తా పత్రికలలో వివాహ ప్రకటనల పేజీలపై చూపు సారించండి. మన వ్యవస్థలోని సామాజిక అభిమాన దురభిమానాలకు ఆ కల్యాణ వేదికలు అద్దం పట్టడం లేదా? సరే, మా పాత్రికేయుల విషయానికి వస్తాను. తమ వృత్తి ప్రపంచపు అంతర్గత సామాజిక ఆవరణాన్ని పాత్రికేయులు నిష్పాక్షికంగా పరిశీలించవల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆ నిష్పాక్షికత అనివార్యంగా ఒక ఇబ్బందికరమైన ప్రశ్నను వేస్తుందనడంలో సందేహం లేదు. భారతీయ మీడియా వార్తా విభాగాలలో ఎంతమంది దళిత్, ఓబీసీ, ఆదివాసీ ఎడిటర్లు ఉన్నారు? అనేదే ఆ ప్రశ్న.

(వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్)

బౌద్ధ ప్రదీప కడప

క డప జిల్లాలో వేల సంవత్సరాల పాటు బౌద్ధం వైభవంగా విరాజిల్లింది. అనంతపురం జిల్లాలోని ఎర్రగుడిలోనూ, కర్నూలు జిల్లా పత్తికొండ తాలూకా లోని రాజుల మందగిరిలోనూ దొరికిన క్రీస్తు పూర్వం 274–236 కాలం నాటి అశోక చక్రవర్తి వేయించిన శాసనాల ద్వారా కడప జిల్లా చరిత్ర బోధపడుతుంది. "చులియ" దేశపు రాజధానికి ఆగ్నేయ దిశలో అశోక చక్రవర్తిచే నిర్మించబడిన బౌద్ధ స్థూపం వున్నట్లు చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ పేర్కొన్నాడు. ఈ స్థూపమే కడప జిల్లా ఆడపూరు (నందలూరు) లో వున్న బౌద్ధ స్థూపంగా గుర్తించబడినది.

క్రీస్తు శకం 7లో హ్యూన్ త్సాంగ్ తన భారతదేశ పర్యటనలో భాగంగా దక్షిణ భారతదేశానికి విచ్చేసినపుడు, రేనాటి చోళుల రాజ్యం నుంచి కాంచీ పట్టణానికి వెళ్తూ, బౌద్ధ సంఘారామాలను గుర్తించారు. రాజధాని నగరానికి ఆగ్నేయ దిశలో అశోక చక్రవర్తి ఈ బౌద్ధ స్థూపం నిర్మించినట్లు ఆ చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ విశదీకరించారు. కడప జిల్లా ఆడపూరు (నందలూరు) సమీపంలోని బహుదా నదీతీరంలో కొండ మీద వున్న ఆ బౌద్ధ స్థూపాలను 1913లో గుర్తించారు.

1963లో తిరుమల తిరుపతి దేవస్థానం వారు కొంతమేర తవ్వకాలు చేపట్టినారు. తర్వాత పురావస్తుశాఖవారు 1978–1980 మధ్యకాలంలో తవ్వకాలు జరిపించారు. ఈ తవ్వకాలలో 20 ఎకరాల స్థలంలో రాయలసీమలోనే ఎక్కడా లేని రీతిలో అపురూపమైన స్థూపం బయల్పడినది. పురావస్తుశాఖ తవ్వకాల ఫలితంగా వెలుగులోకి వచ్చిన కట్టడాలలో చైత్య గృహం, రాళ్లతో నిర్మించబడి సున్నపు పూత కల్గివున్న అనేక వలయాకార స్థూపాలు, సోపానాలు, బుద్ధ పాదం, శాతవాహనులకు సంబంధించిన సుమారు 1600 సీసపు నాణేలు, మృణ్మయ శకలాలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. బుద్ధ పాదంపై బ్రహ్మీ శాసనం రాయబడివున్నది.

> కడప జిల్లాలో నందలూరు, పాటిగడ్డ, పుష్పగిరి, పెద్దముడియం, నేలమాళిగలోని బౌద్ధ స్థూపాలు– బుద్ధుడి మధుర జ్ఞాపకాలు, భావితరాలకు నిత్య స్ఫూర్తి దీపికలు. కడప జిల్లాను కూడా 'బౌద్ధ పర్యాటకం'లో భాగం చేసి, ఇక్కడి బౌద్ధ ప్రదేశాలను అభివృద్ధి చేయవలసిందిగా జిల్లా ప్రజలు, పర్యాటక ప్రియులు, బౌద్ధ విశ్వాసులు కోరుతున్నారు.

భారత దేశంలో బౌద్ధులు రెండు రకాల స్థూపాలు నిర్మించారు. ఒకటి 'శారీరక స్థూపాలు', రెండోవి 'ఉద్దేశిక స్థూపాలు'. గౌతమ బుద్ధుడి మహానిర్యాణం తర్వాత ఆయన శారీరక అవశేషాలపై నిర్మించి ఆవిష్కరించబడినవే 'శారీరక స్థూపాలు'. కృష్ణా జిల్లా ఘంటసాలలోనూ, తెలుగు వారికి గర్వకారణమైన అమరావతిలోనూ 'శారీరక స్థూపాలు' ఉన్నాయి. ఇక ప్రత్యేక సందర్భాలలో నిర్మించబడిన స్థూపాలు 'ఉద్దేశిక స్థూపాలు'. నందలూరులోనివి ఉద్దేశిక స్థూపాలు కావడం కడప జిల్లాకు గర్వకారణం.

కడప జిల్లాలో బౌద్ధ సూచక గ్రామాలుగా ఆడపూరు, బూదవాడ, బౌద్ధ సూచక వ్యక్తి నామ గ్రామాలుగా బొజ్జాయిపల్లి వున్నాయి. నందలూరు గుట్టపై బయల్పడిన మహాచైత్యం 156 అడుగుల చుట్టుకొలత కల్గి వుండి, 8 అడుగుల ఎత్తు కలిగి, చుట్టూ ప్రదక్షిణా పదం కల్గివున్నది. దీనికి ఒక ప్రక్కన వరుసగా 15 ఉద్దేశిక స్థూపాలున్నాయి. 247 అడుగుల గజపృష్ఠాకార చైత్యము నిర్మించబడింది. స్థూపాలకు సున్నపు గారతో పూత పూయడమైనది. పర్వతంలో వాలుతలంలో తొలిచిన 5 అడుగుల వెడల్పు, 7 అడుగుల ఎత్తు కల్గివున్న నాలుగు గుహ చైత్యాలు వున్నాయి. గుట్టకు దక్షిణం వైపున ప్రవహిస్తున్న చెయ్యేరు నదిలో స్నానించి, స్థూపం వద్ద ధ్యానమాచరించి, గ్రంథ పఠనం కావించి, గుహలలో బౌద్ధులు జీవనం చేసేవారు.

ఆంధ్రప్రదేశ్ లోనే ప్రధాన ఉద్దేశిక స్థూపాలున్న ఈ బౌద్ధారామాల ప్రాధాన్యతను బట్టి, తవ్వకాలలో బయల్పడిన సామాగ్రి, కట్టడాలు మొదలగు వాటిని బట్టి థేరవాద బౌద్ధానికి చెందిన నందలూరు బౌద్ధ క్షేత్రం క్రీస్తు పూర్వం 3 నుండి క్రీస్తు శకం 11 శతాబ్ది వరకు బహుదా నది సాక్షిగా బ్రహ్మాండంగా వర్ధిల్లిన అపురూపమైన బౌద్ధ క్షేత్రం అని తెలుస్తుంది. చెయ్యేరు ఒడ్డున వున్న నందలూరు మాత్రమే కాక, పెన్నా నదీతీరాన పుష్పగిరి లోనూ, కుందూ చెంతనవున్న పెద్దముడియంలోనూ, ఖాజీపేట మండలంలోని కొండపైన నేలమాళిగలోనూ బౌద్ధ ప్రదీప అవశేష విశేషాలున్నాయి. రాజంపేట మండలంలోని తాళ్ళపాకలోని పాటిగడ్డలో కూడా బౌద్ధ ప్రాభవ అంశాలున్నాయి.

రుద్రమదేవి సామంతుడైన అంబదేవుడు పాలించిన ఆనాటి వల్లభాపురమనే ఈనాటి వల్లూరు మండలంలోని ఆదినిమ్మాయపల్లి పంచాయతీలోని వేల సంవత్సరాల ఆధ్యాత్మిక సిరి అయిన పుష్పగిరిలో క్రీస్తు శకం 1వ శతాబ్ది నాటి బౌద్ధ స్థూపం వెలుగులోకి వచ్చింది. ఇది ఐదు కోణాలతో పంచాకృతిలో, నక్షత్రాకారంలోని వేదికపై నిర్మించబడింది. ఈ ఐదు కోణాలు బహుశా 'పంచశీల'కు ప్రతీక కావచ్చు. ఇలా కోణాకృతిలో నిర్మించబడిన నిర్మాణాలు కాలగమనాన్ని గణించే సాధనాలుగా ఉపయోగపడివుంటాయి. నెలలను, చంద్ర గమనాన్ని, ఉత్తరాయణాన్ని, దక్షిణాయణాన్ని లెక్కించే సాధనాలు అలనాటి బౌద్ధ పండితులు రూపొందించి వుంటారు. బౌద్ధుల కాలమాన గణన ఘనమైనది, ప్రశంసనీయమైనది. బౌద్ధుల భవ్యమైన ధార్మిక సంపదతో పాటు విశిష్ట వైజ్ఞానిక విస్తృతికి ఈ కాలమాన గణన సాధన సంపత్తి పెన్నేటి సాక్షిగా పరమోన్నతమైనది.

క్రీస్తు శకం 1905–1906 లో జమ్మలమడుగుకు దగ్గరలోని పెద్దముడియంలో పురావస్తుశాఖవారు తవ్విన తవ్వకాలలో క్రీస్తు శకం 1 లేదా 2వ శతాబ్దాలకు చెందిన బౌద్ధ స్థూపం బయల్పడినది. స్థూపం వద్ద మట్టి పాత్రలు, శాతవాహనుల సీసపు నాణేలు, మట్టి బొమ్మలు, పూసలు లభించగా చెన్నై లోని ప్రభుత్వ ప్రదర్శనశాలకు తరలించారు. ఇప్పటికీ పెద్దముడియం గ్రామంలో దక్షిణం వైపున అర్ధ కిలోమీటర్ పరిధిలో శిథిలమైన స్థూపాలు కుందూ నది సాక్షిగా సాక్షాత్కరమిస్తాయి. కడప కర్నూలు ప్రధాన రహదారిపై వున్న ఖాజీపేట మండలంలోని కొండపైన వెలసిన శ్రీ నాగనాదేశ్వర కోనకు కుడివైపున వున్న నేలమాళిగ క్రీస్తు శకం 2, 3 శతాబ్దాల పురాతత్వ వారసత్వ గీతిక. ఈ ప్రాంతంలో శాతవాహనుల కాలంలో బుద్ధుడి త్రిశరణాలు, పంచశీల, భిక్షువుల పఠన ఘోషతో కొండలు, గుట్టలు ప్రతిధ్వనించాయి. బౌద్ధుల విహారాలు, బౌద్ధ ఉద్దేశిక స్థూపాలు, ఏకాంత ధ్యానానికి నెలవైన నేలమాళిగ నిర్మాణాల శిథిలాలు వున్నాయి ఇక్కడ. నేలమాళిగ వద్ద శిథిలావస్థలో వున్న బుద్ధ భగవానుడి పాదాలు చాలా పెద్దవి. ఇంతవరకు బయల్పడిన పాదాలలో ఇవే చాలా పెద్దవిగా వున్న గౌతముడి పాదాలు. కడప జిల్లాలో నందలూరు, పాటిగడ్డ, పుష్పగిరి, పెద్దముడియం, నేలమాళిగలోని బౌద్ధ స్థూపాలు బుద్ధుడి మధుర జ్ఞాపకాలు, భావితరాలకు నిత్య స్ఫూర్తి దీపికలు. కడప జిల్లాను కూడా 'బౌద్ధ పర్యాటకం'లో భాగం చేసి, ఇక్కడి బౌద్ధ ప్రదేశాలను అభివృద్ధి చేయవలసిందిగా జిల్లా ప్రజలు, పర్యాటక ప్రియులు, బౌద్ధ విశ్వాసులు కోరుతున్నారు.

■ మొగిలిచెండు సురేశ్

నాలెడ్జ్ హబ్‌గా నవ్యాంధ్ర

మ హాత్మగాంధీ చెప్పినట్లు సామాజిక, ఆర్థిక మార్పులకు ప్రాథమిక సాధనమైన విద్య మాత్రమే దేశప్రగతిని నిర్దేశించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తోంది. ప్రపంచ ప్రమాణాలతో విద్యను విద్యార్థులకు అందించాలనేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారి సంకల్పం. రాష్ట్రాన్ని నాలెడ్జ్ స్టేట్‌గా, ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

ప్రభుత్వ విద్యా వ్యవస్థను కార్పోరేటుకు దీటుగా తీర్చిదిద్ది ప్రపంచస్థాయి విద్యాసంస్థలను నెలకొల్పుతోంది. రాష్ట్రంలో ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు పలు అంతర్జాతీయ సంస్థలు, యూనివర్సిటీలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఇప్పటికే రాజధాని అమరావతిలో వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్) ప్రారంభమైంది. రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలకు సహకరించేందుకు కామన్‌వెల్త్ ఆఫ్ పెన్సిల్వేనియా ముందుకొచ్చింది. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో మెగా విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసేందుకు 'పెన్సిల్వేనియా స్టేట్ సిస్టమ్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్' సంసిద్ధత వ్యక్తం చేసింది. ఏపీ ప్రభుత్వం, సింగపూర్ యూనివర్సిటీ మధ్య కూడా ఒప్పందం జరిగింది. 'గీతం ఫిన్‌టెక్ అకాడమీ', 'సింగపూర్ నీ ఆన్ పాలిటెక్నిక్' విద్యాలయంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రంలో మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటులో భాగస్వామి అయ్యేందుకు ఆస్ట్రేలియన్ కాన్సులేట్ సంసిద్ధత వ్యక్తం చేసింది. విశ్వవిద్యాలయాలకు ర్యాంకులు ఇచ్చే క్యూఎస్ సంస్థ ఏపీలోని శ్రీ వేంకటేశ్వర, ఏయూ, జేఎన్‌టీయూ, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలకు ర్యాంకులు ఇచ్చింది.

నవ్యాంధ్ర ప్రదేశ్‌లో వంద శాతం అక్షరాస్యత సాధించే లక్ష్యంతో చేపట్టిన 'బడి పిలుస్తోంది', 'మన ఊరు మన బడి, అమ్మఒడి' కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తోంది. జిల్లా పరిషత్ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా ప్రభుత్వం తీర్చిదిద్దుతోంది. అన్ని కెజిబివిలలో ఇంగ్లీష్ మీడియంను, పరీక్షా విధానంలో నిరంతర సమగ్ర మూల్యాంకన విధానాన్ని ప్రవేశపెట్టారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్‌లలో అన్ని సబ్జెక్టులకు ఒకే టీచర్ బోధనా విధానాన్ని రద్దు చేసి ప్రతి సబ్జెక్టుకు ఒక స్పెషల్ టీచర్ విధానాన్ని అమలులోకి తెచ్చాం. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా కాన్సెప్ట్ స్కూల్స్‌గా తీర్చిదిద్దేందుకు ఇషా ఫౌండేషన్, జైపాల్ అండ్ ప్రథమ్ సంస్థల భాగస్వామ్యంతో ఎడ్యుకేషన్ ప్రాజెక్టు చేపట్టాం. పదో తరగతిలో 4,217 పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాం. జీరో శాతం వచ్చిన పాఠశాల ఒక్కటి కూడా లేకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం.

విద్యార్థులు సాంకేతికంగా ముందంజలో ఉండాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 7500 పాఠశాలల్లో ఫైబర్ గ్రిడ్ ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఇప్పటికే 204 ఉన్నత పాఠశాలల్లో ఫైబర్ గ్రిడ్ ఏర్పాటుచేశాం. 5 వేల పాఠశాలల్లో డిజిటల్ వర్చువల్ క్లాస్ రూములను ప్రవేశపెట్టడం కోసం 2017–18 బడ్జెట్‌లో 80 కోట్లు కేటాయించడం జరిగింది. విద్యార్థుల సమాచారాన్ని ఆధార్‌తో అనుసంధానం చేశాం. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి 8,926 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగింది. త్వరలో 870 స్పెషల్ ఎడ్యుకేటర్స్ పోస్టులను భర్తీ చేయనున్నాం.

అందుబాటులో ఉన్న అవకాశాలను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవడానికి ఏకోపాధ్యాయ పాఠశాలలను తగ్గించాం. విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలలను గుర్తించి, 2009 విద్యా హక్కు చట్టానికి అనుగుణంగా, నిబంధనలకు లోబడి ప్రాథమిక పాఠశాలలను క్రమబద్ధీకరించాం. 3,886 మోడల్ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేశాం. 80, అంతకంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న మోడల్ ప్రాథమిక పాఠశాలలకు అయిదుగురు అంతకంటే ఎక్కువమంది ఉపాధ్యాయులను సమకూర్చాం. మోడల్ పాఠశాలల్లో విద్యార్థులు నాణ్యమైన ఆంగ్ల భాష నేర్చుకోవడానికి అవకాశాలు మెరుగుపరిచాం. ప్రతి పాఠశాలలో ఒక ఆంగ్ల ఉపాధ్యాయుడిని గుర్తించి, వారికి శిక్షణ ఇప్పించాం. 3, 5, 8 తరగతులకు చెందిన 11,11,338 మంది విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్‌తోపాటు మాథ్స్ సబ్జెక్ట్‌లో వారు నేర్చుకునే స్థాయిలని అంచనా వేశాం. ఈ మదింపుచేసిన సమాచారం ఆధారంగా ఆయా తరగతుల్లో వెనుకబడిన విద్యార్థుల కోసం బోధనా పద్ధతుల్లో మార్పులు తీసుకువచ్చాం. నాణ్యమైన విద్యని అందించడం కోసం పాఠశాల టెక్స్ట్ పుస్తకాల్లోని పాఠ్యాంశాలలో మార్పులు చేశాం. వెనుకబడిన పాఠశాలల్లోని విద్యార్థుల గ్రహణ శక్తిని మెరుగుపరచడం కోసం జైపాల్, ప్రథామ్, ఇషా ఫౌండేషన్‌ల భాగస్వామ్యంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపటం. విద్యార్థుల వ్యక్తిగత వికాసాన్ని పెంపొందించేందుకు ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేశాం. 'అమ్మకు వందనం' కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందిస్తూ, మాతృత్వపు విలువలు చాటి చెప్పేలా బోధనలను తప్పనిసరి చేశాం. వసంతోత్సవం పేరుతో పాఠశాలల వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నాం.



> ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక విద్యను అందరికీ అందుబాటులో ఉంచుతూ, 2019 నాటికి నూరుశాతం అక్ష్యరాస్యత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్‌హబ్‌గా మారుతుందనడంలో ఏ సందేహం లేదు.

విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతిభ అవార్డులను ప్రభుత్వం ఇస్తోంది. నిబంధనల్లో మార్పులుచేసి అవార్డుల సంఖ్యను పెంచాం. అవార్డు ద్వారా లభించే స్కాలర్ షిప్‌ను కూడా రెట్టింపు చేసి, గతంలో ఇచ్చే పది వేల రూపాయలను 20వేలకు పెంచాం.

ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందించే సదుద్దేశంతో నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నాం. 47,704 పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 39,01,329 మంది విద్యార్థులు ఈ పథకం పరిధిలోకి వస్తారు. ఈ పథకం కింద 1432 మంది రిసోర్స్ పర్సన్స్, 45,800 మంది వంట ఏజంట్లు, వంట వారు, సహాయకులకు శిక్షణ ఇచ్చాం. స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ కార్పోరేట్ సంస్థల సహకారంతో 49,293 మరుగుదొడ్లు నిర్మించడం లేక మరమ్మతులు చేయడం జరిగింది. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు, విద్యార్థినులకు వేరువేరుగా మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకువచ్చాం. 46,138 పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణను స్వయం సహాయక సభ్యుల (31,138)కు అప్పగించాం. పాఠశాల నర్సరీ కార్యక్రమాన్ని కూడా 15,474 మంది సభ్యులకు అప్పగించాం. గ్రామీణ ఉపాధి హామీ పథకం, పాఠశాల విద్యా శాఖల సమన్వయంతో బయోఫెన్సింగ్ అవకాశమున్న 23వేల పాఠశాలలను గుర్తించాం.

ప్రభుత్వ పాఠశాలల్లో 9వ తరగతి చదివే బాలికలకు 79.50 కోట్లను కేటాయించి 1.89 లక్షల సైకిళ్లను పంపిణీ చేశాం. 163 మోడల్ స్కూళ్లలో నూతన బాలికల వసతి గృహాలను నిర్మించాం. 31,51,968 మంది విద్యార్థులకు రెండేసి జతల స్కూల్ యూనిఫార్మ్ సమకూర్చాం. 93,153 మంది విద్యార్థులకు కావలసిన ప్రత్యేక అవసరాలను గుర్తించి, వాటిని సమకూర్చాం. ప్రభుత్వం సహాయం పొందే 2033 పాఠశాలల్లో 1,75,147 మంది విద్యార్థులకు మొదటిసారిగా రెండు జతల చొప్పున స్కూల్ యూనిఫారాలు సమకూర్చాం.

ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక విద్యను ప్రభుత్వం అందరికీ అందుబాటులో ఉంచుతోంది. 2019నాటికి నూటికి నూరుశాతం అక్ష్యరాస్యత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఈ నేపథ్యంలో భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్ హబ్‌గా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

■ గంటా శ్రీనివాసరావు

మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి

మంగళగిరి రూరల్: గుంటూరు జిల్లా చినకా కాని ఎన్‌ఆర్‌ఐ వైద్య కళాశాల ప్రాంగణంలో అశ్వమేథ గాయత్రి మహాయజ్ఞం శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది.

దోమే కదా అని అశ్రద్ధ చేయొద్దు

- మన స్వచ్ఛతకు సవాల్ విసురుతున్నాయ్
- వచ్చే సీజన్‌కు డెంగీ కేసుల్లేని రాష్ట్రంగా ఏపీ: లోకేశ్

తెనాలి, జనవరి 4: 'చిన్న దోమే కదా అని తేలికగా తీసి పారేయకండి. మన స్వచ్ఛతకు అవే సవాల్ విసురుతున్నాయి. మనల్ని ఆసుపత్రుల పాలు చేస్తున్నాయి. చివరకు ప్రాణాలు కూడా తీస్తున్నాయి. అటువంటి దోమలను నిర్మూలించాల్సిన పని మనపై ఉంది. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలి' అని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా కొల్లిపర మండలం అత్తోట గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభలో లోకేశ్ మాట్లాడారు. గ్రామాలు అభివృద్ధి, స్వచ్ఛతను సాధిస్తే.. రాష్ట్రం అభివృద్ధి చెందినట్లేనన్నారు. పారిశుధ్యం ప్రధాన సమస్యగా ఉందని, స్వచ్ఛత సాధనలో ఇదే కీలకమని, అందుకే ప్రతి గ్రామానికి టెన్ స్టార్ రేటింగ్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. రానున్న సీజన్‌లో రాష్ట్రంలో డెంగీ, గన్యా కేసులు తలెత్తకుండా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ ఏడాదిలోగా మారుమూల పల్లెల్లోనూ ప్రతి ఇంటికీ కుళాయి నీటిని అందిస్తామని చెప్పారు. డ్వాక్రా మహిళలకు త్వరలోనే రూ.4వేల చొప్పున నిధులను వారి ఖాతాలకు జమ చేస్తామని చెప్పారు. ఏపీ ఫైబర్ నెట్ సేవలు అతితక్కువ రోజుల్లోనే మారుమూల గ్రామాలకు అందుతున్నాయన్నారు. మంత్రులు నక్కా ఆనందబాబు, ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



ఏపీ ఫైబర్‌నెట్ బాక్సులను అందిస్తున్న మంత్రి లోకేశ్

నాకంటే నాన్నే స్పీడు

ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు జనం అభిప్రాయాలు తెలుసుకునేందుకు 1100 నంబర్‌తో ఒక కాల్ సెంటర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటుచేసి రాష్ట్ర ప్రజల చేతుల్లో ఒక బ్రహ్మాస్త్రం పెట్టారని లోకేశ్ తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు వేగంగా పని చేస్తున్నారు.. ఏడు పదుల వయస్సు దగ్గరైన నాన్న పని వేగాన్ని అందుకోవడం తనతోపాటు మంత్రులకు కూడా కష్టంగా ఉందని అన్నారు.

ఒక కిడ్నీ... వంద మలుపులు!

- ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం 'ఆధార్' ట్యాంపర్
- పోలీసు కేసు నమోదు.. పరారీలో నిందితులు
- రెండు ప్రత్యేక బృందాలతో గాలింపు

నరసరావుపేట లీగల్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కిడ్నీ మార్పిడి కోసం ఒక వ్యక్తిచేసిన హడావుడి వంద మలుపులు తిరిగింది. దీనికోసం ఆధార్ కార్డును సైతం ట్యాంపరింగ్ చేసినట్లు తేలింది. దీంతో కిడ్నీ దానంచేసే ప్రక్రియ బోగస్‌గా నిర్ధారించి పోలీసులు కేసు నమోదుచేశారు. డీఎస్పీ కె.నాగేశ్వరరావు కథనం మేరకు.. నరసరావుపేటకు చెందిన శివనాగేశ్వరరావు కిడ్నీ మార్పిడి కోసం గుంటూరులోని వేదాంత ఆస్పత్రిని సంప్రదించాడు. ఇతనికి కిడ్నీ దానం చేయటానికి రవిచౌదరి అనే వ్యక్తి సిద్ధంగా ఉన్నాడని తహసీల్దార్ కార్యాలయానికి అందజేసిన దరఖాస్తులో సదరు ఆస్పత్రి వారు సూచించారు. దరఖాస్తు పరిశీలన అనంతరం దాన ప్రక్రియను నిర్ధారిస్తూ గుంటూరులోని అవయవదాన కమిటీకి సిఫారసు చేస్తారు. అయితే ఈ పరిశీలనలో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. దుర్గి మండలం చంద్రకుంట తండాకు చెందిన మూడావత్ వెంకటేశ్వర నాయక్ తన కిడ్నీని శివనాగేశ్వరరావుకు దానం చేసేందుకు సిద్ధపడ్డాడు. దీనికోసం రోగి బంధువైన రావూరి రవిచౌదరి పేరును తన ఆధార్ కార్డుపై ట్యాంపరింగ్ చేశాడు. అనంతరం నకిలీ ఆధార్‌ను దరఖాస్తుతో పాటు నరసరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. అయితే పరిశీలనలో వాస్తవాలు వెలుగుచూడటంతో దీనిపై విచారణ జరపాలని తహసీల్దార్ విజయజ్యోతి కుమారి నరసరావుపేట ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో రెండు నెలల క్రితమే ఫిర్యాదు చేశారు. ఇంతలోనే కిడ్నీ ర్యాకెట్ వ్యవహారంపై మీడియాలో కథనాలు ప్రసారం కావటంతో పోలీసు శాఖ అప్రమత్తమై వెనువెంటనే విచారణ చేపట్టింది. కిడ్నీ దానం చేస్తున్నట్టుగా ప్రకటించిన వ్యక్తి, మధ్యవర్తిగా వ్యవహరించిన మరొకరి ఆచూకీ కోసం రెండు ప్రత్యేక బృందాలను నియమించింది. వీరిని అరెస్టు చేస్తేనే వాస్తవాలు వెలుగు చూస్తాయని డీఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో శివనాగేశ్వరరావు వేరే ప్రాంతానికి చెందిన దేవరగట్ట గోపి అనే వ్యక్తిని కిడ్నీ దాతగా ఒప్పించి, మరోసారి కమిటీకి దరఖాస్తు చేశాడు. వివరాలన్నీ పక్కాగా ఉండటంతో ఆపరేషన్‌కు కమిటీ అనుమతించింది. దీంతో విజయవాడలోని ప్రముఖ కార్పొరేట్ ఆస్పత్రిలో గతవారం శివనాగేశ్వరరావుకు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ జరిగింది. కాగా.. కొన్ని టీవీ చానెళ్లలో, ఒక పత్రిక (ఆంధ్రజ్యోతి కాదు)లో ఆరోపించినట్లుగా శివనాగేశ్వరరావుకు కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయలేదని వేదాంత హాస్పిటల్స్ ఎండీ, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ చింతా రామకృష్ణ తెలిపారు.

ప్రకృతి సేద్యం కన్నతల్లి లాంటిది

- సహజ వనరులతో నాణ్యమైన ఉత్పత్తులు: పాలేకర్



గుంటూరు, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): సహజ వనరులతో చేసే ప్రకృతి సేద్యం కన్నతల్లి వంటిదని, పెట్టుబడిలేని వ్యవసాయం సృష్టికర్త సుభాష్ పాలేకర్ తెలిపారు. ప్రకృతి సేద్యం, పెట్టుబడిలేని వ్యవసాయంపై గుంటూరులో జరుగుతున్న శిక్షణ తరగతుల్లో గురువారం ఐదో రోజు ఆయన మాట్లాడుతూ.. సహజ వనరులతో సేద్యం చేస్తే వాతావరణానికి మేలు జరుగుతుందని, రైతులు ఆర్థికంగా లబ్ధి పొందుతారని తెలిపారు. సేంద్రియ, బయో ఎరువుల పేరుతో ప్రభుత్వాలను శాస్త్రవేత్తలు తప్పుదారి పట్టిస్తున్నట్లు పాలేకర్ ఆరోపించారు.

బీసీ సర్టిఫికెట్ ఇస్తేనే పండగ : ముద్రగడ

తిరుపతి అర్బన్/గుంటూరు, జనవరి 4: 'ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో మందికి చంద్రన్న కానుకలను ఇస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా కాపు జాతి రిజర్వేషన్ కోసం ఎదురుచూస్తోంది. సంక్రాంతి పండుగకు రిజర్వేషన్ అమలయ్యేలా నిర్ణయం తీసుకోవాలి. ఎమ్మార్వో ఆఫీస్‌లో కాపు కులస్థులు బీసీ సర్టిఫికెట్ తీసుకున్న రోజే మాకు నిజమైన పండుగ' అని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం అన్నారు. గురువారం తిరుపతిలో కాంగ్రెస్ నేత చింతా మోహన్ నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మోహన్ తనకు చిరకాల మిత్రుడని, వారి మాతృమూర్తి ఇటీవల మరణించడంతో పరామర్శించేందుకు వచ్చానన్నారు. కాపు రిజర్వేషన్ల కోసం పోరాడమని పవన్ కల్యాణ్‌కు తాను ప్రత్యేకంగా చెప్పనని, కలిసివస్తే స్వాగతిస్తామని చెప్పారు. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులకు రిజర్వేషన్ అమలుపై నాలుగేళ్లుగా తాత్సారం చేసి కేవలం తీర్మానం చేసి చేతులు దులుపేసుకున్నారని ముద్రగడ గుంటూరులో విమర్శించారు. కాపులకు రిజర్వేషన్ ఫలాలు వర్తింపచేసిననాడే నిజమైన సంక్రాంతి పండుగ జరుపుకుంటామన్నారు.

ఉద్యాన వర్సిటీకి 22ఎకరాల దేవుడి భూమి

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఉద్యాన విశ్వవిద్యాలయానికి దేవాదాయ శాఖ 21ఎకరాల 93సెంట్ల భూమిని కేటాయించింది. 11 సంవత్సరాల లీజు ప్రాతిపదికన కేటాయిస్తూ దేవాదాయశాఖ గురువారం ఉత్తర్వులు జారీచేసింది.

తరగతి గదిలోనే పెళ్లి!



చెన్నై, జనవరి 4(ఆంధ్రజ్యోతి): తరగతి గదిలో ఓ విద్యార్థిని మెడలో తాళి కడుతున్న బాలుడి దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తున్నాయి. దీంతో బాలల హక్కుల సంరక్షణ సంస్థల ప్రతినిధులు, పోలీసులు ఆ జంట కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. 29 సెకండ్ల నిడివి ఉన్న ఈ వీడియోలో ఓ బాలుడు చేతిలో తాళి పట్టుకుని 'అమ్మా..' అంటూ మొబైల్ వైపు చూస్తాడు. ఆ సమయంలో మొబైల్ నుంచి 'తాళి కట్టరా..' అంటూ తమిళంలో మహిళ గొంతు వినిపిస్తోంది. ఆ వెంటనే యూనిఫారం ధరించి ఉన్న బాలిక మెడలో ఆ బాలుడు తాళి కట్టాడు.

పాండిచ్చేరిలో కడప విద్యార్థి ఆత్మహత్య

సంబేపల్లె, జనవరి 4: పాండిచ్చేరిలోని మహాత్మాగాంధీ మెడికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఎంబీబీఎస్ చదువుతున్న మనీష్ కుమార్ రెడ్డి గురువారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కడప జిల్లా సంబేపల్లె మండలం దేవపట్ల ఆవులవాండ్లపల్లెకు చెందిన రెడ్డిమల్ల భాస్కరరెడ్డి కుమారుడైన మనీష్ ఎంబీబీఎస్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. ఒక్కగానొక్క కొడుకు.. డాక్టర్‌గా కుటుంబానికి అండగా ఉంటాడనుకుంటే కన్నీళ్లు మిగిల్చాడని తల్లిదండ్రులు రోదిస్తున్నారు

ఫిబ్రవరి 3, 4 తేదీల్లో ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు

విజయవాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ తెలుగు సమాఖ్య 11వ ద్వైవార్షిక మహాసభలు, రజతోత్సవ వేడుకలు ఫిబ్రవరి 3, 4 తేదీలలో చెన్నైలో జరగనున్నాయని సమాఖ్య సెక్రటరీ జనరల్ జె.ఎం.నాయుడు చెప్పారు. విజయవాడలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమాఖ్య అధ్యక్షురాలు వి.ఎల్.ఇందిరాదత్తు అధ్యక్షతన ఈ సభలు జరగనున్నాయని. హాజరయ్యే ప్రతినిధులు రూ.750 చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలని నాయుడు సూచించారు.

నేటి నుంచి విజ్ఞాన్ మహోత్సవ్

గుంటూరు(విద్య), జనవరి 4 : యువతలో నైపుణ్యాలను వెలికితీయడమే లక్ష్యంగా ఏటా వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో నిర్వహించే విజ్ఞాన్ మహోత్సవ్ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. రెండు రోజుల పాటు యువజనోత్సవాలు నిర్వహిస్తున్నట్టు వీసీ డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్ గురువారం విలేకరులకు తెలిపారు. తొలిరోజు క్రీడాంశాల్లో, రెండో రోజు సాంస్కృతిక, సాంకేతిక అంశాల్లో యువతీ,యువకులకు పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. బాస్కెట్‌బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, అథ్లెటిక్స్, త్రోబాల్ తదితర పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. విజేతలకు రూ. 25 లక్షల విలువైన నగదు బహుమతులు ఉంటాయని వివరించారు. తొలిరోజు వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అరికపూడి రమణరావు, విజయవాడ ఆదాయపు పన్ను కమిషనర్ భూపాల్‌రెడ్డి , ముగింపు వేడుకలకు కరణం మల్లేశ్వరి హాజరు కానున్నట్టు తెలిపారు. విలేకరుల సమావేశంలో విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఉపాధ్యక్షులు లావు శ్రీకృష్ణదేవరాయలు, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ పాల్గొన్నారు.

వాకపల్లి కేసులో స్పెషల్ పీపీగా త్రినాథరావు



పాడేరు, హైదరాబాద్, జనవరి 4: వాకపల్లి కేసులో బాధిత మహిళల తరపున వాదించేందుకు సీనియర్ న్యాయవాది పల్లా త్రినాథరావును ప్రభుత్వం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించింది. 2007లో విశాఖ జిల్లా జి.మాడుగుల మండలం వాకపల్లి గ్రామంలో కూంబింగ్ నిర్వహిస్తున్న ప్రత్యేక పోలీసులు తమపై అత్యాచారానికి పాల్పడ్డారని గిరిజన మహిళలు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని పదేళ్లుగా పోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో విశాఖపట్నంలో ప్రత్యేక కోర్టు నిర్వహించి ఆరు నెలల్లో కేసును పరిష్కరించాలని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఈ కేసులో తమ తరపున వాదించేందుకు తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన పల్లా త్రినాథరావును ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించాలని బాధిత మహిళలు ప్రభుత్వాన్ని, హైకోర్టును కోరారు. హైకోర్టు సూచనల మేరకు త్రినాథరావును ప్రత్యేక పీపీని నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాగా, తనపై పోలీసులు అక్రమంగా మోపిన కేసును కొట్టివేయాలని కోరుతూ న్యాయవాది పల్లా త్రినాథరావు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యం శుక్రవారం హైకోర్టులో విచారణకు వచ్చే అవకాశం ఉంది.

పిల్లలకు విషమిచ్చి.. దంపతుల బలవన్మరణం

- విశాఖలో కుటుంబం ఆత్మహత్య
- మృతులది ప్రకాశం జిల్లా కనిగిరి
- రాజేశ్‌పై గతంలో కిడ్నాప్ కేసు



ఆరిలోవ (విశాఖపట్నం)/కనిగిరి, జనవరి 4: ప్రకాశం జిల్లాకు చెందిన ఒక కుటుంబం విశాఖపట్నంలో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. తమ ఇద్దరు పిల్లలకు విషమిచ్చి.. ఆపై తాము ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడడం తీవ్ర కలకలం రేపింది. ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు మండలం పెదగొల్లపల్లికి చెందిన దేవిరెడ్డి రాజేశ్ రెడ్డి (37), సౌమ్య (35)దంపతులు. ఏడాది క్రితం ఉపాధి కోసం కుటుంబంతో సహా విశాఖ వచ్చిన రాజేశ్‌రెడ్డి ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ నగర శివారులోని ఆరిలోవ ముస్తాఫా కాలనీలో అద్దెకు ఉంటున్నాడు. రాజేశ్, సౌమ్య దంపతులకు విష్ణు (10), జాహ్నవి (8) ఇద్దరు పిల్లలు. గురువారం సాయంత్రం పిల్లలకు విషం పెట్టి, భార్యాభర్తలిద్దరూ ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. అంతకు ముందు సౌమ్య చెన్నైలో ఉంటున్న తల్లికి ఫోన్ చేసి తాము చనిపోతున్నామని చెప్పింది. దీంతో కంగారుపడిన ఆమె తమ కుమార్తెను కాపాడాలని కోరడంతో ద్వారకా జోన్ ఏసీపీ రామచంద్రరావు, సీఐ షణ్ముఖరావు, ఎస్ఐ సంతోష్‌లు ఒక బృందాన్ని పంపించారు. అక్కడకి వెళ్లిన పోలీసులకు పిల్లలిద్దరూ మంచం మీద, భార్యభర్తలిద్దరూ ఉరేసుకొని విగతజీవులుగా కనిపించారు. కేసు నమోదు చేసుకొన్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


ఆర్థిక ఇబ్బందులే కారణమా..!

రాజేశ్‌రెడ్డి, సౌమ్య దంపతులు పిల్లలతో సహా విశాఖలో ఆత్మహత్యకు పాల్పడడంతో ప్రకాశం జిల్లా కనిగిరిలో విషాద చాయలు అలముకున్నాయి. హనుమంతునిపాడు మండలం పెదగొల్లపల్లికి చెందిన అనంతరెడ్డికి మృతుడు రాజేశ్ రెడ్డితోపాటు శ్రీనివాసరెడ్డి కుమారులు. గతంలో విజయవాడలో నివసించిన మృతుడు రాజేశ్ 2016 మార్చిలో డబ్బుకోసం సొంత అన్న కూతురినే కిడ్నాప్ చేసి కటకటాలపాలయ్యాడు. ఆ తర్వాత రాజేశ్‌కు సోదరుడి కుటుంబంతో పాటు తల్లిదండ్రులతో సంబంధాలు తెగిపోయాయి. పైగా రాజేశ్‌రెడ్డి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాడు. ఆర్థికంగా ఆదుకునే వారు లేకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తోంది.

తిరుమలలో అత్యాధునిక సీసీ కెమెరాలు

- హైసెక్యూరిటీ జోన్‌లో 280 కెమెరాలు: సీవీఎస్వో రవికృష్ణ

తిరుమల, జనవరి 4: తిరుమల భద్రత దృష్ట్యా హై టెక్నాలజీ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు టీటీడీ సీవీఎస్వో రవికృష్ణ తెలిపారు. తిరుమలలోని తన కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. మొదటి ఫేజ్ కింద ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి రూ.4.2కోట్లతో పనులు ప్రారంభం అవుతాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎన్ఎస్ఐసీ (నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్) ద్వారా ఈ వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించుకున్నామని చెప్పారు. అలిపిరి నుంచి శ్రీవారి ఆలయం వరకు అత్యాధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. ముందుగా హై సెక్యూరిటీ జోన్‌లోని శ్రీవారి ఆలయం, నాలుగు మాడవీధుల్లో 280 కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. అగ్నిప్రమాదాలు సంభవించినా, నిషేధిత ప్రాంతాల్లో ఎవరైనా ప్రవేశించినా, రోజువారీ వస్తువులు కాకుండా కొత్తగా ఏ వస్తువు చేరినా.. కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వచ్చేలా అడ్వాన్స్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్టు తెలిపారు.



4.5 పింఛన్లు లక్షలు 2.5 కార్డులు



ఇచ్ఛాపురం జన్మభూమి సభకు హాజరైన జనం

అభివృద్ధి యజ్ఞం జన్మభూమి.. ప్రజాసేవకు ఇదే వేదిక: సీఎం

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ప్రజాసేవ చేయడానికి జన్మభూమిని మించిన వేదిక లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలను చైతన్యపరచడం చాలా కష్టమని, ఒకసారి అలవాటైతే చైతన్యం మన సంస్కృతిలో భాగమవుతుందన్నారు. ప్రజాచైతన్యంతోనే అద్భుత ఫలితాలు సాధ్యమని స్పష్టం చేశారు. గురువారం ఉదయం తన నివాసం నుంచి 3వ రోజు 'జన్మభూమి మాఊరు' నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 1,89,171 రేషన్ కార్డులు కొత్తగా అందిస్తున్నామని, గతంలో ఆమోదం పొంది పంపిణీ చేయని మరో 57 వేల కార్డులతో కలిపి మొత్తం 2.46 లక్షల రేషన్ కార్డులు ఈ జన్మభూమిలో పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గానికి 2000 చొప్పున 4 లక్షల పింఛన్లు కొత్తగా అందజేస్తున్నామని.. పేదరికం, పెద్ద నియోజకవర్గాలను బట్టి మరో 50,000 పెన్షన్లు అదనంగా ఇస్తామని.. ఈ నాలుగున్నర లక్షలతో కలిపి రాష్ట్రంలో పెన్షన్ లబ్ధిదారుల సంఖ్య 50.5 లక్షలకు చేరుతుందని తెలిపారు. పెన్షన్లు, రేషన్ కార్డులు సంతృప్తస్థాయికి వచ్చేవరకు అందజేస్తామన్నారు. 10 రోజుల జన్మభూమి కార్యక్రమం.. 16 వేల గ్రామాలు, వార్డుల్లో జరిగే అభివృద్ధి యజ్ఞమని తెలిపారు. అంకితభావంతో, సేవాదృక్పథంతో జన్మభూమిలో అందరూ పాల్గొనాలని పిలుపిచ్చారు.

చురుగ్గా.. చదువు!

నేటి 'జన్మభూమి' ఎజెండా ఇదే

నవ్యాంధ్రప్రదేశ్‌ను 'విజ్ఞానాధారిత సమాజం'గాను, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన 'విద్యా కేంద్రం'గాను తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి సంకల్పానికి అనుగుణంగా విద్యా వ్యవస్థలో కొంగొత్త ఆవిష్కరణలకు అడుగులు పడుతున్నాయి. విద్యా రంగానికి అన్నింటా ప్రాధాన్యత కల్పిస్తున్నా, సాంకేతిక విజ్ఞానంతో మరింతగా ఈ రంగాన్ని అనుసంధానించడానికి తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఒక్కోరోజు ఒక్కో రంగంపై చర్చిస్తున్న 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో శుక్రవారం 'విద్య-వికాసం'పై రాష్ట్రమంతా చర్చ జరగనుంది. ఈ చర్చలో ఉపాధ్యాయులు, విద్యార్థులను ఇందులో భాగస్వాములను చేయనున్నారు. బయో మెట్రిక్ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు నమోదు, గుణాత్మక విద్యా కార్యక్రమాలను అమలుచేస్తున్నారు. బయోమెట్రిక్ సమస్యలుపైనా జన్మభూమిలో దృష్టి సారిస్తారు.

ఔరా.. నిషిత!

- చిన్నారి జ్ఞాపకశక్తికి అబ్బురపడిన సీఎం
- నిషిత పేరున 50వేల ఎఫ్‌డీకి ఆదేశం



ఆ పాప పేరు నిషిత. వయస్సు ఏడేళ్లు. ఊరు శ్రీకాకుళం పట్టణం. చదువుతోంది మూడో తరగతి. కానీ ఆ చిన్నారి జ్ఞాపకశక్తి అమోఘం. తన మాటతీరు, ప్రసంగంతో సీఎం చంద్రబాబునే మురిపించింది. లేచి నిలబడి చప్పట్లు కొట్టేలా ప్రతిభను చాటింది. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం సీఎం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురానికి వచ్చారు. సీఎం ప్రసంగించిన తర్వాత ముగ్గురు చిన్నారులను అధికారులు వేదికపైకి పిలిచి మాట్లాడాలని కోరారు. ఇందులో నిషిత అనే పాప అనర్గళంగా ప్రసంగించింది. గుక్కతిప్పుకోకుండా చంద్రబాబు పాలన గొప్పదనం, సమైక్య రాష్ట్రంలో ఆయన చేసిన అభివృద్ధి, ప్రస్తుతం అమరావతిని అభివృద్ధి చేస్తున్న విధానం, కరెంటు కష్టాల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించిన విధానం, సాగునీటి రంగానికి సీఎం చేస్తోన్న కృషి.. ఇలా ఒకటేమిటి చంద్రబాబు సీఎంగా తన రాజకీయ జీవితంలో చేసిన పనులు, కార్యక్రమాలను ఏకధాటిగా వివరిస్తూ అబ్బురపరిచింది. దీంతో సీఎం ఆశ్చర్యపోయారు. ఒక్కసారిగా లేచి నిల్చుని నిషితను అభినందించారు. పక్కనే ఉన్న కలెక్టర్ ధనంజయరెడ్డిని పిలిచి ఆ చిన్నారి పేరున బ్యాంకులో రూ.50 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ వేయాలని ఆదేశించారు. ఆ డబ్బుతో భవిష్యత్తులో బాగా చదువుకోవాలని చిన్నారికి సూచించారు. నిషిత కాగితంపై రాసుకున్న స్క్రిప్ట్‌ను అడిగి మరీ తీసుకున్నారు. మరో చిన్నారి తన ప్రసంగంలో.. ఎప్పటికైనా చంద్రబాబు ప్రధాని అవుతారని అన్నప్పుడు సీఎం నవ్వుతూ అడ్డంగా తలూపారు.

18,19 తేదీల్లో కలెక్టర్ల సదస్సు

కలెక్టర్ల సదస్సును ఈనెల 18, 19 తేదీల్లో నిర్వహించనున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. గురువారం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో జన్మభూమి సభలో ఆయన ఈమేరకు ప్రకటన చేశారు. జన్మభూమి పూర్తయిన తర్వాత బాగా పనిచేసిన అధికారులకు అవార్డులు ఇస్తామన్నారు. జన్మభూమి మొత్తం కార్యక్రమాల్లో అన్ని రోజుల్లో బాగా పనిచేసిన జిల్లాలకు కలెక్టర్ల సదస్సులో అవార్డులు ఇస్తామని చెప్పారు.

మరుగుదొడ్లు పూర్తికాకుంటే దీక్ష చేస్తా!

(మొదటి పేజీ తరువాయి)

ప్రసంగించారు. 'మార్చి 31 తర్వాత కూడా మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ముందుకురాని గ్రామాలను గుర్తించి నేను స్వయంగా అక్కడికే వెళ్తా. వారంతా మరుగుదొడ్లను నిర్మించుకునే వరకు అక్కడే మకాం వేస్తా. లక్ష్యం నెరవేరిన తర్వాతే అమరావతికి తిరిగి వెళ్తా' అని సీఎం ప్రకటించారు. ప్రభుత్వంపై ప్రజల్లో 80% సంతృప్తి వచ్చేలా పాలన సాగిస్తామన్నారు. 20 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేందుకు త్వరలో న్యాయస్థానం ద్వారా ఆ సంస్థ ఆస్తులు విక్రయిస్తామని ప్రకటించారు.

ఫోన్లున్నాయి..మరుగు దొడ్లు ఏవీ?

వ్యక్తిగత మరుగుదొడ్లు చాలా కీలకమని, అవి ఉంటే అనారోగ్యాలు దరి చేరవని సీఎం పేర్కొన్నారు. అనేక మంది మహిళలు సొంత డబ్బుతో వీటిని నిర్మించుకుని ఆదర్శంగా నిలిచారని అన్నారు. బిహార్‌లో మహిళ మంగళ సూత్రం అమ్మి మరీ మరుగుదొడ్డి నిర్మించుకున్నారని వివరించారు. ఇలాంటి ఉదాహరణలు మన రాష్ట్రంలో తూర్పుగోదావరి, నెల్లూరుల్లోనూ ఉన్నాయన్నారు. మన రాష్ట్రంలో దాదాపు ప్రతి ఇంట్లో సెల్‌ఫోన్లు ఉన్నాయని, కానీ మరుగుదొడ్లు మాత్రం లేవని సీఎం విచారణ వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఏపీలో కృష్ణా, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు మాత్రమే నూరు శాతం మరుగుదొడ్ల లక్ష్యం చేరుకున్నాయన్నారు. మార్చి 31 నాటికి మిగిలిన జిల్లాల్లోనూ లక్ష్యం పూర్తిచేయాలని కోరారు. ఇకపై మరుగుదొడ్ల నిర్మాణం ఉద్యమంలా జరగాలన్నారు. 'బహిరంగ మల విసర్జనకు చిహ్నమైన చెంబుకు ఎక్కడికక్కడ శవ యాత్ర చేపట్టాలి. చెంబుకు అంత్యక్రియలు చేయాలి. వారంలో ఒకరోజు ప్రజలంతా రోడ్లపైకి వచ్చి ర్యాలీలు నిర్వహించాలి. అందరిలో చైతన్యం పెంచాలి.' అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నామని సీఎం ప్రకటించారు. అలాగే గ్రామాల్లో పశువుల నుంచి ఉత్పత్తయ్యే పేడను పంచాయతీల ద్వారా సేకరించి అన్నదాతలకు అందిస్తామన్నారు.

అర్హులుంటే రెండో పింఛన్

రాష్ట్ర ప్రజల సమస్యలన్నీ పరిష్కరిస్తానని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల డాటెడ్ భూములున్నాయని, వాటి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 46 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, తాజాగా జన్మభూమి ద్వారా మరో 4 లక్షల వరకు కొత్తవి ఇస్తున్నామని ప్రకటించారు. అరకోటి మందికి పింఛన్లు ఇచ్చే రాష్ట్రంలో దేశంలో ఏపీ ఒక్కటేనన్నారు. ఒక కుటుంబంలో రెండో పింఛను ఇవ్వడానికి ప్రభుత్వానికి ఇబ్బంది లేదన్నారు. అన్ని అర్హతలు ఉన్నవారు ఉంటే ఒకే కుటుంబంలో రెండో పింఛను అందిస్తామన్నారు. 'కొందరు పింఛను కోసం ఆధార్‌లో తప్పుడు వయసును నమోదు చేసుకుంటున్నారు. ఇటువంటివి సహించను' అని సీఎం స్పష్టం చేశారు. 'రాష్ట్రంలో 12,900 గ్రామాలు, 4 వేల వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం జరుగుతోంది. ఇంత గొప్ప కార్యక్రమం ఎక్కడా అమలు కావడం లేదు. కానీ ఈ ఉద్దేశం కూడా చెడగొట్టేలా కొన్ని రాజకీయపార్టీలు వ్యవహరిస్తున్నాయి. ఆ పార్టీ నేతలు సామాన్యుల ముసుగులో వచ్చి జన్మభూమి సభల్లో నిరసనలు సృష్టిస్తున్నారు. మొన్న కడపలో వైసీపీ ఎంపీ అవినాష్ హడావుడి సృష్టించారు.' అని సీఎం వివరించారు.

జన్మభూమి పూర్తయ్యేలోగా.. వినతులకు మోక్షం

- అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్

విశాఖపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం పూర్తయ్యేసరికి ప్రజల నుంచి అందిన వినతులన్నిటినీ పరిష్కరించాలని ప్రభుత్వ శాఖల ముఖ్య కార్యదర్శులను, అధికారులను సీఎం ఆదేశించారు. గురువారం విశాఖపట్నంలోని పోర్టు గెస్ట్‌హౌస్ నుంచి అన్ని జిల్లాల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి అహ్మద్ బాబు జన్మభూమిలో అంశాల వారీగా సాధించిన ప్రగతిని సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ప్రజల నుంచి అందే పలురకాల అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యమివ్వాలన్నారు. ఏరోజు అందిన పిటిషన్లను ఆరోజే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి పరిష్కరించాలని, అవసరమైతే కార్యాలయాల్లో రేయింబవళ్లూ ఉండి ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వినతులు అందజేసిన వారి మొబైల్స్‌కు ఆన్‌లైన్ ఎకనాలెడ్జ్‌మెంట్‌లు వెళ్లేలా ఏర్పాట్లు చేయాలన్నారు. విదేశీ విద్యకు సుమారు 4 వేల మందికి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, అటువంటి వారితో స్కైప్ ద్వారా ముఖాముఖి చర్చలు జరిపిస్తే ఫలితాలు ఉంటాయన్నారు.



జన్మభూమి సభలో గర్భిణులను ఆశీర్వదిస్తున్న సీఎం చంద్రబాబు

సీమంతాల సందడి!

- మూడు రోజుల్లో 30 వేలకు పైగా సీమంతాలు
- ఊరందరి నడుమ వైభవంగా వేడుక

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి.. సంక్షేమ పథకాలపై చర్చలే కాదు సీమంతాలకూ 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం వేదిక అవుతోంది. ఊరిలోని ఆత్మీయుల నడుమ.. ఇష్టమైన తినుబండారాలతో.. గర్భిణులకు బలాన్ని ఇచ్చే పౌష్టికాహారంతో.. అంగరంగవైభవంగా సీమంతాలను నిర్వహిస్తున్నారు. జన్మభూమి ప్రారంభమైన తర్వాత తొలి మూడు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 30 వేలమందికి పైగా గర్భిణులకు ప్రభుత్వ ఖర్చుతో సీమంతాలు నిర్వహించారు. కృష్ణా జిల్లాలో అత్యధికంగా 3217 మందికి సీమంతాలు నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమం పూర్తయ్యేనాటికి రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి సీమంతాలను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు జన్మభూమిలో ప్రధానంగా వస్తున్న సమస్యల్లో పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలవే ఎక్కువ ఉంటున్నాయి. పింఛన్లు నియోజకవర్గానికి రెండువేల ఇవ్వడం, పైగా నోడల్ అధికారికి 100 వరకు అదనంగా ఇచ్చేందుకు అవకాశం ఉండడంతో పింఛన్లపై కాస్త ఒత్తిడి తగ్గిందని అధికార యంత్రాంగం అభిప్రాయపడుతోంది. అర్హులైన వారికి అప్పటికప్పుడు పింఛన్లు మంజూరు చేసే అధికారం నోడల్ అధికారులకు ఉండడంతో పల్స్ సర్వేలో పేర్లు నమోదుకాని వారంతా జన్మభూమికి వస్తున్నారు. అందరి సమాచారం సేకరించి పెట్టుకుని.. జన్మభూమి అనంతరం తుది పరిశీలన చేసి పింఛన్లు అందించనున్నారు. అదేవిధంగా ఇళ్లు, ఇళ్ల స్థలాలకు కూడా డిమాండ్ బాగా వస్తోంది. ఉమ్మడి కుటుంబాల్లోని పిల్లలకు పెళ్లిళ్లు కావడం, కొత్త కాపురాలు పెట్టుకోవడంతో ఈ దరఖాస్తుల సంఖ్య పెరిగింది. తెల్లరేషన్ కార్డుల కోసమూ దరఖాస్తులు బాగానే వస్తున్నాయి. ఒక్కో జిల్లాలో సగటున 40 వేల వరకు దరఖాస్తులు ఉన్నాయి. అయితే ప్రభుత్వం 10 నుంచి 15వేల వరకు మాత్రమే మంజూరు చేయడంతో ఈ విషయంలో ఒత్తిడి ఎదురవుతోందని అధికారులు పేర్కొంటున్నారు. జన్మభూమి సభల్లో చోటుచేసుకుంటున్న మరో ఆసక్తికర అంశం.. స్థానిక వ్యాపార సంఘాలు ముందుకొచ్చి చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తుండటం. చిత్తూరు జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో టీవీల ఏర్పాటు కోసం ఆ జిల్లా గ్రానైట్ సంఘం రూ.20 లక్షల సాయాన్ని కలెక్టర్ ప్రద్యుమ్నకు జన్మభూమి కార్యక్రమంలో అందించింది. తొలిరోజు జన్మభూమిపై 75% సంతృప్తి వ్యక్తం కాగా రెండు, మూడురోజుల్లో 60% వ్యక్తమైంది.

వైసీపీ ఊగిసలాట!

జన్మభూమిని వైపీపీ బహిష్కరించింది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం లేదు. అయితే ఎంపీ అవినాశ్ రెడ్డి పులివెందుల సభలో పాల్గొన్నారు. వేదికపైనే వాగ్వాదానికి ప్రయత్నించగా సీఎం చంద్రబాబు జోక్యం చేసుకుని రాజకీయాలకు ఇది వేదిక కాదని వారించారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు వైసీపీ ఎమ్మెల్యే మేకపాటి గౌతంరెడ్డి జన్మభూమిలో పాల్గొనడమే కాకుండా ఇది ప్రజలకు ఉపయోగకరమైన కార్యక్రమమని పేర్కొన్నారు. మరోవైపు టీడీపీ, బీజేపీ నడుమ జన్మభూమి ఆసక్తికర పరిణామాలకు తెరతీసింది. తాడేపల్లిగూడెంలో మంత్రి మాణిక్యాలరావు, టీడీపీకి చెందిన జెడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు.. ఒకే ప్రదేశంలో వేర్వేరుగా సభలు నిర్వహించారు.

పట్టపగలే దారి దోపిడీ

కత్తితో బెదిరించి బైక్ చోరీ.. జూబ్లీహిల్స్‌లో దుండగుల అరాచకం



బంజారాహిల్స్/హైదరాబాద్, జనవరి 4: అది హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 10. బుధవారం ఉదయం 11.45 గంటలు. వాహనాల రద్దీ భారీగానే ఉంది. అప్పుడే ఒక యువకుడు తన స్నేహితుడితో కలిసి బైక్‌పై వచ్చి రోడ్డు పక్కన ఆపాడు. స్నేహితుడిని అక్కడే ఉంచి పనికోసం ఆఫీసులోకి వెళ్లాడు. వెంటనే ముగ్గురు దుండగులు వచ్చి అతడి స్నేహితుడిని నెట్టేసి బైక్ లాక్కున్నారు. ఆ యువకుడు వారిని ప్రతిఘటించాడు. కానీ, ఓ దుండగుడు కత్తితో బెదిరిస్తూ బైక్‌తో ఉడాయించారు. బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్స్‌లో నివసించే రాజబోయిన యాదగిరి బంజారాహిల్స్ రోడ్డు నం.12 లోని బాలాజీ డిస్ట్రిబ్యూటర్స్‌లో ఆఫీసు బాయ్‌గా పనిచేస్తున్నాడు. రోజూలాగే బుధవారం కూడా తన ఆఫీసు నుంచి సాగర్ సిమెంట్స్‌కు తన ఎఫ్‌జడ్ (టీఎస్09 ఈడబ్ల్యు 8970)పై వచ్చాడు. మధ్యలో స్నేహితుడు రాజేంద్ర మిశ్రాను ఎక్కించుకున్నాడు. ఆఫీస్ బయట బైక్ ఆపి లోపలికి వెళ్లి వచ్చేలోపు దుండగులు తన వాహనాన్ని ఎత్తుకెళ్లారు. జూబ్లీహిల్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఇసుకాసురుల బరితెగింపు

- ట్రాక్టర్‌తో గుద్ది వీఆర్ఏ హత్య?
- కామారెడ్డి జిల్లా కారేగాంలో ఘోరం

కామారెడ్డి/నిజామాబాద్, బాన్సువాడ, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఇసుకాసురులు బరితెగించారు! తమ అక్రమాన్ని అడ్డుకున్న వీఆర్ఏను ఇసుక ట్రాక్టర్‌తో గుద్దించి చంపేశారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కారేగాం శివార్లలో జరిగిందీ ఘోరం. కారేగాం గ్రామానికి చెందిన బోయిని సాయిలు (36) మార్తాండ గ్రామానికి కాందార్(వీఆర్ఏ)గా పనిచేస్తున్నారు. స్థానికంగా ఉండే కొందరు కారేగాం శివారులో గల కాకి వాగు లోంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయం తెలిసిన సాయిలు బుధవారం అర్ధరాత్రి అక్కడికి చేరకుని.. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను అడ్డుకున్నాడు. వారు ట్రాక్టర్‌ను ఆపకుండా పోనివ్వడంతో సాయిలు అక్కడికక్కడే మృతి చెందారని ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పినట్టు కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. సాయిలును ఢీకొన్న ఇసుక ట్రాక్టర్ అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకుడిదని సదరు ప్రత్యక్ష సాక్షి పోలీసులకు తెలిపినట్లు సమాచారం. అయితే, పోలీసులు మాత్రం సాయిలును ఢీకొట్టింది ఇసుక ట్రాక్టర్ కాదని.. ఇటుక ట్రాక్టర్ అని చెబుతుండడం గమనార్హం. ప్రమాదానికి కారణమయ్యారంటూ అంబయ్య, దుర్గయ్య అనే ఇద్దరు డ్రైవర్లను అదుపులోకి తీసుకుని, వారు నడుపుతున్న ఇటుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ దారుణం వెనుక అధికార పార్టీ నేతలు ఉండడం వల్లనే పోలీసులు కేసును పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని.. సాయిలు కుటుంబసభ్యులు, గ్రామప్రజలు ఆరోపిస్తున్నారు.



రక్తపు మడుగులో వీఆర్ఏ సాయిలు మృతదేహం

బేరసారాలు షురూ..

సాయిలును ఇసుక ట్రాక్టర్‌ను ఢీకొట్టిందన్న విషయం తెలియగానే.. తల్లి వీరవ్వ, తండ్రి శివయ్య, భార్య సాయవ్వ, కూతురు లావణ్య, కొడుకు విఠల్‌లతో పాటు బంధువులు హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకున్నారు. ప్రమాదానికి కారణమైన బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అయితే పిట్లం మండలానికి చెందిన కొందరు అధికార పార్టీ నేతలు కొందరు రంగంలోకి దిగి మృతుడు సాయిలు కుటుంబసభ్యులతో నేరుగా చర్చలు జరిపారు. "పోయిన వాడి ప్రాణాలు ఎలాగూ పోయాయి.. కేసులు, కోర్టులు అంటూ తిరిగితే పోయిన వాడి ప్రాణాలు వస్తాయా..? ఉన్న వారి గురించి ఆలోచించాలి కదా.." అని సాయిలు కుటుంబసభ్యులను మచ్చిక చేసుకునే ప్రయత్నం చేశారు. తక్షణమే రూ.2.5 లక్షలు ఇస్తామని.. భవిష్యత్‌లో సాయిలు కొడుకు, కూతురికి అండగా ఉంటామని ఆశ చూపుతున్నారు.

ఇసుక తరలింపునకు అనుమతి లేదు

కాకి వాగులో ఇసుక తరలింపునకు ప్రభుత్వం ఎలాంటి అనుమతి ఇవ్వలేదని జిల్లా మైనింగ్‌శాఖ ఏడీ రవి తెలిపారు. గతంలో ఇక్కడ ఇసుక తవ్వకాలు జరగలేదన్నారు. ఆ వాగులో ఇసుక ఉన్నట్లు మా శాఖ దృష్టికి కూడా రాలేదన్నారు.



బద్వేల్‌లో 2 వేల ఇళ్లు దగ్ధం

బద్వేలు, జనవరి 4: కడప జిల్లా బద్వేలు పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి పేదలు నిర్మించుకున్న దాదాపు 2000 పూరిగుడిసెలు గురువారం దగ్ధమయ్యాయి. సీపీఐ నేతృత్వంలో గతేడాది పేదలు ఇక్కడ సుమారు 3000 గుడిసెలు వేసుకొని, వాటిలో నివసిస్తున్నారు. గురువారం ఓ వృద్ధురాలు గుడిసెలో వంట చేస్తుండగా అగ్గిరవ్వలు ఎగిరి గుడిసెకు నిప్పు అంటుకుంది. వెంటనే పక్కపక్కనే ఉన్న గుడిసెలకు మంటలు అంటుకున్నాయి. అయితే ఆ సమయంలో గుడిసెల్లోనివారు ఇళ్ల పట్టాల విషయమై ఒకచోట సమావేశ మవడంతో ప్రాణహాని జరగలేదు. గుడిసెల్లోని దాదాపు 20 వంటగ్యాస్ సిలిండర్లు పేలడంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయంతో పరుగులు తీశారు. బద్వేలు, పోరుమామిళ్ల, కడప, మైదుకూరు నుంచి అగ్నిమాపక వాహనాలొచ్చి మంటల్ని అదుపు చేశాయి.

సిగపట్లపై సీఎం ఆరా

- సంక్రాంతి తర్వాత నేతలకు పిలుపు

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): రిజర్వుడు నియోజకవర్గాల్లో అంతర్గత సమస్యలపై దృష్టి పెట్టాలని తెలుగుదేశం పార్టీ నాయకత్వం నిర్ణయించింది. సమస్యలున్న నియోజకవర్గాల నేతలను సంక్రాంతి తర్వాత ఇక్కడకు పిలిపించి కూర్చోబెట్టి మాట్లాడి పరిష్కారం కనుగొనాలని నిశ్చయించారు. కొన్ని నియోజకవర్గాల్లో మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జుల సిగపట్ల గురించి 'ఆంధ్రజ్యోతి' గురువారం కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. పార్టీ అధినేత చంద్రబాబు గురువారం శ్రీకాకుళం బయలుదేరే ముందు రాష్ట్ర కార్యాలయ నాయకులతో దీని గురించి ప్రస్తావించినట్లు సమాచారం. సమస్యలను పెండింగ్‌లో పెట్టవద్దని, వీటిని ఎలా పరిష్కరించాలో ఇన్‌చార్జి మంత్రులు, పార్లమెంటరీ నియోజకవర్గ పర్యవేక్షణ బృందాలతో మాట్లాడి కార్యాచరణ నిర్ణయించుకోవాలని ఆయన వారికి సూచించారు. దీనితో పండగ తర్వాత నియోజకవర్గాల వారీ సమావేశాలు జరపాలని నిర్ణయించారు. కొన్ని నియోజకవర్గాల్లో అంతర్గత సమస్యలున్న విషయం వాస్తవమేనని రాష్ట్ర కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. 'ఈ నియోజకవర్గాల్లో పార్టీని కొన్ని సామాజిక వర్గాల నేతలు చాలాకాలంగా నడుపుతున్నారు. పార్టీని తాము మోస్తున్నందున గెలిచిన ఎమ్మెల్యే తమ మాట వినాలని ఆ నాయకులు కోరుకుంటున్నారు. ఎమ్మెల్యేలు కొంత కాలం తర్వాత స్వతంత్రంగా వ్యవహరిస్తున్నారు. ఇది వివాదాలకు, వర్గపోరుకు దారితీస్తోంది. ఎమ్మెల్యేలకు లౌక్యం ఉండి అందరినీ కలుపుకొని పోగలిగిన చోట సమస్యలు రావడం లేదు. ఎమ్మెల్యేలు సీనియర్లు అయిన చోట వారి మాట నియోజకవర్గాల్లో నడుస్తోంది. మిగిలిన చోటే సమస్యలు వస్తున్నాయి' అని ఒక ముఖ్యుడు విశ్లేషించారు. ఇరు వర్గాల మధ్య అవగాహన పెంచి.. ఒకరినొకరు అర్థం చేసుకోగలిగే వాతావరణం కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. అనుభవం ఉన్న రిజర్వుడు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో సమస్యలు లేకుండా చూసుకోగలుగుతున్నారని, కొత్త ఎమ్మెల్యేలకు ఆ అనుభవం కొరవడడంతో వారి నియోజకవర్గాల్లోనే సమస్య తీవ్రత అధికంగా కనిపిస్తోందని ఒక సీనియర్ ఎస్సీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. మంత్రి జవహర్ ప్రాతినిధ్యం వహిస్తున్న కొవ్వూరు నియోజకవర్గానికి చెందిన ఒక వర్గం నేతలు గురువారం పెద్ద సంఖ్యలో గుంటూరులోని పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు. తమ వర్గానికి చెందిన కార్యకర్తను మంత్రి కొట్టారని వారు ఫిర్యాదు చేశారు. ఏదైనా సమస్య ఉంటే పార్టీ నేతలకు చెప్పాలని, రోడ్డెక్కడమేమిటని రాష్ట్ర కార్యాలయ నాయకులు మందలించారు. తమ గోడు ఎవరికి చెప్పుకొన్నా వినలేదని, తప్పని పరిస్థితుల్లోనే అలా చేయాల్సి వచ్చిందని వారు వివరణ ఇచ్చారు. గతం నుంచీ అక్కడ జరుగుతున్న పరిణామాలను ఈ సందర్భంగా తెలియజేశారు.

జన్మభూమికి భారీ స్పందన: పరకాల

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఐదో విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ పేర్కొన్నారు. వెలగపూడి సచివాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత నాలుగు విడతల జన్మభూమి కార్యక్రమాలకు భిన్నంగా ఈసారి ప్రతి గ్రామంలో 10 అంశాలను గుర్తించి, వాటిపై చర్చలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వచ్చే ఏడాది పాటు ఏమి చేయాలన్న అంశంపై ఈ కార్యక్రమాల్లో చర్చిస్తున్నామన్నారు. గడిచిన మూడు రోజుల జన్మభూమి కార్యక్రమాల్లో సుమారు 3 లక్షల వినతులు వచ్చాయని, 15 లక్షల మంది ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. జన్మభూమిలో ప్రధానంగా గృహ నిర్మాణం, రేషన్‌కార్డులు, పింఛన్లకు సంబంధించిన వినతులు అత్యధికంగా వచ్చాయని, ఈ అర్జీలన్నీ ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని చెప్పారు.

ముగ్గుల్లో... చేనేత రంగుల్లో...

సంక్రాంతి సెలవులకి ఇంకా వారం పైనే టైం ఉంది. కానీ, సంక్రాంతి ఫ్యాషన్స్ సందడి మాత్రం ఎప్పుడో మొదలైపోయింది. రంగురంగుల ముగ్గుల హరివిల్లులతో వాకిళ్లు సంక్రాంతి సంబరాలకు స్వాగతం పలుకుతుంటే... ఇంద్రధనుస్సును నేల మీదకి దించేస్తున్నారు ఫ్యాషన్ డిజైనర్లు. అది కూడా చేనేత వస్త్రాలతో.. అలా ముస్తాబైన సంక్రాంతి వస్త్ర సోయగాల ఆనందహేల ఇది.

సొగసు



ఆకుపచ్చ రంగు ఇక్కత్ పోచంపల్లి చీర మీదకు డిజైన్ చేసిన బ్లౌజ్ ఇది. సంక్రాంతికి గోదాదేవిని పూజిస్తారు. అందుకని ఈ బ్లౌజ్ మీద మగ్గం వర్క్‌తో గోదాదేవిని డిజైన్ చేశారు. అమ్మవారిని పద్మంలో ఉంచారు. బ్లౌజ్ మీద విడిగా మరికొన్ని పద్మాలను మగ్గం వర్క్ చేశారు. త్రెడ్ వర్క్, జర్దోసిలను ఎంబోజ్ చేశారు. ఈ చీరను పెద్ద వాళ్లు కట్టుకుంటే చీరలో వచ్చిన బ్లౌజ్‌ను కుట్టించుకోవచ్చు. అదే యంగ్ జనరేషన్ అయితే ఇక్కడ చూపించినట్టు బ్లౌజ్‌ను డిజైన్ చేయించుకుంటే బాగుంటుంది. ఈ చీర మీదకు ట్రెడిషనల్ బ్లౌజ్‌తో పాటు బ్రొకేడ్ బ్లౌజ్ కూడా వేసుకోవచ్చు.
చీర: 10,000 రూపాయలు
బ్లౌజ్: (బ్లౌజ్ పీస్+ స్టిచ్చింగ్ కలిపి) 6,000 రూపాయలు

బాటిల్ గ్రీన్ రంగు మీద యానిమల్ ప్యాటర్న్ వచ్చిన ఉప్పాడ పట్టు చీర ఇది. చీరంతా యానిమల్ మోటిఫ్స్ వచ్చి.. అంచుల్లో కిందా, పైనా కడ్డీ బోర్డరు వచ్చింది. చీరతో పాటు పింక్ పోల్కా బ్లౌజ్ వస్తుంది. దానికి బదులు పోల్కాస్ ఉన్న బెనారస్ ఫ్యాబ్రిక్ వాడారు. ఈ బ్లౌజ్‌కు బెంగాలి నెక్ ఇచ్చారు. నెక్ దగ్గర ఫ్రిల్స్ ఇచ్చారు. చుడీ చేతులు కుట్టి, వాటికి కూడా ఫ్రిల్స్ ఇచ్చారు. ఇలాంటి చీరలు యంగ్‌స్టర్స్ కట్టుకున్నా ఫ్యాషన్ లుక్ తెచ్చేందుకు బ్లౌజ్‌ను స్పెషల్‌గా డిజైన్ చేశారు. బ్లౌజ్ వెనక భాగాన గోల్డ్ రంగు పోట్లీ బటన్స్ కుట్టారు.
చీర: 8,500 రూపాయలు
బ్లౌజ్: 1,200 రూపాయలు

నలుపు రంగు ప్యూర్ బెనారస్ జ్యూట్ చీర. దీనికి కూడా చీరలో బ్లౌజ్ వస్తుంది. కానీ నేటి తరానికి నచ్చేలా బ్లౌజ్‌ను విడిగా డిజైన్ చేశారు. బాటిల్ గ్రీన్ రంగు చీరకు ఇచ్చిన బ్లౌజ్ లాంటిదే ఇది కూడా.
చీర: 8,000 రూపాయలు
బ్లౌజ్: రూ. 1,200

ఆకుపచ్చ, లేత నారింజ రంగుల కలయికతో ఉన్న జ్యూట్ పట్టు చీర ఇది. చీర మీద బొమ్మలు నేతతో కలిపే వస్తాయి. ఆ బొమ్మను బ్లౌజ్ వెనక భాగాన డిజైన్ చేశారు. ఇందుకు ఇన్‌స్ట్రుమెంట్ ప్యాటర్న్ వచ్చిన ఫ్యాబ్రిక్ తీసుకున్నారు. వీపు భాగంలో నెట్ ఫ్యాబ్రిక్ వాడి దానికి లేస్ ఇచ్చారు. బ్లౌజ్ చేతులకు గోల్డ్ లేస్ ఇచ్చారు. చీరతో పాటు బ్లౌజ్ వస్తుంది. అయితే ఈ చీరను టీనేజి అమ్మాయిలు కూడా కట్టుకునేందుకు వీలుగా డిజైనర్ బ్లౌజ్ కుట్టారు.
చీర : 7,500 రూపాయలు
బ్లౌజ్ : 2,000 రూపాయలు

ప్యూర్ ఉప్పాడ పట్టు చీర మీద ముగ్గుల్ని మగ్గం వర్క్‌తో వేయించారు. అవి హైలైట్ కావడం కోసం ముదురు బర్గండీ రంగు బ్రొకేడ్ బ్లౌజ్ కుట్టారు. బ్లౌజ్ వెనక భాగాన రెడీ మేడ్ టస్సెల్స్ ఇచ్చారు.
చీర : 11,000 రూపాయలు
బ్లౌజ్: 1,200 రూపాయలు

డిజైనర్: **సమతా రెడ్డి,** సైనిక్‌పురి, సికింద్రాబాద్
మోడల్: **కృతికాసింగ్ రాథోర్**

సేకరణ: **కిరణ్మయి**

కౌన్సెలింగ్ కార్నర్

నా నిర్ణయం సరైనదేనా?



నేను ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్నా. కొంతకాలం క్రితం మా అమ్మ అనారోగ్యంతో చనిపోయారు. అప్పటి నుంచీ నాన్న డల్ అయ్యారు. నాకు నాన్న చాలా క్లోజ్. మేమిద్దరం స్నేహితుల్లా ఉంటాం. కానీ... ఈ మధ్య ఏం చేసినా నాన్న విచారం పోగొట్టలేకపోతున్నా. చదువు, ఉద్యోగాలతో నేను బిజీగా ఉంటాను. కానీ నాన్న..! అందుకే నాన్నను మరో పెళ్లి చేసుకోమని చెప్పాలనుకుంటున్నా. అప్పుడు ఆయన గురించి దిగులు ఉండదు. నా నిర్ణయం సరైనదేనా?

- మనోజ్

చిన్నవారైనా పెద్ద మనసుతో ఆలోచించారు. ఈ వయస్సుకే ఇంత పరిణతి ఉండటం అరుదు. బహుశా నాన్నపై ప్రేమ ఇందుకు కారణమై ఉంటుంది. మీ ఆలోచనలో ఏ తప్పూ లేదు. కానీ మీ నాన్న అందుకు మానసికంగా సిద్ధమో, కాదో తెలుసుకోవాలి. మీ అమ్మగారితో ఆయనకు ఉన్న బంధాన్ని బట్టి ఉంటుందది. అందుకే తొందరపడకుండా మెల్లగా ప్రస్తావించండి. ఈ రోజుల్లో ఇదేమంత పెద్ద విషయం కాదు గానీ... మానసిక దృఢత్వానికి సంబంధించిన అంశం. మీరు ఆయన కోసం పడే ఆరాటం అర్థమైతే, ఆయన కూడా తప్పక ఆలోచిస్తారు. మంచి నిర్ణయం తీసుకుంటారు కూడా! అయితే మీది తొందరపాటు నిర్ణయం కాకుండా చూసుకోండి. చాలా మంది ముందు ఇలాగే అనుకొని, తర్వాత సర్దుకోలేక గొడవ పడతారు. మరి మీ నాన్న జీవితంలోకి మరో వ్యక్తిని మీరు మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తారా? అందుకు మీరు కూడా మానసికంగా సిద్ధం కావాలి మరి!

• **కె.శోభ,** ఫ్యామిలీ కౌన్సెలర్, హార్ట్ టు హార్ట్
shobhas292@gmail.com

కోటి లాభాల నూనె!

కొబ్బరి నూనె అనగానే కేవలం కేశాల అందాన్ని ఇనుమడింపజేయటానికే అనుకుంటాం. పగిలిన పెదవులకు ఉపశమనం కోసం, ఆహార పదార్థాల రుచిని ఇనుమడింపజేసే వంట నూనెగా వాడతారని కూడా మనకు తెలుసు. కానీ మనకు తెలియని మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు కొబ్బరి నూనెలో దాగున్నాయి.

- కొబ్బరి నూనెలో ఉండే కొన్ని రకాల ఆమ్లాలు, ట్రైగ్లిసరైట్స్‌లు వల్ల అదనంగా 200 కెలోరీల శక్తి శరీరానికి లభిస్తుంది. దీనివల్ల శరీరంలో శక్తి ఉత్పాదకత ఐదుశాతం పెరుగుతుంది.
- హానికారక సూక్ష్మజీవులను, వైరస్‌లను నిర్మూలించే లారిక్ యాసిడ్, మోనోగ్లిజరైడ్‌లు కొబ్బరి నూనెలో అధిక పాళ్లలో ఉంటాయి. దీనివల్ల ఇన్‌ఫెక్షన్లు దరి చేరవు.
- కొబ్బరి నూనెలో ఉండే ట్రైగ్లిసరైట్లను కాలేయం జీర్ణం చేసుకొని కెటోన్లను ఉత్పత్తి చే స్తుంది. ఇవి మెదడుకు తక్షణ శక్తిని ఇస్తాయి. సొంతంగా తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేని పరిస్థితుల్లో మెదడు ఉన్నప్పుడు అది విధులను నిర్వహించటానికి ప్రత్యామ్నాయ శక్తి వనరుగా ఉపయోగపడతాయి.
- కొబ్బరి నూనెలో నేచురల్ సాచ్యూరేటెడ్ ఫాట్స్ ఉంటాయి. ఇవి గుండె జబ్బులు తగ్గటానికి దోహదం చేస్తాయి. ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి.
- మతిమరుపుతో సతమతమయ్యేవారికి ట్రైగ్లిసరైట్స్ మరచిపోయిన విషయాలను తిరిగి గుర్తుకు తెచ్చుకునేందుకు సహాయపడతాయని పరిశోధనల్లో రుజువైంది. అంతేకాదు ట్రైగ్లిసరైట్స్‌ను మెదడు ఇన్సులిన్ లేకుండానే నేరుగా గ్రహిస్తుంది. దీనివల్ల మెదడు కణాలు మరింత చురుగ్గా పనిచేస్తాయి. కొబ్బరి నూనెలో ఉండే ట్రైగ్లిసరైట్స్ సులభంగా జీర్ణమవుతాయి. పాంక్రియాస్ ఎదుర్కొనే జీవక్రియల ఒత్తిడిని తగ్గిస్తాయి.
- ఆరోగ్యాన్ని దెబ్బతీసే హార్మోన్ల అసమతుల్యతను కొబ్బరినూనె నివారిస్తుంది. ఇందులో ఉండే లారిక్ యాసిడ్, ఈస్ట్రోజన్ హార్మోన్ల సమతుల్యతను కాపాడతాయి.
- నోట్లో కొబ్బరి నూనెను పోసుకొని పుక్కిలించటం వల్ల నోటి ఆరోగ్యం మెరుగుపడుతుంది.
- విటమిన్, క్యాల్షియం, మెగ్నీషియాలను గ్రహించటానికి కొబ్బరినూనె శరీరానికి సహకరిస్తుంది. ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్లు రెట్టింపు ప్రభావంతో పనిచేస్తాయి. జీర్ణాశయంలో చెడు బ్యాక్టీరియాను నిర్మూలించి, శిలీంధ్ర సంబంధిత వ్యాధులు రాకుండా చేస్తాయి.

ప్రకృతి వరం



బ్యూటీ కేర్

పార్టీలో అందంగా... ఆనందంగా..

మీ ఫ్రెండ్ బర్త్ డే పార్టీకి వెళ్లాలనుకుంటున్నారా...కానీ... వెలవెల బోతున్న మీ చర్మం, శిరోజాలు మిమ్మల్ని పార్టీకి వెళ్లడానికి సంకోచించేట్టు చేస్తున్నాయా? ఇందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి. వాటిని పాటిస్తే మీరు అందంగా కనిపిస్తారు. ఆ టిప్స్ ఏమిటంటే...

- పార్టీకి వెళ్లడానికి ఒకరోజు ముందే మేనిక్యూర్, పెడిక్యూర్ చేయించుకోవాలి. గోరువెచ్చటి నీళ్లల్లో చేతులు, పాదాలు కాసేపు ఉంచి పొడి టవల్‌తో తుడుచుకోవాలి. ఆ తర్వాత చేతులకు, కాళ్లకు స్కిన్ క్రీమ్ రాయాలి. ఇలా చేస్తే చర్మం మృదువుగా తయారవుతుంది.
- చేతులు మరింత అందంగా కనిపించాలంటే నిమ్మరసంలో చక్కెర వేసి ఆ మిశ్రమాన్ని చేతులకు పట్టించాలి.
- వ్యాక్సింగ్, త్రెడింగ్ కూడా చేయించుకోవాలి.
- ఒక టీస్పూను తేనె, రోజ్ వాటర్, పాలపొడి మూడింటినీ కలిపి పేస్టులా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని 20 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీళ్లతో ముఖం కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల ముఖం ఎంతో మృదువుగా తయారవుతుంది.
- కళ్లకింద ఉబ్బినట్టు ఉంటే చల్లటి కాటన్‌వూల్‌తో చేసిన ఐప్యాడ్స్‌ను రోజ్ వాటర్‌లో ముంచి కళ్ల మీద పెట్టుకోవాలి. టీ బ్యాగ్స్‌ను కూడా ఇందుకు వాడొచ్చు.
- ముఖం మీదున్న మచ్చలు, మొటిమలు కనిపించకుండా ఉండేందుకు లైట్‌గా రెండు షేడ్స్ ఫౌండేషన్ మాత్రమే వేసుకోవాలి.
- స్మోకీ ఐస్ లుక్ ఉండాలి. ఐ లాషెస్ కూడా మీ అందాన్ని ఇనుమడిస్తాయి.
- పార్టీ రాత్రిపూట కాబట్టి ఎరుపు, పగడపు రంగు లేదా ముదురుగులాబీ రంగు లిప్‌స్టిక్ పెదాలకు వేసుకుంటే అందరిలో మరింత అందంగా తళుక్కుమంటారు.
- శిరోజాలు కాంతివిహీనంగా ఉన్నాయని బాధపడకండి. షాంపుతో తల స్నానం చేసే ముందు కండిషనింగ్ చేయించుకోవాలి. ఒక స్పూను వెనిగర్, తేనెల్లో గుడ్డులోని తెల్ల, పచ్చసొన జ్యూసును కలిపి పేస్టులా తయారుచేసి మాడుకు పట్టించాలి. తలను రుద్దుకునే ముందు శిరోజాలను వేడి టవల్‌లో ముడిచి 20 నిమిషాలు అలాగే ఉంచుకోవాలి. ఇలా చేయడం వల్ల జుట్టులోని డల్‌నెస్ పోయి పట్టులా, కాంతివంతంగా శిరోజాలు తయారవుతాయి.





ధర్మ సందేహం


వామాచారం అంటే ఏమిటి?

అనాదిగా దేవతా ప్రసన్నతను పొందడానికి అనుసరిస్తున్న అనేక పద్ధతులున్నాయి. వీటిలో ప్రధానమైనది దక్షిణాచారం. వేదమార్గాన్ని అనుసరించి, మోక్షాన్ని కోరుకుంటూ, శాంతియుతమైన, నిర్వికారమైన మార్గాల్లో చేసే ఆరాధన దక్షిణాచారం. వామాచారం దీనికి పూర్తిగా విరుద్ధం. దీనిలో తంత్ర పద్ధతులకు ప్రాధాన్యం ఉంటుంది. పంచ 'మ'కారాలు వామాచారానికి కీలకమని పండితులు చెబుతారు. అవి మద్యం, మాంసం, మత్స్యం, ముద్ర, మైథునం. ఇలాంటి ఆహార విహారాలతో ఆరాధన చేస్తే దేవతలు సులువుగా ప్రసన్నమవుతారనీ, ఐహికమైన కోరికలు వేగంగా సిద్ధిస్తాయనీ ఈ మార్గాన్ని అనుసరించే సాధకుల నమ్మకం. నిజానికి వామాచార పద్ధతులు వేలాది సంవత్సరాల క్రితమే ఆచరణలో ఉండేవి. వాటిలో అనేక రకాలున్నాయి. ముఖ్యమైన రకాలు అయిదు (కౌలము, వామము, చీనము, సిద్ధాంతము, శాంబరము) అని 'మేరు తంత్రం' అనే ప్రాచీన గ్రంథం వివరిస్తోంది. హింస, వాంఛ, పశుత్వం, రాక్షసత్వం, వావివరుసలు లేని విశృంఖలత్వం వామాచారంలో ప్రధాన అంశాలనీ, ఇవి ఆమోదయోగ్యం, అనుసరణీయం కాదనీ ఆ గ్రంథం పేర్కొంటోంది. ఆది శంకరాచార్యుల కాలం నాటికి వామాచారాన్ని అనుసరించేవారి సంఖ్య చాలా ఎక్కువగా ఉండేదనీ, కొన్ని ఆలయాలు కేవలం తాంత్రిక, వామాచారాలకే ప్రత్యేకించి ఉండేవనీ పెద్దలు అంటారు. ఆ ఆలయాల్లో ఉగ్రరూప దేవతలను శ్రీచక్ర ప్రతిష్ఠాపన ద్వారా శాంతమూర్తులుగా శంకరాచార్యులు మార్చారనీ, దక్షిణాచారాన్ని అనుసరించి ఆగమ యుక్తమైన పూజావిధానాలను నిర్దేశించారనీ చెబుతారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన అమ్మవారికి శైలిపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంటా, కూష్మాండ, స్కంధమాత, కాత్యాయని, కాలరాత్రి, భైరవీ, సర్వసిద్ధి అనే తొమ్మిది పేర్లు ఉన్నాయి. ఈ పేర్లతో వామాచార విధానంలో ఒకప్పుడు ఈ అమ్మ వారికి పూజలు జరిగేవి. వామాచారం... అంటే జంతు బలుల వంటి తాంత్రిక విధానాలు. ఇలా చేయడం వల్ల అమ్మవారు భీకర స్వరూపిణిగా ఉంటారనే ఉద్దేశంతో, ఆదిశంకరులు ఆ పేర్లను మార్చి వేసి, అమ్మవారికి లలితా రూపాన్ని ఇచ్చారు. అప్పటి నుంచి ఇక్కడ సాత్విక పూజలు జరుగుతున్నాయి.



స్వర నీరాజన చక్రవర్తి

రేపు త్యాగరాజస్వామి ఆరాధన





సూరి నాగమ్మ భక్తి

శ్రీరమణ కథామృతం

(గత సంచిక తరువాయి)



కరుణా సముద్రుడు

ధర్మపథం



కత్తులు కరాళ నాట్యం చేస్తూ నెత్తుటేరులు పారించే కాలంలో, మానవ జాతికి కరుణ గురించి బోధించి, కళ్ళు తెరిపించిన కరుణామయుడు బుద్ధుడు. యజ్ఞయాగాల పేరుతో వేలాది జీవుల ప్రాణాలు అగ్నికి ఆహుతి అయ్యే సమయంలో ధార్మిక మార్గాన్ని చూపించి, జీవుల బలుల్ని ఆపిన జీవ కారుణ్యమూర్తి బుద్ధుడు.

ఆయన సర్వస్వాన్నీ వదిలి, జ్ఞానార్జన కోసం, దుఃఖ నివారణ మార్గం కోసం అన్వేషిస్తూ వచ్చిన మొదటి రోజుల్లో మగధ రాజధాని రాజగృహ సమీపంలోని పాండవ పర్వతాలపై ఉండేవాడు.

ఒకనాడు... ఆయన రాజగృహ సమీప మార్గంలో ఉన్నాడు. అదే సమయానికి ఆ దారివెంట ఒక గొర్రెల మంద రావడం చూశాడు. ఆ మంద చివర ఒక కుంటి గొర్రె పిల్ల ఉంది. అది నడవలేక మందకు చాలా వెనుకబడిపోయింది. ఆర్తిగా అరుస్తూ వస్తోంది. దాని పిలుపు విని ఆ గొర్రె పిల్ల తల్లి తల్లడిల్లుతూ, మందలోంచీ పరుగు పరుగున వెనక్కి వచ్చి ఆ పిల్ల చుట్టూ తిరుగుతోంది. మళ్ళీ మందలోకి పరుగు తీస్తోంది.

వెంటనే బుద్ధుడు వచ్చి, గొర్రె పిల్లను ఎత్తుకుని మంద వెంట నడిచాడు. తల్లి గొర్రె వచ్చి బుద్ధుని చుట్టూ తిరిగి ఆయన వెంట పడింది. బుద్ధుడు మందను తోలుకుపోతున్న కాపరులతో-

"ఈ మంద ఎక్కడికి?" అని అడిగాడు.

"మన రాజుగారు యజ్ఞం చేస్తున్నారు. దానిలో బలివ్వడానికి!" అన్నారు.

ఆ మాట విన్న బుద్ధుని మనసు కరుణా సాగరమై పొంగింది. ఆ గొర్రె పిల్లను ఎత్తుకొని ఆ మంద వెంటే వెళ్ళాడు. యజ్ఞవాటిక చేరుకున్నాడు. అక్కడ గొర్రెలు, ఆవులు, దున్నలు, ఎద్దులు, గుర్రాలు మందలు మందలుగా ఉన్నాయి.

గొర్రె పిల్లను ఎత్తుకొని యాగశాలలోకి వచ్చిన బుద్ధుణ్ణి రాజు బింబిసారుడు చూశాడు. గబగబా బుద్ధుని దగ్గరకు వచ్చి నమస్కరించాడు.

"రాజా! ఇన్ని జంతువుల్ని బలి ఇస్తున్నారా?" అని అడిగాడు బుద్ధుడు.

"అవును. రాజ్య క్షేమం కోసం" అన్నాడు రాజు.

ఆ పక్కనే ఉన్న యజ్ఞ నిర్వాహకుడు, రాజ పురోహితుడు కూటదంతుడు రాజుకు వంత పాడాడు.


అప్పుడు బుద్ధుడు "రాజా! ఇన్ని మూగ జీవాల్ని బలి ఇస్తే పుణ్యం ఎలా వస్తుంది? ఇన్ని ప్రాణాలు తీసిన పాపం దక్కుతుంది. ఈ పాపపు దారి వెంట మోక్షానికి ఎలా వెళ్ళగలుగుతావు? అయినా ఒకటి చెప్పు. పచ్చగడ్డి మేసి, కడుపారా నీరు త్రాగి, చెట్టు నీడకు చేరి, నెమరువేస్తూ ఉన్న పశువుల్ని చూస్తే మీ కంటికి ఇంపుగా ఉంటుందా? లేక తలలు తెగి, రక్తపు మడుగులో గిలగిలా తన్నుకుంటూ ప్రాణాలు విడుస్తున్న జంతువుల్ని చూస్తే ఇంపుగా ఉంటుందా? ఈ రెండిటిలో ఏ దృశ్యం మీకు ఆనందాన్నిస్తుంది? ఏది అందంగా కనిపిస్తుంది?" అని అడిగాడు.

రాజు ఆలోచనలో పడ్డాడు. ఆ ఆలోచనలకు కూటదంతుడు అడ్డుపడ్డాడు. రాజు బుద్ధుని చేతిలోని గొర్రె పిల్లను చూశాడు. అది ప్రేమతో బుద్ధుడి భుజాల్ని నాకుతూ కనిపించింది. దయచూపితే జంతువులు కూడా ప్రేమను పంచుతాయనిపించింది.

"కూటదంతా! యజ్ఞాన్ని విరమించండి!" అని ఆజ్ఞాపించాడు బింబిసారుడు.

అలా బుద్ధుడు ఆ తరువాత తన జీవితకాలంలో ఎన్నో మూగజీవాల ప్రాణాలు బలికాకుండా కాపాడాడు. అందుకే ఆయన ఈ ప్రపంచంలో జాలి, కరుణ, దయ, ప్రేమ, వాత్సల్యం, జీవ కారుణ్యం, మానవీయత అనే విత్తనాలు మొలిపించిన తొలకరి వాన. సమతా మమతలు పలికించిన ధర్మవీణ. మానవ రూపం ఎత్తిన మహా కరుణ.

- బొర్రా గోవర్ధన్



పేదవాడే ప్రధానం!




ప్రేమమార్గం

...క్రైస్తవంలో పేదవాడే ప్రధానం! పేదరికం మనిషి వైఫల్యం వల్ల ఏర్పడిన సామాజిక పరిణామమన్నది దేవుని బోధల సారాంశం. ఆకలి చావులు, అన్నదాతల ఆత్మహత్యలు విపరీతంగా పెరుగుతున్న ప్రస్తుత కాలంలో ఆర్థిక అసమానతలు కనీసం తగ్గుముఖం పట్టాలని ఈ కొత్త ఏడాదిలో కోరుకుందాం!

● సుశీల్ సందేశ్

అంతా ఆయనే!




నవజీవనవేదం

ఆలయాలు ఎందుకు?

సద్గురువాణి



● డా. గరికిపాటి నరసింహారావు



- సద్గురు జగ్గీవాసుదేవ్

డైలీ సుడోకు - 69

		7					3	
6		2		1	9			
4			6					
		4	3				5	
	1						8	
	7				6	9		
					5			9
			1	7		5		2
	4					7		

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 68 సమాధానం

[illegible]



మీ హృదయంలో ఒక అయస్కాంతం ఉంది. అది నిజమైన స్నేహితుల్ని ఆకర్షిస్తుంది. ఆ అయస్కాంతమే నిస్వార్థపరత్వం. అంటే ఇతరుల గురించి ఆలోచించడం. మొదట మీరు ఇతరుల కోసం జీవించడం నేర్చుకోండి... అప్పుడు వాళ్లు మీ కోసం జీవిస్తారు.

● పరమహంస యోగానంద



సందేశం

ఇహంతోనే పరం!

జీవితం... అసంఖ్యాక సంబంధాల నిలయం. అదో విచిత్ర దర్శిని. జీవితం ఓ మహత్తరమైన సాధన. జీవితం ఒక ఆట... ఒక యథార్థం. కళ్ళకు కట్టినట్టు కనిపిస్తున్న వాస్తవం! మనసులోని కోరికల గుర్రాలు పట్టు తప్పి ఎటుపడితే అటు లాక్కెళుతున్నాయి. ఈ జీవితం మళ్ళీ మళ్ళీ దొరికే యోగం కాదంటున్నాయి. సుఖాలను సాధ్యమైనంతవరకూ ఆస్వాదిస్తూ, జీవితాన్ని సంపూర్ణంగా అనుభవించమంటున్నాయి. అనుక్షణం వేధించే కోర్కెలనే వ్యసనాల దాడులు, సైతాన్ చూపే అరచేతి స్వర్గాలు మనసుపైనా, మస్తిష్కంపైనా, ఆలోచనలపైనా పడి సతమతమవుతూ ఉంటే... అదుపులేని మనుషులు కొంతమంది చలించిపోతున్నారు. వాటి ధాటికి తట్టుకోలేక నిర్భీతిగా కోర్కెలకు దాసోహమంటున్నారు. అవి మద్యపానం, జూదం, వ్యభిచారం, వడ్డీ వ్యాపారం, లంచగొండితనం లాంటివి ఏవైనా కావచ్చు. మరికొంతమంది మానవులు ఇహమంతా వట్టి భ్రమ, మాయ అన్న నిర్ణయానికి వచ్చేస్తున్నారు.

అలాగే ఈ జీవితం వ్యక్తిగతంగానూ, సామూహికంగానూ నిరంతరం ఓ అగ్నిపరీక్ష. నిరంతరం ఓ పోరాటం.

ఇహలోక జీవితం ఒక ఆట, ఒక తమాషా మాత్రమే. వాస్తవానికి నష్టం నుండి తప్పించుకోవాలనుకొనేవారికి పరలోకవాసమే అత్యంత శ్రేష్ఠమైనది.

(అంతిమ దివ్య ఖుర్‌ఆన్ 6:32)

జీవితంలో ప్రతి మనిషీ తన మరణానంతరం మరొక ప్రపంచంలోకి (మరో లోకం) అడుగుపెడతాడు. అదొక అద్భుతమైన లోకం. జీవితంలో ప్రతి మనిషి మజిలీ స్వర్గం లేదా నరకం అవుతుంది. ఈ స్వర్గ నరకాల గురించి విశ్వసించి సత్కార్యాలూ లేదా మంచి పనులూ (ఐదు పూటలా నమాజ్, బంధువుల హక్కులు, జకాత్, ఉపవాస రోజాలు, ఏకేశ్వరోపాసన, తల్లితండ్రుల పట్ల విధేయతా భావన తదితర పనులు) చేసిన వారికి అల్లాహ్ బహుమతులూ, విలువైన కానుకలూ ఇచ్చి సత్కరిస్తాడు. ఆ స్థలాన్నే 'స్వర్గం' అంటారు.

దుష్ట కార్యాలు చేస్తూ, ఇష్టానుసారంగా తిరస్కార వైఖరితో గడిపినట్టయితే- పరలోకంలో తాను తప్ప మరో ఆరాధ్యుడు లేనివాడైన అల్లాహ్... బాధలకూ, కష్టాలకూ గురిచేస్తారు. అక్కడ మనుష్యులు బాధాపూరితమైన శిక్షలతో కూడిన జీవితాన్ని గడుపుతారు. కష్టాలకు గురై, శిక్షలు అనుభవించే స్థలాన్ని 'నరకం' అంటారు.

పరలోక దృక్పథం అనేది ప్రతి మనిషిలో సత్కార్యాలు చేయాలనే అభిలాషను కలిగించాలి. కచ్చితంగా చెప్పాలంటే... మంచి పనులు చేస్తూ జీవితం గడపడం వల్ల ప్రాపంచిక జీవితం చక్కగా సాగుతుంది. మనం ప్రాపంచిక జీవనంలో చేసిన మంచిపనులు, పుణ్యకార్యాలూ వృథాకావు. అంతంకాని, శాశ్వతంగా ఉండే పరలోక జీవితం ఒకటుంది. అందులో ఎటువంటి సందేహమూ లేదు. అక్కడ దీని ప్రతిఫలం తప్పక లభిస్తుంది.

ఈ ప్రాపంచిక జీవితం ఒక క్రీడ, ఒక వినోదం తప్ప మరేమీ కాదు. అసలు జీవన గృహం పరలోక గృహమే.

(అంతిమ దివ్య ఖుర్‌ఆన్ 29:64)

మానవుడు తన జీవితంలో ఋజు వర్తనను అవలంబించకపోవడానికి అసలు కారణం దైవం పంపిన మార్గదర్శకత్వంలోని యథార్థం అర్థం కాకపోవడం కాదనీ, ఇహం తరువాత పరం ఉందన్న నిజాన్ని నమ్మలేకపోవడమేననీ అంతిమ దివ్య ఖుర్‌ఆన్ స్పష్టంగా చెబుతోంది.

■ మహమ్మద్ వహీదుద్దీన్

ఇస్తేనే ధన్యత!

"లక్ష్యంపై ఉండే శ్రద్ధ సాధనపైనా ఉండాలన్నదే నా జీవితంలో నేర్చుకున్న గొప్పపాఠం. ఆ ఒకే సిద్ధాంతం నుంచి నేను అనేక పాఠాలను ఎప్పుడూ నేర్చుకుంటూనే ఉన్నాను. కార్యసిద్ధికి అదే కీలకం. గమ్యంపై మనకు ఎంత శ్రద్ధ ఉంటుందో, దాని గమనంపై కూడా అంతే శ్రద్ధ ఉండాలి.

ఇతరుల పట్ల మన కర్తవ్యం... వాళ్ళకు ఉపకారం చేయడమే! అంటే... ప్రపంచానికి సహాయపడడం అన్నమాట. అసలు మనం ప్రపంచానికి ఎందుకు సహాయపడాలి? ప్రపంచానికి సహాయపడడమంటే మనకు మనం సహాయం చేసుకోవడమే! ఎత్తయిన పీఠం మీద నిలబడి, చేతిలో అయిదు పైసలు పుచ్చుకొని, "...బిచ్చగాడా! ఇదుగో..." అంటూ దర్పంగా అనవద్దు. బిచ్చగాడు అక్కడ నిలబడినందుకు అతడి పట్ల కృతజ్ఞత కలిగి ఉండు. అతడికి దానం చేయడంతో నీకు నువ్వే ఉపకారం చేసుకుంటున్నావు. ధన్యుడయ్యేది ఇచ్చేవాడే కానీ, పుచ్చుకున్నవాడు కాదు. ఆ బిచ్చగాడి కారణంగానే నీలో కనికరం పుట్టింది. ఆ విధంగా నువ్వు వినమ్రుడివి, పవిత్రుడివి, పరిపూర్ణుడివి అవుతున్నావు. ఇలాంటి అవకాశం నీకు కలిగినందుకు ఆ బిచ్చగాడికి కృతజ్ఞుడివై ఉండు!

ఇతరులకు అపకారం తలపెట్టినప్పుడు అది వారికే కాదు, మనకూ హాని కలిగిస్తుంది. మంచి చెయ్యడం వల్ల మనకూ, ఇతరులకూ మేలు చేకూరుతుంది. కర్మయోగం ప్రకారం జరిగిన పని, దాని ఫలితాన్ని అది ఇచ్చే తీరుతుంది. దాన్ని నశింపజేయలేం. ప్రకృతిలో ఏ శక్తీ కర్మఫలితాన్ని ఆపలేదు. నేనొక చెడ్డపని చేస్తే, దానివల్ల నేను బాధను అనుభవించక తప్పదు. ఈ లోకంలో ఏ శక్తీ దానిని అడ్డగించలేదు. అదే విధంగా నేనొక మంచి పని చేస్తే, దాని సత్ఫలితాలు నాకు అందకుండా ఏ శక్తీ అడ్డుకోలేదు.


సకల శ్రేయస్సుకూ, సమస్త నీతివర్తనానికీ సంకేతపదం- 'నేను' కాదు, 'నువ్వు'. స్వర్గం ఉందో, లేదో, నరకం ఉందో, లేదో ఎవరికి కావాలి? ఆత్మ ఉంటేనేం, లేకుంటేనేం? అసలు మార్పే లేనిది ఒకటి ఉందో, లేదో ఎవరికి కావాలి? ప్రపంచం మన ముందు ఉంది... అది దుఃఖమయం. బుద్ధుడిలా దానిలోకి ప్రవేశించి దుఃఖనివారణకై నిన్ను నువ్వు అంకితం చేసుకో. ఆ ప్రయత్నంలోనే మరణించు. నువ్వు ఆస్తికుడివో, నాస్తికుడివో, వేదాంతివో, క్రైస్తవుడివో, మహమ్మదీయుడివో... ఎవరైతేనేం? అదంతా మరిచిపో. నువ్వు మొట్టమొదట నేర్చుకోవాల్సిన పాఠం ఏమిటంటే... లోకంలోని దుఃఖనివారణకు నిన్ను నువ్వు అర్పించుకోవడం!"

■ స్వామి వివేకానంద

స్వామి వివేకానంద జయంతి 8వ తేదీ (తిథుల ప్రకారం)



సందర్భం





బి.ప్రసన్న
మౌలాలి
హైదరాబాద్






సిహెచ్.కోటేశ్వరి
ఒంగోలు

18 చుక్కలు
2-2
సరిచుక్క






జె.సుశీల
పలమనేరు
చిత్తూరు జిల్లా

21 చుక్కలు
11 వచ్చేవరకు
సందు చుక్కలు





స్వరూప.బి
ఇల్లందు
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

25 చుక్కలు
3 వరుసలు
3 వచ్చే వరకు






జి.ఈశ్వరి
కొత్త మాధవరం
కడప జిల్లా



బి.శివాని
బయ్యారం
మహబూబాబాద్

21 చుక్కలు
చుక్క విడిచి చుక్క
7 వరుసలు
7 వచ్చే వరకు



గిఫ్ట్ హ్యాంపర్ విజేత

శ్రీమతి ప్రభా సుబ్బారావ్
హైదరాబాద్



26 చుక్కలు
7 వరుసలు
7 వచ్చే వరకు

మా చిరునామా: నవ్య, ముత్యాలముగ్గు, ఆంధ్రజ్యోతి కార్యాలయం, రోడ్ నెంబర్ 70, హుడా హైట్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500033.





బాలయ్య అభినయం అదిరింది

- సి.కల్యాణ్

"క్యూబ్, యుఎఫ్ఓ, జీఎస్టీతో పాటు ఇంకా పలు సమస్యలకు పరిష్కార మార్గాలను వెతికే ప్రయత్నంలో భాగంగా మార్చి 1 నుంచి సౌత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీని షట్‌డౌన్ చేయబోతున్నాం" అని నిర్మాత సి.కల్యాణ్ అన్నారు. నందమూరి బాలకృష్ణ హీరోగా కె.యస్.రవికుమార్ దర్శకత్వంలో ఆయన నిర్మించిన చిత్రం 'జై సింహా'. నయనతార, హరిప్రియ, నటాషా దోషి నాయికలు. ఈ సినిమా గురించి సి.కల్యాణ్ గురువారం విలేకరులతో మాట్లాడుతూ "'జైసింహా' చిత్రాన్ని ఇప్పటికి పదిసార్లు చూసుకున్నా. బాలయ్య ఈ చిత్రంలో వేసినట్టు ఇంతకుముందు ఎక్కడా స్టెప్పులు వేయలేదు. ఆయన అభినయం అదిరింది . నయనతార, ప్రకాష్‌రాజ్ పాత్రలు సినిమాకు హైలైట్ అవుతాయి. హై ఎమోషన్స్, స్ట్రాంగ్ ఫ్లాష్‌బ్యాక్, కుంభకోణం, వైజాగ్ ఎపిసోడ్స్ హైలైట్ అవుతాయి. 2వేల మంది పురోహితులతో ఓ ధర్నా ఎపిసోడ్ చేశాం. అది చూశాక బ్రాహ్మణులంతా బాలయ్య ఫ్యాన్స్ అవుతారు. వారి గురించి అంత గొప్పగా చెప్పారు. ప్రేక్షకులు రెండు, మూడు చోట్ల కంటితడి పెట్టుకుంటారు. కథకు తగ్గట్టుగానే బాగా ఖర్చుపెట్టి సినిమా చేశాం. హరిప్రియ, నటాషా దోషి, మురళీమోహన్, బ్రహ్మానందం పాత్రలు మెప్పిస్తాయి. రత్నం చాలా మంచి కథ ఇచ్చారు. సంగీతం చాలా బాగా కుదిరింది. తెలుగుతో పాటు తమిళంలోనూ తెరకెక్కించాలనుకున్నాం కానీ అక్కడ పెద్ద హీరోతో రీమేక్ చేస్తానని రవికుమార్‌గారు మాటిచ్చారు. అందుకే చేయలేదు" అని తెలిపారు. తదుపరి చిత్రాల గురించి మాట్లాడుతూ "సాయిధరమ్‌తేజ్‌తో వి.వి.వినాయక్ దర్శకత్వంలో తెరకెక్కించబోయే సినిమాకు 'ఇంటిలిజెంట్' అని పేరు పెట్టాం. ఇకపై నన్ను అందరూ 'ఇంటలిజెంట్ కల్యాణ్' అని పిలుస్తారు. చిరంజీవికి 'ఖైదీ' వంటి సినిమాలు ఎలాగో, సాయిధరమ్‌తేజ్‌కు ఈ సినిమా అలాంటిదవుతుంది. దీని తర్వాత 1945 అని ఒక సినిమా చేస్తున్నా. రానా, రెజీనా, బ్రహ్మానందం, సప్తగిరి అందులో కీలక పాత్రధారులు. రానా హిందీ, నేను తెలుగు, తమిళ్‌లో కె ఫిలిమ్స్ తెరకెక్కిస్తున్నాం. ప్రస్తుతం 'సంఘమిత్ర' పనులు రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతున్నాయి. దిశాపటానిని నాయికగా అనుకుంటున్నాం. ఇంకా ఫైనలైజ్ చేయలేదు" అని తెలిపారు. మార్చిలో ఇండస్ట్రీ షట్‌డౌన్ గురించి మాట్లాడుతూ "మార్చి 1 నుంచి పరిశ్రమను షట్‌డౌన్ చేయబోతున్నాం. జీఎస్టీ అనేది కార్పొరేట్ కంపెనీలు నిర్మించే సినిమాలకు సరిపోతుందేమో కానీ, మాలాంటి ఇండివిడ్యువల్ నిర్మాతలకు సరికాదు. అలాగే క్యూబ్, యుఎఫ్ఓల వల్ల చాలా నష్టం కలుగుతోంది. మరీ ముఖ్యంగా చిన్న సినిమాలు చితికిపోతున్నాయి. సినిమాలను ఆపితే ముందు నష్టపోయేది వర్కర్లు, థియేటర్లవాళ్లే. అందుకే ఇన్నాళ్లూ సంయమనం పాటించాం. మాలోనే దొంగలున్నారు. ఆ వ్యాపారాలు చేస్తున్నారు. ఎవరి వ్యాపారం వాళ్లది. దాన్ని ఎవరూ ఏమీ అనలేదు. కాకపోతే అంతా న్యాయంగా ఉండాలని పోరాడబోతున్నాం" అని అన్నారు. నైజామ్ మార్కెట్ గురించి మాట్లాడుతూ "ప్రస్తుతం నైజామ్‌లో ముగ్గురు డిస్ట్రిబ్యూటర్లు తయారయ్యారు. సినిమాలు కొంటేవాళ్లే కొనాలి. లేకపోతే ఇంకెవరినీ కొననివ్వడం లేదు. మరి కొద్దిరోజుల్లోనే దాని తీవ్రత తెలుస్తుంది. ఇదిలాగే కొనసాగితే నిర్మాతలు సినిమాలు చేయలేరు. అప్పుడు ప్రాథమికంగా హీరోలు సినిమాలు తీసుకోవాల్సి ఉంటుంది. సినిమా నిర్మాణంలో ఉన్న కష్టాలు వారికీ మెల్లమెల్లగా అర్థమవుతాయి. ఆ తరువాత మాత్రం గడ్డు పరిస్థితి ఉంటుంది" అని ఆయన చెప్పారు.





అడ్డా హైదరాబాదే!

దేనికి? రజనీకాంత్ '2.0' టీజర్ విడుదలకు! శంకర్ దర్శకత్వంలో లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ టీజర్ ఇప్పటికే విడుదల కావాల్సింది. అయితే... సినిమా విడుదల వాయిదా పడడంతో టీజర్ విడుదల కూడా వెనక్కి వెళ్లింది. ఈలోపు మలేషియాలో జరగనున్న కోలీవుడ్ స్టార్ నైట్‌లో టీజర్ విడుదల చేస్తారనే వార్తలొచ్చాయి. వీటిని ఖండించిన చిత్రనిర్మాణ సన్నిహిత వర్గాలు "హైదరాబాద్‌లోనే ఫిబ్రవరిలో '2.0' టీజర్ విడుదల చేస్తారు. ఈ నెలాఖరున ఎప్పుడనేది (తేదీ) చెబుతారు" అని తెలిపాయి. ఏప్రిల్ 14న ప్రేక్షకుల ముందుకొస్తున్న 2.0 సుమారు 37 ఏళ్ల తర్వాత సౌదీలో విడుదల కానున్న సినిమాగా రికార్డు సృష్టించడానికి సిద్ధమవుతోంది. 1980లో సౌదీ ప్రభుత్వం థియేటర్లను మూసేస్తూ నిర్ణయం తీసుకుంది. సౌదీలో చిత్రాన్ని విడుదల చేసేందుకు వీలుగా '2.0' చిత్ర బృందం అక్కడి ప్రభుత్వంతో చర్చలు జరుపుతోందట! హిందీ నటుడు అక్షయ్‌కుమార్ యాంటీ హీరోగా, అమీ జాక్సన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ స్వరకర్త.

'ఎఫ్2'లో... మెహరీనోచ్


మెహరీన్

'ఎఫ్2' అంటే... ఫన్ అండ్ ఫ్రస్టేషన్! వెంకటేశ్, వరుణ్‌తేజ్ హీరోలుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'దిల్' రాజు నిర్మించనున్న సినిమా పేరు. ఇందులో సింగిల్ ఎఫ్‌గా మెహరీన్‌ని ఎంపిక చేశారని టాక్. ఈసారి 'ఎఫ్' అంటే ఫీమేల్ లీడ్(హీరోయిన్). 'ఎఫ్2'లో ఇద్దరు హీరోయిన్లకు చోటుంది. ఒకరు వెంకీకి జోడీగా, మరొకరు వరుణ్‌కి జోడీగా! వెంకీ సరసన నటించే హీరోయిన్ కోసం చిత్ర బృందం అన్వేషిస్తోంది. వరుణ్‌కి జంటగా మెహరీన్ నటించనున్నారు. ఏప్రిల్‌లో ఈ సినిమా చిత్రీకరణ మొదలుకానుందని చిత్రనిర్మాణ సంస్థ సన్నిహిత వర్గాల సమాచారం.

ఆ నాలుగూ మా సినిమాకు స్తంభాలు

- లగడపాటి



"దేశభక్తి, ప్రేమ, కుటుంబం, సమాజం అనేవి మా 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా'కి మూల స్తంభాలు. మా సినిమా 'ఫస్ట్ ఇంపాక్ట్' మోస్ట్ వ్యూవ్డ్ వీడియోల్లో మూడో స్థానంలో ఉన్నందుకు ఆనందంగా ఉంది. 29 గంటల్లో కోటి మందికి పైగా చూశారు. ప్రేక్షకుల అంచనాలకు రెట్టింపుగా ఉండేలా సినిమాను తీర్చిదిద్దుతున్నాం" అని లగడపాటి శ్రీధర్ అన్నారు. అల్లు అర్జున్ హీరోగా వక్కంతం వంశీ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా'. లగడపాటి శిరీషా శ్రీధర్, బన్నీ వాసు, కె.నాగబాబు నిర్మాతలు. అను ఇమ్మాన్యుయేల్ నాయిక. గురువారం హైదరాబాద్‌లో లగడపాటి శ్రీధర్ మాట్లాడుతూ "బన్నీ ఫాలోయర్స్ గురించి చాలా విన్నాను. ఇప్పుడు తొలిసారి చూసి ఆశ్చర్యపోయాను. మా చిత్రంలో కథ కొత్తగా ఉంటుంది. పాత్ర కోసం బన్నీ తనను తాను చాలా మౌల్డ్ చేసుకున్నారు. అమీర్‌ఖాన్ తర్వాత ఆ స్థాయి హీరో బన్నీ అని నమ్ముతాను. ఆయన పాన్ ఇండియా స్టార్. తెలుగు సినిమా స్థాయిని 'బాహుబలి' ఒక స్థాయికి తీసుకెళ్లింది. అదే స్థాయికి మా సినిమా చేరుతుంది. ఇంటర్వెల్‌కే సినిమా హిట్ టాక్ తెచ్చుకోవాలనే కోరిక నాకు చాలా ఉండేది. ఈ సినిమా ఫస్ట్ ఇంపాక్ట్‌కే గొప్ప పేరు తెచ్చుకోవడం ఆనందంగా ఉంది. మంచి టాప్ మోస్ట్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు. మన ఫైట్ మాస్టర్లతో పాటు బ్యాంకాక్ మాస్టర్ కిచా కూడా పనిచేశారు. వేసవి కానుకగా ఏప్రిల్ 27న చిత్రాన్ని విడుదల చేస్తాం. అన్నీ భాషల్లో డబ్బింగ్ చేద్దామని అనుకున్నాం. కానీ అల్లు అర్జున్ భవిష్యత్ ప్రణాళికలను దృష్టిలో ఉంచుకుని కాస్త ఆగాం. ప్రస్తుతం 70 శాతం షూటింగ్ పూర్తయింది. ఇంకో 40 రోజులు షూటింగ్ చేస్తే మొత్తం పూర్తవుతుంది" అని తెలిపారు.



కలెక్టర్‌గారి 'కర్తవ్యం'


నయనతార

నయనతార కలెక్టర్‌గా నటించిన తమిళ చిత్రం 'ఆరమ్'. తెలుగులో 'కర్తవ్యం' టైటిల్‌తో ఆర్.రవీందర్, శరత్‌మరార్ విడుదల చేస్తున్నారు. గోపీ నైనర్ దర్శకుడు. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని క్లీన్ 'యు' సర్టిఫికెట్ పొందింది. నిర్మాతలు మాట్లాడుతూ "పొలిటికల్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో నయనతార కలెక్టర్‌గా కనిపిస్తారు. తమిళంలో చక్కని విజయాన్ని అందుకోవడమే కాకుండా నయనతార క్రేజ్‌ను రెట్టింపు చేసింది. శరత్ మరార్‌తో కలిసి తెలుగులో ఈ చిత్రాన్ని విడుదల చెయ్యడం ఆనందంగా ఉంది. జిబ్రాన్ సంగీతం ఆకట్టుకుంటుంది. త్వరలో సినిమాను విడుదల చేస్తాం" అని అన్నారు.





మాల్యా ప్రకటిత నేరగాడు



న్యూఢిల్లీ : వేల కోట్ల రూపాయలు ఎగవేసి లండన్‌లో తల దాచుకుంటున్న లిక్కర్ కింగ్ విజయ్‌మాల్యాను ఢిల్లీ కోర్టు ప్రకటిత నేరగాడిగా ప్రకటించింది. ఫెరా నిబంధనల ఉల్లంఘన కేసులో పలుమార్లు సమన్లు జారీ చేసినప్పటికీ కోర్టు ముందు మాల్యా హాజరుకాని నేపథ్యంలో చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ దీపక్ షెరావత్ ఈ ఆదేశాలను జారీ చేశారు. సమన్లు జారీ అయిన మాల్యా గానీ ఆయన తరఫున ప్రతినిధులు గానీ కోర్టు ముందు హాజరుకాలేదు. ఈ నేపథ్యంలో మాల్యాను ప్రకటిత నేరగాడిగా ప్రకటించినట్లు కోర్టు పేర్కొంది.

ప్రతిబంధకాలున్నా..

సానుకూల పవనాలు



జిడిపి-2018

ఆర్థిక రంగం వృద్ధి రేటుపై భిన్న అంచనాల నడుమ కొత్త ఏడాది ప్రారంభం అయింది. ఈ ఏడాది రికవరీ సాధ్యమేనని కొందరంటుంటే మరి కొంత కాలం కూడా స్తబ్ధత తప్పదని మరి కొందరు హెచ్చరిస్తున్నారు. డీమానిటైజేషన్, జిఎస్‌టి ప్రతికూలతల వల్ల వరుసగా రెండు త్రైమాసికాలుగా క్షీణించిన ఆర్థిక రంగంలో ప్రస్తుత పరిస్థితులు ఎలా ఉన్నాయి, ఈ ఏడాది సానుకూలతలేమిటి, ప్రతికూలతలేమిటి, ముందు సవాళ్లు ఎన్నున్నాయి అనే అంశాలపై ప్రముఖ ఆర్థిక రంగ విశ్లేషకుడు **కె నరసింహమూర్తి** వ్యాసం ఆంధ్రజ్యోతికి ప్రత్యేకం...

వరుసగా రెండు త్రైమాసికాలుగా ప్రతికూలతలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆర్థిక రంగానికి కలిసి వచ్చే పలు సంకేతాలు, సానుకూలతలు కొత్త ఏడాది తెర పైకి తీసుకువచ్చింది. ప్రభుత్వం చేపట్టిన డీమానిటైజేషన్, జిఎస్‌టి సంస్కరణల కారణంగా 2017 సంవత్సరం మిశ్రమ ఫలితాలను అందించగా 2018 సంవత్సరం ఇందుకు కాస్తంత భిన్నంగానే ఉండవచ్చనిపిస్తోంది. పలు సానుకూల సంకేతాలు వెలువడినప్పటికీ రానున్న కాలంలో చోటు చేసుకోనున్న సంఘటనల నేపథ్యంలో కొన్ని ఎదురుగాలులు కూడా తప్పకపోవచ్చు. దేశీయ, విదేశీ యవనికలపై చోటు చేసుకోగలవనుకుంటున్న సంఘటనల కారణంగా కొన్ని ఆందోళన కలిగించే పరిణామాలు కూడా తప్పకపోవచ్చు.

సానుకూలతలను పరిగణనలోకి తీసుకుంటే ఇన్‌ఫ్రా, ఎగుమతి రంగాల పునరుజ్జీవం, విదేశీ నిధుల రాక పెరగడం, పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడం, డాలరు మారకంలో రూపాయి బలంగా నిలవడం, రియల్టీ రంగం పుంజుకోవడం వంటివి ఉన్నాయి. ప్రజల్లో కొన్ని భయాలున్నా డీమానిటైజేషన్, జిఎస్‌టి ప్రభావం నుంచి ఆర్థిక రంగం క్రమంగా బయటపడుతూ ఉండడమే వివిధ రంగాల్లో పునరుజ్జీవానికి కారణం. ప్రభుత్వంలో అత్యున్నత స్థాయిలో అవినీతి, కుంభకోణాలు లేకపోవడం, స్వచ్ఛమైన ప్రభుత్వం అన్న భావం ప్రజల్లో ఉండడం, ప్రపంచదేశాలు కూడా ఈ వాస్తవాలను గుర్తించడం ఆర్థిక రంగానికి సానుకూలత కల్పించిన అంశాలు.


సానుకూలతలివే...

- ఆర్థిక రంగానికి కీలకం అయిన ఎనిమిది మౌలిక రంగాల్లో పునరుజ్జీవం ఏర్పడింది. నవంబరు నెలలో ఈ రంగాల్లో 6.8 శాతం వృద్ధి నమోదయింది. 13 నెలల విరామం అనంతరం ఈ రంగంలో మంచి పురోగతి కనిపించింది. రిఫైనరీ ఉత్పత్తులు, స్టీల్, సిమెంట్, విద్యుత్ రంగాలు ఇందుకు ఆలంబనగా నిలిచాయి. కార్ల అమ్మకాలు కూడా నాలుగేళ్ల గరిష్ఠ స్థాయికి పెరిగాయి. డీమానిటైజేషన్, జిఎస్‌టి ప్రభావాల నుంచి వ్యవస్థ, ప్రజలు కూడా సర్దుబాటుకావడంతో ఈ వృద్ధి సాధ్యమైంది.
- విదేశీ నిధుల రాక ఏప్రిల్-అక్టోబరు నెలల మధ్య 30 శాతం పెరిగింది. ఇటీవలికాలంలో నిధుల రాకలో గరిష్ఠస్థాయి ఇదే. వీటిలో 40 శాతం రుణాల రూపంలో వచ్చినా ఆర్థిక వ్యవస్థ మీద విదేశీ ఇన్వెస్టర్ల నమ్మకానికి అవి దర్పణం పడుతున్నాయి. డీమానిటైజేషన్, జిఎస్‌టి రెండు సంస్కరణలు ఆర్థిక రంగానికి ఉత్తేజం కల్పిస్తాయన్న నమ్మకంతోనే విదేశీ పెట్టుబడులు వస్తున్నాయి. వచ్చే ఏడాది కాలంలో ఈ సంస్కరణల ఫలాలు మరింతగా దృగ్గోచరం కానున్నాయి.
- ఎగుమతులు పునరుజ్జీవం సాధించడం మరో సానుకూలత. ఎగుమతులు పుంజుకోవడం వల్ల వాణిజ్య లోటు జిడిపిలో 1.2 శాతానికి తగ్గింది. దిగుమతులు కూడా పెరిగాయి. క్రూడాయిల్ ధరలు పెరగడం వల్ల వాణిజ్యలోటు పెరిగే ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ ఎగుమతులు పెరగడం వల్ల ఆ ప్రభావం నామమాత్రమే అయింది. ఎగుమతులు పెరగడం కూడా కీలక రంగాల వృద్ధికి దోహదపడిన అంశం.
- పన్ను చెల్లింపు ధోరణులు కూడా పెరిగాయి. 2016-17 సంవత్సరంలో పన్ను చెల్లింపుదారుల సంఖ్య 6.27 కోట్లకు చేరింది. అంతకు ముందు ఏడాదితో పోల్చితే ఇది 19.5 శాతం అధికం. ఫలితంగా జిడిపిలో పన్నుల వాటా పెరిగింది. ప్రధానంగా కోటి రూపాయల లోపు ఆదాయం ప్రకటించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.
- డాలరుతో రూపాయి బలోపేతంకావడం మరో సానుకూలత. ఫారెక్స్ మార్కెట్‌లో గత ఏడాది అంతా రూపాయి స్థిరంగా నిలిచి ఏడాది మొత్తంలో 6 శాతం వృద్ధిని సాధించింది. వాస్తవానికి రూపాయి విలువ పెరుగుదల ప్రభావం ఎగుమతుల రంగం మీద పడుతుంది. కానీ రూపాయి విలువ పెరుగుదలకు సమాంతరంగా ఎగుమతులు పెరగడం వల్ల వాణిజ్య లోటు తగ్గడానికి దోహదపడింది.
- రియల్టీ రంగం గత త్రైమాసికంలో పుంజుకుంది. డీమానిటైజేషన్, రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ చట్టాల వల్ల మొదట్లో ఈ రంగం ప్రభావితం అయినా ఆ తర్వాత సద్దుకుని వృద్ధి బాటలో అడుగు పెట్టింది. ఆయిల్, గ్యాస్, స్టీల్, భూసేకరణ విభాగాల్లో లోటుపాట్లు సరిదిద్ది పర్యావరణపరమైన అనుమతులు కూడా తేలిగ్గా లభించే వాతావరణం కల్పించడం ఈ వృద్ధికి కారణం. పైగా ప్రభుత్వం విత్తలోటు సవాలుగానే ఉన్నప్పటికీ రెండు లక్షల కోట్ల రూపాయల మేరకు పెట్టుబడులు ప్రకటించడం, పిఎస్‌యులు పెట్టుబడి ప్రణాళికలతో ముందుకుసాగడం ఈ వృద్ధికి కారణాలు.
- ఉదయ్ స్కీమ్ ద్వారా విద్యుత్ రంగంలో ఎటిసి నష్టాలను గణనీయంగా అదుపు చేయగలిగింది. 2016లో ఎటిసి నష్టాలు దేశవ్యాప్తంగా 51,590 కోట్ల నుంచి 34,827 కోట్ల రూపాయలకు తగ్గాయి.
- జిఎస్‌టి వల్ల ఏర్పడుతున్న నష్టాలను భర్తీ చేయడానికి రాష్ట్రాలకు నిధులు సమకూర్చేందుకు విధించిన సెస్ వసూళ్లు 30,799 కోట్ల రూపాయలైతే రాష్ట్రాలకు చెల్లించింది 24,500 కోట్ల రూపాయలే. జిఎస్‌టి వల్ల రాష్ట్రాలు అంచనా వేసిన నష్టాలకన్నా వాస్తవ నష్టాలు తక్కువగా ఉన్నాయనేందుకు ఇది సంకేతం.
- డీమానిటైజేషన్ అనంతరం మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు పెరిగాయి. 2017 నవంబరు చివరి నాటికి 4.08 లక్షల కోట్ల రూపాయలు వివిధ ఫండ్ స్కీమ్‌లలోకి వచ్చి పడ్డాయి. బ్యాంక్ డిపాజిట్లలో నిధులు తగ్గి మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు పెరగడం స్టాక్‌మార్కెట్ వృద్ధికి దోహదపడింది. పబ్లిక్ ఇష్యూలు కూడా మార్కెట్‌లో వెల్లువెత్తాయి. నవంబరు చివరి నాటికి పబ్లిక్ ఇష్యూల ద్వారా 65,293 కోట్ల రూపాయలు ఈ ఇష్యూల ద్వారా వివిధ కంపెనీలు సమీకరించాయి. 2016లో సమీకరించిన మొత్తం 26,494 కోట్ల రూపాయలతో పోల్చితే ఇది 250 శాతం అధికం. అంతర్గత పొదుపుతోనే ఆర్థిక రంగం పెరిగిందనేందుకు ఇది సంకేతం. ఒక పక్క విదేశీ నిధుల రాక పెరగడం, మరోపక్క దేశీయ పొదుపు ఆర్థిక రంగానికి మద్దతు ఇస్తున్నందు వల్ల అంతర్జాతీయంగా తిరోగమన పరిస్థితులు నెలకొన్నప్పటికీ ఆ ప్రభావం సత్వరం భారత ఆర్థిక వ్యవస్థపై పడకుండా ఇవి రక్షణగా ఉంటాయి.

ప్రతికూలతలు, సవాళ్లు రేపటి సంచికలో..

ఫోన్ బ్యాంకింగ్‌లో పొంచి ఉన్న డేంజర్

232 బ్యాంకింగ్ యాప్స్‌పై మాల్‌వేర్ దాడి!



» స్టేట్ బ్యాంక్, ఐసిఐసిఐ యాప్‌లకూ ముప్పు?

న్యూఢిల్లీ : ప్రభుత్వం డిజిటలైజేషన్ అని ఊదరగొడుతోంది. సౌకర్యంగా ఉందని ప్రజలు ఎడాపెడా బ్యాంకింగ్ యాప్స్ డౌన్‌లోడ్ చేస్తున్నారు. అడిగిన వెంటనే లాగిన్ ఐడి, పాస్‌వర్డ్ ఎంటర్ చేస్తున్నారు. అయితే ఇందులో ప్రమాదాలు పొంచుకొని ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకునే ముందూ, సమాచారాన్ని ఎంటర్ చేసే ముందుకు ఒకటికి రెండుసార్లు సరిచూసుకోకుంటే ఖాతాలోని సొమ్ము ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని చెబుతున్నారు. కంప్యూటర్ సెక్యూరిటీ సర్వీసుల సంస్థ క్విక్‌హీల్ హెచ్చరిక ప్రకారం.. ఓ కొత్తరకం ఆండ్రాయిడ్ మాల్‌వేర్ శరవేగంగా బ్యాంకింగ్, ఆర్థిక సంస్థలకు సంబంధించిన యాప్‌లను కమ్మేస్తోంది. దాదాపు 232 బ్యాంకింగ్ యాప్‌లను ఈ మాల్‌వేర్ అనుకరిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మాల్‌వేర్ పేరు ఆండ్రాయిడ్.బ్యాంకర్.ఎ2ఎఫ్8ఎ. థర్డ్‌పార్టీ స్టోర్లలోని నకిలీ ఫ్లాష్‌ప్లేయర్ యాప్ ద్వారా ఇది మన మొబైల్‌లోకి ప్రవేశించి విస్తరిస్తోందని క్విక్‌హీల్ వెల్లడించింది.

ఈ యాప్ డౌన్‌లోడ్ అయిన తర్వాత ఇన్‌స్టాల్ అయిన బ్యాంకింగ్, క్రిప్టోకరెన్సీ యాప్‌లను పట్టేస్తుంది. వాస్తవ యాప్‌ల నోటిఫికేషన్లను పోలిన మోసపూరిత నోటిఫికేషన్‌ను ప్రదర్శిస్తుంది. యూజర్లకు సంబంధించిన లాగిన్ ఐడి, పాస్‌వర్డ్‌ను అడుగుతుంది. ఆ వివరాలు గనక తెలియజేస్తే ఆ సమాచారం చోరీకి గురైనట్టే లెక్క. వ్యక్తిగత సమాచారం, ఎస్ఎంఎస్‌లు, ఫోన్‌లోని కాంటాక్ట్‌లను కూడా ఈ మాల్‌వేర్ హ్యాక్ చేస్తుంది. ఇది టార్గెట్ చేస్తున్న బ్యాంకింగ్ యాప్‌లలో ఎస్‌బిఐ ఎనీవేర్ పర్సనల్, ఐసిఐసిఐ బ్యాంకు ఐ మొబైల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మొబైల్ బ్యాంకింగ్, యాక్సిస్ మొబైల్, ఐడిబిఐ-గో మొబైల్, మొబైల్ బ్యాంకింగ్ ఎల్ఐటిఇ, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంకుల మొబైల్ యాప్‌లు ఉన్నాయి.

(ఏయే బ్యాంకింగ్ యాప్‌లపై మాల్‌వేర్ దాడి చేయొచ్చన్న వివరాలు ఆంధ్రజ్యోతి నెట్ ఎడిషన్ (w w)లో చూడవచ్చు) w

'సోషల్ మీడియా సైట్లు, వెబ్‌సైట్లు, యూట్యూబ్ నుంచి పైరేటెడ్ సినిమాలు, పాటలు, పోర్న్ వీడియోలు డౌన్‌లోడ్ చేస్తున్నప్పుడు వాటితో పాటు ఓ ఫేక్ ఫ్లాష్ ప్లేయర్ యాప్ కూడా డౌన్‌లోడవుతుంది. ఇది గనక మన మొబైల్ ఫోన్లలో ఇన్‌స్టాల్ అయిపోతే ఇక ఈ 232 బ్యాంకుల్లో ఏ బ్యాంకు యాప్‌ను మనం ఉపయోగించినా దాన్ని ఆ మాల్‌వేర్ ఫ్లాష్ ప్లేయర్ యాప్ ద్వారా టార్గెట్ చేస్తుంది.

ఏంచేయాలి?

మాల్‌వేర్ దాడికి గురికాకుండా ఉండాలంటే.. "థర్డ్ పార్టీ యాప్ స్టోర్స్ నుంచి యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు. అంటే ఇ-మెయిల్స్, ఎస్ఎంఎస్‌లు, లింక్స్ ద్వారా వచ్చే మెసేజ్‌ల ఆధారంగా యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవద్దు. మన మొబైల్‌లోని అన్‌నోన్ సోర్సెస్ ఆప్షన్‌ను ఎప్పుడూ డిజేబుల్ చేసి ఉంచాలి. యాంటీవైరస్ ఉంటే అది మాల్‌వేర్‌ను అడ్డుకోగలదు. స్మార్ట్‌ఫోన్‌లోని ఆపరేటింగ్ సిస్టమ్‌ను, యాప్ వెర్షన్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేటెడ్ చేసుకోవాలి.

రూ.200 నోటు కోసం రూ.120 కోట్ల ఖర్చు

» ఎటిఎంలలో మార్పులు బ్యాంకులకు భారం



ముంబై : భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) గత ఏడాది విడుదల చేసిన 200 రూపాయల నోట్లను ఆటోమెటిక్ టెల్లర్ మెషిన్స్ (ఎటిఎం) ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు బ్యాంకులు కసరత్తు చేస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఎటిఎంలను రీకాలిబరేటింగ్ చేసే ప్రక్రియను బ్యాంకులు చేపట్టాయి. దేశవ్యాప్తంగా 30 వేల క్యాష్ రీసైకిలర్స్ సహా దాదాపు 2.4 లక్షల ఆటోమెటిక్ టెల్లర్ మెషిన్స్ ఉన్నాయి. ఇందులో క్యాష్ రీసైక్లర్ మెషిన్.. నగదు విత్‌డ్రాయల్, డిపాజిట్ చేసే విధంగా ఉన్నాయి. కాగా ఎటిఎంలను పూర్తిగా 200 రూపాయల నోటును అందించే విధంగా మార్చాలంటే బ్యాంకులు 100-120 కోట్ల రూపాయల వరకు ఖర్చును భరించాల్సి ఉంటుందని పరిశ్రమ నిపుణులు తెలిపారు. ఇప్పటికే కొన్ని బ్యాంకులకు సంబంధించిన ఎటిఎంలను రీకాలిబరేట్ చేసినట్లు ఎన్‌సిఆర్ కార్పొరేషన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవ్రోజ్ దస్తూర్ తెలిపారు. ప్రతి ఎటిఎంలోను నాలుగు విభాగాలు ఉంటాయని, వాటిల్లో ఏయే డినామినేషన్ నోట్లను పెట్టాలో బ్యాంకులు నిర్ణయించుకుంటాయని అందుకుతగ్గట్టుగా తాము రీకాలిబరేషన్‌ను చేపట్టన్నుట్లు ఆయన పేర్కొన్నారు. మరోవైపు కొన్ని బ్యాంకుల మార్గదర్శకాలకు అనుగుణంగా రీకాలిబరేషన్ సమయంలో 2000 రూపాయల నోటు స్థానంలో 200 నోటుకు స్థానం కల్పించినట్లు హిటాచీ పేమెంట్ సర్వీసెస్ ఎండి లోనీ ఆంటోని తెలిపారు. కొద్ది నెలల కిందటే తాము ఈ ప్రక్రియను ప్రారంభించామని, దాదాపు నాలుగు వేలకు పైగా ఎటిఎంల్లో మార్పులు చేసినట్లు చెప్పారు. కాగా దేశవ్యాప్తంగా ఉన్న ఎటిఎంలలో ఎన్‌సిఆర్ వాటా 1.10 లక్షలు ఉండగా హిటాచీ ఏర్పాటు చేసిన ఎటిఎంలు 55 వేల వరకు ఉన్నాయి.

మేరా హోర్డింగ్స్ మొబైల్ యాప్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : ఆన్‌లైన్‌లో హోర్డింగ్‌ల స్పేస్‌ను విక్రయించే మేరా హోర్డింగ్స్ సంస్థ ఒక మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. బ్యాడ్మింటన్ క్రీడాకారిణి కరోలినా మారిన్, హైదరాబాద్ హంటర్స్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ సభ్యుడు సాయి ప్రణీత్ ఈ యాప్‌ను విడుదల చేశారు. వరుసగా రెండు సీజన్లుగా తాము హైదరాబాద్ హంటర్స్ టీమ్‌కు ప్రకటనల ప్రచారం చేస్తున్నామని, మూడో సీజన్‌లో కూడా అది కొనసాగుతుందని మేరా హోర్డింగ్స్ వ్యవస్థాపక చైర్మన్ సాయికృష్ణ గజవెల్లి తెలిపారు. ఆ స్ఫూర్తితో ఇప్పుడు తాము ఈ మొబైల్ యాప్‌తో పూర్తి స్థాయి ప్రకటనల రంగంలోకి దిగుతున్నట్టు ఆయన చెప్పారు. ద్వితీయ, తృతీయ శ్రేణి వ్యాపారవేత్తలే తమ టార్గెట్ అని ఆయన అన్నారు. ఇలాంటి వారు హోర్డింగ్‌లు అందుబాటు ధరల్లో లభించక చాలా ఇబ్బందులు పడుతున్నారంటూ అలాంటి వారికి తక్కువ ధరకే వారికి కావలసిన ప్రదేశాల్లో హోర్డింగ్‌లు చూపించడం తమ లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రకటనల హోర్డింగ్‌లు కావాలనుకునే వారు మొబైల్ యాప్‌లోకి లాగిన్ అయి తాము ఎంచుకున్న ప్రదేశంలో ఏయే హోర్డింగ్‌లు ఖాళీ ఉన్నాయో చూసుకుని నేరుగా దాన్ని బుక్ చేసుకోవచ్చునని సాయికృష్ణ తెలిపారు. తాము చిన్న చిన్న హోర్డింగ్‌ల యజమానులతో ఒప్పందం కుదుర్చుకుని వారికి, వ్యాపారవేత్తలకు మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తామన్నారు.

పబ్లిక్ ఇష్యూ సన్నాహాల్లో ఐఆర్‌ఎఫ్‌సి

» భారత రైల్వేకు రూ.1.8 లక్షల కోట్ల రుణం

» మార్చిలోగా రూ.4 వేల కోట్ల నిధుల సేకరణ

» మార్కెట్లోకి క్యాపిటల్ గెయిన్ 54 ఇసి బాండ్ల జారీ

» 'ఆంధ్రజ్యోతి'తో ఐఆర్‌ఎఫ్‌సి ఎండి సంతోష్‌కుమార్ పట్నాయక్



విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి) : భారతీయ రైల్వేకు ఆర్థికంగా వెనుదన్నుగా నిలుస్తున్న అతిపెద్ద ఆర్థిక సర్వీసుల సంస్థ ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సి). మూడు దశాబ్దాల చరిత్ర ఉన్న ఈ సంస్థ త్వరలోనే పబ్లిక్ ఇష్యూకు రాబోతున్నది. నిధుల సమీకరణకు 54ఇసి క్యాపిటల్ గెయిన్స్ బాండ్లను జారీచేయనుంది. భారత రైల్వేకి ఇప్పటివరకు రూ.1.8 లక్షల కోట్ల రుణం ఇచ్చామని, ఈ ఏడాది మార్చిలోగా మొత్తం రూ.40 వేల కోట్లు అందించనున్నామని ఐఆర్ఎఫ్‌సి మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ కుమార్ పట్నాయక్ తెలిపారు. దేశీయ రైల్వేల విస్తరణలో కీలకభూమిక పోషిస్తున్న ఈ ప్రభుత్వ సంస్థ పనితీరు, భవిష్యత్ వ్యూహాలపై పట్నాయక్ 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. ఈ సందర్భంగా తమ సంస్థ ఐపిఒ సన్నాహాల్లో ఉన్నట్టు వెల్లడించారు. ఇంటర్వ్యూ విశేషాలు...

రైల్వేల అభివృద్ధిలో మీ సంస్థ ఎలాంటి పాత్ర నిర్వహిస్తోంది ?

- రైల్వేలో రోలింగ్ స్టాక్స్ సహా మౌలిక వసతల ప్రాజెక్టులకు ఫండింగ్ చేస్తాము. ఇప్పటివరకు ఐఆర్ఎఫ్‌సి ఇచ్చిన నిధులతో 8,998 లోకోమోటివ్‌లు, 47,910 పాసింజర్ కోచ్‌లు, 2,14,456 వ్యాగన్లు రైల్వే శాఖ సమకూర్చుకుంది. రైల్వేకు ఇచ్చే నిధుల్లో 70 శాతం రోలింగ్ స్టాక్స్‌పైనే వెచ్చిస్తారు. ఐఆర్ఎఫ్‌సి ద్వారా తీసుకున్న రుణం ద్వారా రైల్వే తన ఆస్తులను నాలుగు రెట్లు పెంచుకుంది. 2017 మార్చినాటికి రూ. 1.8 లక్షల కోట్లు రుణంగా ఇచ్చాము. 2018 మార్చి నాటికి ఈ మొత్తం రూ. 2.2 లక్షల కోట్లకు చేరుతుంది.

ఐఆర్ఎఫ్‌సి నిధుల సమీకరణ వ్యూహాలేమిటీ ?

- ప్రజల నుంచి వాటాల రూపంలో, బాండ్ల రూపంలో సంస్థ నిధులను సమీకరిస్తుంది. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ మార్కెట్లో డాలర్లు, యూరోలు, యెన్ రూపంలోను నిధులు సమీకరిస్తుంది. ఈ ఏడాది మార్చి నాటికి క్యాపిటల్ గెయిన్స్‌పై పన్ను మినహాయింపు ఉన్న 54 ఇసి బాండ్ల విక్రయం ద్వారా రూ.4,000 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ బాండ్లపై ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుంది. మూడేళ్ల వరకు లాకిన్ పీరియడ్. ఆ తరువాత వాటిని విక్రయించుకోవచ్చు. పెట్టుబడిపై 5.25 శాతం వడ్డీ గ్యారెంటీ ఇస్తున్నాము. దీంతోపాటు ఆదాయ పన్ను ద్వారా మరికొంత లబ్ధి చేకూరుతుంది. ఆ విధంగా ఇందులో పెట్టుబడి పెట్టేవారికి సగటున 7.5 శాతం రాబడి వస్తుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ.20,000. ఆ తరువాత రూ.10 వేలు చొప్పున ఎంతైనా పెట్టవచ్చు. ఆ విధంగా ఒకరు రూ.50 లక్షల వరకు బాండ్లు తీసుకోవచ్చు.

డివిడెండ్ల చెల్లింపు వంటివి ఏమైనా ఉంటాయా?

- ఇప్పటివరకు వాటాదారులకు రూ.2,749 కోట్ల డివిడెండ్లు చెల్లించాము. 2016-17కు సంబంధించి రూ.373 కోట్ల డివిడెండ్లు ఇస్తున్నాం

రైల్వే ప్రాజెక్ట్‌లకు ఎలా నిధులు సమకూరుస్తున్నారు?

- భారత రైల్వే సామర్థ్యం పెంచడానికి, ప్రాజెక్టుల కోసం 2011-12 నుంచి ప్రత్యేకంగా నిధులు ఇస్తున్నాం. ఇందుకోసం ఎల్ఐసి వంటి సంస్థల నుంచి ఇనిస్టిట్యూషనల్ ఫైనాన్స్ కూడా తీసుకుంటున్నాం. ఈ విధంగా 2019-20 నాటికి రూ.1.5 లక్షల కోట్లు సమీకరించాలనేది లక్ష్యం.

భారత రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులకు ఎంత ఇస్తున్నారు?

- లైన్లు అన్నింటిని 100 శాతం విద్యుదీకరించాలన్నది లక్ష్యం. ఇప్పటివరకు 42 శాతం పనులు పూర్తి చేశారు. మిగిలిన 58 శాతాన్ని వచ్చే నాలుగేళ్లలో పూర్తిచేయాలనేది లక్ష్యం. దీనికి రూ.35,000 కోట్లు అవసరం. ఆ మొత్తం సమకూరుస్తాం.

ఫిబ్రవరిలో చిత్తూరులో ఎంఎస్ఎంఇ సదస్సు

అమరావతి(ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లాలో వచ్చే నెలలో సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పారిశ్రామిక (ఎంఎస్ఎంఇ) సదస్సును నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. సచివాలయంలో గురువారం నాడు పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ అమరనాథ రెడ్డి, ఎపిఐఐసి చైర్మన్ పి కృష్ణయ్య, పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోకియా రాజ్, పరిశ్రమల శాఖ కమిషనర్ సిద్దార్థ జైన్, జిల్లాల్లోని పరిశ్రమల శాఖ మేనేజర్లు, సహాయ సంచాలకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిబ్రవరిలో రాష్ట్ర స్థాయి ఎంఎస్ఎంఇ సదస్సును భారీగా నిర్వహించాలని నిర్ణయించారు. అంతేకాకుండా ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఇ పార్క్‌ను ఏర్పాటు చేసేందుకు అవసరమైన భూమిని గుర్తించటమే కాకుండా ఉత్పత్తి సంస్థలు, సర్వీస్ సంస్థలు అత్యంత ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అర్హత కలిగిన సంస్థలకు రాష్ట్ర స్థాయి సదస్సులో అక్కడిక్కడే రిజిస్ట్రేషన్లను, భూముల కేటాయింపును చేస్తారు.

16.28 లక్షల క్వింటాళ్ల చక్కెర ఉత్పత్తి

సామర్లకోట: రాష్ట్రంలో 2017-18 చెరకు క్రషింగ్ సీజన్‌లో గురువారం నాటికి 20,35,009 మెట్రిక్ టన్నుల చెరకు క్రషింగ్ చేయటం ద్వారా 16,28,949 క్వింటాళ్ల పంచదార ఉత్పత్తి సాధించినట్లు ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రంలోని 19 ప్రైవేట్ చక్కెర కర్మాగారాలకు గాను 14 కర్మాగారాల్లో చెరకు క్రషింగ్ ద్వారా 14,81,839 క్వింటాళ్ల పంచదార ఉత్పత్తి చేయగా సహకార రంగంలోని పది చక్కెర కర్మాగారాలు 47,110 క్వింటాళ్ల చక్కెరను ఉత్పత్తి చేశాయి.



గురువారం హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్‌ను సిండికేట్ బ్యాంక్ జనరల్ మేనేజర్ ఎస్‌పి శర్మ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు బ్యాంక్ కార్యకలాపాల గురించి శర్మ వివరించారు.

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
33969.64	10504.80	29490	38700	63.41	67.84
↑ 176.26	↑ 61.60	↓ 95	↑ 5	↑	↑

ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)

7.75 శాతం రేటుతో సర్కారు బాండ్లు



న్యూఢిల్లీ : రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ప్రభుత్వం తాజాగా 7.75 శాతం వడ్డీ రేటుతో కొత్త బాండ్ల స్కీమ్ ప్రకటించింది. గతంలో ప్రకటించిన 8 శాతం వార్షిక వడ్డీ రేటు బాండ్ల స్థానంలో ప్రారంభిస్తున్న ఈ కొత్త బాండ్ల స్కీమ్ జనవరి 10న ప్రారంభమవుతుంది. ఈ బాండ్ల కాలపరిమితి 7 సంవత్సరాలు. ఈ బాండ్లపై వడ్డీని ప్రతి ఆరు నెలలకు చెల్లిస్తారు. ఈ బాండ్లలో 1,000 రూపాయలు ఇన్వెస్ట్ చేస్తే ఏడేళ్ల చివర ఆ మొత్తం 1703 రూపాయలవుతుంది. ఈ బాండ్ల రాబడిపై పన్నుల భారం ఉంటుంది. రిటైల్ ఇన్వెస్టర్లను బాండ్లలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రోత్సాహించే ఉద్దేశంతో ప్రభుత్వం 2003లో 8 శాతం వడ్డీ రేటుతో బాండ్స్ స్కీమ్‌ను ప్రారంభించింది. అప్పట్లో బాండ్ల కాలపరిమితిని ఆరేళ్లుగా నిర్ణయించారు. వడ్డీ రేట్లు తగ్గుతున్న తరుణంలో 8 శాతం రేటున్న బాండ్ల స్థానే ఇప్పుడు 7.75 శాతం వడ్డీ రేటు బాండ్లను ప్రభుత్వం ప్రవేశపెడుతోంది.

సామ్‌సంగ్ ఫోన్లపై ఎయిర్‌టెల్, వొడాఫోన్ క్యాష్‌బ్యాక్

న్యూఢిల్లీ : స్మార్ట్‌ఫోన్ల విభాగంలో తమ కస్టమర్ల సంఖ్యను పెంచుకునేందుకుగాను మొబైల్ ఫోన్ల కంపెనీ సామ్‌సంగ్‌తో భారతి ఎయిర్‌టెల్, వొడాఫోన్‌లు జట్టుకట్టాయి. ఇందులోభాగంగా ఎంపిక చేసిన గెలాక్సీ జె సిరీస్ సామ్‌సంగ్ స్మార్ట్‌ఫోన్లను కొనుగోలు చేసే కస్టమర్లకు ఈ రెండు సంస్థలు 1,500 రూపాయల చొప్పున క్యాష్ బ్యాక్ ఇవ్వనున్నాయి. రెండేళ్లకాలంలో ఈ క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. గెలాక్సీ జె2 (2017), గెలాక్సీ జె5 ప్రైమ్, గెలాక్సీ జె7 ప్రైమ్, గెలాక్సీ జె7 ప్రో (ధర శ్రేణి రూ.6,900 నుంచి రూ.19,900) ఫోన్లను కొనుగోలు చేసిన వారికి ఎయిర్‌టెల్ క్యాష్ బ్యాక్ స్కీమ్ వర్తిస్తుంది. గెలాక్సీ జె2 ప్రో (రూ.8,490), జె7 నెక్స్ట్ (రూ.10,490), జె7 (రూ.16,900) ఫోన్లపై వొడాఫోన్ క్యాష్‌బ్యాక్ ఇస్తోంది. ఎయిర్‌టెల్ స్కీమ్ కింద సామ్‌సంగ్ ఫోన్‌ను కొనుగోలు చేసిన కస్టమర్లు నెలకు 199 రూపాయలతో రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో రోజుకు 1జిబి డేటా పొందడంతోపాటు అపరిమిత కాల్స్‌ను మాట్లాడుకోవచ్చు. ఎయిర్‌టెల్ కస్టమర్లు ఈ స్కీమ్ కింద 5,000 రూపాయలు (రెండేళ్లలో) విలువైన రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇక వొడాఫోన్ కస్టమర్లు నెలకు 198 రూపాయలతో రీఛార్జ్ చేసుకోవాలి. రెండేళ్లలో రీఛార్జ్‌ల మొత్తం విలువ 4,752 రూపాయలు ఉండాలి. అప్పుడే పూర్తి క్యాష్‌బ్యాక్‌ను పొందడానికి అవకాశం ఉంటుంది. 12 నెలల కాలంలో 2,500 రూపాయల రీఛార్జ్ చేసుకున్న వారు 12వ నెల చివర్లో 300 రూపాయల క్యాష్‌బ్యాక్‌ను పొందుతారని ఎయిర్‌టెల్ తెలిపింది. తదుపరి 12 నెలల్లో 2,500 రూపాయల రీఛార్జ్ చేసుకుంటే మరో 1,200 రూపాయల క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. ఈ మొత్తాన్ని కస్టమర్లకు సంబంధించిన ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ ఖాతాలో జమచేస్తారు. కాగా వొడాఫోన్ 12 నెలల తర్వాత 600 రూపాయలు, ఆ తర్వాత 12 నెలల తర్వాత 900 రూపాయల క్యాష్‌బ్యాక్ ఇవ్వనుంది. ఈ మొత్తాన్ని ఎం-పెసా వ్యాలెట్‌లో జమ చేయనుంది. వొడాఫోన్ తన పోస్ట్ పెయిడ్ కస్టమర్లకు కూడా ఈ ఆఫర్‌ను అందిస్తోంది.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	30,360	30,400	30,430	---	29,460
క్రితం ముగింపు	30,490	30,500	30,530	30,400	29,600
22 క్యారెట్లు	28,110	28,300	27,990	---	28,060
క్రితం ముగింపు	28,230	28,300	28,080	28,200	28,190
వెండి (కేజీ)	39,600	40,200	39,800	---	41,900
క్రితం ముగింపు	39,800	40,200	39,900	39,900	42,000

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.50 — నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	390.00	చిత్తూరు	398.00
వరంగల్	392.00	చెన్నై	405.00
విజయవాడ	388.00	నామక్కల్	395.00
గోదావరి	388.00	బెంగళూరు	385.00
విశాఖపట్నం	395.00	ముంబై	432.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెంకాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	86.00	విజయవాడ	86.00
కరీంనగర్	88.00	గుంటూరు	86.00
వరంగల్	86.00	ఒంగోలు	88.00
మహబూబ్‌నగర్	86.00	చిత్తూరు	78.00
కర్నూలు	86.00	నెల్లూరు	88.00
విశాఖపట్నం	87.00	అనంతపురం	88.00
గోదావరి	84.00		

లాభాలతో బోణీ



సెన్సెక్స్ 176 పాయింట్లు అప్

ముంబై : స్టాక్ మార్కెట్లో మూడు రోజుల వరుస నష్టాలకు గురువారం తెరపడింది. సానుకూల సంకేతాలతో సెన్సెక్స్, నిఫ్టీ మళ్లీ లాభాల బాటపట్టాయి. సెన్సెక్స్ 176.26 పాయింట్ల లాభంతో 33969 వద్ద, నిఫ్టీ 61.60 పాయింట్ల లాభంతో 10504 పాయింట్ల వద్ద క్లోజయ్యాయి. రూ.80,000 కోట్లతో ప్రభుత్వ రంగ బ్యాంకు (పిఎస్‌బి)ల మూలధన పటిష్టీకరణ కోసం ప్రభుత్వం పార్లమెంట్ ఆమోదం కోరడం, ఆసియా, యూరప్ మార్కెట్లు లాభాల్లో ఉండడం మార్కెట్‌కు కలిసొచ్చింది. డిసెంబరు నెల సేవల రంగం పిఎంఐ సానుకూలంగా ఉండడం కూడా సెంటిమెంట్‌ను పెంచింది. మెటల్ కంపెనీల షేర్లలో కొనసాగిన కొనుగోళ్లు, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కుదుట పడడం, పిఎస్‌బిలను ఆదుకునేందుకు ఉద్దేశించిన ప్యాకేజీకి ప్రభుత్వం తుదిరూపం ఇవ్వడం ఈ ర్యాలీకి కారణం అని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. మెటల్, కన్జూమర్ డ్యూరబుల్స్, క్యాపిటల్ గూడ్స్, పిఎస్‌యు, ఇన్‌ఫ్రా, హెల్త్‌కేర్, ఆయిల్ అండ్ గ్యాస్, బ్యాంకింగ్, పవర్ కంపెనీల షేర్లు మంచి లాభాలతో ముగిశాయి. చమురు రిఫైనింగ్ కంపెనీల షేర్లు మళ్లీ వెలుగులోకి వచ్చాయి. సెన్సెక్స్ షేర్లలో టాటా స్టీల్ షేరు అత్యధికంగా 3.74 శాతం లాభపడింది. తర్వాత డాక్టర్ రెడ్డీస్ షేరు 3.14 శాతం లాభపడింది.

బ్యాంకు షేర్లకు గిరాకీ

మూలధన పటిష్టీకరణ ప్యాకేజీ ఖరారవడంతో గురువారం బిఎస్‌ఇలో పిఎస్‌బిల షేర్లు మంచి లాభాలతో ట్రేడయ్యాయి. యూకో బ్యాంకు షేర్లు 8.5 శాతం, ఐడిబిఐ బ్యాంకు షేర్లు 8.33 శాతం, పిఎన్‌బి 5.97 శాతం, బ్యాంక్ ఆఫ్ ఇండియా 3.83 శాతం లాభాలతో ముగిశాయి.

బైబ్యాక్ వార్తలతో వెలుగులోకి ఆరతి డ్రగ్స్

బైబ్యాక్ వార్తలతో ఆరతి డ్రగ్స్ కంపెనీ షేరు దుమ్మురేపింది. ఇందుకోసం కంపెనీ డైరెక్టర్ల బోర్డు వచ్చేవారం సమావేశం అవుతోందన్న వార్తలు వచ్చాయి. దీంతో బిఎస్ఇలో ఈ కంపెనీ షేరు ఒక దశలో 7.67 శాతం లాభంతో 52 వారాల గరిష్ఠ స్థాయిని తాకాయి. చివరికి 4.61 శాతం లాభంతో రూ.738.40 దగ్గర ముగిశాయి.

ఈ ఏడాది కూడా భారత స్టాక్ మార్కెట్ పరుగు ఆగదని డాయిష్ బ్యాంక్ అంచనా వేసింది. కంపెనీల రాబడుల వృద్ధి రేటు రెండంకెల్లో ఉండే అవకాశం ఉన్నందున ఈ డిసెంబరు నాటికి సెన్సెక్స్ 37000 పాయింట్లకు, నిఫ్టీ 11500 పాయింట్లకు చేరతాయని గురువారం విడుదల చేసిన ఒక పరిశీలనా నివేదికలో పేర్కొంది. ఈ సంవత్సరం గత ఏడాది కనిపించిన ఆటుపోట్లు ఉండకపోవచ్చని తెలిపింది. బ్యారెల్ చమురు ధర 70 డాలర్లు దాటితే మాత్రం భారత ఆర్థిక వ్యవస్థకు కష్టాలు తప్పవని హెచ్చరించింది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచకుండా, అదనంగా అప్పులు చేయడం ద్వారా ప్రభుత్వం తన ఖర్చులు కొనసాగించే అవకాశం ఉందని అంచనా వేసింది. అదే జరిగితే ద్రవ్య లోటు అదుపు తప్పే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

సెన్సెక్స్ 37000
నిఫ్టీ 11500

రూ.6,750 కోట్లు సమీకరించనున్న ఐడియా సెల్యులార్

ఐడియా సెల్యులార్ ఈక్విటీలో ఆదిత్య బిర్లా గ్రూప్ వాటా మరింత పెరగనుంది. ఇందుకోసం కంపెనీ 32.66 కోట్ల ఈక్విటీ షేర్లను ఒక్కో షేరు రూ.99.5 చొప్పున గ్రూప్‌లోని నాలుగు కంపెనీలకు ప్రిఫరెన్షియల్ పద్ధతిలో కేటాయించనుంది. దీంతో ఐడియా సెల్యులార్‌లో ఆదిత్య బిర్లా గ్రూప్ వాటా 42.4 శాతం నుంచి 47.2 శాతానికి పెరగనుంది. ఈ ఇష్యూ ద్వారా ఐడియా సెల్యులార్ కంపెనీకి రూ.6,750 కోట్లు సమకూరతాయి. గురువారం జరిగిన బోర్డు సమావేశం ఇందుకు ఆమోదం తెలిపింది.

అపోలో మైక్రో సిస్టమ్స్ ఇష్యూ ధర రూ.270-275

హైదరాబాద్‌కు చెందిన అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ (ఎఎంఎస్ఎల్) కంపెనీ ఈ నెల 10న పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. రూ.10 ముఖ విలువ ఉండే ఒక్కో షేరును రూ.270-275 ధరల శ్రేణిలో జారీ చేయడం ద్వారా రూ.156 కోట్లు సమీకరించనున్నట్లు తెలిపింది. కంపెనీ ఉద్యోగులు, రిటైల్ ఇన్వెస్టర్లకు మాత్రం ఇష్యూ ధరలో ఒక్కో షేరుపై రూ.12 డిస్కౌంట్ ఉంటుంది. ఈ ఇష్యూ ద్వారా సమీకరించే రూ.156 కోట్లను నిర్వహణ మూలధనం, ఇతర అవసరాలకు వినియోగించనుంది. ఐపిఒ ఈ నెల 10న ప్రారంభమై ఇదే నెల 12న ముగుస్తుంది. హైదరాబాద్‌కు చెందిన ఈ కంపెనీ రక్షణ, వైమానిక, అంతరిక్ష రంగాలు, రవాణా, హోమ్‌లాండ్ సెక్యూరిటీ రంగాలకు అవసరమైన ఎలక్ట్రానిక్, ఎలక్ట్రో-మెకానికల్ వ్యవస్థలను అభివృద్ధి చేసి సరఫరా చేస్తోంది.

డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌లో వాటాల విక్రయం

న్యూఢిల్లీ : డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ) సహా మూడు పిఎస్‌యు సంస్థల్లో వాటాల విక్రయానికి ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. ఈ వాటాల విక్రయానికి అడ్వైజర్లుగా వ్యవహరించేందుకు మర్చంట్ బ్యాంకింగ్ సంస్థల నుంచి ప్రభుత్వం బిడ్లను ఆహ్వానించింది. హెచ్‌ఎల్‌ఎల్ లైఫ్ కేర్ , ఇండియన్ మెడిసిన్స్ ఫార్మాస్యూటికల్ కార్పొరేషన్ (ఐఎంపిసిఎల్)లో 100 శాతం వాటాలను ప్రభుత్వం విక్రయించనుంది. రెండు దశల్లో వేలం ప్రక్రియను నిర్వహిస్తారు.

- డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌లో ప్రభుత్వానికి 73.47 శాతం వాటా ఉంది. కేంద్ర షిప్పింగ్ శాఖ సారథ్యంలోని ఈ సంస్థ నెట్‌వర్త్ 1,547 కోట్ల రూపాయలు. ప్రస్తుతం డ్రెడ్జింగ్ కార్పొరేషన్ షేరు రూ.882 వద్ద ట్రేడ్ అవుతోంది.



- ఐఎంపిసిఎల్‌ను కేంద్ర ప్రభుత్వంలోని ఆయుష్ శాఖ, ఉత్తరాఖండ్ ప్రభుత్వం జెవిలో ఏర్పాటు చేశాయి. ఈ సంస్థ నికర విలువ 65.49 కోట్ల రూపాయలు.
- హెచ్‌ఎల్‌ఎల్ లైఫ్‌కేర్ కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ నియంత్రణలో ఉంది. ఈ కంపెనీ నికర విలువ 487 కోట్ల రూపాయలు.

రెండున్నరేళ్ల గరిష్ఠానికి రూపాయి

ముంబై : ఫారెక్స్ మార్కెట్లో రూపాయి హవా కొనసాగుతోంది. అమెరికా డాలర్‌తో రూపాయి మారకం రేటు గురువారం రెండున్నరేళ్ల గరిష్ఠ స్థాయికి చేరింది. బుధవారం డాలర్‌తో రూ.63.53 దగ్గర ముగిసిన రూపాయి మారకం రేటు గురువారం రూ.63.41 దగ్గర ముగిసింది. ఒక దశలో రూ.63.62 స్థాయికి క్షీణించినా, ట్రేడింగ్ చివర్లో కోలుకుని రూ.63.41 దగ్గర ముగిసింది. 2015, జూలై 15 తర్వాత డాలర్‌తో రూపాయి మారకం రేటు ఈ స్థాయిలో ముగియడం ఇదే మొదటిసారి. కొనసాగుతున్న ఎఫ్‌పిఐల ప్రవాహం, ఆర్థిక వ్యవస్థ గాడిన పడుతోందన్న వార్తలు ఇందుకు కారణమని మార్కెట్ వర్గాలంటున్నాయి.

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో..)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	57.87	67.10
పౌండ్	78.21	91.71
యూరో	69.51	80.62
ఆస్ట్రేలియా డాలర్	45.30	52.41
బ్రహ్రెయిన్ దినార్	156.71	179.59
కువైట్ దినార్	174.47	217.19
ఒమని రియాల్	153.46	175.57
సౌదీ రియాల్	15.38	18.24
సింగపూర్ డాలర్	43.49	51.52
యుఎఇ దిరమ్	15.75	18.41

ముగింపు నిలకడ

టెక్ వ్యూ

నిఫ్టీ ప్రారంభంలో రియాక్షన్ ప్రదర్శించినా 10400 కన్నా పైనే రికవరీ సాధించి రోజంతా నిలకడగా పురోగమించింది. చివరికి డే గరిష్ఠ స్థాయిల్లో క్లోజ్ కావడం సానుకూల సంకేతం. కొద్ది రోజుల కన్సాలిడేషన్ అనంతరం 10500 కన్నా పైన క్లోజ్ కావడం బలాన్ని సూచిస్తోంది. మరింత అప్‌ట్రెండ్ కోసం మరోరోజు నిలదొక్కుకోవడం తప్పనిసరి. 10 డిఎంఎ కన్నా పైన పునరుజ్జీవం సాధించింది. వారాంతపు చార్టులు తయారుకానున్నందు వల్ల శుక్రవారం నాటి ముగింపు కీలకం.

శుక్రవారం స్థాయిలివే...

నిరోధం : 10540
మద్దతు : 10500

- రికవరీ బాట పడితే ఇంట్రాడే నిరోధం 10540 కన్నా పైన నిలదొక్కుకోవాలి. ప్రధాన నిరోధం 10600.
- 10500 కన్నా పైన నిలదొక్కుకోవడంలో విఫలమైతే అప్రమత్త ట్రెండ్‌ను సూచిస్తుంది. ప్రధాన మద్దతు స్థాయి 10400.
- బ్యాంక్ నిఫ్టీకి ప్రధాన నిరోధం 25500.

■ వి.సుందర్ రాజా

ద్వితీయార్థం నిస్తేజం

ఆస్ట్రో వ్యూ

తిథి : పుష్య బహుళ చవితి **నక్షత్రం :** మఖ

రోహిణి, హస్త, శ్రవణ నక్షత్ర జాతకులు, కన్య, మకర రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ : 10504.80 (+61.60)

టెండ్ మార్పు వేళలు : 9.23; 2.57

ధోరణి : గ్రహగతులను బట్టి నిస్తేజంగా ప్రారంభమై 10.15 వరకు అదే ధోరణిని ప్రదర్శిస్తూ 11.50 నుంచి 1.25 మధ్యలో మెరుగ్గా మారి ఆ తర్వాత చివరి వరకు నిస్తేజంగా ట్రేడయ్యే ఆస్కారం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం...

నిఫ్టీ ఫ్యూచర్స్ 10.15 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా దిగువన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో షార్ట్ పొజిషన్లు తీసుకుని 11.45 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. మధ్యాహ్నం 12 తర్వాత ఎటిపి కన్నా పైకి వస్తే లాంగ్ పొజిషన్లు తీసుకుని 1.15 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 1.30 తర్వాత ఎటిపి కన్నా దిగువకు వస్తే ముగింపు సమయంలో క్లోజ్ చేసుకునేలా మరిన్ని షార్ట్ పొజిషన్లు పరిశీలించవచ్చు.

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

నిరోధ స్థాయిలు : 10545, 10580
మద్దతు స్థాయిలు : 10465, 10430

గమనిక : ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి www.thefinancialastrologer.blogspot.in

బిఎస్‌ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు (BSE)

ACI INFOCOM 9.5(9.85)215
ADITYA SPIN. 8.13(8.51)260
AGRO TECH FO 727.5(713.7)2269
AISHWARYA TE 7.71(7.5)48710
ALPHAGEO (I) 928.85(910.5)5556
ALU FLUORIDE 139.4(135.9)14094
AMAR RAJA BA 839.85(846.1)22415
ANDHRA BANK 59.45(57.35)490844
ANDHRA CEMEN 13.98(13.75)61765
ANDHRA PETRO 61.2(58.3)107959
ANJANI PORTL 247.8(238.2)4447
ASTRA MICRO 118.9(120.9)41708
AUROB.PHARMA 668.65(666.5)125749
AVANTEL LTD 509.05(484.85)17120
AVANTI FEEDS 2547.85(2563.25)5411
B.N.RATHI SE 54.05(55.1)13835
BALAJI AMINE 618.85(623.6)10978
BAMBINO AGRO 317.65(325)2165
BARTRONICSIN 15.92(15.17)81080
BHAGIRA.CHEM 345.95(314.75)24456
BHAGYA INL 51.85(51.15)47782
BHARATFIN 1001.3(992.4)13121
BNR UDYOG 30.85(30.05)1149
CAMBRIDGE 84.65(83)740
CAT TECHN. 1.22(1.2)28087
CCHHL 20.05(20.85)160754
CCL PRODUCTS 299.8(298.65)6582
CELESTIAL 21.6(21.7)43747
CIL SECURITS 37.65(37.3)2573
COROM INTER 576.1(568.7)14085
CUBEX TUBING 28.15(28.5)1083
CYBERMATE 3.45(3.49)90592
CYIENT 575.9(576.65)3550
DANLAW TECH. 80.65(76.85)10002
DECAN CEMENT 602.65(564.6)2696
DHAN ROTO SP 44.95(42.85)2630
DIAMONPOWER 22.25(23.75)298494
DIVI'S LAB. 1103.15(1098.2)27878
DIVYA.GRANIT 106.15(101.1)27830
DQ ENT 18.9(19.3)10445
DR.REDDY'S 2409.5(2336.2)50190
EMPEE SUGARS 5.5(5.59)34068
EVEREST ORG. 138.05(136.5)6312
FACOR ALLOYS 4.15(3.96)252757
FIRSTOBJ 15.6(15.85)18201
GATI LTD. 137.1(135.4)196603
GAYATRI PROJ 212.75(228.1)3537022
GENNEX LAB 6.04(6.1)362143
GMR INFRASTR 21.15(21.8)4966750
GODAVARI DRU 42.25(42.8)9561
GOLDST INFRA 205.85(199.7)31718
GOLDSTONE EN 14.65(15.35)23352
GRANULES (I) 134.9(134.75)76443
GVK POWERINF 20.1(19.25)2956802
HBL P SYS 72.8(73.05)191642
HERITGFOOD 825.2(803.35)1677
HINDUSTN BIO .4(.39)2450
I.C.S.A. IND 4.9(4.67)208378
INCAP LTD. 124.85(120.65)13547
IPAPPM 332.45(332)30836
IVRCL LTD 6.51(6.85)327402
KAKATIYA CEM 402.1(395.6)17996
KALLAM SPG. 26.8(25.7)111317
KARAN WOO-SN 1.05(1.09)200
KAVERI SEED 534.55(536.35)36768
KCP LTD 161.35(147.2)387032
KERNEX MICRO 46.85(46.45)21322
KNR CONST 309.2(312.95)19529
KREBS BIOCHM 160.05(161.4)16860
LANCO INFRA 1.62(1.55)5552588
LOKESH MACH 78.7(77.65)202027
MADHUCON PRJ 36.85(35.7)102412
MOLD-TEK TEC 74.5(75)16861
MOSCHIP SEMI 39.65(39.7)155253
MSR INDIA 36.25(34.95)5391
N C L IND. 282.05(265.7)68168
NACLIND 64(62.2)299347
NATCO PHARM 974.15(973.75)13632
NCC 132.6(130)500472
NEHA INTER. 10.81(10.25)105256
NETTLINX LTD 84.25(81.85)26272
NEULAND LAB. 869.55(875.05)5188
NIHAR INFO 14.01(14.3)681
NILE LTD. 931.25(910.05)9066
NTL 5.12(4.9)12458
OIL COUNTRY 62.3(64.2)111044
PADMALAYA TE 5.8(5.83)20392
PALRED 92.4(93)1223
PANYAM CEMEN 62.75(62.3)23275
PENNAR STEEL 68.45(67.55)147565
PFL INFOTECH 8.82(8.4)3138
PHYTOCHEM I. 74.9(74.4)13417
PITTI LAMIN. 103.55(104.95)28100
POKARNA LTD 221.65(220.9)18090
PRAJAY ENGS. 16.76(15.97)24250
PREMIER EXPL 462.8(431.8)20362
PRISM CEMENT 120.95(115.4)60432
RAIN 431.85(438.95)1896593
RAJ PACKAGIN 37.8(37.2)15879
REG.CERAMIC 9.4(9.49)16603
RESTILE CER. 10.03(9.47)33675
SAGAR CEM. 1104.5(1011)46485
SAMKRG PIST. 348.65(346.45)11341
SAMPRE NUTRI 87.45(90.4)26835
SANGHI IND. 137.5(139.6)68847
SATVAH.ISPAT 35.35(34.2)100736
SAVEN TECHNO 24.55(24.5)10080
SMPL 1.73(1.75)46130
SMS PHARMACE 101.4(102)10299
SREE RAYALA 225.15(217.7)8123
STEEL EXCH 46.25(48.65)116414
SUJANA INDUS .89(.9)222342
SURANATP 6.28(6.24)44441
SURYACHAKRA 1.42(1.36)15303
SURYAMBA SP 74(72.85)4158
SURYAVA SPIN 8.49(8.44)900
SURYLAK.COTT 97.15(95.95)2932
SUVEN LIFE S 215.3(202.3)159739
TAJ GVK HOTL 180.5(178.2)14541
TANLA 41.2(40.7)355006
TCI INDUS. 1043.15(1080)29
TRANSCORP IN 59.55(58.7)18751
TRANSGENE BI 2.36(2.37)7241
TRANSPORT CO 289.9(290.4)4223
USHER AGRO 9(8.79)26007
VICEROY HOTE 19.75(20.45)382921
VIJAY TEXTIL 44.2(43.9)9212
VIMTA LABS 172.8(170.45)23302
VIRAT CRANE 45.15(44.75)6898
VIRINCHI 132.65(126.45)204694
VISAKA IND. 774.4(662.05)224963
VISTA PHARMA 43.55(41.5)25352
VIVIMED LABS 104.45(104.35)149560
VST INDUS. 3149.2(3201.95)299
WATERBASE 381.85(400.95)441446
XLENERGY 3.85(3.9)14029
YBRANTDIGI 5.84(5.98)2374487
ZEN TECH 152.15(149.15)91045
ZENOTECH 48.9(47)40851

ఎన్ఎస్ఇ-500 (NSE)

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 740.4(708)220286
AARTIIND 1149.35(1151.85)97713
ABAN 209.6(205.05)2153252
ABB 1433.3(1414.45)154339
ABFRL 171.35(171.8)261207
ABGSHIP 13.65(13.7)15258
ACC 1801.35(1774.6)278240
ADANIENT 183.3(176.2)12411875
ADANIPORTS 409.85(407.65)1990506
ADANIPOWER 44.25(44.25)27294014
ADANITRANS 212.6(212)979025
AEGISCHEM 289.2(286.4)138154
AHLUCONT 373.5(378.8)37524
AIAENG 1572.4(1539.75)10926
AJANTPHARM 1483.35(1461.95)190914
AKZOINDIA 1856.75(1849)2874
ALBK 73.6(72.2)7332198
ALLCARGO 212.25(210.6)940732
ALOKTEXT 4(4.1)3114127
AMARAJABAT 839.75(846.3)248130
AMBUJACEM 273.45(272.6)2142231
AMTEKAUTO 28.7(28.95)358652
ANANTRAJ 73.95(71.35)4248166
ANDHRABANK 59.4(57.3)3905941
APARINDS 832.75(823.25)22829
APLLTD 524.95(524.05)97894
APOLLOHOSP 1160.1(1176.5)263585
APOLLOTYRE 270.9(269.95)2423527
ARVIND 452.1(443.5)1280742
ASHIANA 186.35(182.4)248884
ASHOKA 250.15(250.9)117659
ASHOKLEY 126.95(124.5)17032019
ASIANPAINT 1172.05(1141.9)729965
ASTRAL 811(818.4)32528
ASTRAZEN 1233(1231.95)13843
ATUL 2836.6(2738.65)29528
AUROPHARMA 668.3(665.55)1785334
AVANTIFEED 2547.4(2561.75)39297
AXISBANK 559.9(560.45)2766664
BAJAJ-AUTO 3264.45(3241.05)256909
BAJAJCORP 487.6(486.15)62999
BAJAJELEC 540.35(533.45)840962
BAJAJFINSV 5062.55(5099.45)79205
BAJAJHIND 17.05(17.4)6515420
BAJAJHLDNG 2828.5(2843.55)6551
BALKRISIND 1205.3(1189.05)393362
BALLARPUR 18.45(18.85)4240127
BALMLAWRIE 273.5(270.75)90515
BALRAMCHIN 137.15(137.25)1534990
BANKBARODA 163.9(157.85)17214456
BANKINDIA 174.65(168.35)8222419
BASF 2142.5(2119.45)11546
BATAINDIA 767.35(772.4)939051
BBTC 1613.55(1628.55)80842
BEML 1530.8(1523.9)658084
BERGEPAINT 265.65(263.2)802858
BFUTILITIE 528.55(510.95)2174940
BGRENERGY 141.25(138.9)193668
BHARATFIN 1003.65(993.4)543583
BHARATFORG 726.95(733.1)669117
BHARTIARTL 523(518.2)5366018
BHEL 100.75(98.55)14450624
BHUSANSTL 68.7(67.3)2126323
BIOCON 541.65(541.85)863927
BIRLACORPN 1210.35(1226.15)82241
BLISSGVS 210.1(206.55)427761
BLUEDART 4631.65(4598.05)5653
BLUESTARCO 815(818.2)45863
BOMDYEING 279.1(279.5)2714971
BOSCHLTD 19652.65(19692.95)16677
BPCL 491.5(494.9)2720308
BRFL 101(106.3)167741
BRIGADE 307.65(307.95)109817
BRITANNIA 4626.4(4680.95)167350
CADILAHC 431.5(428.5)523367
CANBK 362.55(352.8)2758616
CAPF 728(721.4)856390
CARERATING 1330(1330.7)195689
CASTEXTECH 6.85(7.2)492011
CASTROLIND 191.45(191.25)784557
CCL 299.25(298.45)140660
CEATLTD 1941.15(1945.55)314336
CENTRALBK 76.75(75.9)3582211
CENTURYPLY 349.2(342.65)261931
CENTURYTEX 1436.75(1409.35)543466
CERA 3756.25(3728.6)54316
CESC 1090.05(1058)1018265
CHAMBLFERT 160.65(160.2)761529
CHENNPETRO 423.3(426.15)409693
CHOLAFIN 1309.5(1309.35)70464
CIPLA 616.75(606.8)990602
CLNINDIA 612.9(611)23087
COALINDIA 277.8(271.85)6919578
COLPAL 1094.35(1098.35)104294
CONCOR 1376.3(1370.05)497555
COROMANDEL 576.2(568.45)756413
CORPBANK 41.3(40.15)700412
COX&KINGS 270(268.1)180566
CRISIL 1895.35(1855.6)18136
CUB 176.7(178.4)261065
CUMMINSIND 972.95(931.35)1030993
CYIENT 576.1(576.9)41300
DABUR 355(354.65)1107800
DALMIABHA 3101.05(3103.75)77777
DBCORP 355.95(353.4)41493
DBREALTY 71.2(67.85)1003890
DCBBANK 194.85(191.85)1046679
DCMSHRIRAM 556.8(549.65)127097
DEEPAKFERT 426.2(425.9)177604
DELTACORP 306.4(300.8)2144470
DEN 109.15(108.35)538404
DENABANK 26.95(25.4)15022781
DHANUKA 773.75(764.1)49416
DHFL 588.55(587.65)1597148
DISHTV 84.55(85.05)2562783
DIVISLAB 1106.55(1099.4)450896
DLF 257.5(258.3)4123938
DREDGECORP 884(857.9)2221289
DRREDDY 2410.8(2339)558617
DYNAMATECH 2243.45(2274.85)4777
ECLERX 1549.8(1552.2)42594
EDELWEISS 285.35(282.45)1379745
EICHERMOT 28570.75(28814.35)49421
EIDPARRY 379.75(382.55)120259
EIHOTEL 151.35(149.2)206196
ELECTCAST 42.15(42.15)3365402
ELGIEQUIP 303.3(303.85)12946
EMAMILTD 1328.65(1321.95)150644
ENGINERSIN 199.5(199.45)2039523
EROSMEDIA 227.25(220.65)2055256
ESCORTS 788.55(772.95)1428979
ESSDEE 62.3(60)19770
ESSELPACK 289.5(289.6)36742
EVEREADY 440.65(438.75)271203
EXIDEIND 222.1(223.35)752325
FCONSUMER 75.65(74.65)4099934
FDC 243.9(245.3)52930
FEDERALBNK 108.65(107.7)9282382
FINCABLES 696.6(689.05)40184
FINPIPE 663.15(659.95)26902
FLFL 388.15(360.35)546341
FORTIS 164.05(163.25)6249153
FSL 40.5(40.25)2105340
GAIL 496.7(490.1)2194433
GATI 136.8(135.7)1389144
GDL 234.55(234.15)61554
GEPIL 768.55(736.45)121570
GESHIP 407.5(404.9)92719
GET&D 456.25(435.3)195445
GILLETTE 6749.8(6746.1)9949
GLAXO 2477.55(2459.3)9471
GLENMARK 589.4(591.85)557391
GLOBOFFS 41.6(41.9)27342
GMDCLTD 168.55(171.65)618347
GMRINFRA 21.05(21.8)53266055
GODFRYPHLP 988.7(986.35)91946
GODREJCP 989.45(986.4)269423
GODREJIND 612.45(607.8)593868
GODREJPROP 714.75(710.75)53134
GPPL 138.85(137.95)498540
GRANULES 135.15(134.95)1212662
GREAVESCOT 141.85(139.8)1601508
GREENPLY 371.25(359.9)262045
GRINDWELL 551.9(547.15)11794
GRUH 495.15(499.1)146430
GSFC 152.05(150.45)2027825
GSKCONS 6402.8(6414.35)8019
GSPL 219.05(220.7)415783
GUJFLUORO 894.25(890.45)52335
GUJGASLTD 849.55(873.2)88616
GULFOILLUB 999.35(997.1)75887
GVKPIL 20(19.05)6582369
HATHWAY 39.75(39.8)318788
HAVELLS 562.85(555.65)1178675
HCC 41.65(40.3)12689660
HCL-INSYS 59.45(59.65)2900598
HCLTECH 893.1(897.3)596730
HDFC 1703.2(1700.8)1585554
HDFCBANK 1859.9(1852.65)593444
HDIL 62.15(62.65)12064355
HEIDELBERG 164.65(157.35)835657
HEROMOTOCO 3738.9(3755.2)196775
HEXAWARE 352(350.4)922787
HFCL 33.9(33.3)26300936
HIMATSEIDE 394.35(395.95)52504
HINDALCO 279.8(276.5)10346774
HINDCOPPER 99.9(100.1)6113289
HINDPETRO 418.85(410.95)2868056
HINDUNILVR 1352.25(1350.35)640189
HINDZINC 317.85(312)1150153
HMT 43(43.65)9769
HMVL 255.9(254.8)8878
HONAUT 18821.3(18800.1)672
HOTELEELA 23.4(23.55)1620988
HSIL 495.1(498.8)27529
HTMEDIA 103.4(102.45)3475938
IBREALEST 219.25(216)4387036
IBULHSGFIN 1183.95(1185.65)505851
ICICIBANK 314.7(315)6385367
ICRA 3886.6(3964.95)12420
IDBI 64.4(59.5)25032575
IDEA 104.55(102.7)12497709
IDFC 61.7(61.7)2888757
IFBIND 1423.45(1307.25)61995
IFCI 29.2(29.25)12253767
IGARASHI 849.9(849.85)16597
IIFL 670.45(644.45)101731
IL&FSTRANS 94.2(93.05)4233435
INDHOTEL 125.9(121.35)5019833
INDIACEM 190.35(186.4)5170878
INDIANB 380.15(373.2)1146187
INDOCO 278.85(280.95)33939
INDUSINDBK 1646.6(1630.25)747232
INEOSSTYRO 1066.05(1071.6)9486
INFRATEL 379.05(378.65)4247055
INFY 1015.4(1021.3)4473807
INGERRAND 873.6(859.5)91408
INOXLEISUR 281.75(281)115518
INOXWIND 143.55(145.2)111275
INTELLECT 174.9(167.6)881789
IOB 23.05(22.5)2846170
IOC 387.3(386.3)4367569
IPAPPM 330.85(331.85)116854
IPCALAB 580.15(584.7)160668
IRB 236.75(236.1)1873563
ITC 261.55(261.15)9368913
J&KBANK 81.55(82.05)586475
JAGRAN 177.65(179.95)117065
JAICORPLTD 202.75(207.15)3189540
JBCHEPHARM 331.75(329.75)87231
JBFIND 228.65(229.75)53415
JCHAC 2673.05(2619.5)4075
JETAIRWAYS 865.2(870.6)3424214
JINDALPOLY 419.05(420.1)77976
JINDALSTEL 244.55(219.55)44549944
JISLJALEQS 136.25(128.75)22635947
JKCEMENT 1123.95(1114)56961
JKIL 314.35(316)109014
JKLAKSHMI 447.9(441.9)182192
JKTYRE 150.6(148.8)1922805
JMFINANCIL 157.35(155.05)556040
JPASSOCIAT 24.4(24.25)59894875
JPINFRATEC 23.1(23.15)5379141
JPPOWER 8.15(8.5)11506197
JSWENERGY 91.05(90.3)5498152
JSWHL 1778.7(1781.65)26153
JUBILANT 787.15(763.05)468100
JUBLFOOD 1838.75(1850.55)592506
JUSTDIAL 516.05(515.4)1729250
JYOTHYLAB 380.45(379.05)233977
KALPATPOWR 486.15(482.9)49509
KANSAINER 563.9(562.2)165578
KEC 372.75(372.8)362476
KESORAMIND 143.05(140.7)1127220
KIRLOSENG 386.85(383.55)16990
KITEX 306.05(307.05)97363
KOLTEPATIL 357.5(357.45)181986
KOTAKBANK 1000.4(1000.1)783950
KPIT 203.8(198.6)3636391
KRBL 611.85(605.25)130410
KSCL 534.4(536.75)306098
KSK 15.5(14.8)1189923
KTKBANK 155.45(153.15)3024130
KWALITY 112.95(111.55)1366365
L&TFH 172.4(170.05)4408258
LAKSHVILAS 148.2(148.55)929027
LAOPALA 635.4(651.25)54155
LAXMIMACH 5951.95(5803.55)14312
LICHSGFIN 567.6(566.85)880901
LITL 1.55(1.5)1059957
LT 1315.7(1275.3)4546456
LUPIN 878.15(878.95)1924978
M&M 756(754.9)1663380
M&MFIN 478.75(464.6)2162075
MAGMA 170.45(167.6)56445
MAHINDCIE 255.2(250.1)949692
MAHLIFE 453.85(462.75)71670
MANAPPURAM 119.8(119.4)3924176
MANPASAND 475.05(473.8)312584
MARICO 323.35(320.85)1060147
MARKSANS 40.25(40.05)2800047
MARUTI 9386.25(9416.6)562919
MAYURUNIQ 505.75(514.95)22887
MCDOWELL-N 3688.85(3598.15)257782
MCLEODRUSS 195.95(198.7)293639
MERCK 1361(1320.25)61783
MHRIL 341.15(334.7)111426
MINDACORP 213.3(211.55)501554
MINDTREE 599.9(599.3)1122243
MMTC 71.2(71.5)3074552
MOIL 242.35(239.45)715673
MONSANTO 2493.55(2485.55)3514
MOTHERSUMI 375.35(373.9)1588578
MOTILALOFS 1495(1479.3)64590
MPHASIS 715.85(720.05)189039
MRF 71219.85(71173.35)4477
MRPL 128.2(126.35)1473032
MTNL 29.35(29.75)5396020
MUTHOOTFIN 461.95(457.35)558723
NATCOPHARM 975.7(974.15)280518
NATIONALUM 88.05(86.3)9502424
NAUKRI 1377.3(1358.35)7837
NAVKARCORP 205.95(203.05)4522558
NCC 132.65(130.05)4960251
NETWORK18 60.25(58.85)1578197
NHPC 33.75(32.7)30920925
NIITTECH 653.15(645.95)276774
NITINFIRE 8.25(7.5)1109363
NLCINDIA 110.9(108.8)1241589
NMDC 154.75(149.25)7255409
NTPC 177.1(177.05)7260268
OBEROIRLTY 487.45(479.6)468362
OFSS 4060.75(4163.05)24576
OIL 381.55(376.9)662892
OMAXE 228.3(228.85)741561
ONGC 199.5(193.45)12740860
ORIENTBANK 124(119.7)3452181
ORIENTCEM 168.8(169.45)133338
ORISSAMINE 2056.25(2037.5)9120
PAGEIND 24595.7(24680.45)14296
PARSVNATH 29.65(30.55)333506
PCJEWELLER 486.6(475.8)2606626
PEL 2819.3(2850.05)167634
PERSISTENT 708.5(696)246895
PETRONET 252.7(253.6)1758113
PFC 125.3(123.75)4371234
PFIZER 2040.75(2017.15)22267
PFS 37.85(37.5)1935064
PGHH 9309.9(9412.85)28471
PHOENIXLTD 580.6(618.25)424905
PIDILITIND 905.6(913.95)454449
PIIND 983.8(955.95)269750
PNB 176.45(166.6)31613344
POLARIS 385.7(386.3)70041
POWERGRID 200.35(201.65)2364782
PRAJIND 120.15(109.25)8179538
PRESTIGE 338.6(321)978071
PRISMCEM 120.85(115.7)577919
PTC 120.4(118.8)1799136
PUNJLLOYD 26.15(26.5)3118298
PURVA 163.9(166.15)351227
PVR 1399(1401.8)94195
RADICO 308(297.8)3229039
RAIN 432.75(438.3)11711438
RAJESHEXPO 847.75(809.75)662849
RALLIS 274.55(269.55)1251516
RAMCOCEM 801.35(793.8)216658
RAMCOSYS 558.35(562.35)34779
RATNAMANI 1104.05(1093.25)50633
RAYMOND 1097.3(1055.9)677838
RCF 103.7(100.95)17250570
RCOM 33.3(30.55)413019383
RECLTD 161.95(157.85)4584558
REDINGTON 183(184.25)721370
RELAXO 680.4(686)8331
RELCAPITAL 596.35(599.8)5958529
RELIANCE 920.3(914.8)4118581
RELINFRA 565.55(562.55)2539276
RENUKA 17.1(16.85)3344490
REPCOHOME 696.45(692.75)119464
RIIL 620.85(639.9)998799
RKFORGE 859.85(859.55)9908
RNAVAL 57.65(58.6)34086776
ROLTA 77.65(70.8)20235698
RPOWER 58.45(56.95)43274292
RTNPOWER 7.75(7.8)25405227
RUCHISOYA 19(19.65)12915349
SADBHAV 414.7(417.2)155158
SADBHIN 142.35(143.5)194475
SAIL 97.9(93.8)23392017
SANOFI 4671.55(4661.85)1693
SBIN 308.5(302.85)24517099
SCHAEFFLER 5806.35(5747.6)678
SCHNEIDER 129.45(129.65)282276
SCI 96.5(96.05)1882384
SHARDACROP 469.05(453.35)44503
SHILPAMED 621.7(610.4)18735
SHK 289.55(294)53392
SHOPERSTOP 531.95(533.25)60213
SHREECEM 17978.35(18099.55)24866
SHRIRAMCIT 2135.8(2095.4)9264
SIEMENS 1277.05(1258.15)176736
SIMPLEXINF 591.4(582.55)434730
SINTEX 26.6(26.65)4584841
SITINET 25.4(25.8)177491
SJVN 38.5(34.45)20986590
SKFINDIA 1882.3(1857.7)4137
SMLISUZU 915.55(910.8)17600
SNOWMAN 60.8(59.45)4985901
SOBHA 610(603.25)313608
SOMANYCERA 953.1(934.25)4958
SONATSOFTW 268.3(267.3)207453
SOUTHBANK 31.3(31.15)10358296
SPARC 509.6(500.3)453297
SREINFRA 99.8(98.35)2935148
SRF 1934.4(1921.4)141467
SRTRANSFIN 1468.85(1452.1)521009
STAR 822.05(818.5)204521
STCINDIA 182.4(181.5)18500
SUNDARMFIN 1855.4(1850.95)15695
SUNDRMFAST 569.2(573.65)74408
SUNPHARMA 581.2(569.05)6246746
SUNTV 1028.2(1004.7)1460645
SUPREMEIND 1293.05(1294.9)267522
SUVEN 215.25(202.75)1327648
SUZLON 15.8(15.75)33392449
SWANENERGY 194.35(193.85)1323096
SYMPHONY 1728.15(1717.1)7412
SYNDIBANK 80.65(79.4)5026591
SYNGENE 570.65(566.55)160987
TAKE 170.1(168.45)258328
TATACHEM 754.4(755.9)899967
TATACOFFEE 166(165.7)509983
TATACOMM 674.7(668.65)291534
TATAELXSI 998.35(994.05)404734
TATAGLOBAL 312.25(311.2)2703849
TATAMOTORS 429.95(433.9)8395377
TATAMTRDVR 255(255.15)2188575
TATAPOWER 99.6(100.8)6688043
TATASPONGE 1010(992.95)396888
TATASTEEL 760.25(734.95)8082986
TBZ 121.9(122)268805
TCS 2657.1(2638.65)456541
TECHM 522.55(519.45)1460097
TECHNO 395.55(399.35)14758
TEXRAIL 113.4(113.8)1204035
THERMAX 1237.45(1238.15)81772
THOMASCOOK 249.45(250.8)197953
TIDEWATER 7613.05(7071.95)42228
TIMKEN 886.65(897.35)11571
TITAN 892.9(856.3)3028931
TNPL 462.5(442.8)359981
TORNTPHARM 1393.9(1378.55)62641
TORNTPOWER 280.6(278.25)731877
TREEHOUSE 15.1(15)39028
TRIDENT 89.7(89.2)1056545
TRITURBINE 130.5(129.85)211961
TTKPRESTIG 7718.45(7748.35)4306
TTML 7(7.05)709727
TV18BRDCST 60(60.5)7636225
TVSMOTOR 766.55(769.85)692455
TVSSRICHAK 3806.3(3803.85)2271
TVTODAY 429(430.05)96523
UBL 1078.85(1077.55)356222
UCOBANK 33.3(30.4)8620848
UFLEX 479.25(480.35)129822
ULTRACEMCO 4345.5(4301.95)149645
UNICHEMLAB 347.35(332.6)2789458
UNIONBANK 147.5(143.15)4391613
UNITECH 9.5(10.55)109845513
UPL 781.65(775.8)1374445
VAIBHAVGBL 717.1(708.7)14349
VAKRANGEE 411.75(417.65)2009355
VEDL 339.1(332.5)8879360
VIDEOIND 23.7(22.6)544487
VIJAYABANK 67.95(66.8)3644953
VINATIORGA 998.45(995.6)10248
VIPIND 360.75(344.6)698297
VOLTAS 645.7(643.6)1081080
VRLLOG 435.45(424.05)92393
VSTIND 3155.85(3171)1821
VTL 1448.25(1486.55)33657
WABAG 633.5(629.95)58497
WABCOINDIA 7461.75(7492.85)4900
WELCORP 144.8(142.3)569818
WELSPUNIND 70.95(71.4)1448736
WHIRLPOOL 1544.05(1572.65)12341
WIPRO 311.65(309.95)1464584
WOCKPHARMA 926.7(933.75)1271804
WONDERLA 364.05(361.7)10861
ZEEL 580(579.75)1456032
ZEELEARN 45.75(45.85)852378
ZENSARTECH 863(867.05)3617
ZYDUSWELL 1003.05(1022)7510

చెంబు చచ్చింది!





చెంబుకు పాడె కట్టారు. అదేనండీ.. ఆరుబయట మల విసర్జన చేయరాదంటూ చెంబుకు శవయాత్ర నిర్వహించారు. దహన సంస్కారాలు కూడా చేశారు. జన్మభూమి -మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం కృష్ణా జిల్లా వ్యాప్తంగా 'చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం బతికింది' పేరిట చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. విజయనగరం జిల్లా జామి మండలం ఎం.కొత్తవలసలోనూ చెంబుకు పాడెకట్టి ఊరేగించారు.

-జామి(విజయనగరం జిల్లా)

పోలవరం టెండర్లకు కేంద్రం సరే

(మొదటి పేజీ తరువాయి)

పనులు పూర్తి చేసేందుకు గత ఏడాది నవంబరు 1న టెండర్లు పిలిచింది. అయితే అదే నెల 27న టెండర్లను నిలిపివేయాలంటూ కేంద్ర జల వనరుల శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. దీంతో పోలవరం పనులను పరుగులెత్తించాలన్న రాష్ట్ర ప్రభుత్వం సంకల్పానికి గండి పడింది. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పలుమార్లు కేంద్రంతో చర్చలు జరిపారు. సీఎం చంద్రబాబు స్వయంగా కేంద్ర జలవనరుల శాఖ మంత్రి గడ్కరీతో మాట్లాడి, ప్రాజెక్టును వీలైనం వేగంగా పూర్తి చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశాన్ని వివరించారు. ఈ నేపథ్యంలో గురువారం కేంద్ర జల వనరుల శాఖ కార్యదర్శి యూపీ సింగ్.. రాష్ట్ర జల వనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టు స్పిల్ వే, చానల్ కాంక్రీట్ పనులకు పిలిచిన టెండర్ల గడువు శుక్రవారంతో ముగియనున్న అంశం వీరి నడుమ చర్చకు వచ్చింది. పోలవరం కాంక్రీట్ పనుల్లో వేగం పెరగాలంటే ఈ టెండర్లను ఓపెన్ చేయాల్సి ఉందని యూపీ సింగ్‌కు శశిభూషణ్ కుమార్ వివరించారు. ఆయనతో ఏకీభవించిన యూపీ సింగ్.. టెండర్ల ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. అయితే ఈ టెండర్లను నిలిపివేస్తూ అప్పటి కేంద్ర జల వనరుల శాఖ కార్యదర్శి అమర్జిత్ సింగ్ ఇచ్చిన లేఖలో ఈ అంశంపై పోలవరం ప్రాజెక్టు అథారిటీతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు. దీంతో టెండర్లను తెరిచేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ గురువారమే కేంద్ర జల వనరుల శాఖ కార్యదర్శి యూపీ సింగ్, పోలవరం ప్రాజెక్టు సీఈవో హల్దర్‌కు శశిభూషణ్ కుమార్ విడివిడిగా లేఖలు రాశారు. మరో వారం రోజుల్లో పీపీఏ సమావేశం జరిగేలా చూస్తామని కేంద్రం హామీ ఇవ్వడంతో స్పిల్ వే, చానల్ కాంక్రీటు పనులకు పిలిచిన టెండర్ల ప్రక్రియ సుఖాంతం అవుతుందని జలవనరుల శాఖ ఉన్నతాధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ టెండర్లను తెరిచిన తర్వాత కొత్త సంస్థకు బాధ్యతలు అప్పగించి పనుల వేగాన్ని పెంచితే 2018కి గ్రావిటీ ద్వారా నీటిని అందించడంతోపాటు 2019కి ప్రాజెక్టును పూర్తి చేయగలుగుతామని జల వనరుల శాఖ విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

పోలవరం పునరావాస పర్యవేక్షణకు కమిటీ: న్యూఢిల్లీ: పోలవరం నిర్వాసితులకు అందించే పునరావాసం, పరిహారం వ్యవహారాలను పర్యవేక్షించడానికి జాతీయ స్థాయి కమిటీ ఉందని కేంద్ర సహాయ మంత్రి సుదర్శన్ భగత్ తెలిపారు. గురువారం రాజ్యసభలో సీపీఐ ఎంపీ డి.రాజా అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.



జగన్‌కు మతపెద్దల ఆశీర్వచనాలు

టీడీపీ పాలనలో బీసీలకు ఒరిగిందేమీ లేదు

- నన్ను గెలిపిస్తే నవరత్నాలతో న్యాయం
- పాదయాత్రలో జగన్ హామీ

సదుం, జనవరి 4: తెలుగుదేశం హయాంలో బీసీలకు ఒరిగిందేమీ లేదని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ దుయ్యబట్టారు. సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ఈ సారి వైసీపీ నేత చంద్రమౌళిని గెలిపిస్తే ఆయనకు కేబినెట్‌లోకి తీసుకుంటానని చిత్తూరు జిల్లా పెద్దూరులో తనను కలిసిన ప్రజలతో అన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే నవరత్నాల పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తానని తెలిపారు. గురువారం ఉదయం చిత్తూరు జిల్లా కలికిరిలో 52వ రోజు పాదయాత్రను ప్రారంభించిన ఆయన రోజంతా సదుం మండలంలోనే పర్యటించారు. 79ఎ.చింతమాకులపల్లె గ్రామం కారేవాండ్లపల్లె క్రాస్‌కు చేరుకోగానే జగన్‌కు వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. వేదపండితులు, ముస్లిం మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలతో ఆశీర్వచనాలు పలికి ప్రసాదాలను అందజేశారు. అనంతరం మిట్టపల్లె, పెద్దూరు, చెరువుముందరపల్లె, గాండ్లపల్లె, చెనకావారిపల్లె, ఊటుపల్లె, పాలమంద, కంభంవారిపల్లె మీదుగా కురవపల్లె వరకు జగన్ 12.5 కిలోమీటర్లు నడిచారు. సదుం మండల పరిధిలోని ఊటుపల్లె క్రాస్, 79ఎ.చింతమాకులపల్లె, మిట్టపల్లె, దాసిరెడ్డిగారిపల్లె, పెద్దూరు, చెరువుముందరపల్లె, గాండ్లపల్లె, చెనకావారిపల్లెల్లో వైసీపీ జెండాలను జగన్ ఆవిష్కరించారు.

ఇదిగో గుమ్మడి!

భుజాలు తడుముకోండి!

- సీసీ టీవీల్లో మరిన్ని ఆధారాలు
- గుమ్మడికాయతో ఒక అర్చకుడు
- కవరులో పూజాసామగ్రితో మరొకరు
- అధికారుల ప్రకటనల్లో వాస్తవమెంత?
- రామశర్మ, రఘునాథ్‌లతో విచారణ కమిటీ



డిసెంబరు 26వ తేదీ రాత్రి 10.50 గంటలకు ఆలయంలోకి గుమ్మడికాయ తీసుకెళుతున్న అర్చకుడు



రాత్రి 10.55 గంటలకు కదంబం, పూజ వస్తువులున్న సంచితో అర్చకుడు

విజయవాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): అబ్బే... అదేం లేదన్నారు! ఆ తర్వాత శుద్ధి మాత్రమే జరిగిందన్నారు. ఆపై... అమ్మవారికి అలంకరణ మాత్రం చేశామన్నారు. దుర్గగుడిలో అనధికార పూజలపై ఆలయ అధికారులు పూటకొకటిగా చెబుతున్న మాటలన్నీ అసత్యాలు, అర్ధసత్యాలేనని తేలిపోయింది. డిసెంబరు 26వ తేదీ రాత్రి... ఆలయ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని, మూసిన అంతరాలయ తలుపులను మళ్లీ తెరిచి, రహస్యంగా పూజలు చేశారని స్పష్టమైంది. దీనికి సంబంధించిన సీసీ టీవీ దృశ్యాలు ఇప్పుడు మరిన్ని బయటపడ్డాయి. ఆలయంలో... ఆ సమయంలో ఎలాంటి పూజలూ జరగలేదని ఈవో సూర్యకుమారి చెబుతుండగా... 'అనధికార అర్చకుడు' పార్థసారథి అలియాస్ రాజా గర్భగుడి వద్ద గుమ్మడికాయ ఉన్న పళ్లెంతో లోపలికి వెళ్లడం స్పష్టంగా కనిపించింది. మరో అర్చకుడు ప్లాస్టిక్ కవర్‌లో పూజాసామగ్రి, మరికొన్ని వస్తువులతో అంతరాలయంలోకి వెళ్లారు. రాత్రి 10.03 నుంచి 10.55 గంటల మధ్య ఈ దృశ్యాలు రికార్డు అయ్యాయి. పూజలే జరగనప్పుడు గుమ్మడి కాయతో పనేముంది? పూజసామగ్రిని తీసుకెళ్లాల్సిన అవసరమేముంది? అనే ప్రశ్నలకు అధికారులే సమాధానం చెప్పాలి.

ఇప్పటికే స్పష్టమైనా...

అమ్మ గుడిలో అనధికార పూజలు జరిగినట్లు మంగళవారం 'ఆంధ్రజ్యోతి' వెల్లడించిన మరుసటిరోజునే... ఈ పూజల్లో పాల్గొన్న పార్థసారథి, సుజన్‌లను పోలీసులు ప్రశ్నించారు. గుడిలో జరిగిన తంతు గురించి వీరు పూసగుచ్చినట్లు వివరించారు. పోలీసులు ఆయా అర్చకుల కాల్‌డేటాను కూడా పరిశీలించారు. పూజల్లో పాల్గొన్నవారితోపాటు ప్రధాన అర్చకుడు, వీరిని ప్రోత్సహించిన అధికారి మధ్య ఆ సమయంలో ఫోన్ సంభాషణలు జరిగినట్లు తేలింది. పూజల కార్యక్రమం మొత్తానికి ప్రధాన బాధ్యుడిగా ఉన్న ప్రధానార్చకుడు బద్రీనాథ్ బాబు 12 రోజులు సెలవు పెట్టారు.

సర్కారు ఆచితూచి అడుగు

కనకదుర్గ ఆలయ వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. దీనికి సంబంధించి ఆయా వర్గాల నుంచి పరస్పర భిన్నమైన సమాచారం అందడమే దీనికి కారణమని తెలుస్తోంది. ఆలయ సంప్రదాయాలకు విరుద్ధంగా అర్ధరాత్రి పూజలు జరిగాయని పాలక మండలి సభ్యులు చెబుతున్నారు. ఈవో ప్రమేయంతోనే ఇదంతా జరిగిందన్నది వారి ఆరోపణ. 'తాంత్రిక పూజలు' అని చెప్పలేదు కానీ... రహస్య పూజలు జరగడం నిజమని విజయవాడ నగర పోలీసులు కూడా ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే... దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు మాత్రం 'అక్కడేమీ జరగలేదు. అలంకరణ మాత్రమే నిర్వహించారు. అనధికార అర్చకులను తీసుకెళ్లడం మాత్రం తప్పే' అని పదేపదే చెబుతున్నారు. ముఖ్యమంత్రికి కూడా ఇదే విషయం చెప్పినట్లు సమాచారం. ఇక... నిఘా వర్గాలు కూడా రహస్య పూజలను ధ్రువీకరించడంలేదని తెలిసింది. వీటన్నింటి నేపథ్యంలో సర్కారు దీనిపై ఆచితూచి వ్యవహరిస్తోంది. 'తక్షణ చర్యల్లో భాగంగా ఈవోను బదిలీ చేయాలి' అని టీడీపీ వర్గాల నుంచి డిమాండ్లు వచ్చినా... 'తప్పు చేసినట్లు రుజువుకాకుండా చర్యలు తీసుకోవడం సరికాదు' అని మంత్రి మాణిక్యాలరావు పేర్కొన్నట్లు సమాచారం. నిజానికి... ఈవో సూర్యకుమారిని బదిలీ చేసి, ఆమె స్థానంలో ఐఆర్ఎస్ అధికారిణి కోటేశ్వరమ్మను నియమించాలని గతంలోనే సూత్రప్రాయంగా నిర్ణయం జరిగింది. ఇది కొలిక్కిరాక ముందే రహస్య పూజల వివాదం బయటపడింది. కోటేశ్వరమ్మ ప్రస్తుతం ముంబైలో ఆదాయపు పన్ను శాఖలో పనిచేస్తున్నారు. ఆమె అక్కడ తన మాతృశాఖలో బాధ్యతల నుంచి బయటపడి ఇక్కడ చేరడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది. ఆమె రాగానే సూర్యకుమారిని బదిలీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

విచారణ కమిటీ నియామకం

దుర్గగుడిలో డిసెంబరు 26 వతేదీ రాత్రి జరిగిన తంతుపై ప్రభుత్వం విచారణ కమిటీని నియమించింది. ఏపీ ఆగమ సలహా మండలి చైర్మన్, కృష్ణ యజుర్వేద పండితులు చిర్రావూరి శ్రీరామశర్మ, దుర్గగుడి మాజీ ఈవో, ప్రస్తుతం పెనుగంచిప్రోలు ఈవోగా పనిచేస్తున్న మంచనపల్లి రఘునాథ్‌లను కమిటీలో నియమించింది. వీరు శుక్రవారం సాయంత్రం ఇంద్రకీలాద్రికి చేరుకుని విచారణ చేపట్టే అవకాశం ఉంది. మరోవైపు... ఈ వివాదంపై దేవాదాయశాఖ నిజ నిర్ధారణ కమిటీతో పోలీసులు కూడా తమ విచారణ కొనసాగిస్తారని మంత్రి మాణిక్యాలరావు తెలిపారు.



పుస్తక ప్రియుల పాదయాత్రలో యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్ తదితరులు

బట్టీపట్టి కాదు.. పుస్తకం పట్టి ఎదిగాం!

- ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ వ్యాఖ్య
- విజయవాడకున్న గొప్ప ప్రగతిశీల సంస్కృతిని కాపాడుకోవాలి: ఆంధ్రజ్యోతి ఎడిటర్ శ్రీనివాస్
- విజయవాడలో ఘనంగా పుస్తక ప్రియుల ర్యాలీ

విజయవాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : "తరగతి గదిలో పాఠ్యాంశాలను బట్టీ పట్టలేదు. పుస్తకాలను పట్టాం. మా తరమంతా పుస్తక పఠనంమీద ఆధారపడే ఎదిగివచ్చింది" అని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా గాంధీనగర్ ప్రెస్‌క్లబ్ వద్ద నుంచి స్వరాజ్ మైదాన్ దాకా సాగిన పుస్తక ప్రియుల ర్యాలీలో, అనంతరం జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. "దృష్టి మాధ్యమాలవైపు పిల్లలు వెళ్లడంతో పఠనాశక్తి తగ్గిపోతోంది. ఈ పరిస్థితి బాధిస్తున్నా, ప్రచురణలు, అనువాద రచనలు పెరగడం చూసినప్పుడు ఆనందం కలుగుతోంది" అని అన్నారు. ప్రగతిశీల సంస్కృతికి విజయవాడ నిలయమని, దానిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆంధ్రజ్యోతి సంపాదకులు కే శ్రీనివాస్ అన్నారు. "అయ్యదేవర కాళేశ్వరరావు టెర్రరిజానికి వ్యతిరేకి. అయినా, నాడు బెంగాల్ టెర్రరిస్టులకు ఇక్కడ ఆశ్రయమిచ్చారు. 1917లో ఆదిపంచవాంధ్ర మహాసభలు మూడు రోజులపాటు నిర్వహించుకోవడానికి దళితులకు వేదిక దొరకలేదు. కాళేశ్వరరావు చొరవ తీసుకొని మైలవరం రాజా బంగ్లాను వారికి ఇప్పించారు. సభలు జరిగిన మూడు రోజులూ దుర్గమ్మ ఆలయాన్ని మూసివేశారు. ఈ సభలకు హైదరాబాద్ నుంచి భాగ్యరెడ్డి వచ్చారు. ఈ ఘటనలన్నింటినీ ఉన్నవ 'మాలపల్లి'లో చాలా చక్కగా వివరించారు"ని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌తో కలిసి ఆయన పుస్తక ప్రియుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బుక్ ఫెస్టివల్‌కు చేరుకొని.. అక్కడ ఏర్పాటుచేసిన సభలో మాట్లాడారు. తనకు విజయవాడ, పుస్తకం పర్యాయపదాలుగా గుర్తుంటాయన్నారు. హైదరాబాద్ రాజకీయ రాజధానిగా, విజయవాడ సాహితీ సంపద, ప్రచురణ కేంద్రాలు, ప్రగతిశీల భావాలకు రాజధానిగా ఉండేవన్నారు. భాష, సాంస్కృతిక సేవ చేసిన వారే చరిత్ర పుటల్లో నిలిచారని, రాజరాజనరేంద్రుడి దగ్గర నుంచి ఎన్టీఆర్ వరకు తెలుగు భాషకు ఎంతో సేవ చేశారని ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. డిజిటల్ యుగంలో పిల్లలు పెడ ధోరణులు పడుతున్నారని, వారిని వాటి నుంచి మళ్లించడానికి పుస్తక పఠనాన్ని పెంచాలని తల్లిదండ్రులకు సీనియర్ సంపాదకుడు ఎస్.వెంకట నారాయణ సూచించారు. కార్యక్రమంలో తెలుగు సాహిత్య పుస్తకాలను కాట్లాగ్ చేసిన శ్రీనివాసరావు, ప్రణాళికి సంఘం సభ్యుడు పెద్ది రామారావు, పుస్తక ప్రదర్శన సమన్వయకర్త విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

భూసేకరణకు నిధులివ్వం!

- ఆ భారం రాష్ట్రానిదే
- ఎక్స్‌ప్రెస్ వేపై కేంద్రం మెలిక
- అమరావతి-అనంత రహదారికి పీటముడి

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్ రహదారి నిర్మాణంపై సందిగ్ధత నెలకొంది. భూసేకరణ ఖర్చు రూ.2,500 కోట్లు ఎవరు భరించాలన్నదానిపై కేంద్రం పీటముడి వేసింది. దీనిని కేంద్రమే భరించాలని రాష్ట్రం చేస్తున్న విన్నపాలను బుట్టదాఖలు చేసింది. ఆ ఖర్చును రాష్ట్రం భరించాల్సిందేనని, అందుకు అంగీకరిస్తేనే జాతీయ రహదారికి అవసరమైన మిగతా పనులను అంటే నంబరు కేటాయించడం వంటివి చేపడతామని స్పష్టం చేసింది. ఫలితంగా ప్రతిష్ఠాత్మకమైన ఈ ప్రాజెక్టు ఏడాదిన్నరగా ముందడుగు వేయలేకపోతోంది. కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని ఆశించి, భూసేకరణకు అవసరమైన ఏర్పాట్లుచేసుకున్న రాష్ట్రానికి తాజా పరిణామం తీవ్ర షాక్‌కు గురిచేసింది. ఏం చేయాలో తెలియక మల్లగుల్లాలు పడుతోంది. ఒకానొక సందర్భంలో ల్యాండ్ పూలింగ్‌కు వెళ్దామని అనుకున్నా...రైతులకు తిరిగి భూమి ఇవ్వాల్సి ఉంటుంది. భూ సమీకరణకు ఎవరు సహకరిస్తారు? వారికి కలిగే ప్రయోజనం ఏమిటి? వంటి ప్రశ్నలు రావడంతో ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు. వచ్చే ఏడాది బడ్జెట్‌లో సొంతంగా నిధులు కేటాయించుకోవడం తప్ప మార్గం లేదని అధికారవర్గాలు చెబుతున్నాయి.

ఏం జరిగింది?

అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలను కలుపుతూ ఇటు ప్రకాశం, గుంటూరు జిల్లాల మీదుగా అమరావతి వరకు ఎలాంటి మలుపులు లేని జాతీయ రహదారిని నిర్మించాలని 2015లో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2016 ఆగస్టు నాటికి దీనికి ఓ రూపం తీసుకొచ్చారు. 598.78 కిలోమీటర్ల మేర కొన్నిచోట్ల ఆరు వరుసలు, మరికొంత నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేను నిర్మించాలని ఖరారు చేశారు. ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.27,635 కోట్లు కాగలదని అంచనా వేశారు. ఇందులోనే భూసేకరణ ఖర్చు రూ.2,500 కోట్లు ఉంటుందని తేల్చారు. ఎన్‌హెచ్ఏఐ ఈ రహదారి నిర్మాణం చేపట్టేందుకు ముందుకొచ్చింది. మలుపులు, వంకలు లేని రహదారికి అబ్బురపోయింది. దేశంలోనే తొలిసారిగా ఈ తరహా ప్రతిపాదన తమ వద్దకు వచ్చిందంటూ ప్రశంసించింది. అయితే, ఆ తర్వాతే అసలు కథ మొదలైంది. రహదారి నిర్మాణ ఖర్చు తాము భరిస్తామని, భూసేకరణ ఖర్చు రూ.2,500 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని మెలికపెట్టింది. విభజన అనంతరం తమకు రూ.17వేల కోట్ల రెవెన్యూలోటు ఉందని, తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో నెట్టుకొస్తున్నామని, భూసేకరణ ఖర్చు పెను భారమవుతుందని, కేంద్రమే భరించాలని రాష్ట్రం కోరింది. ఇదే విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు పలుమార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చించారు.

ఇంతలో ఏమైంది?

సానుకూలంగా స్పందిస్తామని గడ్కరీ చెప్పడంతో ఏపీకి కొంత వెసులుబాటు వస్తుందని భావించారు. భూసేకరణకు క్షేత్రస్థాయి ఏర్పాట్లు చేశారు. 26,890 ఎకరాల భూమి అవసరమని గుర్తించారు. ఇందులో ప్రభుత్వ, ప్రైవేటు భూమి 23,041 ఎకరాలు ఉండగా, 3,849 ఎకరాల అటవీ భూమి ఉంది. అటవీ భూమిని తీసుకుంటే....అంతే మొత్తంలో అటవీశాఖకు కోరినచోట భూమి ఇస్తారు. ఇక, 23,041 ఎకరాల భూమిలో 19వేల ఎకరాలు ప్రైవేటు భూమి. ఇందులో 80 శాతం సాగుభూమే. సేకరణకు అవసరమైన భూమి, లబ్ధిదారుల వివరాలను రెవెన్యూ యంత్రాంగం గుర్తించింది. సాధారణంగా రహదారికి నంబరు కేటాయించాకే....భూసేకరణ పనులు ప్రారంభిస్తారు. అయితే, ఈ రహదారి ప్రాధాన్యత దృష్ట్యా కేంద్రం త్వరలో నంబరు కేటాయిస్తుందనే నమ్మకంతో భూసేకరణకు సంబంధించి 70 శాతం పనులు పూర్తిచేశారు. మిగిలిందల్లా.... లబ్ధిదారుల జాబితాను నోటిఫైచేసి పరిహారం అందించి...భూమిని ఆర్అండ్‌బీకి అప్పగించడమే. ఇలాంటి తరుణంలో కేంద్రం మెలిక పెట్టింది.

రాజధానికి 1484 కోట్లు

- రుణం తెచ్చుకోడానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): రాజధాని నగరం అమరావతిలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వానికి ప్రపంచ బ్యాంకు బాసటగా నిలిచేందుకు లైన్ క్లియర్ అయింది. అమరావతిని హరితవనంగా తీర్చిదిద్దేందుకు 'అమరావతి గ్రీనింగ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు'ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు కోసం ప్రపంచ బ్యాంకు నుంచి రూ.1484 కోట్ల రుణం తీసుకునేందుకు కేంద్ర ఆర్థికశాఖ ఎట్టకేలకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు కాలపరిమితి మూడేళ్లు. గతంలోనే ఈ ప్రాజెక్టు నివేదికను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపినా నీతిఆయోగ్ దీన్ని తిరస్కరించింది.

ఏపీలో అగ్రి బిజినెస్‌కు మలేసియా సహకారం

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఉత్పత్తులకు విలువల జోడింపులో తాము సాంకేతిక సహకారం అందిస్తామని మలేసియాలోని కెలాటన్ విశ్వవిద్యాలయం డిప్యూటీ వీసీ డాక్టర్ డాటో ఇబ్రహీం బిన్‌చే ఉమర్ చెప్పారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో శాస్త్రసాంకేతిక పరిజ్ఞాన బదలీ కోసం ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కెలాటన్ విశ్వవిద్యాలయం 2016లో ఒప్పందం చేసుకున్నది. ఈ నేపథ్యంలో డాక్టర్ ఉమర్ గురువారం లాంలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. రెండు విశ్వవిద్యాలయాలు రూపొందించిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం ఉపయోగించుకుంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

ఫిబ్రవరిలో వ్యవసాయ సాంకేతికతపై జాతీయ సదస్సు

ఈ ఏడాది ఫిబ్రవరి 26, 27 తేదీల్లో గుంటూరు జిల్లా బాపట్ల వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో వ్యవసాయ సాంకేతికతపై జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. సదస్సు బ్రోచర్‌ను వీసీ దామోదరనాయుడు గురువారం విడుదల చేశారు. రెండు రోజులపాటు సాగే ఈ సదస్సులో శాస్త్రవేత్తలు, నిపుణులు అనేక అంశాలపై చర్చిస్తారని వీసీ చెప్పారు.

ఎగువ కాఫర్ డ్యాంపై ఉత్కంఠ

- నేడు ఢిల్లీలో డీడీఆర్‌సీ సమీక్ష

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన ఎగువ కాఫర్ డ్యాం నిర్మాణంపై ఏబీ పాండ్యా నేతృత్వంలోని డ్యాం డిజైన్ రివ్యూ కమిటీ (డీడీఆర్‌సీ) శుక్రవారం సమీక్షించనుంది. దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని రాష్ట్ర జలవనరుల శాఖ ఉత్కంఠలో ఉంది. ఢిల్లీలో గురువారం పోలవరం క్రస్ట్ గేట్లపై సమీక్షించిన ఈ కమిటీ.. గేట్ల బిగింపునకు సంబంధించి టెన్సా కంపెనీ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను పరిశీలించింది. తుది ఆదేశాలు ఇచ్చేందుకు వీలుగా క్రస్ట్ గేట్ల డ్రాయింగ్‌లను సమర్పించాలని ప్రధాన కాంట్రాక్టు సంస్థనూ.. గేట్లను రూపకల్పన చేస్తున్న సంస్థనూ పాండ్యా ఆదేశించారు. దీంతో.. గేట్ల బిగింపులో అవరోధాలు ఎదురుకాబోవని రాష్ట్ర జల వనరుల శాఖ ధీమాగా ఉంది. ఇప్పుడు ఆందోళనంతా ఎగువ కాఫర్ డ్యాం డిజైన్లపైనే! ఈ డిజైన్లు, కాఫర్ డ్యాం నిర్మాణంపై శుక్రవారం డీడీఆర్‌సీ ఓ నిర్ణయం ప్రకటిస్తుందని భావిస్తున్నారు. నిజానికి పాండ్యా నేతృత్వంలోని డీడీఆర్‌సీ గతంలో జరిగిన తన ఏడో సమావేశంలో ఎగువ కాఫర్ డ్యాం నిర్మాణాన్ని ఆమోదించింది. నిర్మాణాలను చేపట్టేందుకు కెల్లర్ సంస్థ సిద్ధమైంది. జెట్ గ్రౌటింగ్ పనులు కూడా ప్రారంభించింది. ఈ సమయంలో ఎగువ కాఫర్ డ్యాం పనులు ఆపాలని కేంద్రం నుంచి సమాచారం వచ్చింది. దీని నిర్మాణం అవసరమో కాదో నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పీసీ) అధ్యయనం చేసి నివేదిక ఇచ్చేదాకా పనులు చేయొద్దని నాటి కార్యదర్శి అమర్జిత్ సింగ్ ఆదేశించారు. కొద్దిరోజుల క్రితమే ఈ నివేదిక కేంద్ర జలవనరుల శాఖకు అందింది. దీనిని పరిశీలించి తుది నిర్ణయం తీసుకునే బాధ్యతను డీడీఆర్‌సీకి అప్పగించింది. ఎన్‌హెచ్‌పీసీ నివేదిక ప్రకారం ఎగువ కాఫర్ డ్యాంను నిర్మిస్తే రూ.100-150 కోట్ల దాకా వ్యయం తగ్గుతుంది. కానీ నాణ్యతలో రాజీపడాల్సి వస్తుందని.. డ్యాం భద్రతకు ముప్పు తప్పదని జల వనరుల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం నాటి సమావేశంలో ఏపీ జల వనరుల శాఖ తన వాదన స్పష్టంగా తెలియజేయనుంది. ఎగువన, దిగువన కాఫర్ డ్యాంలను నిర్మించి.. భూభాగాన్ని పటిష్ఠం చేశాకే ప్రధాన డ్యాం నిర్మాణం పూర్తి చేయాలని చెప్పనుంది.

ఆంధ్రజ్యోతి
దిక్సూచి
14 diksuchi@andhrajyothy.com
విజయవాడ • శుక్రవారం 5 జనవరి 2018

విభిన్న రంగాల్లో అవకాశాలు

హాస్పిటాలిటీ కోర్సు పూర్తి చేసిన వారికి విస్తృతమైన అవకాశాలు అందుబాటులో ఉంటాయి. వీరు మేనేజ్‌మెంట్ ట్రెయినీ హోదాతో హోటళ్లు, రిసార్ట్‌ల్లో కెరీర్ ప్రారంభించొచ్చు. ఆసక్తి, ప్రావీణ్యాన్ని బట్టి కిచెన్ మేనేజ్‌మెంట్, హౌస్ కీపింగ్ మేనేజ్‌మెంట్, ఫ్లైట్ కిచెన్స్/ ఆన్‌బోర్డ్ ఫ్లైట్ సర్వీసెస్, వివిధ సేవా పరిశ్రమల్లో గెస్ట్/ కస్టమర్ రిలేషన్ ఎగ్జిక్యూటివ్, ఫాస్ట్‌ఫుడ్ చెయిన్స్‌లో ఎగ్జిక్యూటివ్, క్యాటరింగ్ సంస్థలు, బహుళజాతి కంపెనీల క్యాంటీన్లు, హౌస్ కీపింగ్ నిర్వహణ, హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలల్లో ఫ్యాకల్టీ, సొంతంగా ఫుడ్ చెయిన్ ప్రారంభించడం తదితర అవకాశాలు దక్కుతాయి. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కూడా ఉంటాయి. ఐహెచ్‌ఎం విద్యార్థుల్లో దాదాపు 90 శాతం మందికి ఆన్ క్యాంపస్, ఆఫ్ క్యాంపస్ ద్వారా ఉద్యోగాలు లభిస్తున్నాయి.

ఆతిథ్య రంగం.. వేలాది అవకాశాల నెలవుగా మారుతోంది. పర్యాటకుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటం, జీవనశైలిలో మార్పుల వల్ల ఆతిథ్య రంగంలో నిపుణులైన మానవ వనరులకు డిమాండ్ ఏర్పడుతోంది. దీంతో హాస్పిటాలిటీ, హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులకు ఆదరణ పెరుగుతుంది. ఈ రంగంలో శిక్షణకు దేశంలోనే అత్యుత్తమ సంస్థలు.. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఐహెచ్‌ఎం)లు. ఈ సంస్థలను నేషనల్ కౌన్సిల్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ క్యాటరింగ్ టెక్నాలజీ పర్యవేక్షిస్తుంది. ఇవి అందించే బీఎస్సీ (హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్) కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే పరీక్ష, సీట్లు, ప్రిపరేషన్ విధానం తెలుసుకుందాం...



అవకాశాలకు... ఆతిథ్యం

కెరీర్ గైడ్

హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్ (బీఎస్సీ) కోర్సుల్లో ప్రవేశానికి ఎన్‌సీహెచ్‌ఎంసీటీ దేశ వ్యాప్తంగా జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్ (జేఈఈ)ను నిర్వహిస్తుంది. ఈ పరీక్ష ద్వారా 58 ఐహెచ్‌ఎంల్లో ప్రవేశం పొందొచ్చు. వీటిలో 21 జాతీయ సంస్థ (ఐహెచ్‌ఎం)లు, 22 రాష్ట్రీయ, 14 ప్రైవేట్ సంస్థలు, ఒక ప్రభుత్వ రంగ సంస్థ ఉన్నాయి. ఇందులో తెలుగు రాష్ట్రాల్లోని సంస్థల వివరాలు..

సంస్థ	సీట్ల సంఖ్య
ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ - హైదరాబాద్	230
నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ - హైదరాబాద్	60
స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ - తిరుపతి	60
తెలంగాణ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కావేలీ గ్రామం, సంగారెడ్డి జిల్లా	60
ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ - హైదరాబాద్	120


లెర్నింగ్ బై డూయింగ్

బీఎస్సీ (హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్) కోర్సు వ్యవధి మూడేళ్లు. మొదటి ఏడాది ఆతిథ్య రంగంలోని అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తారు. హౌస్ కీపింగ్, ఫ్రంట్ ఆఫీస్, ఫుడ్ అండ్ బేవరేజెస్, ప్రొడక్షన్ / సర్వీసెస్ తదితర విభాగాల్లో ప్రాథమికాంశాలపై శిక్షణ ఇస్తారు.

- ఇవేకాకుండా వివిధ కొలతలు (టీ స్పూన్, టేబుల్ స్పూన్), ఏవి ఎంత మొత్తంలో వాడాలి, డైనింగ్ టేబుల్ ఎటిక్వెట్స్, అతిథితో ఎలా వ్యవహరించాలి... ఇలా ప్రతి అంశం గురించి పూర్తిగా అవగాహన కల్పిస్తారు.
- రెండో సంవత్సరంలో క్షేత్రస్థాయి శిక్షణ ఉంటుంది. విద్యార్థులు పని చేస్తూ నేర్చుకుంటారు (లెర్నింగ్ బై డూయింగ్). ఏదైనా హోటల్ లేదా క్యాటరింగ్ సంస్థ ద్వారా తర్ఫీదు ఇస్తారు.
- మూడో సంవత్సరంలో ఫైనాన్స్, బిజినెస్ ఎన్విరాన్‌మెంట్, స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్, హోటల్ అకౌంటెన్సీ, ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ, హ్యూమన్ రీసోర్స్ మేనేజ్‌మెంట్, ఫెసిలిటీ ప్లానింగ్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, టూరిజం మార్కెటింగ్ అండ్ టూరిజం మేనేజ్‌మెంట్ అంశాలను పూర్తిస్థాయిలో బోధిస్తారు.

ముఖ్య సమాచారం

- అర్హత: ఇంగ్లీష్ ఒక సబ్జెక్ట్‌గా 10+2 / తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత, చివరి సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు కూడా అర్హులే.
- వయసు: 22 ఏళ్లు (2018 జూలై 1 నాటికి)
- దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 11, 2018.
- పరీక్ష తేదీ: ఏప్రిల్ 28, 2018.
- వెబ్‌సైట్: www.nchm.nic.in



జేఈఈ ఇలా

రాత పరీక్షను ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. ప్రశ్నాపత్రం ఇంగ్లీష్ / హిందీ భాషల్లో మాత్రమే ఉంటుంది. ఇందులో ఐదు విభాగాల నుంచి ప్రశ్నలు ఇస్తారు. సమాధానాలను గుర్తించడానికి మూడు గంటల సమయాన్ని కేటాయిస్తారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. నెగెటివ్ మార్కింగ్ కూడా ఉంది. ప్రతి తప్పునకు 0.25 మార్కు కోత విధిస్తారు. మొత్తం 200 ప్రశ్నలు ఉంటాయి. ప్రశ్నల విభజన ఇలా ఉంటుంది.

విభాగం	ప్రశ్నల సంఖ్య
న్యూమరికల్ ఎబిలిటీ అండ్ అనలిటికల్ ఆప్టిట్యూడ్	30
రీజనింగ్ అండ్ లాజికల్ డిడక్షన్	30
జనరల్‌నాలెడ్జ్ అండ్ కరెంట్ అఫైర్స్	30
ఇంగ్లీష్ లాంగ్వేజ్	60
ఆప్టిట్యూడ్ ఫర్ సర్వీస్ సెక్టార్	50

- ఆప్టిట్యూడ్ ఫర్ సర్వీస్ సెక్టార్ విభాగంలో పూర్తిగా సరైన సమాధానానికి ఒక మార్కు, కొంత వరకు సరైన జవాబుకు ముప్పావు (0.75) మార్కు, తరవాత స్థాయిలో సరైన దానికి అర మార్కు (0.50) ఇస్తారు.

జనరల్ నాలెడ్జ్ అండ్ కరెంట్ అఫైర్స్

ప్రపంచవ్యాప్తంగా సామాజికంగా, రాజకీయంగా, శాస్త్ర - సాంకేతిక తదితర రంగాల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలపై అభ్యర్థుల అవగాహనను ఈ విభాగంలో పరీక్షిస్తారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయుల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలను నిశితంగా గమనించాలి.

- అవార్డులు, క్రీడలు, శాస్త్ర - సాంకేతిక పరిశోధనలు, ఎన్నికలు, చట్టాలు, వార్తల్లో వ్యక్తులు, నియామకాలు తదితర అంశాలను సమగ్రంగా ఫాలో కావాలి. పరీక్ష తేదీకి ముందు ఆరు నుంచి ఎనిమిది నెలల కాలంలో చోటుచేసుకున్న పరిణామాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- స్టాక్ జీకే కూడా చదవాలి. హోటల్ పరిశ్రమకు సంబంధించిన ప్రశ్నలు కూడా రావచ్చు. వివిధ సంస్థలు నిర్వహించే హోటల్స్ పేర్లు, నూతనంగా ప్రవేశించిన సంస్థలు, మార్పులపై అవగాహన పెంచుకోవాలి.

ఆప్టిట్యూడ్ ఫర్ సర్వీస్ సెక్టార్

ఈ విభాగంలో సంబంధిత రంగంలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలను పరీక్షించే విధంగా ప్రశ్నలు ఉంటాయి. ఇటువంటి ప్రశ్నలకు సమయస్ఫూర్తితో సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. ప్రత్యేకంగా ఎటువంటి ప్రిపరేషన్ అవసరం లేదు.

ఇంగ్లీష్ లాంగ్వేజ్

తక్కువ సమయంలో ఎక్కువ స్కోర్ చేసే అవకాశం ఉన్న విభాగం. ఈ విభాగానికి అత్యధిక వెయిటేజీ ఇచ్చారు. కాబట్టి ఫలితాల్లో ఈ మార్కులే కీలకంగా మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రిపరేషన్‌లో ఇంగ్లీష్ టాపిక్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. ఇందులో ఎర్రర్ స్పాటింగ్, ఫిల్ ఇన్ ద బ్లాంక్స్, ఒకాబులరీ, స్పెల్లింగ్, బేసిక్ గ్రామర్, సెంటెన్స్ స్ట్రక్చర్, ఫ్రేజెస్, యాంటినిమ్స్ - సినానిమ్స్, కాంప్రెహెన్షన్ తదితర అశాల నుంచి ప్రశ్నలు వస్తాయి. బేసిక్ గ్రామర్ అంశాలపై దృష్టిసారిస్తే ఇందులో మెరుగైన స్కోర్ సాధించవచ్చు.

మాదిరి ప్రశ్నలు

Directions (Q.nos. 1 to 2): In these questions choose the word opposite in meaning (antonym) to the given words.

1. ACCOLADE
   A) Marmalade B) Agreement
   C) Disapproval D) Understand
2. ILLUMINATE
   A) Dim B) Heat C) Specific D) Brighten

న్యూమరికల్ ఎబిలిటీ అండ్ అనలిటికల్ ఆప్టిట్యూడ్

ఈ విభాగంలో గణితంతో ముడిపడిన సమస్యలు ఉంటాయి. టైమ్ అండ్ డిస్టెన్స్, టైమ్ అండ్ వర్క్, ట్రైన్స్, సింపుల్ ఇంట్రెస్ట్, రేషియో, పార్టనర్‌షిప్, ఎల్‌సిఎం, హెచ్‌సిఎఫ్, కాంపౌండ్ ఇంట్రెస్ట్, నెంబర్స్, పర్సంటేజ్, ఏరియాస్, ప్రాబబిలిటీ, పర్ముటేషన్స్ అండ్ కాంబినేషన్స్ తదితర అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి. మిగతా విభాగాల పోల్చితే ఇందులోని ప్రశ్నలను సాధించడానికి కొంత సమయం పడుతుంది.

- తక్కువ సమయంలో ఎక్కువ ప్రశ్నలను ప్రయత్నించేలా సన్నాహకాలు ఉండాలి. ఇందుకు ఏకైక మార్గం ప్రాక్టీస్. వీలైనన్నీ సమస్యలను ప్రాక్టీస్ చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలి. సిలబస్‌లో ఒక అంశాన్ని తీసుకుంటే దానికి సంబంధించిన ప్రాథమిక భావనలు, సూత్రాలను క్షుణ్నంగా అవగాహన చేసుకోవాలి. తరవాత సమస్యను సాధించడం అలవాటు చేసుకోవాలి. తద్వారా ప్రాథమిక భావనలపై పట్టు ఏర్పడుతుంది.
- కొన్ని షార్ట్‌కట్ మెథడ్స్ నేర్చుకోవాలి. వీటిని నోట్స్ రూపంలో రాసుకోవడం ప్రయోజనకరం. ఒక అంశాన్ని తీసుకుంటే.. దానికి సంబంధించి ఎన్ని రకాలుగా ప్రశ్నలు అడిగే అవకాశం ఉందో ముందే ఊహించుకొని ప్రాక్టీస్ చేయాలి. కింది మాదిరి ప్రశ్నలను పరిశీలించండి.
- Two pipes can fill a tank in 10 hours and 12 hours respectively while a third pipe empties the full tank in 20 hours. If all the three pipes operate simultaneously, in how much time will the tank be filled?
  (1) 6 hrs 45 min (2) 7 hrs 30 min
  (3) 7 hrs 15 min (4) 7 hrs 45 min
- The difference of the squares of two consecutive odd integers is divisible by which of the following integers?
  (1) 3 (2) 6 (3) 7 (4) 8

రీజనింగ్ అండ్ లాజికల్ డిడక్షన్

అభ్యర్థుల తార్కిక శక్తిని పరీక్షించే విభాగం. ముఖ్యంగా సందర్భానుసారం సమయస్ఫూర్తిగా ఎలా వ్యవహరిస్తారో తెలుసుకునేందుకు ప్రాధాన్యం ఇస్తారు. ఈ క్రమంలో వెర్బల్, నాన్ వెర్బల్, క్రిటికల్ థింకింగ్, సోషల్ ఇంటెలిజెన్స్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ సంబంధిత అంశాల నుంచి ప్రశ్నలు అడుగుతారు.

- అనాలజీ, ప్రాబ్లమ్ సాల్వింగ్, బ్లడ్ రిలేషన్స్, రీజనింగ్, అర్థమెటిక్, నెంబర్ సిరీస్, కోడింగ్ - డికోడింగ్, డేటా సఫిషియెన్సీ, డైరెక్షన్ సెన్స్, ర్యాంకింగ్స్, సీట్ అరేంజ్‌మెంట్స్, వర్డ్ బిల్డింగ్, వెన్ డయాగ్రమ్స్, స్పేస్ విజువలైజేషన్, మ్యాచింగ్ వంటి టాపిక్స్‌పై దృష్టి సారించాలి.
- ఈ విభాగం కోసం బేసిక్ మేథమెటిక్స్, అల్ఫాబెట్ టెస్ట్ అంశాలను బాగా ప్రాక్టీస్ చేయాలి. తద్వారా సిలబస్‌పై ఒక అవగాహన వస్తుంది. టైమ్ అండ్ డిస్టెన్స్, టైమ్ అండ్ వర్క్, ట్రైన్స్, సింపుల్ ఇంట్రెస్ట్, నెంబర్స్, పర్సంటేజ్, ఏరియాస్, పార్టనర్‌షిప్ వంటి కీలకమైన అంశాలపై ప్రధానంగా దృష్టిసారించాలి.
- ఈ విభాగంలో ఎక్కువ స్కోర్ చేయాలంటే వేగంతో పాటు కచ్చితత్వం కూడా అవసరం. కాబట్టి సమయాన్ని నిర్దేశించుకొని ప్రాబ్లమ్స్‌ను సాల్వ్ చేయడం నేర్చుకోవాలి.

మాదిరి ప్రశ్నలు

- A is B's sister. C is B's mother. D is C's father. E is D's mother. Then, how is A related to D?
  (1) Grandfather (2) Grandmother
  (3) Daughter (4) Granddaughter
- Complete the series. 1, 2, 3, 10, ? , 9802
  (1) 99 (2) 199 (3) 299 (4) 999

భిన్నత్వం.. ఏక పౌరసత్వం

పోటీ పరీక్షల ప్రత్యేకం
పాలిటీ



పౌరసత్వమనే భావన మొదటగా గ్రీకు నగర రాజ్యాల్లో మొదలైంది. ఆధునిక జాతి - రాజ్యాల అవతరణ తరవాత పౌరసత్వ భావనకు మరింత ప్రాధాన్యం పెరిగింది. ప్రఖ్యాత రాజనీతి తత్వవేత్త అరిస్టాటిల్ 'పౌరుల సమాజమే రాజ్యం' అని అభివర్ణించాడు.

ఏ దేశ జనాభానైనా రెండు వర్గాలుగా విభజిస్తారు. అవి పౌరులు, విదేశీయులు. పౌరసత్వమనేది.. ఒక దేశంలో వ్యక్తికి చట్టబద్ధ గుర్తింపుతోపాటు పౌర, రాజకీయ హక్కులను అందిస్తుంది. కొన్ని సందర్భాల్లో విదేశీయులకు కూడా మానవతా దృష్ట్యా కొన్ని పౌర హక్కులను కల్పిస్తారు. రాజకీయ హక్కులను ఇవ్వరు.

భారతదేశం - పౌరసత్వం

భారత రాజ్యాంగ నిర్మాణ దశలో పౌరసత్వానికి సంబంధించిన అంశాలకు అధిక ప్రాముఖ్యం ఇచ్చారు. భారత పౌరులకు కొన్ని ప్రత్యేక హక్కులు కల్పించాలని రాజ్యాంగ కర్తలు భావించారు.

భారత రాజ్యాంగం - పౌరుల ప్రత్యేక హక్కులు

రాజ్యాంగంలోని 15, 16, 19, 29, 30 అధికరణల్లో ప్రాథమిక హక్కుల వివరణ ఉంది. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, సుప్రీం కోర్టు/ హైకోర్టు న్యాయమూర్తులు, అటార్నీ జనరల్, రాష్ట్ర గవర్నర్, అడ్వకేట్ జనరల్ వంటి పదవుల ఆవశ్యకతను రాజ్యాంగంలో వివరించారు. పౌరులకు లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల ఎన్నికల్లో ఓటు వేసే అధికారంతోపాటు ఆ సభల్లో సభ్యులయ్యే అవకాశం కల్పించారు. అదే విధంగా పన్నులు చెల్లించడం, జాతీయ పతాకాన్ని, గీతాన్ని, గేయాన్ని గౌరవించడం, దేశరక్షణ వంటి కొన్ని నైతిక బాధ్యతలను పౌరులకు అప్పగించారు. రాజ్యాంగంలోని 14, 20, 21, 23, 25, 27 అధికరణల్లో విదేశీ పౌరులకు ఇచ్చే ప్రాథమిక హక్కుల వివరణ ఉంది.

పౌరసత్వ ప్రాతిపదికలు

భారత రాజ్యాంగం రెండో భాగంలో 5 నుంచి 11 వరకు ఉన్న అధికరణలు పౌరసత్వ భావనలను ప్రస్తావిస్తున్నాయి. అయితే ఇవి కేవలం రాజ్యాంగం అమలు నాటికి ఉన్న వ్యక్తులను గుర్తించింది తప్ప తరవాతి కాలంలో దేశ పౌరసత్వాన్ని పొందే విధానాల గురించి లేదా పౌరసత్వాన్ని కోల్పోయే పరిస్థితుల గురించి కానీ విశ్లేషణాపూర్వకంగా పేర్కొనలేదు. ఈ అధికారాన్ని 11వ అధికరణ ద్వారా భారత పార్లమెంటుకు దాఖలు చేశారు. అంటే పార్లమెంట్ కాలానుగుణంగా చేసే చట్టాల ద్వారా భారత పౌరసత్వాన్ని పొందే, కోల్పోయే పద్ధతులను నిర్ధారిస్తారు.

భారత పౌరసత్వ చట్టం - 1955

1955లో మొదటగా భారత పౌరసత్వ చట్టాన్ని రూపొందించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా 1986, 1992, 2003, 2005లలో ఈ చట్టాన్ని సవరించారు.

పౌరసత్వాన్ని పొందే పద్ధతులు

- **జన్మత:** 1950 జనవరి 26 తరవాత భారతదేశంలో జన్మించిన వారందరూ భారతీయ పౌరులవుతారు. అయితే విదేశీయులకు, విదేశీ రాయబారులకు ఈ నిబంధన వర్తించదు.
- **నమోదు:** భారతీయులను వివాహమాడిన విదేశీయులు కొన్ని షరతులతో పౌరసత్వాన్ని పొందొచ్చు.
- **సహజీకృతం:** విదేశీయులు తమకు సహజ సిద్ధంగా లభించిన మాతృ దేశ పౌరసత్వాన్ని త్యజించి భారతదేశం మీద ఉన్న మక్కువతో ఇక్కడి పౌరసత్వాన్ని కోరుకొంటే కొన్ని షరతులతో సహజీకృత పద్ధతి ద్వారా పౌరసత్వాన్ని కల్పిస్తారు.
- **వారసత్వ రీత్యా:** భారతీయ తల్లిదండ్రులకు విదేశాల్లో సంతానం కలిగినపుడు ఆ సంతానానికి వారసత్వ రీత్యా భారత పౌరసత్వం లభిస్తుంది.
- **భూభాగాల విలీనం ద్వారా:** ఏవైనా ఇతర భూభాగాలు భారత్‌లో విలీనమైతే ఆ భూభాగంలో నివసించే ప్రజలు భారత పౌరసత్వాన్ని పొందొచ్చు.

పౌరసత్వాన్ని త్యజించే పద్ధతులు

- **స్వతహాగా పరిత్యజించడం:** ఏ భారతీయ పౌరుడైనా విదేశీ పౌరసత్వాన్ని పొందాలంటే తనకు తానుగా భారత పౌరసత్వాన్ని వదులుకోవాలి. ఇలాంటి పరిస్థితుల్లో భారత ప్రభుత్వం అతని పౌరసత్వాన్ని రద్దు చేస్తుంది.
- **అంతమవటం:** భారతీయ పౌరసత్వం గల వ్యక్తి విదేశీ పౌరసత్వాన్ని స్వీకరించినపుడు సహజ సిద్ధంగానే భారత పౌరసత్వాన్ని కోల్పోతాడు.
- **అనివార్య తొలగింపు:** ఒక వ్యక్తి అక్రమంగా, మోసపూరితంగా భారత పౌరసత్వాన్ని పొందినా లేదా భారత సార్వభౌమత్వాన్ని సవాల్ చేసినపుడు ఆ వ్యక్తి పౌరసత్వాన్ని రద్దు చేస్తారు.



ఎల్. కొండబాబు

జాబ్ కార్నర్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఖాళీలు 50

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)- స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టు: డిప్యూటీ మేనేజర్ (ఇంటర్నల్ ఆడిట్)
- అర్హత: సీఏ పూర్తిచేసి ఉండాలి. సిఐఎస్ఏ అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుంది. 2017 డిసెంబరు 1 నాటికి బ్యాంకుల్లో స్టాట్యుటరీ / ఇంటర్నల్/ కంకరెంట్ ఆడిట్స్‌కు సంబంధించి కనీసం రెండేళ్ల అనుభవం ఉండాలి. ఎంఎస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి.
- వయసు: 2017 జూన్ 30 నాటికి 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
- ప్రొబెషన్: ఏడాది
- ఎంపిక: ఆన్‌లైన్ రిటెన్ టెస్ట్, ఇంటర్వ్యూ, గ్రూప్ డిస్కషన్ ద్వారా
- ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: రీజనింగ్ నుంచి 50 ప్రశ్నలు (50 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి 35 ప్రశ్నలు (35 మార్కులు), ఇంగ్లీష్ నుంచి 35 ప్రశ్నలు (35 మార్కులు), ప్రొఫెషనల్ నాలెడ్జ్ నుంచి 50 ప్రశ్నలు (100 మార్కులు) ఇస్తారు. ప్రొఫెషనల్ నాలెడ్జ్ టెస్ట్‌కు 45 నిముషాల సమయం ఇస్తారు. మిగిలిన టెస్టులన్నింటికీ కలిపి 90 నిముషాలు ఇస్తారు. ఈ టెస్టులన్నింటిలో క్వాలిఫై అయినవారిని ఇంటర్వ్యూ, జిడికి పిలుస్తారు. జిడికి 20 మార్కులు, ఇంటర్వ్యూకి 30 మార్కులు ఉంటాయి. జిడి నిర్వహించని పక్షంలో ఇంటర్వ్యూ 50 మార్కులకు ఉంటుంది. ఇంటర్వ్యూలో అభ్యర్థి సాధించిన మార్కులను 25 మార్కులకు గణించి వీటిని ప్రొఫెషనల్ నాలెడ్జ్ టెస్ట్ మార్కులతో కలిపి మెరిట్ లిస్ట్ తయారు చేస్తారు.
- తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, సికింద్రాబాద్, విశాఖపట్నం
- కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: ఫిబ్రవరి 12 నుంచి
- ఆన్‌లైన్ టెస్ట్: ఫిబ్రవరి 25 నుంచి
- దరఖాస్తు ఫీజు: రూ.600
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జనవరి 28
- వెబ్‌సైట్: www.sbi.co.in

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

ఖాళీలు 60

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ - అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఆర్ట్స్ గ్రూపులోని ఖాళీలు: 26 (కామర్స్ & బిజినెస్ మేనేజ్‌మెంట్ 4, ఎకనామిక్స్ 5, ఇంగ్లీష్ 2, లా (లీగల్ స్టడీస్) 3, పొలిటికల్ సైన్స్ 3, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ 4, రూరల్ డెవలప్‌మెంట్ 1, తెలుగు & ఓరియంటల్ లాంగ్వేజెస్ 4)
- సైన్స్ గ్రూపులోని ఖాళీలు: 22 (బయో టెక్నాలజీ 4, బోటనీ & మైక్రో బయాలజీ 4, కెమిస్ట్రీ 2, జియాలజీ 2, మేథమెటిక్స్ 3, ఫార్మసీ 2, ఫిజిక్స్ 1, స్టాటిస్టిక్స్ 1, యుఎస్‌ఐసి & ఇ & ఐటి 1, జువాలజీ 2)
- ఇంజనీరింగ్ గ్రూపులోని ఖాళీలు: 11 (ఆర్కిటెక్చర్ & ప్లానింగ్ 1, సివిల్ 2, కంప్యూటర్ సైన్స్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 2, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ 1, మెకానికల్ 2)
- రీసెర్చ్ సెంటర్ గ్రూపులోని ఖాళీలు: సైంటిఫిక్ సోషలిజం 1
- అర్హత: సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణులై ఉండాలి. నెట్ / స్లెట్/ సెట్ అర్హత పొంది ఉండాలి. పిహెచ్‌డి అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఎంపిక: స్క్రీనింగ్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
- స్క్రీనింగ్ టెస్ట్ వివరాలు: ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. పేపర్ 1 అందరికీ కామన్‌గా ఉంటుంది. పేపర్ 1లో టీచింగ్ అండ్ రీసెర్చ్ ఆప్టిట్యూడ్‌కి సంబంధించిన 120 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు (120 మార్కులు) ఇస్తారు.



- పేపర్ 2లో సంబంధిత సబ్జెక్టు నుంచి 180 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు (180 మార్కులు) ఇస్తారు. పేపర్ 1కి రెండు గంటలు, పేపర్ 2కి మూడు గంటల పరీక్ష సమయం ఉంటుంది. నెగెటివ్ మార్కింగ్ ఉంది. ప్రతి తప్పు సమాధానానికి 1/3 వంతు మార్కు కోత ఉంటుంది. స్క్రీనింగ్ టెస్ట్‌లో కనీస కటాఫ్ మార్కులు సాధించిన వారిని మాత్రమే ఇంటర్వ్యూకి పరిగణనలోకి తీసుకుంటారు.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జనవరి 25
- దరఖాస్తు కాపీ చేరడానికి ఆఖరు తేదీ: జనవరి 30
- వెబ్‌సైట్: www.anu.ac.in





విజయ గాథ

చైనా, పాక్, బంగ్లాదేశ్ యుద్ధాల్లో ఆయన శత్రువుల గుండెల్లో నిద్రపోయారు. ఎన్నో సేవా పతకాలు అందుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా సమగ్ర వ్యవసాయం చేస్తున్నారు. నాటుకోళ్లు పెంచుతున్నారు. సేంద్రియ పద్ధతులు అనుసరిస్తూ విదేశీ పంటల సాగులో రైతు లోకానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు కడప జిల్లా ఎస్.ఆర్. కంద్రికకు చెందిన గంగరాజు వెంకట్రామరాజు

సమగ్ర సేద్య సైనికుడు!

ఎయిర్‌ఫోర్స్ సేవలు... 40 ఏళ్లుగా సమగ్ర సేద్యం.. విదేశీ పంటల సాగులో, సేంద్రియ సేద్యంలో రైతులకు స్ఫూర్తి

చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌తో జరిగిన యుద్ధాల్లో పాల్గొని 5 సేవా పతకాలు అందుకున్న వెంకట్రామరాజు పదవీ విరమణ అనంతరం స్వగ్రామమైన కడప జిల్లాలోని రైల్వే కోడూరు మండలం ఎస్.ఆర్.కంద్రిక గ్రామానికి చేరుకున్నారు. సమగ్ర వ్యవసాయమే రైతుకు శ్రీరామరక్ష అని భావించారు. దేశవాళీ ఆవుల పెంపకం, నాటుకోళ్ల పెంపకం, ఉద్యాన పంటలు, ఇతర పంటల సాగులో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. రసాయన ఎరువులకు స్వస్తి చెప్పారు. పశువుల ఎరువును ఉపయోగించి 35 ఎకరాల్లో సిరులు పండించారు. హైబ్రీడ్ పొద్దుతిరుగుడు సాగులో వెంకటరామరాజు ఎకరాకు 14.3 క్వింటాళ్ల దిగుబడిని సాధించి రాష్ట్రంలోనే ఉత్తమ ఆదర్శరైతుగా గుర్తింపు పొందారు. ఆయన కృషిని గుర్తించిన ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 2006లో ఉత్తమ ఆదర్శరైతు అవార్డుతో సత్కరించింది. 2007లో జాతీయ ఉత్తమ రైతు అవార్డును కూడా ఆయన అందుకున్నారు.

ప్రయోగాల సేద్యం

మామిడి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, సజ్జ, అరటి, బొప్పాయి, టమోటా, తదితర కూరగాయలు సాగులో వినూత్న పద్ధతుల అనుసరించి అధిక దిగుబడులు సాధించారు రాజు. కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి కొత్త వంగడాలను తెచ్చి రైల్వే కోడూరులో పండించారు. కెన్యా, ఇథియోపియా, మొజాంబిక్ తదితర దేశాలు పర్యటించి అక్కడి రైతులకు మేలైన సాగు విధానాలను పరిచయం చేశారు. రైల్వేకోడూరులో ప్రకృతి రైతు ఉత్పత్తుల సంస్థను ఏర్పాటుచేశారు. ఇప్పటికి 300 మంది రైతులను సంస్థలో చేర్పించారు. రైతులకు తక్కువ ధరలకు డ్రిప్ పరికరాలు, ఎరువులు, పురుగు మందులను ఈ సంస్థ ద్వారా అందిస్తున్నారు. సాగు విధానాలపై సాటి రైతుకు సూచనలిస్తున్నారు రాజు.

బుష్‌కు నాగలి బహుమతి

అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గతంలో వచ్చినప్పుడు ఆయనకు వెంకట్రామరాజు తోటలో సేంద్రియ వ్యవసాయంలో పండించిన పనసను అందించారు. ఎర్రచందనం కొయ్యతో తయారుచేసిన నాగలి ఆయనకు అందించిన ఘనతను దక్కించుకున్నారు ఈ ఆదర్శ రైతు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, రైల్వే కోడూరు

రైతే రక్షకుడు కావాలి

నేలతల్లితో పాటు ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాల్సింది రైతులే. క్రిమిసంహారకాలు వాడకుండా సహజపద్ధతుల్లో పంటలు పండించి ప్రజలకు అందించేందుకు రైతులు నడుం కట్టాలి. ఇది అసాధ్యం కాదు.. సుసాధ్యం. అందుకు నేనే నిదర్శనం.

- గంగరాజువెంకట్రామరాజు, రాష్ట్ర ఆదర్శరైతు, రైల్వేకోడూరు



దేశవాళీ ఆవును పెంచుతున్న వెంకట్రామరాజు



ఐకార్ అవార్డును అందుకుంటూ...



జార్జిబుష్‌కు నాగలి అందించినప్పటి చిత్రం

ఫోకస్

గోఆధారిత సేద్యమే రక్ష

సహజ వనరులతో సేద్యం చేయడం ఒక్కటే రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభాలకు పరిష్కారం అంటున్నారు ప్రకృతి సేద్యం ఉద్యమకారుడు పద్మశ్రీ సుభాష్ పాలేకర్. జనవరి 8 వరకు ప్రకృతి సేద్యంపై పాలేకర్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుంటూరు నాగార్జునా విశ్వవిద్యాలయం సమీపంలో శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నది. ఈ సదస్సులో పాల్గొన్న రైతులను 'ఆంధ్రజ్యోతి' పలకరించింది.

హరిత విప్లవం పేరుతో మనం అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలు సరికావని స్పష్టం అవుతున్నది. దేశవ్యాప్తంగా పత్తి రైతుకు అపారనష్టం కలిగించిన గులాబీ పురుగును అరికట్టడంలో శాస్త్రవేత్తలు ఎందుకు విఫలమయ్యారని ప్రశ్నించారు గో ఆధారిత సేద్యం ఉద్యమకారుడు పద్మశ్రీ సుభాష్ పాలేకర్. రైతులతో పాటు విచ్చలవిడిగా సాగుతున్న రసాయనాల వినియోగం ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నది. గో ఆధారిత సేద్యమే ఈ సమస్యకు పరిష్కారం. ఒక ఆవుతో రైతు 20-25 ఎకరాలు సాగు చేయవచ్చు. అందువల్ల రైతులంతా ఆవులు కొనాలి. గత ఏడాది అప్పుల బారిన పడిన వేలాదిమంది రైతులు ఆత్మాభిమానంతో ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ విధ్వంసం ఆగాలంటే ఖర్చులేని ప్రకృతి వ్యవసాయమే శరణ్యమన్నారు పాలేకర్.


రైతులకు ఆవుల్ని ఇవ్వాలి



రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతుల ప్రయోజనం కోసం సబ్సిడీపై ఎరువులు, యంత్ర పరికరాలను ప్రభుత్వం అందజేస్తున్నది. అదేవిధంగా పెట్టుబడి లేని వ్యవసాయానికి మూలాధారమైన ఆవును ఉచితంగా రైతుకు అందజేయాలి.

- రవీంద్రరెడ్డి వనపర్తి, తెలంగాణ

అరెకరంలో ఆరు పంటలు



నాకున్న అరెకరంలో మిశ్రమ పంటలు పండిస్తూ ఆధిక ఆదాయాన్ని పొందుతున్నా. సాళ్ల వారిగా వరి, మినుము, కంది, బొబ్బర్లు, కూరగాయలు సాగు చేస్తున్నా. ఎటువంటి రసాయనాలు వాడని పంటకు మంచి డిమాండ్ వుంది. కషాయాల సేద్యం వల్ల ఆర్థికంగా స్థిరపడ్డాను. రైతులంతా ప్రకృతి సేద్యాన్ని తప్పక అనుసరించాలి.

- లింగా విజయ్ కుమార్, ఖమ్మం

పెట్టుబడిలేని సేద్యం మేలు



20 ఎకరాల బత్తాయి తోట సాగు చేస్తున్నాను. కేవలం ప్రకృతి ఎరువులు ఉపయోగిస్తున్నాను. నాణ్యమైన ఉత్పత్తులతో పాటు ఖర్చులు గణనీయంగా తగ్గించుకోగలిగాను. పెట్టుబడి లేని గో ఆధారిత సేద్యంలో ఎటువంటి ఎరువులూ వాడవలసిన అవసరం లేదు.

- ఈదా మాధవరెడ్డి, కాజ, గుంటూరు జిల్లా.

పశువు లేనిదే సేద్యం లేదు



పశువు లేనిదే సేద్యం లేదు ఒక గ్రాము ఆవు పేడ భూమిలో కలిస్తే 300 నుంచి 500 బ్యాక్టీరియాలను ఉత్పత్తి చేస్తుంది. ఈ విషయం తెలియక లక్షల రూపాయలు ఎరువులు, పురుగుల మందులకు ఖర్చు చేసి అప్పులు మిగుల్చుకున్నాను. ఆరేళ్లుగా ప్రకృతి సేద్యం చేస్తున్నాను. ఎకరాకు రూ.9 వేల పెట్టుబడితో రూ.90 వేల ఆదాయం వస్తున్నది. పండిన ధాన్యాలను నేనే నేరుగా వినియోగదారుడికి అమ్ముతున్నాను. ఆవు పాలు అమ్మడంతోపాటు కోడెదూడలను అమ్ముతున్నాను.

- మేకా రాధాకృష్ణమూర్తి, మంత్రిపాలెం

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, గుంటూరు

గొర్రెల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు చెక్

గొర్రెలకు కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం వుంది. జాగ్సెక్టీ అని పిలవబడే ఈ ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధి "బీటా రెబిరో వైరస్" అనే సూక్ష్మాతి సూక్ష్మజీవి ద్వారా సోకుతుందని విజయవాడ వెటర్నరీ బయలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పోలవరపు అరుణ వివరించారు.

గొర్రెల ముక్కుల నుంచి వచ్చే స్రవాల ద్వారా తుమ్మినా, దగ్గినా, వచ్చే తుంపరల ద్వారా మందలో బలహీనంగా ఉన్న గొర్రెలకు ఈ వ్యాధి వస్తుంది. అప్పుడే పుట్టిన గొర్రె పిల్లలకు ఈ వ్యాధి త్వరగా సోకే అవకాశం ఉంటుంది. ఈ వైరస్ దీర్ఘకాలంగా గొర్రెల్లో ఉండి ఊపిరితిత్తుల వాపు, క్యాన్సర్ గడ్డలను కలగజేస్తాయి.

వ్యాధి లక్షణాలు: ఈ వ్యాధి వల్ల ఊపిరితిత్తుల్లో వాపు పెరుగుతుంది. ద్రవం చేరడం వల్ల గురక శబ్దం వస్తుంది. దగ్గు, ఊపిరి అందకపోవడం వంటి లక్షణాలతో పాటు క్రమేణా గొర్రెల బరువు కోల్పోతూ ఉంటాయి. వ్యాధిగ్రస్త గొర్రె వెనుక కాళ్లను పైకి లేపి, తలను కిందకు వాల్చితే ముక్కు నుంచి జిగటద్రవం కారడాన్ని గమనించవచ్చు. అంతేకాకుండా బలహీనంగా ఉన్న గొర్రెల్లో మాన్హీనియా హిమోలెటికా సూక్ష్మజీవులు ఇతర దుష్ప్రభావాన్ని కలిగిస్తాయి. చనిపోయిన గొర్రెలను పోస్టుమార్టం చేసినప్పుడు ఊపిరితిత్తులు చెడిపోయే అవకాశం ఉంది. ఊపిరితిత్తులు గట్టి పడి కోసి చూసినప్పుడు గడ్డల మాదిరిగా తగులుతాయి. శ్వాస నాళాలు తెల్లని ద్రవాల జిగురుతో నిండి ఉంటాయి. ఊపిరితిత్తుల్లో చీము గడ్డలు ఉంటాయి. చనిపోయిన గొర్రెల నుంచి ఊపిరితిత్తులు సేకరించి, హిస్టోపెథాలజీ ప్రక్రియ ద్వారా నిర్ధారించవచ్చు.

నివారణ చర్యలు: గొర్రెల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ప్రత్యేకమైన చికిత్స, టీకాలు కానీ లేవు. కాబట్టి వ్యాధి లక్షణాలు కనబడినప్పుడు వ్యాధిగ్రస్త గొర్రెలను మంద నుంచి వేరుచేసి, పరిశుభ్రతను పాటించడం, వ్యాధి తీవ్రతను బట్టి వధించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని కొంత నివారించవచ్చు. విటమిన్లు, ఖనిజ లవణాలు సరైన మోతాదులో గొర్రెలకు అందించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించి ఈ వ్యాధులను తగ్గించవచ్చు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, అమరావతి

నిపుణుల సలహా



పనికిరాని పెస్టిసైడ్స్.. ఏదీ దారి?

సమస్య - సమాధానం



వరి పంటను ఆశిస్తున్న తెగుళ్లను అరికట్టేందుకు ఉపయోగిస్తున్న పురుగు మందులు ఏ మాత్రం పనిచేయడం లేదు. ముఖ్యంగా ముదురు పొట్ట దశ నుంచి పంట చేతికందే సమయం మధ్య ఆశిస్తున్న మాగుడు, దోమపోటు తెగుళ్లను మార్కెట్‌లో దొరుకుతున్న మందులు నివారించలేకపోతున్నాయి. పురుగు మందులను మార్చి మార్చి వినియోగిస్తుండటంతో పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. ఫలితంగా సాగు లాభదాయకం కాకుండా పోతున్నది. పురుగు మందు అవశేషాలతో సరుకు నాణ్యత కూడా దెబ్బతింటున్నది. ఏం చేయాలి?

- చాగంటి సూరిబాబు, అభ్యుదయ రైతు, కడప



ఖరీఫ్‌లో దోమపోటు, మాగుడు తెగులు, దాళ్వాలో బొండాలు రకం సాగుచేసినపుడు కాండంకుళ్లు తెగులు ఆశించి దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతున్న మాట వాస్తవమే. అయితే రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించి సకాలంలో నివారణ చర్యలు చేపడితే తెగుళ్ల బారి నుంచి పంటను కాపాడుకోవచ్చు. వ్యవసాయ శాఖ సిఫారసు చేసిన మందులు కాకుండా రైతులు మూడు, నాలుగు రకాల మందులు కలిపి పిచికారీ చేయడం వల్ల ఈ దుస్థితి నెలకొంటున్నది. పురుగుమందుల వినియోగంపై సమావేశాలు పెట్టి కరపత్రాలు పంచి రైతులను చైతన్యపరుస్తున్నాం. దోమపోటు నివారణకు చెస్ట్ పేరుతో దొరికే పైమెట్రోజైన్, డైనోటెఫ్యూరాన్ గుళికలు సమర్థవంతంగా పనిచేస్తాయి. యూరియా ఎక్కువ వాడితే మాగుడు తెగులు వ్యాప్తి చెందుతుంది. హెక్సాకొనజోల్, ప్రొపికొనజోల్, నేటివో, అనెస్టార్ పేరుతో దొరికే అజోక్సిస్ట్రోబిన్ మందులు మాగుడు తెగులుపై బాగా ప్రభావం చూపుతున్నాయి. ముురుగు దమ్ము చేయని పొలాల్లో కాండంకుళ్లు తెగులు ఎక్కువగా కనిపిస్తున్నది. చిరుపొట్ట దశ నుంచి ఈ తెగులు ఉధృతి ఉంటుంది. ఈ తెగులు ఆశించిన పొలాల్లో నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలి. తరచుగా పొలంలో ఉన్న నీటిని దింపి స్వచ్ఛమైన నీటిని పెడుతూ ఉండాలి. వేసవిలో లోతు దుక్కులు చేయాలి. తెబుకొనజోల్ మందును దోమ మందులో కలిపి పిచికారీ చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.

- ఎం.నందకిషోర్, వ్యవసాయ శాస్త్రవేత్త

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కడప

నయా మాల్



కొబ్బరి సాగుకు ఆధునిక యంత్రాలు

కొబ్బరి రైతుల కోసం అత్యంత ఆధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. కూలీల సమస్యను అధిగమించి వేగంగా ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించడం, వృధాను అరికట్టడం వంటి పలు ప్రయోజనాలు వుండటంతో కొబ్బరి రైతులు ఈ యంత్రాల వినియోగానికి ముందుకొస్తున్నారు. కొబ్బరి బోర్డు రూపొందించిన ఈ యంత్రాల వినియోగంపై శిక్షణ ఇవ్వడంతో పాటు సబ్సిడీపై వీటిని అందించాలని రైతులు కోరుతున్నారు.

కొబ్బరికాయలు దించే యంత్రం



ఈ ఆధునిక యంత్రాన్ని అంబాజీపేట కేంద్రంగా ఏర్పడిన కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఏర్పాటుచేసింది. రూ. 21 లక్షలు ఖరీదు చేసే ఈ యంత్రంలో మనిషి ఎక్కి కొబ్బరి కాయలు కోసి, తొట్టెలో వేసుకోవచ్చు. ఈ యంత్రం రోజుకు 80 నుండి 100 చెట్ల నుంచి కొబ్బరికాయలు కోస్తుంది. కొబ్బరి చెట్టులోని మొవ్వను బాగుచేసేందుకు ఈ హార్వెస్టర్ ఎంతోగానో ఉపయోగపడుతుంది. కోనసీమలో కొబ్బరి సాగు విధానికి ఈ యంత్రం పెద్దగా ఉపయోగపడదు. నీరా తీసేందుకు, విత్తన కాయలు కోసేందుకు మాత్రం దీన్ని ఉపయోగించవచ్చని రైతులు చెబుతున్నారు. దశాబ్దాలుగా కొబ్బరి కాయలు కోసే కార్మికులు చెట్టు ఎక్కి కాయలు కోసేవారు. గతంలో కోనసీమలో 8 వేల మంది కార్మికులు వుండేవారు. వారి సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తున్నది. కొత్త తరం కొబ్బరి చెట్లు ఎక్కడంలో శిక్షణ పొందడం లేదు. దీంతో కొబ్బరి దించడం సమస్యగా మారడంతో కొబ్బరి అభివృద్ధి బోర్డు, స్థానిక ఉద్యాన పరిశోధన కేంద్రంతో కలిసి కొబ్బరివృక్ష మిత్రులకు శిక్షణను అందిస్తున్నది. ఇప్పటివరకూ 400 మంది శిక్షణను తీసుకున్నారు. కొబ్బరి ఒలుపు కార్మికుల సమస్యలను అధిగమించడంతో పాటు కొబ్బరి తయారు చేసేందుకు డియాస్కర్ (కొబ్బరికాయలు ఒలిచే యంత్రం) రైతులకు ఎంతోగానో ఉపయోగపడుతుంది. 7 హెచ్.పి, 3 ఫేజ్ మోటార్ సిస్టమ్ కలిగిన ఈ యంత్రం బరువు రెండు టన్నులు. గంటకు 1200 నుండి 1500 పచ్చి కొబ్బరికాయలు ఒలుస్తుంది. పిలక, బొడకాయలు మాత్రమే ఈ యంత్రం ఒలుస్తుంది. కొబ్బరి తయారు చేసేందుకు ఈ యంత్రం ఎంతోగానో ఉపయోగపడుతుంది. రూ. 4.80 లక్షలతో ఈ యంత్రాన్ని అంబాజీపేట, ముమ్మిడివరంలో ఏర్పాటుచేశారు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, అమలాపురం

మేలైన కొత్త వంగడాలు రెడీ



పరిశోధన

అధిక దిగుబడులనిచ్చే మేలు రకం వంగడాలను ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రూపొందించారు. వరి, పత్తి, శనగ, వేరుశనగ, జొన్నలో మేలురకం వంగడాల గురించి వర్సిటీ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్వీ నాయుడు 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు.

వరిలో కొత్త వంగడాలు

ఎస్ఎల్ఆర్ 40065, 40058 రకాల వరి వంగడాలు ముందస్తు ఖరీఫ్, రబీకి అనుకూలం. అగ్గి తెగులు తట్టుకుని, సన్నగింజగా పైరు పడిపోకుండా పొట్టి రకంగా వుంటుంది. ఇది 120-125 రోజుల పంట. హెక్టారుకు 6.5 - 7 టన్నుల దిగుబడి వస్తుందని అంచనా. ఎస్ఎల్ఆర్ 33671, ఎస్ఎల్ఆర్ 34242, 3042 రకాలు కూడా ఇలాగే ఉంటాయి. ఎస్ఎల్ఆర్ 33671రకం అగ్గితెగులు తట్టుకుని మధ్యస్థ సన్న గింజగా, 34242, 3042 రకాలు మధ్యస్థ లావు గింజగా ఉంటాయి. ఎస్ఎల్ఆర్ 3083 రకం రబీలో 130-135 రోజుల పంటగా పైరు పడిపోకుండా అగ్గితెగులు తట్టుకుని, మధ్యస్థ లావు గింజగా, మంచి నాణ్యతతో ఉంటాయి. ఎస్ఎల్ఆర్ 20084, 20104 రకాలు ఖరీఫ్‌లో అక్టోబరు చివరి వరకు అనుకూలం. 150-155 రోజుల పంటకాలంతో హెక్టారుకు 70-75 టన్నుల దిగుబడి వస్తుంది. సేంద్రియ సాగుకు పూర్తి అనుకూలం. ఆర్‌జీఎల్ 11226 రకం ఆలస్యంగా నాటేందుకు అనుకూలం. ఉల్లికోడును తట్టుకుని, 155 రోజుల పంటగా హెక్టారుకు 6-7 టన్నుల దిగుబడి వస్తుంది. దీని గింజ అతిసన్నంగా ఉంటుంది. బీపీటీ 2295 రకం మధ్యస్థ లావుగింజగా హెక్టారుకు 7-7.5 టన్నుల దిగుబడి వస్తుంది. బాక్టీరియా ఆకు, ఎండు, అగ్గితెగులు తట్టుకుని, మూడు వారాల నిద్రావస్థతో 150-155 రోజుల పంటగా వస్తుంది. బీపీటీ 2411 రకం మధ్యస్థంగా పొట్టిగా 140-145 రోజుల పంటగా రెండు పంటలు పండించే ప్రాంతాలకూ అనుకూలంగా ఉంటుంది.

కదిరి చిత్రావతి ఉత్తమం

కదిరి చిత్రావతి(కే 1719)రకం వేరుశనగ ఏపీ, తెలంగాణ, తమిళనాడులో రబీ కాలానికి అనువైంది. 110-120 రోజుల పంటకాలంతో 70 శాతం గింజ, 49 శాతం నూనెతో తెగుళ్ల తట్టుకుని, ఎకరానికి 3వేల నుంచి 5,200 కిలోల దిగుబడి లభిస్తుంది. టీసీజీఎస్1157 రకం మూడు గింజల కాయలతో 105-110 రోజుల పంట కాలంతో, హెక్టారుకు 25 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. టీసీజీఎస్ 1073 రకం 105-110 రోజులతో ఖరీఫ్, రబీకి అనుకూలంగా బెట్టను తట్టుకుని, లావు గింజలతో 24-35 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. అలాగే మార్టేరు పరిశోధన స్థానంలో కొన్ని వరి రకాలు చిరుసంచుల దశలో ఉన్నాయి. ఖరీఫ్‌కు అనుకూలంగా ఎంటీయూ 1229 రకం 155-160 రోజుల మధ్యస్థ సన్నగింజతో స్వర్ణ రకానికి ప్రత్యామ్నాయంగా రూపొందించారు. ఎంటీయూ1224 రకం బీపీటీ 5204కి ప్రత్యామ్నాయంగా, ఎంటీయూ 1226 రకం 150-155 రోజుల పంటగా లావు గింజతో ప్రభాత్‌కు ప్రత్యామ్నాయంగా తయారుచేశారు. ఎంటీయూ 1184 ముంపు ప్రాంతాలకు అనుకూలంగానూ, 1187 రకం సన్నని పొడవైన గింజ వచ్చేలా తయారు చేశారు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, అమరావతి

శనగలో ఈ వంగడాలు మేలు

పీపీఆర్ 1012 రకం రాగి అన్ని సీజన్లలో అగ్గితెగులు తట్టుకుని, లావుగా గోధుమ రంగు గింజలతో హెక్టారుకు 35-40 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. విజయనగరం స్థానంలో వీఆర్ 988, 1076 రాగి రకాలు, నంద్యాల స్థానంలో 60 రోజులు కన్నా తక్కువ కాలంతో పండే ఎస్ఐఏ 3222, 3223 కొర్ర రకాలను తయారు చేశారు. నంద్యాల స్థానంలోనే దేశవాళీ శనగ రకాలు హెక్టారుకు 1106 కిలోలు వచ్చే ఎస్‌బీఈజీ 458, 1446 కిలోల దిగుబడి వచ్చే ఎస్‌బీఈజీ 452 రకం, జాతీయ స్థాయిలో మంచి ఫలితం వచ్చిన కాబూలీ రకం ఎస్‌బీఈజీ 399 రకం హెక్టారుకు 1220 కిలోల దిగుబడి వస్తుందని అంచనా. ఎస్‌జే 2647 రకం తెల్లజొన్న ఖరీఫ్, ముందస్తు రబీకి అనుకూలం. 100 రోజుల్లో లావు గింజలతో ముద్దగా, పెద్ద కంకులతో హెక్టారుకు 45-60 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా. ఎస్‌జే 2447 పచ్చజొన్న 120 రోజుల్లో హెక్టారుకు 20-30 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా. నంద్యాలలోనే తయారైన పత్తి రకాలు ఎస్‌డీఎల్‌హెచ్ 2010, 2985 రకాలు చిరుసంచుల్లో ఉన్నాయి. పెరుమాళ్లపల్లి పరిశోధన స్థానంలో రెండు చెరకు రకాలు సిద్ధంగా ఉన్నాయి. ఎకరానికి 120 టన్నుల దిగుబడి వచ్చే 2003టీ121, 125 టన్నులు వచ్చే 2005టీ16 రకాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయని ఎన్.వి. నాయుడు తెలిపారు.

బాషా ఒక్కసారి చెబితే..

» 2 రోజుల్లో మూడు లక్షల రిజిస్ట్రేషన్లు

» రజనీ వెబ్‌సైట్‌కు సూపర్ క్రేజ్

చెన్నై, జనవరి 4: తమిళనాడులో రజనీకాంత్ మేనియా ఓ రేంజ్‌లో ఉంది. 'రాజకీయాల్లోకి వస్తున్నాను' అంటూ ఆయన ప్రకటన చేసిన క్షణం నుంచి అభిమానులు ఆనందంతో ఊగిపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 50వేలకుపైగా ఉన్న అభిమాన సంఘాలను ఏకం చేయడంతోబాటు.. తన పార్టీలోకి అందరినీ ఆహ్వానిస్తూ.. 'రజినిమంద్రం.ఓఆర్‌జీ' పేరుతో తలైవా ఓ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఇక అంతే రెండు రోజుల్లో మూడు లక్షలమందికిపైగా అభిమానులు వెబ్‌సైట్‌లో పేరు నమోదు చేసుకుని పార్టీ సభ్యత్వం పొందారు. పది లక్షలమందికిపైగా ఈ సైట్‌ను విజిట్ చేశారు. కాగా, రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు సినీ పరిశ్రమ నుంచి మద్దతు నానాటికీ పెరుగుతోంది. గురువారం చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ మాట్లాడుతూ... "రాజకీయాల్లోకి వస్తున్న రజనీకి అభినందనలు. ఆధ్యాత్మిక రాజకీయాలు మంచివే. రాజకీయాల్లో ఆయనతో కలసి పని చేయడంపై ఆలోచించి చెబుతా"... అని వ్యాఖ్యానించారు. కాగా, రజనీకాంత్ కోసం ఓ కార్యకర్తగా పని చేస్తానని, ఆయన కోసం అవసరమైతే 234 స్థానాల్లో ప్రచారం చేస్తానని యువ నటుడు విశాల్ ప్రకటించారు.



నేను కూడా వస్తున్నా..!

» వెనకడుగు వేసే ప్రసక్తే లేదు

» రాజకీయ ప్రవేశంపై కమల్ వ్యాఖ్య

చెన్నై, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఆర్‌కే నగర్ ఉపఎన్నికలో ఓటర్లు తమ విలువైన ఓట్లను అంగట్లో సరకుల్లా అమ్ముకుని ప్రజాస్వామ్యానికి మాయని మచ్చను మిగిల్చారని ప్రముఖ నటుడు కమల్‌హాసన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తాను కూడా రాజకీయాల్లోకి వస్తున్నానని, ఇక వెనకడుగు వేసే ప్రసక్తి లేదని ఆయన తేల్చిచెప్పారు. ఓ తమిళ వారపత్రికలో ధారావాహికగా రాస్తున్న వ్యాసంలో ఆర్‌కే నగర్ నియోజకవర్గం ఓటర్లపై కమల్ విమర్శల వర్షం కురిపించారు. నగదు బట్వాడా ఆరోపణలతో ఒకసారి రద్దయిన ఆ నియోజకవర్గం ఎన్నికలు మళ్లీ జరిగినా దృశ్యాలు, వర్గాలు మారినా తీరు మాత్రంమారలేదన్నారు. ఒక్కో ఓటుకు అధికార పార్టీ రూ.6వేలు, స్వతంత్ర అభ్యర్థి తరపున రూ.20వేల ధర నిర్ణయించారన్నారు. ఈ పోటీలో తమ తలకు అధిక వెల ప్రకటించిన ఇండిపెంటెంట్ అభ్యర్థే... తమ కష్టాలను తీర్చేందుకు వచ్చిన ఆపద్బాంధవుడంటూ అక్కడి ఓటర్లు బటన్ నొక్కి తమకు తామే కష్టాలను కొని తెచ్చుకున్నారని కమల్ పేర్కొన్నారు. ఆర్‌కే నగర్ ఓటర్లు రూ.20 టోకెన్లకు అమ్ముడు పోయారని, ఇది భిక్షమెత్తడం వంటిదేనని, ఇంతటి నీచమైన సంఘటన మరెక్కడైనా చూడగలమా అంటూ విరుచుకుపడ్డారు.





ఈ 'కృత్రిమ చేయి'కి స్పర్శ

లండన్, జనవరి 4: తొలిసారి స్పర్శ కలిగిన కృత్రిమ చేయిని స్విట్జర్లాండ్‌లోని ఎకోల్ పాలిటెక్నిక్ ఫెడరల్ ఆఫ్ లోసెన్ శాస్త్రవేత్తలు తయారు చేశారు. 25 ఏళ్ల క్రితం ప్రమాదంలో చేతికి స్పర్శ కోల్పోయిన ఓ మహిళకు ఈ కృత్రిమ చేయిని అమర్చి ఆమె స్పర్శను ఆస్వాదించేట్లు చేశారు. ఇది ఒక నమూనా మాత్రమేనని, మరిన్ని పరిశోధనలు చేయాల్సి ఉందని పరిశోధకులు తెలిపారు.



మొక్కకు సెన్సర్ టాటూ

వాషింగ్టన్, జనవరి 4: పంటకు నీళ్లు ఎంత అవసరమో తెలుసుకునేందుకు శాస్త్రవేత్తలు చవకైన, గ్రాఫీన్ సెన్సర్‌ను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. టేప్‌లా ఉండే ఈ సెన్సర్‌ను మొక్క వేర్ల వద్ద, ఆకుల వద్ద అతికించి.. ఎంత మోతాదులో మొక్కకు నీటిని సరఫరా చేయవచ్చో తెలుసుకోవచ్చు. ఈ సెన్సర్‌ను అమెరికాలోని లోవా స్టేట్ యూనివర్సిటీ పరిశోధకులు తయారు చేశారు. దీన్ని 'మొక్కకు సెన్సర్ టాటూ'గా అభివర్ణించారు.

మళ్లీ పాక్ నాటకం

» జాదవ్‌పై మరో వీడియో విడుదల

» పాక్ అధికారులు బాగా చూసుకుంటున్నారు

» నాపై భారత్ అబద్ధమాడుతోంది: కులభూషణ్



వీడియోలో జాదవ్

ఇస్లామాబాద్/న్యూఢిల్లీ, జనవరి 4: భారత మాజీ నేవీ అధికారి, పాక్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కులభూషణ్ జాదవ్ తల్లిని, భార్యను ఘోరంగా అవమానించిన పాకిస్థాన్.. తాజాగా మరో నాటకానికి తెరతీసింది. జాదవ్ నేరాంగీకార వాంగ్మూలమంటూ ఆ దేశ విదేశాంగ కార్యాలయం గురువారం మరో వీడియోను విడుదల చేసింది. 'నన్ను పాక్ అధికారులు బాగా చూసుకుంటున్నారు. నన్ను కలవడానికి డిసెంబరు 25న నా తల్లి, భార్య వచ్చినప్పుడు వారి పట్ల భారతీయ దౌత్య అధికారి (డిప్యూటీ హైకమిషనర్) అనుచితంగా వ్యవహరించారు. భారత ప్రజలకు, ప్రభుత్వానికి, నేవీకి ఓ ముఖ్య విషయం చెబుతున్నాను. నేను ఇప్పటికీ నేవీలో కమిషన్డ్ ఆఫీసర్‌గా ఉన్నాను. నేను గూఢచార సంస్థ తరపున పనిచేయడం లేదని భారత్ ఎందుకు అబద్ధమాడుతోంది' అని ఆయన అన్నట్లు వీడియోలో ఉంది. జాదవ్ భార్య మెడలో మంగళసూత్రాలు తీసేసుకోవడం, ఆమె చెప్పుల్లో కెమేరా ఉందన్న అనుమానంతో వాటిని స్వాధీనం చేసుకోవడం, నేరుగా జాదవ్‌ను కలుసుకోకుండా వారి మధ్య గాజుగోడ ఏర్పాటుచేసి ఇంటర్‌కమ్ ఫోన్ ద్వారా మాట్లాడించడంపై భారత్ మండిపడిన నేపథ్యంలో.. ఆ భేటీ జరిగిన పది రోజులకు పాక్ ఈ వీడియో విడుదల చేయడం గమనార్హం. 'ఆందోళన చెందవద్దని నా తల్లికి చెప్పాను. పాక్ అధికారులు నన్ను బాగా చూసుకుంటున్నారని. అయితే నా తల్లి కళ్లలో భయం చూశాను. నన్ను కలిసి బయటకు అడుగుపెట్టగానే భారతీయ అధికారి ఆమెపై కేకలు వేయడం నేను చూశాను' అని జాదవ్‌పేర్కొన్నారు. గాజు తలుపు ఆవల ఉన్న జాదవ్.. తల్లి బయటకు వెళ్లాక ఆమెపై భారతీయ దౌత్యవేత్త కేకలు వేయడం ఎలా చూశారో వీడియో విడుదల చేసిన పాక్‌కే తెలియాలని భారతీయ అధికారులు అంటున్నారు.

అమెరికాకు వ్యతిరేకంగా ఏకమవ్వండి

పాకిస్థానీలకు సయీద్ విజ్ఞప్తి

లాహోర్, జనవరి 4: పాకిస్థాన్ ప్రభుత్వం, రాజకీయ పార్టీలు, ప్రజలు అమెరికాకు వ్యతిరేకంగా ఏకమవ్వాలని జమాతుద్ దవా(జేయూడీ) అధినేత, ముంబై దాడుల సూత్రధారి హఫీజ్ సయీద్ పిలుపునిచ్చాడు. అల్లా పేరిట తనకు మద్దతివ్వాలని పాకిస్థానీలను కోరాడు. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖుర్రం దస్తగీర్ బుధవారం అనూహ్యంగా సయీద్‌పై విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పాక్ ఉగ్ర సంస్థ అధినేతకు ఆందోళన మొదలైనట్లుంది. అమెరికాకు వ్యతిరేకంగా ప్రభుత్వం, ప్రజలంతా ఒక్కటవ్వాలని.. దేవుని పేరుతో తనకు సాయం చేయాలని అభ్యర్థించాడు.

ఆధార్ డేటా ఖరీదు రూ. 500



అందుబాటులో లక్షలాది మంది వివరాలు

రూ. 300కు నకిలీ ఆధార్ తయారీ సాఫ్ట్‌వేర్

ఆంగ్ల పత్రిక పరిశోధనలో బట్టబయలు.. డేటా లీక్ కట్టు కథ: యూఐడీఏఐ

న్యూఢిల్లీ, జనవరి 4: కేవలం రూ.500 ఖర్చు చేస్తే చాలు లక్షలాది మంది ఆధార్ డేటాను ఇట్టే సంపాదించవచ్చు. వ్యక్తి పేరు, ఫొటో, చిరునామా, ఫోన్ నంబరుసహా సమస్త వివరాలు క్షణాల్లో మీ చేతుల్లో ఉంటాయి. మరో రూ.300 ఖర్చు చేస్తే నకిలీ ఆధార్‌కార్డును తయారు చేసే సాఫ్ట్‌వేర్ మీ కంప్యూటర్‌లో ఇన్‌స్టాల్ అయిపోతుంది. ఓ ఆంగ్ల పత్రిక నిర్వహించిన పరిశోధనలో ఈ విషయం వెలుగు చూసింది. ఆధార్ భద్రతను ప్రశ్నార్థకం చేసింది. సదరు పత్రిక విలేకరి పంజాబ్‌లో ఓ ప్రైవేటు వ్యక్తికి కేవలం రూ.500 చెల్లించి ఆధార్ వివరాలు ఉన్న పోర్టల్ ఐపీ అడ్రస్‌ను పొందారు. ఆ పోర్టల్‌లో ఆధార్ నంబర్‌ను ఎంటర్ చేయడం ద్వారా ఆయా వ్యక్తులకు సంబంధించిన ఆధార్ డేటాను క్షణాల్లో పొందవచ్చు. అదే వ్యక్తికి మరో రూ.300 చెల్లించడం ద్వారా నకిలీ ఆధార్ కార్డులను సృష్టించే సాఫ్ట్‌వేర్‌నూ సదరు ఆంగ్ల పత్రిక విలేకరి పొందారు. ఆధార్ డేటా భద్రతలో డొల్లతనాన్ని బట్టబయలు చేసేందుకు తాము ఆ పరిశోధనను నిర్వహించినట్లు సదురు పత్రిక వెల్లడించింది. తమ వద్ద ఉన్న ఆధార్ డేటా అత్యంత భద్రంగా ఉందని యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా(యూఐడీఏఐ) ప్రకటించిన కొద్ది రోజులకే లక్షలాది మంది ఆధార్ డేటా కేవలం రూ.500కే బహిరంగ మార్కెట్‌లో లభ్యం కావడం గమనార్హం. దీనిపై యూఐడీఏఐ ప్రాంతీయ కేంద్రం అదనపు డైరెక్టర్ జనరల్ స్పందిస్తూ.. డైరెక్టర్ జనరల్‌కు, తనకు మినహా ఆధార్ అధికారిక పోర్టల్‌కి సంబంధించిన పాస్‌వర్డ్ తెలిసే అవకాశం లేదన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా పోర్టల్‌లోకి లాగిన్ అయితే వారిపై జాతిభద్రతకు భంగం కలిగించారన్న ఆరోపణలపై కేసు నమోదు చేస్తామన్నారు. అధికార బీజేపీ పార్టీ కూడా ఆధార్ డేటా లీకును కట్టుకథగా కొట్టిపారేసింది. కాగా, ఆధార్ డేటా లీకైందన్న వార్తలు వెలువడినప్పటి నుంచి యూఐడీఏఐ అధికారిక సర్వర్ డౌన్ అయింది.



దాణా కుంభకోణం కేసులో తుది తీర్పు కోసం సీబీఐ కోర్టుకు వస్తున్న లాలూ ప్రసాద్ యాదవ్

మీ శ్రేయోభిలాషులు ఫోన్ చేశారు

» వాళ్లకు ధిక్కరణ నోటీసులు ఇస్తాను

» లాలూతో ప్రత్యేక కోర్టు జడ్జి

» 'ప్రశాంత చిత్తం'తో పునరాలోచించాలని లాలు వినతి

» శిక్షలు మళ్లీ వాయిదా.. నేడు ఖరారు

రాంచీ, జనవరి 4: దాణా కుంభకోణం కేసులో బిహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ తదితరులకు శిక్ష ఖరారు వరుసగా రెండో రోజూ వాయిదా పడింది. వారికి శిక్షను శుక్రవారం ఖరారు చేస్తానని ప్రత్యేక కోర్టు జడ్జి శివ్‌పాల్ సింగ్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. లాలూ శ్రేయోభిలాషుల నుంచి తనకు ఫోన్ కాల్స్ వచ్చాయని వెల్లడించారు. తప్పితే, లాలూ మనుషులు ఏం మాట్లాడారు? దానికి ఆయన ఏం చెప్పారన్న వివరాలను వెల్లడించలేదు. అంతేనా, "మీ గురించి చాలామంది చెప్పారు. ఆందోళనపడకండి. నేను చట్టాన్ని తూ.చ. తప్పకుండా పాటిస్తాను" అని లాలూను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆర్జేడీ నాయకులు రఘువంశ్ ప్రసాద్ సింగ్, శివానంద్ తివారీ, లాలూ తనయుడు తేజస్వి యాదవ్, కాంగ్రెస్ నేత మనీశ్ తివారీలకు కోర్టు ధిక్కారణ కింద నోటీసులు జారీ చేస్తానని హెచ్చరించారు. దాంతో, నోటీసులు జారీ చేయవద్దని, 'ప్రశాంత చిత్తం'తో పునరాలోచించాలని లాలూ కోరారు. రూ.89.27లక్షల పశుదాణా కుంభకోణంలో లాలూతోపాటు మరో 15 మందిని సీబీఐ కోర్టు డిసెంబరు 23న దోషులుగా తేల్చిన విషయం తెలిసిందే. వారికి శిక్షలను జనవరి 3న ఖరారు చేస్తానని స్పష్టం చేశారు. అయితే, న్యాయవాది ఒకరు చనిపోవడంతో బుధవారం శిక్ష ఖరారును వాయిదా వేశారు. శిక్షలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారానా లేక కోర్టులో ప్రకటించాలా అనే విషయాన్ని శుక్రవారం స్పష్టం చేస్తానని జడ్జి అన్నారు. దాంతో, తాను వ్యక్తిగతంగా కోర్టుకే వస్తానని లాలూ చెప్పారు.

జిగ్నేశ్, ఖలీద్‌లపై కేసు

» మహారాష్ట్ర అల్లర్లకు వారే కారణం?

» పుణె పోలీసుల ఎఫ్ఐఆర్

న్యూఢిల్లీ, జనవరి 4: మహారాష్ట్రలో చెలరేగిన అల్లర్లకు కారణమంటూ దళిత నేత, ఎమ్మెల్యే జిగ్నేశ్ మేవానీ, జేఎన్‌యూ విద్యార్థి నేత ఉమర్ ఖలీద్‌పై కేసు నమోదైంది. భీమా-కోరేగావ్ యుద్ధానికి 200 ఏళ్లయిన సందర్భంగా పుణే శనివార్ వాడాలో ఎల్గార్ పరిషత్ డిసెంబరు 31న ఏర్పాటు చేసిన సభలో వారు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం వల్లే హింస చెలరేగిందని ఆరోపిస్తూ పుణే పోలీసులు వారిరువురిపై కేసు పెట్టారు. మరోవైపు, మహారాష్ట్ర అల్లర్లపై రాజ్యసభలోని వివిధ పార్టీల ఎంపీలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. హింసాత్మక చర్యలను ఖండిస్తూనే.. బాధ్యులను శిక్షించేందుకు న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై గురువారం స్వల్పకాలిక చర్చ జరిగింది. 'సభ్యులు ఎవరూ ఆవేశాలకు లోనుకాకుండా, సాధారణ పరిస్థితి నెలకొనేందుకు దోహదపడేలా చర్చలో పాల్గొనాలి' అని రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్య నాయుడు విజ్ఞప్తి చేశారు. కాగా, కుల ఘర్షణలపై మహారాష్ట్ర ప్రభుత్వం కేంద్ర హోంశాఖకు నివేదిక సమర్పించింది. బంద్‌తో బుధవారం అట్టుడికిన మహారాష్ట్రలో గురువారం ప్రశాంత పరిస్థితులు కనిపించాయి.

విద్యార్థుల అరెస్ట్

ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయన్న కారణంతో ముంబైలో గురువారం జరగాల్సిన 'ఆల్ ఇండియా స్టూడెంట్ సమ్మిట్-2018'కి పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ సదస్సులో జిగ్నేశ్, ఖలీద్ పాల్గొనాల్సి ఉంది. నిషేధాజ్ఞలు ఉన్నా పెద్దఎత్తున సదస్సు జరిగే ప్రాంగణానికి చేరుకున్న విద్యార్థి నాయకులను, ఎమ్మెల్సీ కపిల్ పాటిల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, ఈ దేశాన్ని ఐక్యంగా ఉంచి, సామాజిక వివక్షను అంతమొందించాల్సిన అవసరం ఉందని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ఉజ్జయినిలో ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పౌరులంతా ఒకరితో మరొకరు మమేకం కావాలని చెప్పారు.

హెచ్-1బీ కోసం ఇక పోటీ

ఐటీ నిపుణులపై ఒత్తిడి పెరగొచ్చు

హైదరాబాద్ సిటీ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): అగ్రదేశం అనుసరిస్తున్న విధానాలతో ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన వారి ఆశలు ఆడియాసలవుతున్నాయి. హెచ్1బీ వీసాలు ఆటోమేటిక్‌గా రెన్యువల్ అయ్యే విధానాన్ని రద్దు చేయాలన్న ప్రతిపాదన నగర వాసుల్లో కలకలం రేపుతోంది. ఎంత మందికి గ్రీన్ కార్డు వస్తుంది. మరెంత మంది తిరుగు ముఖం పట్టాల్సి వస్తోందనన్న ఆందోళన అటు అమెరికాలో ఉన్న వారితో పాటు ఇక్కడున్న వారి కుటుంబ సభ్యుల్లో కనిపిస్తోంది. ట్రంప్ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చే ప్రతిపాదన అమలైతే హెచ్1బీ వీసా కోసం మరింత పోటీ పెరుగుతుంది. అక్కడి నుంచి తిరుగు ముఖం పట్టిన వారంతా మళ్లీ అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నం చేసే అవకాశాలే ఎక్కువగా ఉంటాయని నగరానికి చెందిన ఓ కన్సల్టెన్సీ ప్రతినిధి అన్నారు. నైపుణ్యం ఉన్న వారికే అవకాశం కాబట్టి- స్కిల్డ్ వర్కర్లను పెద్ద జీతాలకు తీసుకుని వారికి హెచ్1-బీ వీసాలు లభించేట్లు చేయడానికి పెద్ద పెద్ద కంపెనీలు ప్రయత్నిస్తాయని, మిగిలిన వారిలో విపరీతమైన పోటీ ఏర్పడి అమెరికా వెళ్లేందుకు ఏళ్ల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు తలెత్తే పరిస్థితులు వస్తాయని ఓ ఐటీ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న రవి కిశోర్ తెలిపారు. తాజా పరిణామాలు ఐటీ నిపుణుల్లో వత్తిడిని పెంచుతున్నాయి. ఉద్యోగంతో పాటు అమెరికాలోనే ఉండిపోవాలనుకుంటున్న వారికి ఇది ఊహించని పరిణామంగా చెప్పవచ్చు.

అమెరికాకే ఎక్కువ నష్టం

అమెరికాలో ఉద్యోగం చేస్తున్న వారంతా ఆయా రంగాల్లో నిపుణులే. వారంతా అక్కడి నిబంధనల ప్రకారం ఇండియాకు వస్తే పని చేసేదెవరు. దీనివల్ల అమెరికాకే చాలా నష్టం.

- కె.మోహన్ రాయుడు, ఛైర్మన్, కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ చాప్టర్.



నాడు సానుకూలం.. నేడు కఠినం

» హెచ్1బీ వీసాలపై మారిన ట్రంప్ వైఖరి

వాషింగ్టన్, జనవరి 4: హెచ్1బీ వీసాల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వైఖరిని మార్చుకుంటూ వచ్చారా? దీనికి సమాధానం అవుననే వస్తోంది. అధ్యక్ష పదవి కోసం పోటీపడినపుడు ట్రంప్- అమెరికా ఫస్ట్- నినాదాన్ని బలంగా వినిపించారు. కానీ ఎన్నికలు ముగిశాక హెచ్1బీ వీసాల విషయంలో ఆయన సానుకూలత ప్రదర్శించారు. కానీ కొద్ది నెలల్లోనే ఆ వైఖరి మార్చేసి- బై అమెరికన్- హైర్ అమెరికన్ అనే ఆదేశాలిచ్చారు. "ఐటీ పరిశ్రమకు సాయం అందించాల్సిందే. హెచ్1బీ వీసాల అవసరమెంతో ఉందని ఎన్నికలు ముగిశాక ట్రంప్ మీడియా మొఘల్ రూపర్ట్ మర్డాక్‌తో ఫోన్లో అన్నారు" అని మైఖేల్ వోల్ఫ్ అనే జర్నలిస్టు తన పుస్తకం- "ఫైర్ అండ్ ఫ్యూరీ: ఇన్‌సైడ్ ది ట్రంప్ వైట్‌హౌస్"లో పేర్కొన్నారు. ఆనాడు సానుభూతిగా మాట్లాడిన ట్రంప్ ఇపుడు కఠిన వైఖరిని అవలంబిస్తున్నారని రచయిత వ్యాఖ్యానించారు.

ఆర్టీసీ హక్కులు ఆవిరి

» గుదిబండగా కేంద్ర రవాణా చట్టం

హైదరాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఇప్పటికే లోక్‌సభ ఆమోదం పొందిన 'మోటారు వాహన చట్టం (సవరణ) బిల్లు-2017'ను కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో ప్రవేశపెట్టింది. పెద్దల సభలో గట్టెక్కితే ఇది చట్టం రూపంలో అమల్లోకి రానుంది. ఇది ఆర్టీసీకి గుదిబండగా మారనుంది. రవాణా శాఖ ఉసురు తీయనుంది. ప్రయాణికుల తాట తీయనుంది. రాష్ట్రాల ఆదాయానికి గండి పెట్టనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో తనకు అవసరమైన రూట్లను ఎంపిక చేసుకుని బస్సులను ఆర్టీసీ నడుపుతోంది. రవాణా శాఖ కార్యాలయం నుంచి అవసరమైన పర్మిట్లను సునాయాసంగా పొందుతోంది. ప్రైవేటు ఆపరేటర్లకు ఈ విషయంలో ఎలాంటి హక్కులు ఉండవు. కేంద్ర చట్టంతో ఆర్టీసీ తన ఏకచ్ఛత్రాధిపత్యాన్ని కోల్పోనుంది. దీని ప్రకారం.. ఏదేని రూట్‌లో అనుమతి పొందాలంటే ప్రైవేటు ఆపరేటర్లతో ఆర్టీసీ పోటీ పడాలి. వేలం పాటల్లో పాల్గొనాలి. ఎవరు ఎక్కువ పాట పాడి రూట్‌ను దక్కించుకుంటే.. వారికే ఆ రూట్‌లో బస్సులను నడిపే హక్కులుంటాయి. ఇది ఆర్టీసీకి ఆర్థిక భారంగా పరిణమించనుంది. ప్రైవేటు ఆపరేటర్లతో పోటీ పడి రూట్లను దక్కించుకోవడం ఆర్టీసీకి కష్టమే. ఇక, ప్రైవేటు ఆపరేటర్లు తమ బస్సులకు 'ఆల్ ఇండియా పర్మిట్లు' పొంది దేశవ్యాప్తంగా ఎక్కడైనా నడుపుకొంటారు. కానీ, ఆర్టీసీ ప్రస్తుతం రాష్ట్రంలోనే బస్సులను నడుపుతోంది. పొరుగు రాష్ట్రాలకు బస్సులు నడపాలంటే వాటితో అవగాహన ఒప్పందాలు చేసుకుంటోంది. భవిష్యత్తులో ఇవి కుదరవు. కేంద్రం నుంచి ఆల్ ఇండియా పర్మిట్లు పొందాల్సిందే. వీటికి సూపర్ ఎక్స్‌ప్రెస్ బస్సుకు రూ.50 వేలు, డీలక్స్‌కు రూ.75 వేలు, ఏసీ బస్సుకు లక్ష రూపాయల చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఆర్టీసీకి మరో ఆర్థిక భారమే. పైగా ఈ సొమ్మంతా కేంద్రం ఖాతాలో జమకానుంది. అంతేనా, పర్మిట్ల జారీ అధికారాలు కేంద్రం అధీనంలోకి వెళ్లడంతో రాష్ట్రంలోని రవాణా శాఖ కార్యాలయాలు వెలవెలబోతాయి. ఇప్పటికే ప్రైవేటు వాహనాలతో ఆర్టీసీకి తలబొప్పి కడుతోంది. ఏ బస్టాండులో చూసినా ప్రైవేటు ఆటోలు, క్యాబ్‌లు, కార్లు దర్శనమిస్తున్నాయి. భవిష్యత్తులో వీటి నుంచి కూడా పోటీ ఎదురుకానుంది.

సాగర్ మూడో జోన్‌కు నీరివ్వండి

» తెలంగాణ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది

» కేఆర్ఎంబీకి కృష్ణా డెల్టా రైతుల ఫిర్యాదు

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్టు మూడో జోన్‌లోని ఆరు తడి పంటలకు తక్షణమే నీటిని విడుదల చేయాలని రైతులు కృష్ణానదీ యాజమాన్య సంస్థ(కేఆర్ఎంబీ)కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర జల వనరుల శాఖ ఎపెక్స్ కమిటీ సభ్యుడు ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు, ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ వై.పుల్లయ్య చౌదరి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ నాదెళ్ల చెన్నకేశవరావు గురువారం హైదరాబాద్‌లోని జలసౌధలో బోర్డు ఛైర్మన్ ఎస్.కె.శ్రీవాస్తవకు వినతిపత్రాన్ని సమర్పించారు. బోర్డు కేటాయింపుల మేరకు తెలంగాణ ప్రభుత్వం నీటిని విడుదల చేయడం లేదని.. శుక్రవారం నుంచి గేట్లను మూసేస్తామంటూ ప్రకటిస్తోందని ఫిర్యాదు చేశారు. ఇదే జరిగితే మూడో జోన్ పరిధిలో వేసిన ఆరుతడి పంటలు ఎండిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన శ్రీవాస్తవ.. తెలంగాణ ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇస్తానని, కేటాయింపుల మేరకు నీటిని విడుదల చేయాలని చెబుతానని హామీ ఇచ్చారు. సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు కింద కృష్ణా జిల్లాలోని తిరువూరు, నూజివీడు, మైలవరం, గన్నవరం, నందిగామ, జగ్గయ్యపేట నియోజవర్గాల్లో 3.60 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని రైతులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

» ఆన్‌లైన్‌లో కేన్సర్ పాఠాలు

న్యూఢిల్లీ, జనవరి 4: పలు రకాల కేన్సర్లను ముందస్తుగా గుర్తించడంతో పాటు నివారించేందుకు దేశంలో తొలిసారిగా ఆన్‌లైన్ ఆంకాలజీ ట్యూటోరియల్ సిరీస్‌ను కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రారంభించింది. టాటా మెమోరియల్ సెంటర్ రూపొందించిన ఈ సిరీస్‌ను రాష్ట్రాల సహకారంతో ప్రసారం చేస్తారు. 7వారాల కోర్సు వివరాలను www.omnicuris.com/academics/advancedclinicaloncologyలో చూడవచ్చని పేర్కొంది.

» 'గిషా ఘోష్' కేసులో దోషులకు తప్పిన ఉరి

న్యూఢిల్లీ, జనవరి 4: జిగిషా ఘోష్ హత్య కేసులో ఇద్దరు దోషులకు పడిన ఉరి శిక్షను ఢిల్లీ హైకోర్టు రద్దు చేసి యావజ్జీవ కారాగార శిక్షగా మార్చింది. మూడో దోషి బల్జీత్ మాలిక్‌కు ప్రత్యేక కోర్టు విధించిన యావజ్జీవ కారాగార శిక్షను సమర్థించింది.

» బీజేపీలోకి తక్షణ తలాక్ లాయర్ నాజియా

కోల్‌కతా, జనవరి 4: తక్షణ తలాక్ బాధితురాలు ఇష్రత్ జెహాన్ కేసులో ఆమె తరఫున వాదించిన న్యాయవాది నాజియా ఇలాహీ ఖాన్ బీజేపీలో చేరారు. బీజేపీ సీనియర్ నేత ముకుల్ రాయ్, ఇతరుల సమక్షంలో గురువారం ఆయన బీజేపీ సభ్యత్వాన్ని స్వీకరించారు.

» శబరిమల వెళ్లే స్త్రీలు వయసు ధ్రువీకరించాల్సిందే

తిరువనంతపురం, జనవరి 4: శబరిమలలోని అయ్యప్ప స్వామి దేవాలయాన్ని దర్శించాలనుకునే మహిళలు ఇక వయసు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సిందేనని దేవాలయ బోర్డు నిర్ణయించింది. రుతుస్రావం కలిగే 10-50 ఏళ్ల మధ్య వయసు గల మహిళలకు ఇందులో ప్రవేశం నిషిద్ధం.

» ఆ తెగలకు.. 'చట్రం' నుంచి విముక్తి

న్యూఢిల్లీ, జనవరి 4: ప్రాచీన భారతం నుంచి కొన్ని తెగలకు దొంగతనం, ఇతర నేరాలే ప్రధాన వృత్తి. ఆయా తెగల్లో మార్పు చోటుచేసుకుంటున్నా కాలం చెల్లిన హ్యాబిచ్యువల్ అఫెండర్స్ యాక్ట్(1952) కొనసాగడంపై విమర్శల నేపథ్యంలో ఆ చట్టాన్ని రద్దు చేయనున్నట్లు కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి కిషన్ పాల్ గుర్జార్ గురువారం రాజ్యసభకు తెలిపారు.

» బ్యాంకు ఉద్యోగులతో పెళ్లిళ్లు వద్దు: ఫత్వా

లక్నో, జనవరి 4: "బ్యాంక్ ఉద్యోగులను పెళ్లి చేసుకోవద్దు. బ్యాంకుల్లో పనిచేసే కుటుంబాలతోనూ వివాహాలు వద్దు" ముస్లింలకు సుప్రసిద్ధ ఇస్లాం సంస్థ దారుల్ ఉలూమ్ జారీ చేసిన ఫత్వా ఇది. అక్రమ పద్ధతిలో వ్యాపార పెట్టుబడులను ఇస్లాం తిరస్కరిస్తుందని, బ్యాంకు ఉద్యోగులు ఇలానే వేతనాలను పొందుతారని సంస్థ తెలిపింది.

» సుప్రీం, హైకోర్టు జడ్జిల వేతనాలు భారీగా పెంపు!

న్యూఢిల్లీ, జనవరి 4: సుప్రీంకోర్టు, హైకోర్టుల జడ్జిల వేతనాల పెంపు బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది. ఇది చట్టరూపంలోకి వస్తే సీజేఐ నెలవేతనం రూ.2.80లక్షలకు, సుప్రీంకోర్టు జడ్జిలూ, హైకోర్టు సీజేల వేతనం 2.5లక్షలకు, హైకోర్టు జడ్జిల వేతనం రూ.2.25లక్షలకు పెరుగుతుంది.

» 'ఓఖీ' రికార్డు పయనం!

చెన్నై, జనవరి 4: తమిళనాడు, కేరళ రాష్ట్రాలను ఇటీవల అతలాకుతలం చేసిన ఓఖీ తుఫాను రికార్డు స్థాయిలో ప్రయాణించింది. బంగాళాఖాతం నుంచి పశ్చిమాన గుజరాత్ తీరం వరకూ దాదాపు 2,400 కిలోమీటర్లు ఇది పయనించిందని ప్రాంతీయ వాతావరణ కేంద్రండైరెక్టర్ ఎస్. బాలచంద్రన్ పేర్కొన్నారు. గడిచిన 40ఏళ్లలో ఇంత దూరం వెళ్లిన తుఫాను లేదన్నారు.

» రెడ్‌లైట్ ఏరియా నుంచి సోదరిని కాపాడిన అన్న

పట్నా, జనవరి 4: తప్పిపోయిన తన చెల్లెలి కోసం నాలుగేళ్లుగా ఆ అన్న వేతకని చోటు లేదు. చివరికి పోలీసుల సాయంతో రెడ్‌లైట్ ఏరియా నుంచి తన చెల్లిని కాపాడుకున్నాడు. బిహార్‌లోని బేగుసరాయ్ జిల్లాలో వ్యభిచారం కేంద్రంపై దాడి చేసిన పోలీసులు ఇద్దరు యువతులను రక్షించారు.

» 'లవ్ సైకో' ప్రొఫెసర్

న్యూఢిల్లీ, జనవరి 4: ఆయన వయస్సు 40 ఏళ్లు. ఉన్నదేమో అధ్యాపక వృత్తిలో. చేసేదేమో పోకిరీ చేష్టలు! ప్రేమ పేరుతో తోటి మహిళా ప్రొఫెసర్‌ను తీవ్ర వేధింపులకు గురిచేశాడు. మితిమీరిన చేష్టలతో ఉద్యోగం కోల్పోయినా, పోలీసులు జైల్లో పెట్టినా తీరు మార్చుకోలేదు. ఆమెకు ఫోన్లు, మెసేజ్‌లతో వేధింపులకు గురిచేస్తూ పోలీసులకు నాలుగోసారి పట్టుబడ్డాడు. గురువారం ఢిల్లీ వర్సిటీలో మహిళా ప్రొఫెసర్‌ను వేధిస్తూ దొరికిపోయాడు.

» జయకు ఉత్తమ చికిత్స అందించాం: అపోలో

చెన్నై, జనవరి 4(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి జయలలిత మృతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ ఆరుముగస్వామి కమిటీ ఎదుట అపోలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సత్యభామ గురువారం హాజరై సాక్ష్యం చెప్పారు. జయ చికిత్సకు సంబంధించిన వీడియో ఆధారాలు కలిగిన పెన్‌డ్రైవ్‌ను తన న్యాయవాది ద్వారా ఎమ్మెల్యే దినకరన్ విచారణ సంఘానికి ఇటీవల సమర్పించారు. ఈ నేపథ్యంలో అపోలో ఆసుపత్రి నుంచి తొలిసారిగా ఓ డాక్టర్ విచారణ సంఘం ఎదుట హాజరై సాక్ష్యం చెప్పటం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే తనకు తెలిసిన క్లుప్తమైన సమాచారం మాత్రమే ఆమె చెప్పినట్లు సమాచారం. ఆసుపత్రి యాజమాన్యం వారంలో నివేదిక సమర్పించనుండటంతో ఆ వివరాలను తాను వెల్లడించలేనని సత్యభామ బదులిచ్చినట్లు తెలుస్తోంది. కాగా, జయలలితకు నమ్మిన బంటుగా పనిచేసిన ఆమె భద్రతాధికారి పెరుమాళ్‌స్వామి, ఆమె పర్సనల్ డాక్టర్ శివకుమార్, వ్యక్తిగత కార్యదర్శి పూంగుండ్రంలకు ఈ కమిటీ సమన్లు పంపింది.

» పోయెస్‌గార్డెన్‌లో మళ్లీ ఐటీ దాడులు

చెన్నై, జనవరి 4(ఆంధ్రజ్యోతి): జయలలిత అధికారిక నివాస గృహం పోయెస్ గార్డెన్‌లో ఆదాయపు పన్నులశాఖ అధికారులు మళ్లీ గురువారం ఆకస్మిక సోదాలు నిర్వహించారు. జయ సహాయకుడు పూంగుండ్రం గది, ఒకప్పుడు జయాటీవీ కార్యాలయం నడిపిన గదుల్లో తనిఖీలు జరిపారు.

చరిత్ర సృష్టించేందుకు..

- తొలి సిరీస్ విజయమే లక్ష్యంగా టీమిండియా
- ముగ్గురు పేసర్లతో బరిలోకి!
- నేటి నుంచి దక్షిణాఫ్రికాతో తొలి టెస్టు

ఉపఖండంలో తిరుగులేని జట్టుగా పేరు.. రెండేళ్లుగా ఒక్క సిరీస్ కూడా కోల్పోని ట్రాక్ రికార్డు.. టెస్టుల్లో ప్రపంచ నెంబర్‌వన్ హోదా.. ఇదీ టీమిండియా ప్రస్తుత స్థితి. ఇప్పుడు ఈ జోరుకు అసలు సిసలు సవాల్ ఎదురుకాబోతోంది. ఇటీవలి వరుస విజయాలను కూడా విమర్శకులు వేలెత్తి చూపుతున్న తరుణంలో సఫారీ గడ్డపై కఠిన పోరుకు సై.. అంటోంది. ఎందుకంటే ఇప్పటిదాకా సాధించిన విజయాలన్నీ ఒకెత్తు.. ఇక ఆడబోయే సిరీస్ మరో ఎత్తు. ప్రస్తుత భారత జట్టే అత్యద్భుతమని మాజీలు ప్రశంసిస్తున్న వేళ పాతికేళ్లుగా అందకుండా ఊరిస్తోన్న సిరీస్ విజయం కోసం ప్రొటీస్‌తో యుద్ధానికి సిద్ధమంటోంది. అంతులేని ఆత్మవిశ్వాసంతో దూసుకెళుతున్న టీమిండియా విదేశాల్లోనూ సత్తా చూపించాలన్న పట్టుదలతో నేటి నుంచి ప్రారంభమయ్యే మూడు టెస్టుల సిరీస్‌లో బరిలోకి దిగనుంది. మరోవైపు తమ దేశంలో భారత్ పేలవ ఆటతీరును మరోసారి సొమ్ము చేసుకునేందుకు దక్షిణాఫ్రికా జట్టు ఎదురుచూస్తోంది. బౌలింగ్‌నే ప్రధాన ఆయుధంగా ఎక్కుపెట్టి భారత్‌ను ఉక్కిరిబిక్కిరి చేయాలనుకుంటోంది..


కోహ్లీ

కేప్‌టౌన్: టెస్టు ఫార్మాట్‌లో అగ్రస్థానంలో ఉన్న టీమిండియా ఇప్పుడు ఆ హోదాకు తాము అన్ని విధాలా అర్హులమేనని నిరూపించుకోవాల్సిన సమయం వచ్చింది. వరుసగా తొమ్మిది సిరీస్‌లను గెలుచుకుని సమరోత్సాహంతో ఉన్న ఈ జట్టు మూడు టెస్టుల సిరీస్‌లో భాగంగా నేటి (శుక్రవారం) నుంచి దక్షిణాఫ్రికాతో తొలి మ్యాచ్‌లో ఆడనుంది. ఈ సిరీస్‌లో 0-3తో వైట్‌వాష్‌కు గురైనా భారత్ టాప్ ర్యాంకుకు వచ్చిన ముప్పేమీ ఉండబోదు. కాకపోతే ఈ సిరీస్ ద్వారా తమపై ఉన్న అంచనాలను అందుకోవాల్సిన ఒత్తిడితో బరిలోకి దిగనుంది. ముందుగా ఇక్కడి బౌన్సీ పిచ్‌లపై బుల్లెట్‌లా దూసుకువచ్చే బంతులను టీమిండియా బ్యాట్స్‌మెన్ సమర్థవంతంగా ఎదుర్కోనాల్సి ఉంది. భారత్ చివరిగా గెలిచిన తొమ్మిది సిరీస్‌లలో ఆరు స్వదేశంలోనే సాధించింది. రెండు శ్రీలంకలో, ఒకటి విండీస్‌లో నెగ్గింది. అయితే ఆ జట్లు బలహీనంగా ఉండడంతో ఇప్పుడు ప్రొటీస్‌పై ఆటే వారికి అసలు సిసలు సవాల్ కానుంది. తమ చివరి పర్యటనలో ఉన్న 13 మంది ఆటగాళ్లు ప్రస్తుత టీమ్‌లోనూ ఉన్నారు. ఇప్పుడు వారంతా అపార అనుభవం కలిగి ఉండడంతో ఈ సారి పోటీ రసవత్తరంగా ఉండే అవకాశం ఉంది. ఇక న్యూలాండ్స్ మైదానంలో భారత్ ఆడిన 4 టెస్టుల్లో రెండు ఓడి, రెండు డ్రా చేసుకుంది.


సఫారీల సారథి డుప్లెసిస్

కూర్పుపైనే దృష్టి: అదనపు పేస్, బౌన్స్ ఎదురయ్యే ఇక్కడి పిచ్‌లపై కోహ్లీ, రహానే, పుజారా, విజయ్, రోహిత్, ధవన్‌లు తమ బ్యాటింగ్‌తో జట్టును నిలబెట్టాల్సి ఉంది. ఈ మ్యాచ్‌కు ధవన్ ఫిట్‌గా ఉన్నట్టు తేలడంతో మురళీ విజయ్‌తో కలిసి ఓపెనింగ్ చేయడం దాదాపు ఖాయమే. రోహిత్ సూపర్ ఫామ్‌ను లెక్కలోకి తీసుకుంటే పోటీలో ఉన్నట్టే. మరోవైపు పుజారా బ్యాటింగ్ ఈ సిరీస్‌లో కీలకం కానుంది. జడేజాకు వైరల్ జ్వరం కారణంగా జట్టులో ఏకైక స్పిన్నర్‌గా అశ్విన్‌కు చోటు ఖాయమే. ముగ్గురు పేసర్లతో బరిలోకి దిగేందుకు జట్టు మొగ్గు చూపుతోంది. అదే జరిగితే భువనేశ్వర్, షమి, ఇషాంత్ జట్టులో ఉండే అవకాశముంది.

ధీమాగా సఫారీలు: ఈ సిరీస్‌పై దక్షిణాఫ్రికా జట్టు భరోసాతో ఉన్నట్టు కనిపిస్తోంది. తొలి టెస్టు కోసం భారత్ భీకర ప్రాక్టీస్‌లో మునిగినా ప్రొటీస్ తేలిగ్గానే తీసుకుంది. అయితే భారత్‌లాగే వీరు కూడా తుది జట్టు కూర్పుపై మల్లగుల్లాలు పడుతున్నారు. వికెట్ కీపర్ డికాక్ గాయం నుంచి కోలుకున్నాడు. జింబాబ్వేతో టెస్టుకు డుప్లెసిస్ దూరం కావడంతో డివిల్లీర్స్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇప్పుడు రెగ్యులర్ కెప్టెన్ ఫిట్‌గా ఉండడంతో డివిల్లీర్స్, టెంబా మధ్య పోటీ నెలకొంది. ఇక స్టెయిన్ తొలి టెస్టుకు సిద్ధంగానే ఉన్నప్పటికీ బెర్త్‌పై స్పష్టత లేదు. రబాడ, ఫిలాండర్, మోర్కెల్, స్పిన్నర్ కేశవ్ మహరాజ్‌లను ఆడించాలని చూస్తోంది.

రహానేకు చోటు కష్టమే!

అదనపు బౌలర్‌గా హార్దిక్ పాండ్యా.. ఫామ్‌లో ఉన్న రోహిత్ శర్మకు తుది జట్టులో చోటు కల్పించే ఆలోచనలో టీమ్ మేనేజ్‌మెంట్ ఉండడంతో అజింక్యా రహానెకు తొలి టెస్టులో బెర్త్ కష్టంగానే మారింది. బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ ఈమేరకు సూచనప్రాయంగా తెలిపాడు. రోహిత్ ఫామ్‌లో ఉండడంతో అతడినే ఆడించే అవకాశం ఉందని చెప్పాడు. కానీ రహానేకు విదేశీ గడ్డపై మెరుగైన రికార్డే ఉంది.

జట్లు (అంచనా)

భారత్: విజయ్, ధవన్/రాహుల్, పుజారా, కోహ్లీ (కెప్టెన్), రహానె, రోహిత్/పాండ్యా, సాహా, అశ్విన్, భువనేశ్వర్, ఇషాంత్, షమి.

దక్షిణాఫ్రికా: ఎల్గర్, మర్‌క్రామ్, ఆమ్లా, డుప్లెసిస్ (కెప్టెన్), డివిల్లీర్స్/టెంబా, డికాక్, ఫెహ్లుక్వాయో/మోరిస్, ఫిలాండర్, రబాడ, స్టెయిన్/మోర్కెల్, కేశవ్ మహరాజ్.

పిచ్, వాతావరణం

నీటి కరువు కారణంగా పిచ్‌పై పచ్చికను ఉంచేందుకు ఇబ్బంది ఎదురైంది. దీంతో బౌన్సీ ట్రాక్ కాకుండా ఈసారి ఫ్లాట్ పిచ్ ఉండే అవకాశం ఉంది. ఇక్కడ జరిగిన 54 టెస్టుల్లో 44 సార్లు టాస్ గెలిచిన జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి, నాలుగో రోజు చిరుజల్లులకు ఆస్కారముంది.

కోహ్లీ గైర్హాజరు

తొలి టెస్టు ప్రారంభానికి ఒక రోజు ముందు భారత జట్టు విశ్రాంతికే పరిమితమైంది. ప్రాక్టీస్‌ను టీమ్ మేనేజ్‌మెంట్ ఆప్షనల్‌గా ప్రకటించడంతో ఒక్కరు కూడా సెషన్‌లో పాల్గొనలేదు. ఇక సిరీస్‌కు ముందు జరిగే ప్రెస్ మీట్‌కు సైతం కెప్టెన్ కోహ్లీ డుమ్మా కొట్టడం ఆశ్చర్యపరిచింది. అతడి స్థానంలో సహాయ కోచ్ సంజయ్ బంగర్ వచ్చాడు.

స్నానం రెండు నిమిషాలే...!

కేప్‌టౌన్: దక్షిణాఫ్రికాలో టెస్టు విజయాల కరువుకు ముగింపు పలకాలనే పట్టుదలతో టీమిండియా వస్తే.. ఆటకంటే ముందు సరికొత్త చిక్కు వచ్చిపడింది. కేప్‌టౌన్‌లో నీటి ఎద్దడి కారణంగా జట్టులోని ప్రతి ఒక్కరూ 2 నిమిషాలకు మించి స్నానం చేయకూడదనే అధికారుల సూచనలు మేనేజ్‌మెంట్‌కు అందాయి. ఇక్కడ తీవ్ర నీటి ఎద్దడే దీనికి కారణం. భారత్-దక్షిణాఫ్రికా మధ్య తొలి టెస్టు శుక్రవారం మొదలు కానుంది. అయితే పిచ్‌ను తడపడానికి కూడా తగిన నీరు అందుబాటులో లేదని క్యూరేటర్ చెప్పాడు.

తిరగబడిన త్రివర్ణం...



కేప్‌టౌన్: త్రివర్ణ పతాకం తిరగబడింది. ఇండియా-సౌతాఫ్రికాల మధ్య శుక్రవారంనుంచి తొలి టెస్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో న్యూలాండ్స్ స్టేడియంలో బుధవారం స్టేడియం యాజమాన్యం భారత త్రివర్ణ పతాకంలోని ఆకుపచ్చ రంగును పైకి ఉండేలా ఎగురవేసింది. అయితే స్టేడియం సిబ్బంది ఒకరు పొరపాటును గమనించి హెచ్చరించడంతో పతాకాన్ని వెంటనే అవనతం చేసి సవ్యదిశలో తిరిగి ఎగురవేశారు. ఆ సమయంలో కోహ్లీ సేన స్టేడియంలోనే సాధన చేస్తోంది. పొరపాటును వెంటనే గ్రహించి తెలియజేసిన ఉద్యోగికి స్టేడియం యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. లేకుంటే పెద్ద నగుబాటుకు గురయ్యే వారమని స్టేడియం అధికారి ఒకరు వ్యాఖ్యానించారు.

ఢిల్లీ కోచ్‌గా పాంటింగ్



న్యూఢిల్లీ: ఐపీఎల్ టీమ్ ఢిల్లీ డేర్‌డెవిల్స్ హెడ్ కోచ్‌గా ఆస్ట్రేలియా మాజీ రికీ పాంటింగ్ నియమితుడయ్యాడు. గత రెండు సీజన్లుగా ఢిల్లీ మెంటార్‌గా ఉన్న రాహుల్ ద్రావిడ్.. పరస్పర విరుద్ధ ప్రయోజనాల కారణంగా తప్పుకున్న విషయం తెలిసిందే.

హార్దిక్ పాండ్యా కీలకం




కేప్‌టౌన్: దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌లో హార్దిక్ పాండ్యా భారత్‌కు అత్యంత కీలక ఆటగాడని సఫారీ మాజీ ఆల్‌రౌండర్ లాన్స్ క్లూసెనర్ పేర్కొన్నాడు. 'హార్దిక్ పాండ్యాలాంటి నికార్సయిన ఆల్‌రౌండర్‌తో టీమిండియాకు అటు బ్యాటింగ్‌లో ఇటు బౌలింగ్‌లో సమతూకం ఏర్పడుతుంది' అని ప్రశంసించాడు. ఆతిథ్య జట్టుకు హార్దిక్ కొరకరాని కొయ్యగా మారడం ఖాయమని స్పష్టంజేశాడు.

ఫెడ్ కప్‌లో ప్రాంజలకు చోటు



పుణె: ఫెడ్ కప్‌లో భాగంగా జరిగే ఆసియా/ఓసియానియా గ్రూప్-1లో తలపడ భారత జట్టులో తెలుగమ్మాయి యడ్లపల్లి ప్రాంజలకు చోటు దక్కింది. వచ్చేనెల 7 నుంచి 10 వరకు న్యూఢిల్లీలో ఈ ఈవెంట్ జరగనుంది. మహిళల సింగిల్స్‌లో ఈ టీనేజర్ ప్రస్తుతం 482వ ర్యాంక్‌లో కొనసాగుతూ ఉంది. తనతో పాటు అంకిత రైనా (259), కర్మాన్ కౌర్ (285), ప్రార్థన తొంబరే (144) పాల్గొనబోతున్నారు. గాయం కారణంగా సానియా ఈ ఈవెంట్‌లో ఆడడం లేదు. ఈ గ్రూప్-1లో నెగ్గితే భారత జట్టు వరల్డ్ గ్రూప్-2కు అర్హత సాధిస్తుంది.

మర్రే అవుట్



సిడ్నీ: మాజీ నంబర్‌వన్ ఆండీ మర్రే తుంటి గాయం నుంచి కోలుకోలేకపోవడంతో ఆస్ట్రేలియా ఓపెన్‌నుంచి తప్పుకుంటున్నట్టు గురువారం ప్రకటించాడు. ఇంతకుముందే నొవాక్ జొకోవిచ్, నిషికొరి గాయాల కారణంగా ఆస్ట్రేలియన్ ఓపెన్‌నుంచి వైదొలిగినట్టు వెల్లడించారు.

సైనా, శ్రీకాంత్ గెలిచినా..

లక్నో: ఉత్కంఠభరితంగా సాగిన ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ మ్యాచ్‌లో గురువారం ముంబై రాకెట్స్ 4-1తో అవధ్ వారియర్స్‌పై గెలుపొందింది. ముంబై ట్రంప్‌గా ఎంచుకున్న కీలమైన ఆఖరి పోటీలో ఆ జట్టు పురుషుల డబుల్స్ జోడీ లి యాండ్ డే, టాన్ బూన్ హోంగ్ 15-13, 15-12 స్కోరుతో హెండ్రా సెత్వియాన్, చిన్ చుంగ్‌పై గెలుపొందారు. అంతకు ముందు స్టార్ ఆటగాళ్లు సైనా నెహ్వాల్, కిడాంబి శ్రీకాంత్ అద్భుత విజయాలతో వారియర్స్‌ను పోటీలో నిలిపారు. తొలుత సైనా 8-15, 15-10, 15-13 స్కోరుతో బీవెన్ జాంగ్‌పై గెలుపొందింది. ఆపై శ్రీకాంత్ 15-13, 13-15, 15-4 స్కోరుతో సన్ వాన్ హోపై నెగ్గి ముంబై ఆధిక్యాన్ని 2-1కి తగ్గించాడు. రెండో మ్యాచ్‌లో సమీర్‌వర్మ 15-6, 15-14తో హర్షిత్ అగర్వాల్‌ని సునాయాసంగా ఓడించి ముంబైకి 2-(-1)తో భారీ ఆధిక్యం అందించాడు. ఇక ఆరంభ మ్యాచ్‌లో ముంబై మిక్స్‌డ్ డబుల్స్ జోడీ లీ యాంగ్ డే, గాబ్రియెలా స్టోయేవా 15-10, 14-15, 15-7 స్కోరుతో క్రిస్టియానా పెడెర్సెన్, తాంగ్ చున్ మన్‌పై సంచలన విజయం సాధించి తమ జట్టుకు శుభారంభం ఇచ్చింది.

ధోనీ చెన్నైకే... గేల్, గంభీర్‌కు నిరాశ

- రోహిత్‌ను అట్టిపెట్టుకున్న ముంబై
- రహానె, ధవన్‌కు దక్కని చాన్స్
- ఊహించిన విధంగానే ఐపీఎల్ రిటెన్షన్

ముంబై: ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మహేంద్ర సింగ్ ధోనీ మళ్లీ పసుపు రంగు జెర్సీలో అలరించనున్నాడు. రెండేళ్ల నిషేధం అనంతరం ఈసారి బరిలోకి దిగనున్న చెన్నై సూపర్ కింగ్స్.. తన అత్యుత్తమ సారథి ధోనీని అట్టి పెట్టుకున్నట్టు ప్రకటించింది. ఇక, టీమిండియా సూపర్ కెప్టెన్ విరాట్ కోహ్లీని బెంగళూరు.. లీగ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ సారథి రోహిత్ శర్మను ముంబై ఇండియన్స్ అట్టిపెట్టుకున్నాయి. కొత్త సీజన్‌లో ఆసక్తి రేకెత్తించిన రిటెన్షన్‌కు చివరి రోజైన గురువారం ఆయా జట్లు తాము అట్టిపెట్టుకున్న ఆటగాళ్లను ప్రకటించాయి. అన్ని జట్ల రిటెన్షన్‌లు దాదాపు ముందుగా ఊహించిన విధంగానే ఉన్నాయి. చెన్నైతో పాటు లీగ్‌లో రీ ఎంట్రీ ఇస్తున్న రాజస్థాన్ రాయల్స్ స్టీవ్ స్మిత్ ఒక్కడినే అట్టిపెట్టుకోగా..


ధోనీ


గేల్

సన్ రైజర్స్ జట్టు డేవిడ్ వార్నర్, భువనేశ్వర్ కుమార్‌లను ఎంచుకున్నది. అయితే, కోల్‌కతా నైట్ రైడర్స్ తమ సారథి గౌతమ్ గంభీర్‌ను విస్మరించడం విశేషం. దాంతో, అతను ఈ సారి వేలంలో నిలవాల్సిన పరిస్థితి నెలకొంది. అతణ్ణి కాదనుకున్న కోల్‌కతా.. కరీబియన్ ప్లేయర్లు సునీల్ నరైన్, ఆండ్రీ రస్సెల్‌లను రిటైన్ చేసుకుంది. కింగ్స్ లెవన్ పంజాబ్ స్పిన్నర్ అక్షర్ పటేల్‌ను మాత్రమే ఎంచుకొని ఆశ్చర్యపరచగా.. ఢిల్లీ డేర్‌డెవిల్స్ క్రిస్ మోరిస్, రిషభ్ పంత్, శ్రేయాస్ అయ్యర్‌లను తీసుకుంది. చెన్నై, ముంబై, ఢిల్లీ, బెంగళూరు మాత్రమే రిటెన్షన్‌లో గరిష్ఠంగా అనుమతించిన ముగ్గురు ప్లేయర్లను ఎం చుకున్నాయి. చెన్నై ధోనీతో పాటు సురేశ్ రైనా, రవీంద్ర జడేజాను తీసుకుంది. ఇక, బెంగళూరు ఏబీ డివిల్లీర్స్, అన్‌క్యాప్డ్ ప్లేయర్ సర్ఫ్‌రాజ్ ఖాన్‌లను రెండో, మూడో ప్రాధాన్య ఆటగాళ్లుగా ఎంపిక చేసుకొని విండీస్ డాషింగ్ ప్లేయర్ క్రిస్ గేల్‌ను పక్కనబెట్టింది. ముంబై హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రాలను తీసుకుంది. గతంలో కెప్టెన్‌గా వ్యవహించిన అజింక్యా రహానెను రిటైన్ చేసుకుంటుందని భావించినా.. రాజస్థాన్ అతణ్ణి పట్టించుకోక పోవడం విశేషం. రిటెన్షన్ పాలసీ నిబంధనల ప్రకారం ఒక జట్టు రిటెన్షన్ లేదా రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) కార్డు కింద గరిష్ఠంగా ఐదుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకోవచ్చు. అందువల్ల ఈ నెల 27, 28న ఐపీఎల్ వేలంలో గేల్, గంభీర్, రహానెలను పాత జట్లు ఆర్‌టీఎం చేసుకునే అవకాశం ఉంది. కాగా, ఈ రిటెన్షన్‌లో ముగ్గురు ప్లేయర్లను ఎంచుకుంటే.. తొలి ప్లేయర్‌కు 15 కోట్లు, రెండో ప్లేయర్‌కు 11 కోట్లు, మూడో ప్లేయర్‌కు ఏడు కోట్లు జీతంగా చెల్లించాలి. ఇద్దరినే ఎంపిక చేసుకుంటే 12.5 కోట్లు, 8.5 కోట్ల చొప్పున, ఒక్కరినే తీసుకుంటే 12.5 కోట్లు ఇవ్వాలి. అదే అన్‌క్యాప్డ్ ప్లేయర్‌కు గరిష్ఠ ధర 3 కోట్లుగా నిర్దేశించారు.

అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు వీరే..

చెన్నై	(ధోనీ 15 కోట్లు, రైనా 11 కోట్లు, జడేజా 7 కోట్లు; మిగిలిన మొత్తం 47 కోట్లు; ఆర్‌టీఎమ్ అవకాశం 2)
ఢిల్లీ	(మోరిస్ 15 కోట్లు, రిషభ్ 11 కోట్లు, శ్రేయాస్ 7 కోట్లు; మిగిలిన మొత్తం 47 కోట్లు; ఆర్‌టీఎమ్ అవకాశం 2)
పంజాబ్	(అక్షర్ 12.5 కోట్లు; మిగిలిన మొత్తం 67.5 కోట్లు; ఆర్‌టీఎమ్ అవకాశం 3)
కోల్‌కతా	(నరైన్ 12.5 కోట్లు, రస్సెల్ 8.5 కోట్లు; మిగిలిన మొత్తం 59 కోట్లు; ఆర్‌టీఎమ్ అవకాశం 3)
ముంబై	(రోహిత్ 15 కోట్లు, హార్దిక్ 11 కోట్లు, బుమ్రా 7 కోట్లు; మిగిలిన మొత్తం 47 కోట్లు, ఆర్‌టీఎమ్ అవకాశం 2)
రాజస్థాన్	(స్మిత్ 12.5 కోట్లు; మిగిలిన మొత్తం 67.5 కోట్లు ఆర్‌టీఎమ్ అవకాశం 3)
బెంగళూరు	(కోహ్లీ 17 కోట్లు, డివిల్లీర్స్11 కోట్లు, సర్ఫ్‌రాజ్ (అన్ క్యాప్డ్) 3 కోట్లు; మిగిలిన మొత్తం 49 కోట్లు; ఆర్‌టీఎమ్ అవకాశం 2)
హైదరాబాద్	(వార్నర్ 12.5 కోట్లు, భువనేశ్వర్ 8.5 కోట్లు; మిగిలిన మొత్తం 59 కోట్లు; ఆర్‌టీఎమ్ అవకాశం 3)


కర్ణాటక-ఉత్తరాఖండ్ పోటీ దృశ్యం

రాహుల్, పర్దీప్ జట్లకు నిరాశ

సెమీస్‌లో కర్ణాటక, మహారాష్ట్ర ● హరియాణా, సర్వీసెస్ కూడా..

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): జాతీయ సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్‌లో భారత స్టార్ క్రీడాకారులు రాహుల్ చౌదరి, పర్దీప్ నర్వాల్ ప్రాతినిధ్యం వహిస్తున్న జట్లకు నిరాశే ఎదురైంది. రాహుల్ నేతృత్వంలోని ఉత్తర్‌ప్రదేశ్, పర్దీప్ సారథ్యంలోని ఉత్తరాఖండ్ క్వార్టర్స్‌లోనే వెనుదిరిగాయి. మహారాష్ట్ర, కర్ణాటక, హరియాణా, సర్వీసెస్ సెమీఫైనల్‌కు దూసుకెళ్లాయి. గచ్చిబౌలిలో గురువారం జరిగిన పురుషుల క్వార్టర్స్‌లో మహారాష్ట్ర 44-36తో ఉత్తరప్రదేశ్‌ను ఓడించింది. ప్రథమార్థంలో 15-22తో వెనుకబడినా అద్భుతంగా పుంజుకున్న రాహుల్‌సేన 30 నిమిషాలకు 27-27తో స్కోరు సమం చేసింది. కానీ, తర్వాత తడబడి మ్యాచ్‌ను కోల్పోయింది. 13 పాయింట్లు సాధించిన రాహుల్‌ను దాదాపు పావుగంట కోర్టు బయట ఉంచిన మహారాష్ట్ర ఫలితం రాబట్టింది. మరో మ్యాచ్‌లో సుఖేష్ హెగ్డే కెప్టెన్‌గా ఉన్న కర్ణాటక 51-31తో ఉత్తరాఖండ్‌ను చిత్తు చేసింది. మరో మ్యాచ్‌లో వెటరన్ ప్లేయర్ అనూప్ కుమార్ కెప్టెన్‌గా ఉన్న హరియాణా 31-29తో రాజస్థాన్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. మరో 45 సెకన్లలో ఆట ముగుస్తుందనగా 27-28తో నిలిచిన హరియాణా ప్రత్యర్థిని ఆలౌట్ చేసి 30-28తో మ్యాచ్‌ను తారుమారు చేసింది. ఇక, ఆఖరి క్వార్టర్స్‌లో సర్వీసెస్ 51-40తో ఇండియన్ రైల్వేస్ జట్టుపై ఘన విజయం సాధించింది. ఇక, మహిళల విభాగంలో రైల్వేస్, హిమాచల్ ప్రదేశ్, హరియాణా, పంజాబ్ సెమీస్‌కు చేరుకున్నాయి. శుక్రవారం పురుషుల, మహిళల ఫైనల్స్ జరుగుతాయి.

మన్రోకు అగ్రస్థానం



దుబాయ్: టీ20ల్లో రికార్డుస్థాయిలో మూడో సెంచరీ నమోదు చేసిన న్యూజిలాండ్ బ్యాట్స్‌మన్ కొలిన్ మన్రో.. తాజా ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఐసీసీ గురువారం ప్రకటించిన టీ20 బ్యాట్స్‌మన్ ర్యాంకింగ్స్‌లో కొలిన్ నెం:1కు ఎగబాకగా.. టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ మూడో స్థానానికి పడిపోయాడు. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ ఆరోన్ ఫించ్ రెండో స్థానంలో ఉన్నాడు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్‌లో భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా నాలుగో ర్యాంక్‌లో ఉన్నాడు. కివీస్ బౌలర్ ఇష్ సోధీ టాప్ ర్యాంక్‌లో కొనసాగుతుండగా.. పాక్ బౌలర్ ఇమాద్ వసీం, అఫ్ఘానిస్థాన్ ప్లేయర్ రషీద్ ఖాన్ తర్వాతి స్థానాల్లో నిలిచారు.

కివీస్-పాక్ తొలి వన్డే రేపు

వెల్లింగ్టన్: కివీస్, పాకిస్థాన్ సిరీస్‌కు శనివారం ఇక్కడ జరిగే తొలి వన్డేతో తెరలేవనుంది. ఈ సిరీస్‌లో భాగంగా రెండు జట్లు ఐదు వన్డేలు, మూడు టీ20ల్లో తలపడతాయి.
తొలి వన్డే జనవరి 6; రెండో వన్డే జనవరి 9; మూడో వన్డే జనవరి 13 నాలుగో వన్డే జనవరి 16; ఐదో వన్డే జనవరి 19; మొదటి టీ20 జనవరి 22; రెండో టీ20 జనవరి 25; మూడో టీ20 జనవరి 28.

తిసార పెరీరాకు ఉద్వాసన

కొలంబో: శ్రీలంక వన్డే కెప్టెన్‌గా తిసార పెరీరాకు ఉద్వాసన పలకనున్నారు. అతడి స్థానంలో సీనియర్ ఏంజెలో మాథ్యూస్ లేదా దినేష్ చాందిమల్‌కు మరోసారి జట్టు పగ్గాలు అప్పగించే అవకాశాలున్నాయని శ్రీలంక క్రికెట్ (ఎస్ఎల్‌సీ) తెలిపింది. మాథ్యూస్, చాందిమల్ గతంలో వన్డే టీమ్‌కు కెప్టెన్లుగా వ్యవహరించారు. ఇటీవల భారత్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో పెరీరా లంక జట్టుకు నాయకత్వం వహించాడు. అంతకుముందు సొంతగడ్డపై జింబాబ్వేతో వన్డే సిరీస్ కోల్పోవడంతో మాథ్యూస్ కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. టెస్టు కెప్టెన్‌గా ఉన్న చాందిమల్.. వన్డే టీమ్‌లో మాత్రం చోటు కోల్పోయాడు. కాగా, ఈ నెల 9న బంగ్లాదేశ్ టూర్‌కు బయల్దేరే ముందే కెప్టెన్ ఎవరు అనేది సెలెక్టర్లు తేల్చనున్నారు.

మనోళ్లూ దీటుగా..!

(కృష్ణమాచారి శ్రీకాంత్)

దక్షిణాఫ్రికాలో టెస్టు సిరీస్ నెగ్గే అవకాశాలు టీమిండియాకు మెరుగ్గా ఉన్నాయి. విజయ్, కోహ్లీ, రహానె లాంటి ఆటగాళ్లతో భారత బ్యాటింగ్ పటిష్ఠంగా కనిపిస్తోంది. కేప్‌టౌన్ వికెట్ రాహుల్ ఆటకు సరిగ్గా సరిపోతుంది. సాధారణంగా బంతి బ్యాట్‌పైకి వస్తే ఆడడానికి భారత బ్యాట్స్‌మెన్ ఇష్టపడతారు. బాల్ కొంత పాతబడితే మాత్రం మనోళ్లకు పండగే. అయితే సఫారీ బౌలింగ్ అటాక్‌ను ఏమాత్రం తక్కువగా అంచనా వేయడం లేదు. కానీ కోహ్లీ అండ్ కో నుంచి మాత్రం గట్టి పోటీని ఆశించగలం. మోర్నీ మోర్కెల్, స్టెయిన్ బౌలింగ్‌లో మునుపటి వాడివేడి లేదు. రబాడ, ఫిలాండర్ నుంచి ముప్పు ఉన్నా.. మన బ్యాట్స్‌మెన్ ఎదుర్కోగలరు. నిలబడి ఆడితే పరుగులు రాబట్టడం పెద్ద కష్టం కాకపోవచ్చు. **(టీసీఎం)**

రాణించిన రూట్

ఇంగ్లండ్ 233/5

సిడ్నీ : జో రూట్ (83), డేవిడ్ మలాన్ (55 నాటౌట్) అర్ధ సెంచరీలు చేయడంతో ఆస్ట్రేలియాతో గురువారం ప్రారంభమైన యాషెస్ చివరి టెస్ట్‌లో తొలిరోజు ఇంగ్లండ్ ఐదు వికెట్లకు 233 పరుగులు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ 95 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన తరుణంలో రూట్, మలాన్ నాలుగో వికెట్‌కు 133 పరుగులు జోడించి ఇన్నింగ్స్ చక్కదిద్దారు.

సంక్షిప్తస్కోరు : ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 233/5 (కుక్ 39, రూట్ 83, మలాన్ బ్యాటింగ్ 55, హాజెల్‌వుడ్ 2/47, కమిన్స్ 2/44, స్టార్క్ 1/63)

Dwaraka

▸▸ గడ్డకట్టిన అమెరికా



అమెరికాలో చలి విశ్వరూపం చూపిస్తోంది. 3 దశాబ్దాలుగా మంచు అంటే ఏమిటో తెలియని ఉత్తర ఫ్లోరిడానూ గడ్డకట్టిస్తోంది. అమెరికా తూర్పు తీరం మొత్తం ఈ సారి మంచుబారిన పడక తప్పదని అమెరికా జాతీయ వాతావరణ సంస్థ హెచ్చరిస్తోంది.

10 మంది పాక్ రేంజర్లు హతం

శ్రీనగర్, జనవరి 4: జమ్మూలోని సాంబ సెక్టార్‌లో బుధవారం కాల్పులకు తెగబడి ఓ సైనికుడిని చంపిన పాకిస్థాన్‌పై గంటల వ్యవధిలోనే బీఎస్ఎఫ్ ప్రతీకారం తీర్చుకుంది. బుధవారం రాత్రి పాక్‌లోని రెండు సైనిక శిబిరాలను బీఎస్ఎఫ్ ధ్వంసం చేసింది. ఈ ప్రతీకార దాడిలో సుమారు 10 మంది పాక్ సైనికులు హతమైనట్టు మీడియాలో వార్తలు వచ్చాయి. అంతర్జాతీయ సరిహద్దు(ఐబీ) వద్ద నియమించిన బీఎస్ఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ ఆర్.పి.హజ్రా(50)పై ఏ విధమైన రెచ్చగొట్టే చర్యలు లేకుండానే పాక్ దళాలు బుధవారం దొంగచాటుగా కాల్పులు జరిపాయి. తీవ్రంగా గాయపడిన ఆయనను దగ్గరలోని ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ ఆయన తుదిశ్వాస విడిచారు. బుధవారం హజ్రా పుట్టినరోజు కూడా. హజ్రాపై పాక్ దళాలు దొంగదెబ్బ తీశాయని జమ్మూలోని బీఎస్ఎఫ్ ఐజీ రామావతార్ అన్నారు.

పోలీసు వాట్సాప్ గ్రూపులు తొలగించండి: డీజీపీ

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): పోలీసుశాఖకు సంబంధించిన అంతర్గత వ్యవహారాలను బయటి వ్యక్తులతో పంచుకోవడం ఏమిటని పోలీసుశాఖ జిల్లాల్లోని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పౌర సమాజంలోని వ్యక్తులు, పాత్రికేయులు తదితరుల నెంబర్లలో జిల్లాల్లో వాట్సాప్ గ్రూపులు సృష్టించి రహస్యంగా ఉంచాల్సిన సమాచారాన్ని అందులో పోస్టు చేస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేసింది. కొన్ని జిల్లాల్లో కేసు దర్యాప్తునకు సంబంధించిన వివరాలు, మరి కొన్ని చోట్ల బందోబస్తు ఏర్పాట్ల వివరాలు, ఇతర పోలీసు వ్యూహాల గురించి కూడా వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేసినట్లు తెలిసింది. ఇటువంటి సమాచారం బయటికి వచ్చి పత్రికలు, టీవీల్లో వస్తే సమాజానికి ప్రమాదమని పోలీస్ బాస్ మాలకొండయ్య ఆక్షేపించినట్లు తెలిసింది. ఇకపై వాట్సాప్ గ్రూపుల్లో పోలీసులకు సంబంధించిన అంతర్గత చర్చల వివరాలు ఎవరు పోస్టు చేసినా చర్య తీసుకోవాలని ఎస్పీలను డీజీపీ ఆదేశించారు.

ఫుడ్ ప్రాసెసింగ్‌తో రూ.లక్ష కోట్లు ఆదా: సీఎస్

అమరావతి, విజయవాడ, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఫుడ్ ప్రాసెసింగ్ ఎక్కువగా జరిగితే రైతుల పంటలకు మంచి మార్కెట్ లభించి మేలు జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ అన్నారు. ప్రాసెసింగ్ జరిగితే వృథాను అరికట్టి దాన్ని ఆదాయంగా మార్చుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఫ్యాప్సీ ఆధ్వర్యంలో విజయవాడలో చేపట్టిన మూడు రోజుల 'ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ-2018' సదస్సు గురువారం ప్రారంభమైంది. ఇందులో సీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పండ్లు, కూరగాయల్లో ప్రాసెసింగ్ సరిగా లేకపోవడం వల్ల 40శాతం పంట వృథా అవుతోందని, దానివల్ల రూ.50వేల నుంచి రూ.లక్ష కోట్ల వరకూ నష్టం వాటిల్లుతోందని చెప్పారు. ప్రాసెసింగ్ యూనిట్లు ఉంటే ఈ వృథా గణనీయంగా తగ్గించవచ్చన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామని, ప్రాసెసింగ్‌కు ఎక్కువ ప్రోత్సాహకాలు ఇస్తామని సీఎస్ తెలిపారు. 351 ఒప్పందాల ద్వారా రూ.10,551కోట్ల పెట్టుబడిని సాధించగలిగామని, రాబోయే ఐదేళ్లలో ఏపీలో సమగ్ర పాలసీలను అమల్లోకి తీసుకొస్తామని అన్నారు. కస్టమ్స్ కమిషనర్ కోకా సుధా, సీఎం కార్యదర్శి, ఫుడ్ ప్రాసెసింగ్ కార్యదర్శి గిరిజా శంకర్ కూడా ఈ సదస్సులో ప్రసంగించారు.

వణికిస్తున్న సీపీయూ బగ్స్

▸▸ ఇంటెల్, ఏఎండీ, ఏఆర్ఎం చిప్‌లలో దోషాలు!

▸▸ బిలియన్ల పీసీలు, స్మార్ట్‌ఫోన్లు, క్లౌడ్ కంప్యూటింగ్‌పై ప్రభావం

▸▸ పాస్‌వర్డ్‌లు, బ్యాంకు డేటా ఈజీగా హ్యాక్!

2018 ఆరంభంలోనే కంప్యూటర్ ప్రపంచం ఒక్కసారి షాక్ అయింది. ఇంటెల్, ఏఎండీ, ఏఆర్ఎం ప్రాసెసర్లలో భద్రతాపరమైన లోపాలు ఉన్నాయన్న సమాచారం ప్రపంచ దేశాలను షేక్ చేస్తోంది. సైబర్ నిపుణుల విశ్లేషణల ప్రకారం.. ఇంటెల్‌కి చెందిన ఎక్స్86-64 హార్డ్‌వేర్ కల్గిన చిప్ డిజైన్‌లో దోషాలున్నాయి. ఆ బగ్‌లను 'మెల్ట్‌డౌన్, స్పెక్ట్రె' అని పిలుస్తున్నారు. ఇంత వరకూ బయటపడిన సీపీయూ బగ్స్‌లో ఇవి అతి ప్రమాదకరమైనవని భావిస్తున్నారు. దీనివల్ల బిలియన్ల కంప్యూటర్లపై సైబర్ ఎటాక్స్ చేయడానికి అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 'ద రిజిస్టర్' అనే వెబ్‌సైట్ ఈ విషయాన్ని వెలుగులోకి తేగా, గూగుల్ 'ప్రాజెక్ట్ జీరో' బృందం సమస్య తీవ్రతను తెలియజేసింది. ఈ నేపథ్యంలో ఇంటెల్, ఏఆర్ఎం కంపెనీలు స్పందించాయి. చిప్ డిజైన్లలో లోపాలు లేవంటున్న ఈ కంపెనీలు.. సమస్య పరిష్కారానికి ఆపరేటింగ్ సిస్టమ్ అప్‌డేట్ చేసుకోవాలని సలహా ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మైక్రోసాఫ్ట్ అత్యవసర చర్యలు చేపట్టింది. వెంటనే విండోస్ 10 అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. అటు యాపిల్, గూగుల్ కూడా యూజర్లకు అప్‌డేట్స్ ఇస్తున్నాయి.



పాస్‌వర్డ్స్, క్రెడిట్‌కార్డ్ డేటాకి ముప్పు

1995 నుంచి ఇంటెల్ కార్పొరేషన్ తయారుచేసిన ప్రాసెసర్లపై మెల్ట్‌డౌన్ బగ్ ప్రభావం ఉంటుంది. ముఖ్యంగా ఇంటెల్ ప్రాసెసర్లు కల్గిన కంప్యూటర్లు, మాక్‌లకు ముప్పు పొంచివుందని నిపుణులు భావిస్తున్నారు. లైనెక్స్, మైక్రోసాఫ్ట్ విండోస్‌తోబాటు ఇతర ఆపరేటింగ్ సిస్టమ్‌లతో నడుస్తున్న కంప్యూటర్లపై ప్రభావం ఉంటుందని చెబుతున్నారు. ఇంటెల్ ప్రాసెసర్లలోని డిజైన్ దోషాలు హ్యాకర్లకు ఆయుధంగా మారుతాయనీ.. పాస్‌వర్డ్‌లు, సెక్యూరిటీ ప్రశ్నలు, ప్రైవేట్ కీస్, క్రెడిట్‌కార్డ్ డేటా వంటి కీలక సమాచారాన్ని సులభంగా కొల్లగొట్టవచ్చని నిపుణులు అంటున్నారు. స్పెక్ట్రె బగ్‌తో అత్యధికంగా ఏఎండీ ప్రాసెసర్లు కల్గిన స్మార్ట్‌ఫోన్లు, ఇంటెల్ పీసీలు, టాబ్లెట్లపై ప్రభావం ఉంటుందని చెబుతున్నారు.

ఇప్పుడు ఏం చేయాలి?

- కంప్యూటర్ తయారీ దారులు, ఆపరేటింగ్ సిస్టం ప్రొవైడర్లు పంపే అప్‌డేట్స్ ఇన్‌స్టాల్ చేసుకోవాలి.
- సెక్యూరిటీ అప్‌డేట్స్ కల్గిన ఆండ్రాయిడ్ ఫోన్లకు ఫర్వాలేదు. క్రోమ్ ఓల్డర్ వెర్షన్ వాడే వాళ్లు అప్‌డేట్ వెర్షన్ ఇన్‌స్టాల్ చేసుకోవాలి.
- యాపిల్ ల్యాప్‌టాప్స్, డెస్క్‌టాప్‌ల భద్రత కోసం చర్యలు మొదలయ్యాయి. ఐఫోన్లు, ఐపాడ్‌లకు ముప్పుపై స్పష్టత లేదు.
- అమెజాన్ వెబ్ సర్వీసెస్, గూగుల్ క్లౌడ్ ప్లాట్‌ఫామ్, మైక్రోసాఫ్ట్ అజూర్ వంటి క్లౌడ్ సర్వీస్ కంపెనీలు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాయి.

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** *on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107*
Editor : K. Srinivas, *RNI No:3470/1960,* **Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.**